ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
8-10-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 247 పేజీలు: 16 వెల: 6.50


## ఫిజిక్స్‌లో ముగ్గురికి నోబెల్
క్వాంటం ప్రపంచాన్ని కళ్లకు కట్టిన శాస్త్రవేత్తలు 5లో

## నాభార్య రాత్రిళ్లు నాగినిగా మారిపోతోంది!

## ప్రజాజీవితంలో పాతికేళ్లు!
### ప్రభుత్వాధినేతగా 25 యేళ్లుగా సేవలు



ప్రజల జీవితాలను బలోపేతం కోసం 5లో
దేశ ఉజ్వల ప్రగతి కోసం తపన
ప్రధాని మోడీ ఎక్స్‌లో ఆసక్తికర పోస్ట్
గుజరాత్ సిఎంగా, ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారోత్సవ ఫొటోలు జోడింపు



# డబుల్ సంక్షేమం

- పింఛన్ల నుంచి ఆటో డ్రైవర్ల సేవ వరకు పథకాలు విజయవంతంగా అమలు చేశాం
- ఆరోగ్యాంధ్రప్రదేశ్ అనేది మా విధానం
- పెట్టుబడులొస్తున్నాయ్... ఉద్యోగాలు కల్పిస్తున్నాం
- డిఎస్సీ నోటిఫికేషన్‌తో టీచర్లను నియమించాం
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం
- సోషల్ మీడియాపై ప్రత్యేక దృష్టి
- మహిళలపై అసభ్యకర పోస్టులు పెడితే కఠినంగా వ్యవహరిస్తున్నాం
- అన్ని వర్గాల సంక్షేమం లక్ష్యంగా అడుగులు
- మీడియాతో ఇష్టాగోష్టిలో సీఎం చంద్రబాబు

**విజయవాడ, అక్టోబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి:** దేశంలో మరే రాష్ట్రంలో అమలు కాని స్థాయిలో రెట్టింపు సంక్షేమం ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అందుతోందని సిఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు. ఈ ఉదయం సిఎం చంద్రబాబు తన మజిలీ కార్యాలయంలో మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకం అమలు విజయవంతమైంది. అలాగే ప్రధాన ఎన్నికల హామీలుగా ఉన్న సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశాం. 'పేదల సేవలో' కార్యక్రమంలో 64 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఇంటివద్దే పంపిణీ చేస్తూ సంక్షేమ రాజ్యానికి కొత్త అర్థాన్ని ఇచ్చాం. తన బిడ్డ చదువుకోవాలని కలలుకనే పేదింటి తల్లులకు ఆర్థిక భరోసా ఇచ్చేందుకు 'తల్లికి వందనం' పథకాన్ని తీసుకువచ్చాం. రూ.10 వేల కోట్లతో పథకాన్ని అమలు చేశాం. అన్నదాత సుఖీభవ పథకంలో మొదటి విడతగా రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేలు, కేంద్రం రూ.2 వేలు కలిపి మొత్తం రూ.7 వేలు రైతుల ఖాతాల్లో వేశాం. 47 లక్షల మంది రైతులకు రూ.3,173 కోట్లు అందించాం. దీపం పథకంకింద ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఏటా రూ.2,684 కోట్లు ఖర్చు చేస్తున్నాం. ఇప్పటికి 2 కోట్ల రాయితీ సిలిండర్లు ఇచ్చాం. స్వాతంత్ర్య దినోత్సవంసందర్భంగా ఆర్టీసీ బస్సుల్లో ఆడబిడ్డలకు 'స్త్రీ శక్తి' పేరుతో ఉచిత ప్రయాణాన్ని కానుకగా ఇచ్చాం. 16,347 పోస్టులతో మెగా డిఎస్సీ నిర్వహించి నియామకాలు చేసాం. ప్రజలకు నాడు కునుకు లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశాం.

పేద ప్రజల ఆకలి తీర్చేందుకు అన్నా క్యాంటీన్లు తిరిగి తీసుకువచ్చాం. 204 అన్నా క్యాంటీన్లలో 5.16 కోట్ల మందికి రూ.5లకే కడుపునింపామన్నారు. దేవాలయాల్లో పనిచేస్తున్న నాయీ బ్రాహ్మణుల కనీస వేతనం రూ.25 వేలకు పెంచాం. దేవాలయ ట్రస్ట్ బోర్డుల్లో చోటు కల్పించాం. 40 వేల సెలూన్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. మేనిఫెస్టోలో చెప్పినట్లు కల్లు గీత కార్మికులకు 10 శాతం మద్యం దుకాణాలు, బార్‌లు కేటాయించాం. మత్స్యకారులకు వేట విరామ సమయంలో రూ.20 వేలు ఆర్థిక సాయాన్ని ఇస్తున్నాం. మత్స్యకారుల సేవలో పథకం ద్వారా 1,29,178 మందికి రూ.259 కోట్లు అందించాం. చేనేతకు అండగా హ్యాండ్లూమ్స్‌కు నెలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్స్‌కు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. ఎస్సీ సామాజిక వర్గాల్లో అంతరాలు తగ్గించేలా.. ఏ వర్గాన్ని నొప్పించకుండా, ఏ ఒక్కరూ నష్టపోకుండా ఎస్సీ వర్గీకరణతో వారి దశాబ్దాల ఆకాంక్ష నెర >>2

## ప్రజారోగ్యంపై స్పెషల్ ఫోకస్
కుప్పంలో పైలట్ ప్రాజెక్టుగా అమలు 2లో

## నారావారిపల్లెలో బాబు ఫ్యామిలీ
రామ్మూర్తినాయుడు సంవత్సరీక కార్యక్రమానికి హాజరు 2లో

# తిరుపతి టూ ఢిల్లీ ఎర్ర చందనం



ఎర్రచందనం పట్టివేత గురించి మీడియాకు వివరిస్తున్న పోలీసు అధికారులు

- ఎపి, ఢిల్లీ పోలీసుల సంయుక్త ఆపరేషన్
- ఇద్దరు స్మగ్లర్లు అరెస్టు, ఎర్రచందనం సీజ్
- ఢిల్లీ తుగ్లకాబాద్‌లో గోదాముల్లో సోదాలు
- రెడ్ శాండిల్స్ విలువ రూ. 11 కోట్లు పైమాటే
- ఎపి డిజిపి కార్యాలయం ప్రకటన విడుదల

**విజయవాడ,అక్టోబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి, ఢిల్లీ పోలీసుల సంయుక్త ఆపరేషన్‌లో భారీగా ఎర్రచందనం నిల్వలను పట్టుకున్నామని స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు.ఈ కథనాన్ని నిర్ధారిస్తూ ఎపి డిజిపి హరిష్‌కుమార్ గుప్తా కార్యాలయంనుంచి ఒక ప్రకటన విడుదల చేసారు. దిల్లీలో తుగ్లకాబాద్‌లోని గోదాములపై నిర్వహించిన దాడుల్లో సుమారు 10 టన్నుల దుంగలను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. పట్టుకున్న ఏ గ్రేడ్ చందనం విలువ సుమారు రూ. 11 కోట్ల విలువ ఉంటుందని ఈ సందర్భంగా పోలీసు అధికారులు వెల్లడించారు. హైదరాబాద్, ముంబైకి చెందిన ఇద్దరు ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్ట్ చేశామనీ, హరియాణాకు చెందిన మరో నిందితుడు పరారీలో ఉన్నాడని వివరించారు. ఎర్రచందనం తిరుపతి నుంచి ఢిల్లీకి అక్రమంగా తరలించినట్టు గుర్తించామని అధికారులు పేర్కొన్నారు. ఎపి, ఢిల్లీ పోలీసుల సంయుక్త ఆపరేషన్‌లో స్పెషల్ టాస్క్ ఫోర్స్ బృందం భారీగా ఎర్రచందనం నిల్వలను స్వాధీనం చేసుకుంది. ఎపి నుంచి దిల్లీకి తరలించిన సుమారు 10 టన్నుల ఎర్రచందనాన్ని సంబంధిత సమాచారంతో పట్టుకున్నారు.

ఢిల్లీలోని తుగ్లకాబాద్‌లో ఎర్రచందనం బయటపడింది. అంతేకాకుండా ఢిల్లీ, ఎపి పోలీసులు హైదరాబాద్, ముంబయికి చెందిన ఇద్దరు ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్టు చేశారు. పోలీసుల అదుపులో ఎర్రచందనం స్మగ్లర్లు ఇర్ఫాన్, అమిత్‌పవార్ ఉన్నారు. అయితే హరియాణాకు చెందిన మరో ఎర్రచందనం స్మగ్లర్ పరారీలో ఉన్నాడు. ఎర్రచందనం దుంగలను తిరుపతి నుంచి ఢిల్లీకి తరలించినట్లు సమాచారం.



మంగళవారం వెంకటాచలంలో మీడియాతో మాట్లాడుతున్న వెంకయ్య నాయుడు

## పార్టీ ఫిరాయింపుల చట్టానికి సవరణలు అవసరం
### మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

**వెంకటాచలం (నెల్లూరు), అక్టోబర్ 7, ప్రభాత వార్త :** సిజెఐపై జరిగిన దాడిని న్యాయ వ్యవస్థపై జరిగిన దాడిగా తాను భావిస్తున్నట్లు మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు అన్నారు. వెంకటాచలం స్వర్ణభారతి ట్రస్ట్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. న్యాయమూర్తి పై జరిగిన దాడి శోచనీయమని దాన్ని తాను గర్హిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇది ఎంత మాత్రం సమర్ధనీయం కాదని >>2

# పుర'పాలన' భేషుగ్గా ఉండాలి

- మౌలిక వసతుల కల్పనపై దృష్టిపెట్టాలి
- తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యంపై స్పెషల్ ఫోకస్
- అర్హులందరికీ టిడ్కో ఇళ్లు పంపిణీ చేయాలి
- మున్సిపల్ కమిషనర్ల వర్క్‌షాప్‌లో మంత్రి నారాయణ



**విజయవాడ,అక్టోబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:** పట్టణాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని మంత్రి నారాయణ అన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు సకాలంలో పూర్తయ్యేలా మున్సిపల్ కమిషనర్లు చొరవ తీసుకోవాలని సూచించారు.మున్సిపల్ కమిషనర్లు,ఇంజినీర్లతో ఆ శాఖ డైరెక్టర్ కార్యాలయంలో మూడు రోజుల పాటు వర్క్ షాప్ జరుగుతుంది. ఈ వర్క్ షాప్‌నకు మంత్రి నారాయణ హాజరయ్యారు. రాష్ట్రంలోని 77 మున్సిపాల్టీల కమిషనర్లు,ఇంజినీర్లతో మూడు రోజుల పాటు వేర్వేరుగా వర్క్ షాప్ జరగనుంది. మొదటి రోజు వర్క్ షాప్‌నకు 29 మున్సిపాల్టీల నుంచి అధికారులు హాజరయ్యారు. పట్టణాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఈవర్క్ షాప్‌లో ప్రధానంగా చర్చిం >>2

## సోదరిని ప్రేమించి పెళ్లిచేసుకున్నాడని యువకుడి హత్య
### గుంటూరులో ఘటన



మృతుడు గణేష్ (ఫైల్)

**గుంటూరు, అక్టోబరు 7 ప్రభాతవార్త ప్రతినిది :** సోదరిని ప్రేమించి వివాహం చేసుకున్నాడని కుర్రా గణేష్ అనే యువకుడిని యువతి సోదరుడు దారుణంగా హత్య చేసిన సంఘటన మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. గుంటూరు పొన్నూరు రోడ్డులో ఈ దారుణం జరిగింది. ఈ ఘటనలో యువతి సోదరుడుతో పాటు మరో ఇద్దరు యువకులు ఉన్నట్టు సమాచారం. తెనాలి రూరల్ మండలం కొలకలూరు గ్రామానికి చెందిన అంజలిదేవిని విద్యుత్ శాఖలో ఒప్పంద ఉద్యోగిగా పనిచేస్తున్న గణేష్ ప్రేమించి 12 రోజుల క్రితం పెళ్లిచేసుకున్నాడు. రక్షణ కావాలంటూ నల్లపాడు పోలీసులను ఆశ్రయించాడు. అప్పట్లో ఇద్దరి కుటుంబాలను పిలిచి మాట్లాడారు. అంతా సద్దుమణిగిందని భావించిన తరుణంలోనే తమకుమారుడిని దారుణంగా హతమార్చారని గణేష్ కుటుంబ సభ్యులు ఆరోపించారు. నాగ గణేష్‌ను పోలీస్ స్టేషన్లోనే చంపేస్తా అంటూ యువతి సోదరుడు దుర్గారావు హెచ్చరించాడని తెలిసింది. ఈ క్రమంలోనే గణేష్‌పై దుర్గారావు దాడి చేశాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గుంటూరు ప్రభుత్వ వైద్యశాల శవాగారానికి తరలించారు.

# 10 నుంచి రచ్చబండ

- మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై వైఎస్సార్సీపీ పోరు ఉధృతం
- ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ
- పార్టీ నేతలతో మాజీ సిఎం జగన్ సమావేశంలో కీలక నిర్ణయం
- 9న నర్సీపట్నం మెడికల్ కాలేజీని సందర్శించనున్న జగన్

**విజయవాడ,అక్టోబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** రచ్చబండ కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరిస్తామని వైఎస్సార్సీపీ అగ్రనేత, మాజీ సిఎం జగన్ వెల్లడించారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కనీసం ప్రతి పంచాయతీ నుంచి 500 మందితో సంతకాలు సేకరిస్తామన్నారు. మంగళవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ నేతలతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక విషయాలను వెల్లడించారు. అక్టోబరు 9న నర్సీపట్నం మెడికల్ కాలేజీని వైఎస్సార్సీపీ అధినేత జగన్ సందర్శించనున్నట్లు తెలిపారు. అక్టోబరు 10 నుంచి నవంబర్ 22వరకూ రచ్చబండ కార్యక్రమం చేపట్టనున్నామన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై కరపత్రాలు పంపిణీ చేయనున్నట్టు జగన్ చెప్పారు. అక్టోబరు 28న నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు ఉంటాయి. నియోజకవర్గ స్థాయిలో ఉన్న అధికారికి డిమాండ్ పత్రాలను సమర్పించాలి. జిల్లా కేంద్రాల్లో నవంబరు 12న ర్యాలీలు జరుగుతాయి.



ఒక జిల్లాలో నేను కూడా పాల్గొంటాను. నవంబరు 23న నియోజకవర్గ కేంద్రాల నుంచి సేకరించిన సంతకాలు జిల్లా కేంద్రానికి చేరుకుంటాయి. నవంబరు 24న సేకరించిన సంతకాలతో కూడిన వాహనాలను జిల్లా కేంద్రంలో జెండా ఊపి విజయవాడకు తరలిస్తారు. సేకరించిన ఈ సంతకాలు గవర్నర్‌కు అప్పగించే కార్యక్రమం >>2

## ఈసారి ట్రక్కులపై టారిఫ్
25శాతం సుంకాలు విధింపు
నవంబర్ 1 నుంచి అమలు
డొనాల్డ్ ట్రంప్ ప్రకటన 5లో

## 4 రైల్వే ప్రాజెక్టులకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్
మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్, ఛత్తీస్‌గఢ్‌లలో 18 జిల్లాల అనుసంధానం

# ఐటి సోదాల కలకలం

- తెలుగు రాష్ట్రాల్లో 25 చోట్ల అధికారుల తనిఖీలు
- రూ.300 కోట్ల దాల్ ట్రేడ్ స్కాంపై ఆరా
- కొనుగోళ్లు చేయకుండానే నివేదికలు... గుర్తింపు
- కీలక పత్రాలు స్వాధీనం.. కొనసాగుతున్న దాడులు

**సచివాలయం,అక్టోబర్ 7,ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా మరోపెద్ద పప్పుల దందా వెలుగులోకి వచ్చింది.సుమారు రూ.300కోట్ల విలువైన పప్పుల వ్యాపారంలో బారీ అవకతవకలు అక్రమ నగదు లావాదేవీలు జరిగినట్లు గుర్తించిన ఆదాయపు పన్ను మంగళవారం తెల్లవారు జామునే సోదాలు ప్రారంభించింది. విజయవాడ,గుంటూరు,విశాఖపట్నం,కర్నూలు,హైదరాబాద్ నగరాల్లో ఒకేసారి సోదాలు జరిగాయి.పప్పుల సరఫరా పేరుతో ప్రభుత్వ నిధులను మలచినట్లు అనుమానం వ్యక్తమవుతోంది. ఐటి శాఖాధికారులు రాష్ట్రంలోని 25ప్రదేశాల్లో సోదాలు జరిపారు.విశాఖలో హిందూ సాన్ ట్రేడర్స్,కర్నూల్లో వికేర్ గ్రూప్,గుంటూరులో మరికొన్ని ప్రముఖ పప్పు ట్రేడింగ్ కంపెనీలు దర్యాప్తు కిందకొచ్చాయి. ఒకేసారి పలు బృందాలు పనిచేయడంతో వ్యాపార వర్గాల్లో తీవ్ర కలకలం నెలకొంది.

గత ప్రభుత్వ హాయాంలో సివిల్ సప్లయిస్ శాఖ నుంచి టెండర్లు పొంది పెద్దమొత్తంలో పప్పులు సరఫరా చేశామని చూపించి వందల కోట్లు బిల్లు వేసుకున్నట్లు తెలిసింది.చెల్లింపులు అయిన తర్వాత సరఫరా చేయకపోవడం,తక్కువ నాణ్యత గల పప్పులు అందించడం కొన్ని చోట్ల సరఫరానే నిలిపి వేయడం వంటి అంశాలపై అధికారులు విచారణ చేస్తున్నారు.

**ఎన్నికల సమయంలో భారీ క్యాష్ ఉపసంహారణలు**

దర్యాప్తులో ఐటి అధికారులు 2024ఎన్నికల ముందు పెద్దమొత్తం నగదు ఉపసంహారణలు జరిగినట్లు గుర్తించారు.ఈ లావాదేవీల వెనుక రాజకీయ సంబంధాలు ఉన్నాయా? అనే కోణంలో కూడా ఐటి వర్గాలు ఆరా తీస్తున్నాయి. ఐటి దాడుల తర్వాత సివిల్ సప్లైస్ శాఖలోనూ చురుగ్గా కదలికలు ప్రారంభమయ్యాయి.ఏప టెండర్లు ఎవరికిచ్చారు?చెల్లింపులు ఎప్పుడు జరిగాయి.? అనే వివరాలను అధికారులు తేలుస్తున్నారు.

**రాజకీయ వర్గాల్లో చర్చ**

ఈ దాడులతో రెండు రాష్ట్రాల రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది.ఎవరి అనుమతితో ఈ టెండర్లు కుదిరాయి? ఎవరి మార్గదర్శకత్వంలో చెల్లింపులు జరిగాయి అనేప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. పలు కంపెనీలు పన్ను ఎగవేత,బోగస్ సరఫరా,హవాలా లావాదేవీల్లో నిమగ్నమైనట్లు ఆధారాలు లభించాయి.పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తాం

08-10pg2exHMNWJQER.qxd:08-10pg2exHMNWJQER.qxd 1/1/02 6:02 AM Page 1





మంగళవారం ఆది కవి వాల్మీకి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న సిఎం చంద్రబాబు

# ఆదికవి వాల్మీకికి సిఎం చంద్రబాబు నివాళి

**విజయవాడ,అక్టోబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:** మహర్షి,ఆది కవి వాల్మీకి జ్ఞానం సముపార్జనకు పరిమితి లేదని నిరూపించిన మహనీయుడని సిఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలియజేశారు.తన వ్యక్తిగత కార్యాలయంలో వాల్మీకి చిత్రపటానికి సిఎం చంద్రబాబు ఘన నివాళిని అర్పించారు.ఈ సందర్భంగా సోషల్ మీడియా ఎక్స్ వేదికగా సిఎం స్పందిస్తూ.. సృష్టి ఉన్నంత కాలం వాల్మీకి జీవితం స్ఫూర్తిని ఇస్తూనే ఉంటుంది. జ్ఞానం సముపార్జనకు పరిమితిలేదని నిరూపించిన మహనీయుడు వాల్మీకి మహర్షి అని సిఎం చంద్రబాబు కొనియాడారు.సంస్కృతంలో ఆదికవి, పవిత్ర రామాయణ ఇతిహాస రచయిత, మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా సకల జనులకు శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను. జ్ఞానం సముపార్జనకు పరిమితిలేదని నిరూపించిన మహనీయుడు వాల్మీకి మహర్షి. పరిస్థితుల ప్రభావం కారణంగా కిరాతకుడిగా వ్యవహరించినా తపస్సుతో మహనీయుడుగా మారి ప్రపంచానికే జ్ఞాన జ్యోతిని చూపించిన కారుణ్యమూర్తి ఆయన. మహర్షి వాల్మీకి జీవితం ఈ సృష్టి ఉన్నంత కాలం స్ఫూర్తినిస్తూనే ఉంటుంది. ఆచంద్రతారార్కం నిలబడిపోయే మహర్షి వాల్మీకి కీర్తిప్రతిష్టల్ని ఆయన జయంతి సందర్భంగా స్మరించుకోవడం మన పూర్వజన్మ సుకృతం. వాల్మీకి మహాకవి విరచిత రామాయణ ఇతిహాసం.. సదా అనుసరణీయం.. ఆదర్శప్రాయమన్నారు. అఖండ భారతావనికి ఆదర్శప్రాయుడై నిలిచిన.. లోకభిరాముని దివ్యచరితను లోకొత్తరం చేసిన ఆదికవి వాల్మీకి మహర్షి అని తెలిపారు. కృషి ఉంటే మనుషులు.. రుషులవుతారు.. మహాపురుషులవుతారన్న మాటలకు వాల్మీకి మహర్షి జీవితం ఒక ప్రత్యక్ష నిదర్శనమని చెప్పుకొచ్చారు. ఆ మహనీయునికి ఘన నివాళిగా రాష్ట్ర పండుగగా వాల్మీకి జయంతిని నిర్వహించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు.

# సవీందర్ రెడ్డిపై తదుపరి చర్యలొద్దు

## - సిబిఐకి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

**విజయవాడ,అక్టోబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:** సోషల్ మీడియా యాక్టివిస్టు సవీందర్‌రెడ్డి వ్యవహారంలో సిబిఐ తదుపరి కార్యాచరణ చేపట్టొద్దని సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. సవీందర్‌రెడ్డిని అక్రమంగా అరెస్టు చేయడంపై దాఖలైన హెబియస్ కార్పస్‌పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీంకోర్టు మంగళవారం విచారణ జరిపింది. ఏపీ హైకోర్టు ఉత్తర్వులను సుప్రీంకోర్టులో వ్యక్తిగత హోదాలో సవాలు చేశారు దర్యాప్తు అధికారి గన్నవరపు శ్రీనివాసరావు. ఈ పిటిషన్‌పై జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ విచారణ చేపట్టారు. సామాజిక మధ్యమాల్లో పోస్టు పెట్టినందుకు అక్రమంగా అరెస్టు చేశారని హైకోర్టులో సవీంద్రరెడ్డి భార్య లక్ష్మీ ప్రసన్న పిటిషన్ దాఖలు చేశారు. సవీంద్రరెడ్డిని అరెస్టు చేసింది.. గంజాయి కేసులో అరెస్టు చేశారని సుప్రీంకోర్టుకు ఏపీ ప్రభుత్వం, దర్యాప్తు అధికారి తరపు న్యాయవాదులు నివేదించారు. ఒక రాజకీయ పార్టీకి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టాడని అరెస్టు చేసి... తర్వాత గంజాయి కేసులో ఇరికించారని సవీంద్రరెడ్డి తరపు న్యాయవాది న్యాయస్థానానికి తెలిపారు. అదే విషయాన్ని హైకోర్టు పరిశీలించిన తర్వాతే సీబీఐ విచారణకు ఆదేశించిందని న్యాయవాది పేర్కొన్నారు. దర్యాప్తు అధికారి వ్యక్తిగత హోదాలో పిటిషన్ ఫైల్ చేశారని, ఇది నిబంధనలకు విరుద్ధమని సవీంద్రరెడ్డి న్యాయవాది వివరించారు.గంజాయి కేసులో అరెస్టు చేస్తే... దానికి రాజకీయ కారణాలు అన్వయిస్తున్నారని ఏపీ ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్ర న్యాయస్థానానికి తెలిపారు. ఇరువురి వాదనలు పరిగణనలోకి తీసుకుని జస్టిస్ ఎంఎం సుందరేష్ ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేయడంతోపాటు... సిబిఐ తదుపరి కార్యచరణ చేపట్టవద్దని ఆదేశించింది ధర్మాసనం. ప్రతివాదులుగా ఏపీ ప్రభుత్వం, డిజిపి, సిబిఐ, రిలయన్స్ జియో సంస్థతో పాటు... మొత్తం 11 మందిని ఈ కేసులో దర్యాప్తు అధికారి చేర్చారు. ఈ కేసులో పిటిషన్ దాఖలు చేసేందుకు ఎపి ప్రభుత్వానికి అనుమతి ఇచ్చింది ధర్మాసనం. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణ త్వరలోనే చేపడతామని సుప్రీంకోర్టు వాయిదా వేసింది.

# పుర'పాలన' భేషుగ్గా ఉండాలి

>> చారు. 2029 లోగా పూర్తి చేయాల్సిన అభివృద్ధి ప్రాజెక్ట్‌లపై అధికారులకు పలు సూచనలు చేసారు. ఆ తర్వాత పట్టణాభివృద్ధిపై అధికారులకు మంత్రి నారాయణ దిశానిర్దేశం చేసారు.మున్సిపాల్టీల్లో ఘన,ద్రవ వ్యర్థాల నిర్వహణ,డ్రైనేజి,రోడ్లు,వీధిదీపాల నిర్వహణ పక్కాగాచేపట్టాలని మంత్రి అధికారులకు సూచించారు. రాష్ట్రంలో పేరుకుపోయిన లెగసీ వేస్ట్ 85 లక్షల మెట్రిక్ టన్నులు ఇప్పటికే తొలగించగా.. మరో 20 లక్షల టన్నుల లెగసీ వేస్ట్‌ను డిసెంబరు నెలాఖరుకు తొలగిస్తామన్నారు. జనవరి నుంచి ఘన వ్యర్థాలు పూర్తిగా ప్రాసెస్ చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే ప్రస్తుతం ఉన్న రెండు వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లలకు అదనంగా కొత్తగా మరో 6 ప్లాంట్లను ఏర్పాటుచేస్తున్నామని. ఇవన్నీ పూర్తయితే రాష్ట్రంలోని మున్సిపాల్టీలు డంపింగ్ యార్డ్ రహితంగా మారతాయన్నారు.

**ద్రవ వ్యర్థాల నిర్వహణ అత్యంత కీలకం: మంత్రి నారాయణ**

ప్రతిరోజూ ఇళ్లలో ఉపయోగించిన నీటితో పాటు వర్షపు నీరు కోసం కాలువల నిర్మాణం చేపడుతున్నామన్నారు. అమృత్ పథకం 2 ద్వారా మున్సిపాల్టీల్లో రాబోయే రెండేళ్లలో 90 శాతం ఇళ్లకు తాగునీరు అందించేలా ముందుకెళ్తున్నామన్నారు..ఇక డ్రైనేజిలు,రోడ్లు,వీధి దీపాల కోసం వివిధ పథకాల నిధులతో పాటు మున్సిపాల్టీల నిధులు వినియోగించాల్సి ఉందన్నారు.ప్రాధాన్యతా క్రమంలో ఈ అభివృద్ధి పనులను పూర్తి చేయాలి..అమృత్,ఆసియన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఇన్వెస్ట్ మెంట్ బ్యాంక్ ,అర్బన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ నిధుల ద్వారా డ్రింకింగ్ వాటర్,డ్రైనేజి నిర్మాణాలు చేపడుతున్నామని తెలిపారు. మరోవైపు మున్సిపాల్టీల్లో టిడ్కో ఇళ్ల నిర్మాణం,ప్రస్తుత పరిస్థితిపైనా అధికారులకు పలు సూచనలు చేసారు. నిర్మాణాలు పూర్తవుతున్న ఇళ్లను ప్రతి శనివారం లబ్ధిదారులకు కేటాయించాలని ఆదేశించారు. వచ్చే జూన్ నాటికి టిడ్కో ఇళ్ల నిర్మాణం వంద శాతం పూర్తి చేయాలని సూచించారు. బుధవారం,గురువారం మరికొన్ని మున్సిపాల్టీల అధికారులతో జరిగే వర్క్ షాప్‌లోనూ మంత్రి నారాయణ పాల్గొన్నారు. ఈ వర్క్ షాప్‌లో మున్సిపల్ శాఖ డైరెక్టర్ సంపత్ కుమార్,టిడ్కో ఎండీ సునీల్ కుమార్ రెడ్డి,ప్రజారోగ్య విభాగం ఇంజినీర్ ఇన్ చీఫ్ ప్రభాకర రావు పాల్గొన్నారు.

# సవరణలు అవసరం

>> ఆయన అన్నారు. దేశంలో పార్టీ ఫిరాయింపులు పెరిగాయని ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు చేటు అని వెంకయ్య నాయుడు అన్నారు. ఈ సమస్య ఈనాటిది కాదని దాదాపు అన్ని రాష్ట్రాల్లో ఉందని ఆయన అన్నారు. పార్టీ ఫిరాయించిన వారు తాము గెలిచిన పార్టీకి పదవికి రాజీనామా చేయాలన్నారు. లేదంటే వారిని పదవికి అనర్హులుగా ప్రకటించేలా 10 వ షెడ్యూల్ ను సవరించాలని ఆయన సూచించారు. లేదంటే ప్రభుత్వాలు కూలిపోయి రాష్ట్రాల్లో అస్థిరత నెలకొంటుందని తద్వారా ఆర్థిక భారం కూడా పెరుగుతుందని నాయుడు చెప్పారు. ఇది దేశ రాజకీయాల్లో ఆందోళన కలిగించే విషయమని ఆయన అభిప్రాయపడ్డారు. ఉచిత పథకాలు అభివృద్ధి నిరోధకాలని ఆయన అన్నారు. రాజకీయ పార్టీలు తమ ఉనికి కోసం పోటీపడి ఉచిత పథకాలను ప్రకటించడమే కాకుండా అమలు చేస్తున్నాయని వెంకయ్య నాయుడు అన్నారు. ప్రజలకు భారమైన విద్య, వైద్యం ఉచితంగా అందించగలిగినప్పుడే సమాజంలో అసమానతలు రూపు మాపవచ్చన్నారు. కోర్టులు కేసుల విషయంలో వాయిదాలు ఎక్కువగా వేసి తీర్పులు జాప్యం జరిగే విధంగా వ్యవహరిస్తున్నాయన్నారు. కేసుల విచారణలో జాప్యం జరగకుండా ఉండాలంటే మరిన్ని అదనపు కోర్టులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వెంకయ్య నాయుడు అభిప్రాయపడ్డారు.

# 'సిజెఐ గవాయ్‌పై దాడిని ఖండించాలి'

**విజయవాడ, అక్టోబరు 7, ప్రభాతవార్త :** సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్‌పై అగ్రవర్ణాల వారు చెప్పుతో దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని రిపబ్లిక్ అని పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కన్వీనర్ పేరం శివ నాగేశ్వరరావు గౌడ్ తీవ్రంగా ఖండించారు. ఇటువంటి ఘటనలు పునరావృ తం కాకుండా తీవ్రంగా శిక్షి ంచాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో నీటి అవసరత దృష్ట్యా చెక్ డ్యాముల నిర్మాణం అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కన్వీనర్ పేరం శివ నాగేశ్వరరావు గౌడ్ ఆధ్వర్యంలో గాంధీనగర్ స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత చీఫ్ జస్టిస్ గవాయ్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇలాంటి ఘటనలు ఇంకెప్పుడు జరగకుండా దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇది న్యాయ వ్యవస్థకే సిగ్గుచేటన్నారు.

సుప్రీం కోర్టు జడ్జికే రక్షణ కరువైందని ప్రజలు వారి మనోవేదనకు గురయ్యారన్నారు. గత 180 ఏళ్ల చరిత్రలో వరుసుగా 3 లేదా 4 సంవత్సరాలు వర్షాలు పడకపోవడం వల్ల కరువు తాండవించిన ఘటనలు ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలోనే నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం జరిగిందన్నారు. రాజధాని అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో నీటి అవసరం పెరిగిందన్నారు. లక్షల క్యూసెక్కుల నీరు వర్షాకాలంలో సముద్రం పాలవుతుందన్నారు. బిజెపి ఆధ్వర్యంలో నదులు అనుసంధానం జరుగుతుందన్నారు. కానీ రాష్ట్రంలో నీటి ప్రాజెక్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అశ్రద్ధ వహిస్తుందన్నారు. జగ్గయ్యపేట నుండి కృష్ణానదిపై చెక్ డ్యాముల నిర్మాణం ద్వారా నీటి లభ్యత పెంచుకోవచ్చు అన్నారు. ఈ విషయమై ప్రభుత్వానికి అనేక మార్లు వినతి పత్రాలు ఇచ్చామన్నారు. అయినా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించలేదన్నారు. యుద్ధ ప్రాతిపదికన ప్రాజెక్టుల నిర్మాణం చేయాలని విజ్ఞప్తి చేశారు. లేకుంటే రిపబ్లిక్ అన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు చేయాల్సిన పరిస్థితి వస్తుందన్నారు.



మంగళవారం నారావారిపల్లెలో రామ్మోహన్‌నాయుడు సమాధివద్ద చంద్రబాబు కుటుంబసభ్యుల నివాళి

# నారావారిపల్లెలో బాబు ఫ్యామిలీ

## రామ్మూర్తినాయుడు సంవత్సరిక కార్యక్రమానికి హాజరు

**చంద్రగిరి, అక్టోబరు 7 ప్రభాతవార్త:** దివంగత మాజీ ఎంఎల్ఎ నారా రామ్మూర్తి నాయుడు సంవత్సరిక (11వ నెల విస్తరి) కార్యక్రమం (మొదటి వర్ధంతి)బ్రాహ్మణులు హైందవ సంప్రదాయ పద్ధతిన జరిపించారు. తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, నారావారిపల్లిలోని తమ నివాసంలో మంగళవారం జరిగిన సంవత్సరిక కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా భువనేశ్వరీ, నారా లోకేష్ హాజరై ఆద్యంతం కార్యక్రమాన్ని తిలకించి, నివాళులర్పించారు. సినీ హీరో, రామ్మూర్తి నాయుడు తనయుడు నారా రోహిత్, నారా గిరీష్‌లు సంయుక్తంగా తండ్రి సంవత్సరిక కార్యక్రమంలో సంతర్పణలు సమర్పించారు. అనంతరం స్మృతివనం వద్దకు చేరుకున్న చంద్రబాబు, భువనేశ్వరీ, లోకేష్, రోహిత్, గిరీష్, కుటుంబ సభ్యులు దివంగత నారా రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, కర్పూరహారతులిచ్చి, నివాళులర్పించారు. ఈ వేడుకలకు పెద్ద ఎత్తున నారావారి బంధుమిత్రులు హాజరై దివంగత నారా రామ్మూర్తి నాయుడుకు నివాళులర్పించారు.

# చార్జిషీట్ వేయడానికి ఇంకెన్నాళ్లు కావాలి?

## నల్లపాడు పోలీసుల తీరుపై హైకోర్టు అసంతృప్తి

**విజయవాడ,అక్టోబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:** గుంటూరు జిల్లా నల్లపాడు పోలీసులపై ఎపి హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది.ఓ యువతి అనుమానాస్పద మృతి కేసులో దర్యాప్తు పూర్తి చేసినప్పటికీ అభియోగపత్రం/తుది నివేదికను సంబంధిత కోర్టులో దాఖలు చేయకపోవడంపై నల్లపాడు పోలీసుల వ్యవహార సరళి సరిగ్గా లేదని వ్యాఖ్యానించింది. భవనంపై నుండి పడిపోయినట్లు అనుమానాస్పద పరిస్థితులో చనిపోయిన మృతురాలే వాంగ్మూలం ఇచ్చినట్లు పోలీసులు కొత్త కథ అల్లారని పేర్కొంది. ఆస్పత్రికి తీసుకొచ్చే సమయానికి ఆ యువతి మృతి చెందితే ఆమె మరణ వాంగ్మూలాన్ని ఎవరు ఎలా నమోదు చేశారని పోలీసులను ప్రశ్నించింది. కోర్టులన్నా, కోర్టు ఉత్తర్వులన్నా,సిబ్బందన్నా పోలీసులకు గౌరవం లేదని ఘాటుగా వ్యాఖ్యానించింది. పోలీసులు దాఖలు చేసిన అఫిడవిట్‌ను పరిశీలించి వాదనలు వినిపించేందుకు పిటీషనర్ తరపు న్యాయవాదికి సమయం ఇస్తూ విచారణను ఈ నెల 10కి వాయిదా వేసింది. న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్ సోమవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. గుంటూరు జిల్లా బుడంపాడు సెయింట్ మేరీ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో పాలిటెక్నిక్ మొదటి సంవత్సరం చదువుతున్న గర్నెపూడి శ్రావణసంధ్య (17) కళాశాల వసతి గృహం లోని 4వ అంతస్థు నుంచి పడిపోయారని వార్డెన్ నుండి తల్లిదండ్రులకు 2017 ఫిబ్రవరి 28న ఫోన్‌కాల్ అందింది. ఈ వ్యవహారంపై నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. వారు దర్యాప్తు సక్రమంగా చేయడం లేదని సిబీఐ లేదా సిఐడికి కేసు ఇవ్వాలని మృతురాలి తల్లి జయలక్ష్మి 2017 జులైఊలో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇటీవల వ్యాజ్యంపై విచారణ జరిపిన హైకోర్టు...దర్యాప్తును సీబీఐకి ఇవ్వడానికి ఇది సముచితమైన కేసు అని అభిప్రాయపడింది. సోమవారం జరిగిన విచారణలో పోలీసుల తరపున హోం శాఖ జీపీ జయంతి వాదనలు వినిపిస్తూ కేసు దర్యాప్తు పూర్తి చేశామని తెలిపారు. అలా అయితే ఛార్జిషీట్ ఎందుకు వేయలేదని న్యాయమూర్తి ప్రశ్నించారు. హైకోర్టులో వ్యాజ్యం పెండింగ్‌లో ఉన్న కారణంగా దాఖలు చేయలేదని జిపి బదులివ్వగా అభియోగపత్రం దాఖలు చేయకూడదంటూ కోర్టు నుంచి నిషేధ ఉత్తర్వులు ఏమీ లేవు కదా అని పోలీసులను న్యాయమూర్తి ప్రశ్నించారు.

# సిజెఐపై దాడిని ఖండించిన సిఎం, డి.సిఎం

**విజయవాడ,అక్టోబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:** సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ పై కోర్టులో జరిగిన దాడిని సిఎం, డి.సిఎంలు ఖండించారు. చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్‌పై కోర్టులో జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తునట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో చేసిన పోస్టులో ఇటువంటి చర్యలు ఆమోదయోగ్యం కాదని, నాగరిక, ప్రజాస్వామ్య సమాజంలో వాటికి స్థానం లేదని పేర్కొన్నారు. మన న్యాయవ్యవస్థ గౌరవాన్ని నిలబెట్టడం ప్రజాస్వామ్యంలో ప్రథమ కర్తవ్యమన్నారు.

**దాడికి యత్నించడాన్ని ఖండిస్తున్నాం: డి.సిఎం పవన్**

సుప్రీంకోర్టు సిజెఐపై కోర్టు లోపల దాడికి జరిగిన ప్రయత్నాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నట్లు డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. సనాతన జ్ఞానం వ్యవహార (చట్టానికి కట్టుబడి ఉండటం), రాజ్యాంగబద్ధమైన చట్టానికి లోబడి ఉండాలని కోరుతుందన్నారు.

**దాడి సిగ్గుచేటు : లోకేష్**

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి జరగడం సిగ్గుచేటని విద్యాశాఖ మంత్రి లోకేష్ పేర్కొన్నారు. న్యాయవ్యవస్థను బెదిరించే ఇటువంటి ప్రయత్నాలకు ప్రజాస్వామ్యంలో స్థానం లేదని, వాటిని కఠినంగా ఎదుర్కోవాలని ఆయన పేర్కొన్నారు.

**అత్యున్నత న్యాయ సంస్థకు అవమానం: జగన్**

ఇది ఒక వ్యక్తిపై జరిగిన దాడి కాదని, అత్యున్నత న్యాయ సంస్థకు జరిగిన అవమానమని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేర్కొన్నారు.

**సనాతనం పేరుతో దాడి : ఆలిండియా లాయర్స్ యూనియన్ ఖండన**

సుప్రీం కోర్టు సిజెఐ గవాయ్ పై కోర్టులో దాడికి యత్నించడాన్ని న్యాయ వ్యవస్థ, రాజ్యాంగంపై జరిగిన దాడిగానే భావించాల్సి ఉంటుందని ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలు) నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర రాజేంద్రప్రసాద్, రాష్ట్ర అధ్యక్ష, జనరల్ సెక్రటరీలు కె కుమార్, ఎన్ మాధవరావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఘటనను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

# మోహిత్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్ కొట్టివేత

**విజయవాడ,అక్టోబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో వైసీపీ నేత చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని హైకోర్టును ఆశ్రయించారు.. ఈ మేరకు మోహిత్ రెడ్డి పిటిషన్‌పై మంగళవారం విచారణ జరిగింది. విచారణ చేపట్టిన న్యాయస్థానం ముందస్తు బెయిల్ మంజూరు చేసేందుకు నిరాకరించింది. సుదీర్ఘ వాదనల అనంతరం ఇవాళ ముందస్తు బెయిల్ పిటీషన్‌ను హైకోర్టుకొట్టివేసింది. మద్యం కుంభ కోణంకేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ మోహిత్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. తుడా ఛైర్మన్‌గా ఉండగా మద్యం ముడుపులు తరలించేందుకు అధికార వాహనాలు వాడారనేది తనపై ఆరోపణలు ఉన్నాయి. తన ప్రతిష్ఠను దిగజార్చేందుకు కేసులో ఇరికించారని, దర్యాప్తుకు సహకరిస్తానని, కోర్టు విధించే షరతులకు కట్టుబడి ఉంటానని మోహిత్‌రెడ్డి తెలిపారు. ఈ అంశాలు పరిగణనలోకి తీసుకొని తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని హైకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు ఇవాళ విచారణ చేపట్టి న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేసింది.

# ప్రజారోగ్యంపై స్పెషల్ ఫోకస్

## నేటినుంచి 45 రోజుల పాటు శిబిరాలు

**కుప్పం, అక్టోబరు 7 ప్రభాతవార్త :** సిఎం చంద్రబాబునాయుడు తన సొంత నియోజకవర్గం కుప్పంలో ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్న విషయం విదితమే. ఇప్పటికే కుప్పం ప్రజల సౌకర్యార్థం రాష్ట్రంలోనే తొలిసారిగా టాటా డిజిటల్ నెర్వ్ సెంటర్ (డిఐఎన్‌సి)ను ప్రారంభించారు. ఇప్పుడు మరో మారు కుప్పంలో సార్వత్రిక ఆరోగ్య పరీక్షలు పేరిట మరో కార్యక్రమానికి శ్రీకారంచుట్టారు. బుధవారం నుంచి కుప్పం నియోజకవర్గంలో 45 రోజులపాటు వైద్య శిబిరాలు నిర్వహిస్తారు.కుప్పం నియోజక వర్గ ంలోని తొమ్మిది పిహెచ్‌సి కేంద్రాలు, కుప్పం ఏరియా ఆస్పత్రిలో ఈ శిబిరాలు నిర్వహిస్తారు. ప్రజలకు బిపి, చక్కెర వా ్యధి, కొలెస్ట్రాల్, మూత్రపిండాలు, కాలేయం పరీక్షలు,సిబిసి పరీక్షలతో పాటు రక్తాన్నిసేకరించి 47 రకాల రక్త, ఇతర వైద్య పరీక్షలు చేయనున్నారు. తద్వారా ఎవరెవరికి ఏయే వ్యాధులు ఉన్నాయో గుర్తించి తదనంతరం వారికి అవసరమైన వైద్య చికిత్సలు నిర్వహించనున్నారు. ఈ శిబిరాలకు హాజరయ్యే ప్రజల ఆరోగ్య వివరాలన్నీ డిజిటలైజ్ చేయనున్నారు. వీటిని కేంద్ర ప్రభుత్వం యొక్క అభా కార్డుతో అనుసంధానం చేస్తారు. సుమారు తొంభై వేలమందికి వైద్య పరీక్షలు చేయాలని నిర్ణయించారు. కాగా కుప్పం ప్రాంతంలోని ప్రజల సౌకర్యార్థం ఇదివరకే సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో బసవతారకం ఇండో - అమెరికన్ కేన్సర్ ఇనిస్టిట్యూట్ ఛైర్మన్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సహకారంతో గత నెలలో ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించిన విషయం విదితమే. ఏది ఏమైనా కుప్పం ప్రజల ఆరోగ్యంపై సిఎం చంద్రబాబునాయుడు ప్రత్యేక దృష్టి సారించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# డబుల్ సంక్షేమం

>> వేర్చాం. 'అడవితల్లి బాటలో' కార్యక్రమం ద్వారా రూ.1,000 కోట్లతో రోడ్ల నిర్మాణం చేపట్టాం. మారుమూల గిరిజన ప్రాంతాలను ప్రధాన రహదారులతో కనెక్ట్ చేస్తున్నాం. ఇమామ్‌లకు రూ.10,000, మోజన్లకు రూ.5,000 చొప్పున గౌరవవేతనం ఇస్తున్నాం అని వివరించారు.భావ ప్రకటనా స్వేచ్ఛ పేరుతో సోషల్ మీడియాలో మహిళలపై అసభ్యకర పోస్టులు పెడితే కఠినంగా వ్యవహరిస్తున్నాం. మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడుతున్నాం. 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తాం. కేంద్ర ప్రభుత్వం రూ.12,157 కోట్ల నిధులు విడుదల చేసి సకాలంలో పనులు జరిగేందుకు సహకరించింది. ప్రకాశం జిల్లాను కరువు నుంచి బయటపడేసే వెలుగొండ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం. వచ్చే ఏడాది జులై కల్లా సాగునీరు ఇచ్చేలా ప్రాజెక్టు పనులు చేస్తున్నాం. రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు గోదావరి వృథా జలాలను పోలవరం నుంచి బనకచర్లకు మళ్లించాలని నిర్ణయించాం. సముద్రంలోకి వృథాగా పోయే నీటినే వినియోగిస్తాం. ఈ ప్రాజెక్టుతో ఏ రాష్ట్ర నీటి ప్రయోజనాలకు నష్టం వాటిల్లదు. ఎవరూ అభ్యంతరం చెప్పాల్సిన అవసరం లేదు. వరదలు వచ్చినప్పుడు ఎగువ రాష్ట్రాలు నీటిని విడుదల చేస్తే దిగువ రాష్ట్రంగా ఆ నష్టాలను, కష్టాలను భరిస్తున్నాం. దిగువ రాష్ట్రంగా అదే వరద నీటిని వాడుకుంటామంటే అభ్యంతరాలు ఎందుకు? వరదను భరించాలి కానీ, వరద నీటితో ప్రయోజనం పొందకూడదంటే ఎలా కుదురుతుంది? గ్రామీణ ప్రాంతాల్లో 4,000 కిలోమీటర్ల సీసీ రోడ్లు, 250 కిలోమీటర్ల బీటీ రోడ్లు నిర్మించాం. 2028 నాటికి 'జల జీవన్ మిషన్' కింద ప్రతి పల్లెకు, ప్రతి గడపకు సురక్షిత మంచినీరు అందిస్తాం. ఆరోగ్యాంధ్రప్రదేశ్ అనేది మా విధానం. ప్రివెంటివ్, క్యూరేటివ్, కాస్ట్ ఎఫెక్టివ్, రియల్ టైమ్ మానిటరింగ్ విధానాలతో ప్రజారోగ్యానికి సంజీవనిగా వైద్యశాఖను తీర్చిదిద్దాం. మానవత్వంతో స్పందించి సీఎం సహాయ నిధి నుంచి ఇప్పటివరకూ రూ.552 కోట్లు అందించాం.

రాష్ట్రానికి గ్రోత్ ఇంజిన్లుగా నగరాలు, పట్టణ ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నాం. భవన నిర్మాణాలకు అనుమతులు సులభతరం చేశాం. 100 గజాల్లోపు స్థలాల్లో ఎటువంటి బిల్డింగ్ ప్లాన్ లేకుండానే ఇంటిని నిర్మించుకునే అవకాశాన్ని కల్పించాం. ఎపి బ్రాండ్‌ను పునరుద్ధరించటమే కూటమి ప్రభుత్వ ఆశయం. పారిశ్రామికవేత్తలకు నమ్మకాన్ని కలిగించి తిరిగి రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చేలా కృషి చేస్తున్నాం. ఇప్పటి వరకు 9 స్టేట్ ఇన్వెస్టిమెంట్ ప్రమోషన్ బోర్డు సమావేశాలు నిర్వహించాం.113 ప్రాజెక్టులకు సంబంధించి రూ.5.94 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపాం. వీటి ద్వారా 5.56 లక్షల ఉద్యోగాలు వస్తాయి. దేవాలయాలు సంస్కృతికి చిహ్నాలు, ఆధ్యాత్మిక కేంద్రాలు.. 6 వేలకు పైగా ఆలయాల్లో నిత్యం ధూపదీప నైవేద్యాలకు రూ.10 వేల చొప్పున నిధులు విడుదల చేస్తున్నాం. అర్చకుల వేతనాల్ని రూ.15 వేలకు పెంచాం. ఆలయాల్లో అన్యమతస్తులు లేకుండా చూస్తున్నాం. ఉచిత ఇసుకు విధానం అమలు చేసి.. భవన నిర్మాణ రంగాన్ని నిలబెట్టాం. ఇప్పటివరకు 1.5 కోట్ల మెట్రిక్ టన్నుల ఇసుక అందించాం. ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకునే మద్యం పాలసీని రూపొందించాం. నాణ్యమైన, బ్రాండెడ్ మద్యం విక్రయాలు జరిగేలా చూస్తున్నాం.నవ్యాంధ్రకు దిగ్గజ ఐటీ కంపెనీలైన గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయి. ప్రజాపాలనలో సాంకేతికతను విస్తృతం చేశాం. వాట్సప్ గవర్నెన్స్-మన మిత్ర ద్వారా పరిపాలనలో కొత్తదనాన్ని తీసుకువచ్చాం. 700 పౌర సేవలు వాట్సప్ గవర్నెన్స్ ద్వారా అందిస్తున్నామని తెలిపారు. అనంతరం ఆయన నారా వారి పల్లె గ్రామానికి తన తమ్ముని సంవత్సరీకాల్లో పాల్గొనేందుకు వెళ్లారు.

# 10 నుంచి రచ్చబండ

>> తదుపరి జరుగుతుంది అని వైఎస్ జగన్ తెలిపారు. వైఎస్సార్సీ హయాంలో విద్యార్థుల డ్రాపౌట్లు లేవు. కూటమి పాలనలో ప్రభుత్వ స్కూళ్లలో ఐదు లక్షల మంది విద్యార్థులు తగ్గిపోయారు. రైతులు ఎరువుల కోసం రోడ్డెక్కుతున్నారు. ఎరువుల పంపిణీలో కూడా స్కాంలు జరుగుతున్నాయి. దళారీలతో చేతులు కలిపారు. ప్రజారోగ్య వ్యవస్థను పూర్తిగా దెబ్బతీశారు. పేదలను ఇంకా అన్యాయం చేస్తున్నారు. వారిని మరింత పేదరికంలోని నెడుతున్నారు అని జగన్ మండిపడ్డారు.

భవిష్యత్తులో కూడా ఉచితంగా నాణ్యమైన వైద్యం అందనీయకుండా కూటమి ప్రభుత్వం చేస్తున్నదని విమర్శించారు. ప్రతి జిల్లాల్లో గవర్నమెంటు కాలేజీ ఉండాలన్న సంకల్పంతో వైఎస్సార్సీ హయాంలో 17 మెడికల్ కాలేజీలు పెట్టాం. ప్రభుత్వం స్కూళ్లు, ఆస్పత్రులు, బస్సులు ఎందుకు నడుపుతుంది? అలా చేయకపోతే ప్రైవేటు వాళ్లు ప్రజలను దోచుకుంటారు. ఇవి నడపకపోతే ప్రజలు తీవ్రంగా నష్టపోతారు. ఈ విషయాన్ని ప్రజలకు బాగా అర్థమయ్యేలా చెప్పాలి అని జగన్ సూచించారు. అమరావతికి 50వేల ఎకరాలు సరిపోవని, మరో 50వేల ఎకరాలు సిఎం చంద్రబాబు సేకరిస్తున్నారు. మొదటి 50 వేల ఎకరాలకే మౌలిక సదుపాయాల కోసం రూ.1లక్ష కోట్లు ఖర్చు అవుతుందని చంద్రబాబు చెప్పారు. ఇప్పుడు కేవలం మౌలిక సదుపాయాలకే రూ. 2 లక్షల కోట్లు అవుతుందని చెప్తున్నారు. అలాంటి లక్షల మందికి, కోట్ల మందికి వైద్యం అందించి, చిరస్థాయిగా నిలబడే ఆస్తులైన మెడికల్ కాలేజీలను అప్పనంగా అమ్మేస్తున్నారు? ఐదేళ్లలో రూ.5వేల కోట్లు పెట్టలేరా? ఇవన్నీ ప్రజల్లోకి తీసుకెళ్లాలి, ప్రజల్లో చైతన్యం చేయాల్సిన అవసరం ఉంది అని నేతలను ఉద్దేశించి జగన్ అన్నారు.

**వైయస్ జగన్‌ను కలిసిన కాకినాడ మత్స్యకారులు**

బోటు కొనుక్కోవడానికి కన్యాకుమారి వెళ్లి, బోటుతో సహా తిరిగి వస్తుండగా, తమ జలాల్లోకి ప్రవేశించారంటూ కాకినాడకు చెందిన నలుగురు మత్స్యకారులను శ్రీలంక కోస్టుగార్డు సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. ఆ సమయంలో బోటులో చేపలు కూడా లేనప్పటికీ, వారిని శ్రీలంక కోర్టులో ప్రవేశపెట్టడంతో జైలుకు పంపారు. విషయాన్ని ఇక్కడ తమ వారికి తెలియజేయడంతో, వైయస్సార్ నాయకుడు, కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి చొరవ తీసుకున్నారు. ఇక్కడి అధికారులకు పూర్తి వివరాలు చెప్పి, శ్రీలంక అధికారులకు సమాచారం పంపించారు. దీంతో 54 రోజుల తర్వాత కాకినాడకు చెందిన నలుగురు మత్స్యకారులు శ్రీలంక జైలు నుంచి విడుదలయ్యారు.

శ్రీలంక జైలు నుంచి తమ విడుదలకు చొరవ చూపించిన ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసిన వారు, మంగళవారం వైయస్సార్సీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీమంత్రులు కురసాల కన్న బాబు, దాడిశెట్టి రాజా ఆధ్వర్యంలో వైయస్ జగన్‌ను కలిసిన మత్స్యకారులు పంతాడ బ్రహ్మనందం, పి. శ్రీను.. తాము శ్రీలంక చెర నుంచి వైయస్సార్సీ చొరవ వల్లే బయటపడినట్లు చెప్పారు. వైయస్సార్సీ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్.చక్రవర్తి, కృష్ణా జిల్లా మత్స్యకార సంఘం నాయకుడు కోలా హరికృష్ణ తదితరులు వైయస్ జగన్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

## వారం - వర్జ్యం

08-10-2025, బుధవారం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, కృష్ణపక్షం
విదియ రా.2.23
అశ్విని రా.10.44
వర్జ్యం : ఉ.7.16-8.41
దు.ఉ.11.32-12.20
శుభసమయం: ఉ.5.30-6.30
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** జీవిత భాగస్వామితో చర్చలు జరిపి కొన్ని ముఖ్య నిర్ణయాలు చేస్తారు.

**వృషభం:** ఆరాధనలు, యాత్రలు సంభవము. ఏకాంత చర్చలకు అనుకూలమైన సమయము.

**మిథునం:** విధుల నిర్వహణలో, వ్యాపార రంగాలలో అభివృద్ధి సాధిస్తారు.

**కర్కాటకం :** దూర ప్రాంతాల నుంది అహ్వానాలు అందుకుంటారు. వాహన యోగం.

**సింహం:** భూములు, స్థలాలు కొనుగోలు యత్నాలు చేస్తారు. సోదరుల కలయిక.

**కన్య :** కోర్టుకేసుల నుండి బయటపడుతారు. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు.

**తుల :** ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న అవకాశాలు లభిస్తాయి.

**వృశ్చికం:** శత్రువులు సైతం, మిత్రులుగా మారతారు. ప్రయాణాలు.

**ధనుస్సు:** మాటలచాతుర్యంతో ఎదుటి వారిని ఆకట్టుకుని పనులు పూర్తి చేస్తారు.

**మకరం:** వృత్తి, ఉద్యోగాలలో మీ బుద్ధికుశలత బాగా లాభిస్తుంది.

**కుంభం:** బంధు మిత్రుల నుండి మాట సహాయం అందుకుంటారు.

**మీనం :** వివాదాలకు, కోపతాపాలకు దూరంగా ఉండండి. ఆహార నియమాలు పాటించండి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

Department of Telecommunications
Ministry of Communications
Government of India
भारत दूरसंचार
DOT
INDIA TELECOM

# జీవితాలను తాకే ఆవిష్కరణలు, రేపటిని రూపొందిస్తున్న డిజిటల్ భారత్



## ఇండియా మొబైల్ కాంగ్రెస్ 2025
ఆసియాలోనే అతిపెద్ద టెక్ ఎక్స్‌పో

పరివర్తనకు కొత్తదనం

ప్రారంభోత్సవం
**గౌ॥ శ్రీ నరేంద్ర మోదీ**
ప్రధాన మంత్రిచే

8 అక్టోబర్ 2025 I ఉదయం 10.00 గం., యశోభూమి, న్యూఢిల్లీ

| | | |
|---|---|---|
| 16k+ అంతర్జాతీయ ప్రతినిధులు | 400+ ప్రదర్శకులు | 550+ స్టార్టప్‌లు |
| 800+ హేతుబద్ధమైన నాయకులు | 42k చ.మీ+ ప్రదర్శన ప్రాంతం | 175k+ హాజరైనవారు |

### 11 సంవత్సరాల టెలికాం పరివర్తన : వికసిత్ భారత్ వైపు ఒక అడుగు

**సమావేశిత్ (సమగ్రంగా)**

- 99.9% జిల్లాలలో 5జి నెట్‌వర్క్-దేశవ్యాప్తంగా స్మార్ట్ సేవలు, ఆవిష్కరణలు మరియు సజావుగా కనెక్టివిటీని అనుమతిస్తుంది.
- గత 11 సంవత్సరాలలో గ్రామీణ టెలిఫోన్ వృద్ధి (42%) పట్టణ వృద్ధి (23%) దాదాపు రెట్టింపు - డిజిటల్ అంతరాన్ని తగ్గిస్తుంది.

**సురక్షిత్ (సురక్షితం)**

- ఆర్థిక మోస ప్రమాద సూచిక (FRI) - ఇతర ఏజెన్సీల సహకారం ద్వారా కేవలం 3 నెలల్లో రూ. 150 కోట్ల విలువైన ఆర్థిక మోసాన్ని నివారించింది.
- సంచార్ సాథీ చొరవ - 6 లక్షలకు పైగా పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన మొబైల్ ఫోన్లు స్వాధీనం, అనుమానిత మోసం నివేదికల ఆధారంగా 31 లక్షలకు పైగా డిస్‌నెక్ట్‌లు

**వికసిత్ (వృద్ధి)**

- మొబైల్ డేటా ధరలు 97% తగ్గాయి - GB కి రూ.269 నుండి రూ. 8.5కి, ఇంటర్నెట్ అందరికీ అందుబాటులోకి వచ్చింది.
- టెలికాం ఉత్పత్తుల కోసం PLI పథకం - ఉత్పత్తిలో రూ. 88.383 కోట్లు, ఎగుమతుల్లో 17,062 కోట్లు, మరియు 29,000 కంటే ఎక్కువ ఉద్యోగాలను సృష్టించడం

**ట్వారిట్ (బాధ్యత)**

- మెరుగైన కనెక్టివిటీ మరియు సేవా నాణ్యతతో ఆన్‌లైన్ విద్య, ఆరోగ్య సంరక్షణ మరియు ఉద్యోగాలను అందరికీ అందుబాటులోకి తీసుకురావడం
- టెలికాం చట్టం 2023 ప్రకారం నిబంధనల డిజిటల్ అమలు - టెలికాం సేవలకు పారదర్శకత, సామర్థ్యం మరియు పౌరుల ప్రావీణ్యతను పెంపొందించడం.

## ఇది స్వదేశీదని గర్వంతో చెప్పండి

cbc 06201/13/0002/2526

REGISTER NOW

#IMC2025 | info@indiamobilecongress.com | www.indiamobilecongress.com

న్యూస్
డిడి న్యూస్ మరియు దాని సోషల్ మీడియా ఛానెళ్లలో ప్రత్యక్ష ప్రసారం

వార్త

శ్రమతో సంపాదించిన సంపదను అనుభవించడమంత మాధుర్యం మరొకటి లేదు.
-గోథే

# మానవత్వంలోనూ అత్యున్నతమే!

అత్యున్నత స్థానాల్లో ఉన్నవారి గౌరవ ప్రతిష్ట లను కాపాడడం ఈ దేశ సంస్కారం. భారత దేశ సంస్కృతీ సంప్రదాయాలు కూడా అదే చెబుతున్నాయి. దేశ స్థాయిలోనే వారు అలంకరించిన స్థానం అత్యున్నతమైనది. అలాంటి భారత దేశ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ మీద ఓ సీనియర్ న్యాయవాది బూటు విసిరే ప్రయత్నం చేసాడు. కోర్టులో తమకనుకూలమైన తీర్పులు రానివారు ఆ న్యాయమూర్తుల పట్ల కసితో రగిలిపోయిన సందర్భాలు చూశాం. కొన్ని ఉదంతాలు కూడా మనకు తెలుసు. కానీ ఏకంగా అత్యున్నత ధర్మాసనం అధిష్టించిన ప్రధాన న్యాయమూర్తిపై ఈ రకమైన దాడి ఇదే తొలిసారి. సభ్యసమాజం హర్షించలేనిది. 'ఈ దాడి భారతీయులందరినీ ఆగ్రహానికి గురి చేసింది. ఇలాంటి చర్యలకు మన సమాజంలో చోటు లేదు' ఈ మాటన్నది ఎవరో కాదు, ప్రధాన న్యాయమూర్తి గవాయ్‌ని ఫోన్‌లో పరామర్శించిన అనంతరం ప్రధాని నరేంద్రమోడీ అన్న మాటలివి. ఘటన జరిగిన సమయంలోనూ, అదే సందర్భంలోనూ ఆ తర్వాత ప్రశాంతతను కాపాడుతూ సిజెఐ స్పందించిన తీరును ప్రధాని అభినందించారు. ఉన్నత ధర్మాసనాన్ని ఎంతో హుందాగా నిర్వహించడంలో గవాయ్ ఎన్నోసార్లు తన వ్యక్తిత్వాన్ని నిలుపుకున్నారు. అనేక సంచలనాత్మక నిర్ణయాలను తమ తీర్పుల్లో ప్రవచించేవారు. అంతేకాదు కాల మాన పరిస్థితులకు అనుగుణంగా నేటి తీర్పులుండాలని పదేపదే తమ న్యాయమూర్తులకు బోధించేవారు. న్యాయస్థానాల్లో పెండింగ్ కేసుల విచారణ కోసం ఎదురు చూసేవారు కాలాతీతమవుతోందని భావించే ఆందోళనే తప్ప సుప్రీం తీర్పులను విమర్శించేవారు బహు తక్కువ. న్యాయచట్టాల పరిధిలో తీర్పులు, అప్పీళ్లు, పునశ్చరణ, పునః ప్రస్తావన వంటి ఎన్నో ప్రక్రియలు న్యాయస్థానం గౌరవాన్ని పెంచేటట్లుగానే ఉంటాయి. తుది తీర్పుల్లో న్యాయం అందే తీరుతుందని భారతీయులంతా మెచ్చుకుంటూ న్యాయస్థానాలను, న్యాయాధిపతులను గౌరవిస్తూనే ఉన్నారు. కానీ విచిత్రంగా సోమవారం సుప్రీం కోర్టులో ప్రధాన న్యాయమూర్తిపై జరుగబోయిన అఘాయిత్యాన్ని జాతి యావత్తూ ఖండిస్తోంది. ఈ దాష్టీకానికి ప్రయత్నించింది పరాయి దేశస్థుడో, జాతికుల మత ద్వేషాలున్నవారో కాదు. అతనూ భారతీయుల్లో ఒకరే. ఆయనెలా విమర్శించినా, ఎన్ని ఎత్తుగడలు గుప్పించినా అతని మీద ఎలాంటి కేసు నమోదు చేయవద్దని సిజెఐ ఆదేశించడం ఆయనలోని వ్యక్తిత్వమే చెబుతోంది. ఉన్నత ధర్మాసనాధిపతిగా తీసుకునే ప్రతి చర్యా ఆ స్థానంగౌరవ ప్రతిష్టలను ఇనుమడింప చేసేవిగానే ఉంటాయి. సాధారణంగా తమ ముందుకొచ్చిన కేసుల్లోని వాస్తవాలను, లోతుపాతుల్ని వెలికితీసేందుకు న్యాయమూర్తులు బెంచి మీద నుంచి ప్రశ్నలు వేయడం ద్వారా కక్షిదారుల తరపు న్యాయవాదుల వాదనలు, వాటిలోని పసను రాబట్టుకునే ప్రయత్నం చేస్తుండడం సహజం న్యాయ ప్రక్రియలో అదీ ఒక భాగమే. అంతేకాదు కొన్ని సందర్భాల్లో వ్యాఖ్యలు చేస్తుంటారు. అది సానుకూల వ్యాఖ్యలు కావొచ్చు. కాకపోవచ్చు.అవన్నీ న్యాయాన్వేషణలో భాగంగానే చూడాలి. 'సనాతన ధర్మాన్ని అవమానిస్తే సహించబోనంటూ' కోర్టు హాల్‌లోని సీనియర్ న్యాయవాది రాకేష్ సురేష్ ఒక్కసారిగా ప్రధాన న్యాయమూర్తి వైపు లంఘించబోగా వేదిక వద్దకు చేరకుండానే భద్రతా సిబ్బంది అతన్ని పట్టుకొని వారించారు. ఆ సమయంలో కోర్టు నెం.1 బెంచి మీద జస్టిస్ గవాయ్, జస్టిస్ కె. వినోద చంద్రన్‌లు కేసులు నిర్వహిస్తున్నారు.సిజెఐ గవాయ్ మాత్రం ఇలాంటివ్యాఖ్యలు తనను ప్రభావితం చేయబోవని వ్యాఖ్యానించారు. ఇటీవల ఖజురాహోలో విష్ణుమూర్తి విగ్రహ పునఃస్థాపన విషయంలో కోర్టులో సిజెఐ వ్యాఖ్యలకు నిరసనగానే ఇలాంటి ప్రయత్నం జరిగినట్లు తెలిసింది. కేసును కొట్టేసి 'ఆ దేవుడినే ఏదైనా చేయమని అడగండి' అన్న వ్యాఖ్యలపై కొందరికి అసంతృప్తి కలిగిన మాట నిజమే. అది తీర్పులో భాగం కాదు. వ్యాఖ్యానప్రస్తావన మాత్రమే. ఈ అంశాలేవీ తీర్పును ప్రభావితం చేయవు. న్యాయప్రక్రియలో దీనికి పెద్ద దోషమేమీ అంటదు. నిజానికది పురావస్తు శాఖ స్థలం కనుక వారే అనుమతినివ్వాలని తాను చేయగలిగేదేమీ లేదని అన్నారు. ఆ తర్వాత ఒక సందర్భంలో సిజెఐ తాను అన్ని మతాలను గౌరవిస్తానని స్పష్టం చేశారు కూడా. సుప్రీంకోర్టు రిజిస్ట్రీ నిందితుడు రాకేశ్ మీద ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించగానే పోలీసులు ఆయనను ప్రశ్నించి వదిలేశారు. ఇప్పుడాయన టీవీ ఛానల్స్‌కు తన చర్యలను సమర్థించుకుంటూ వరుస ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. 'ఆ బూటు విసిరించి నేను కాదు, దేవుడేనని' రాకేష్ చేస్తున్న వ్యాఖ్యలు హర్షించదగినవి కావు. సిజెఐ వ్యాఖ్యల నాటి నుంచి తనకు నిద్రపట్టడం లేదని, తనను 'గమ్మునుంటా వెందుకని ఆ దేవుడు తట్టి లేపాడ'ని ఇలా అర్థం లేని వాగుడుతో 'ఏదో దైవికశక్తి నాతో ఆ పనిచేయించిందం' టూ తన తప్పు కప్పిపుచ్చుకోవాలని సంజాయిషీ చెప్తున్నాడు. జైలుకైనా సిద్ధమట. బార్‌కౌన్సిల్ ఈ ఉదంతంపై స్పందిస్తూ రాకేశ్ దేశంలోని ఏ కోర్టులోనూ వాదించకుండా అతడి సభ్యత్వాన్ని తాత్కాలికంగా రద్దు చేసింది. ఈ ఘటన అన్ని రాజకీయ పక్షాల అగ్రనేతలూ ఖండించారు.ప్రధాన న్యాయమూర్తి తనపై దాడియత్నం మీద మానవత్వంతో స్పందించారన్న ప్రశంసలు అందుకున్నారు. తుచ్ఛమైన ప్రచారం కోసం ఓ వ్యక్తి ఇలాంటి చర్యకు పాల్పడ్డారని కొట్టిపారేశారు. ఈ సంఘటన దురదృష్టకరం. భారతీయ సమాజం ఖండిస్తున్న సంఘటన.


ఉన్నత లక్షణాలు కలిగి ఉంటే సరిపోదు. వాటిని నిలబెట్టుకోవడానికి తగిన సామర్థ్యం కూడా కలిగి ఉండాలి.
సెయింట్ థెరిస్సా


దేశసేవ అంటే ఉపన్యాసాలు దంచడం కాదు. ఎవరి విధిని వారు సక్రమంగా నిర్వర్తించడమే.
మహాత్మా గాంధీ

## ప్రజావాక్కు



### నిరంతర పర్యవేక్షణ అవసరం

ప్రభుత్వ బాలికల గురుకులంలో ఒకేసారి 120 మంది బాలికలు అనారోగ్యంపాలవడం ఆందోళనకరం. అందులో 80 మందికి పైగా స్థానిక,జిల్లా ఆసుపత్రుల్లో చికిత్స పొందుతుండగా,30 మందిని మెరుగైన చికిత్స కోసం విశాఖ కేజీహెచ్‌కి తరలించారు. వీరంతా పచ్చ కామెర్లు బారిన పడ్డారు.ప్రాథమికంగా అది హెపటైటిస్ ఏ వైరస్ కారణంగా వచ్చిందని వైద్యులు అభిప్రాయపడుతున్నారు. ఆ వైరస్ కలుషిత మంచినీరు లేదా ఆహారం తీసుకోవడం వల్ల వస్తుంది. ఆ పాఠశాలలో రక్షిత మంచి నీరు ప్లాంట్ పనిచెయ్యడం లేదని,ఈ ఉదంతం బయట పడ్డాక కొత్త ప్లాంట్‌ని అధికార యంత్రాంగం సమకూర్చిందని వార్త. అదృష్టవశాత్తూ అస్వస్థతకు గురైన పిల్లలు వైద్యుల పర్యవేక్షణలో కోలుకొంటున్నారు. శుభ్రమైన వాతావరణం, రక్షిత మంచినీరు, పౌష్టికాహారం,దోమలు,కీటకాల నుండి రక్షణఅన్నవి అన్నిహాస్టళ్లకు ప్రాథమిక అవసరాలు.

- డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

### అమెరికాపై ఆధారపడడం తగ్గించాలి

భారతఐటీరంగం ఎంతోవేగంగా అభివృద్ధి చెందుతున్నా, హెచ్1బి వీసాలపై అధిక ఆధారపడటం భవిష్యత్తుకు ప్రమాదకరంగా మారుతోంది. ప్రపంచ వలస విధానాలు క్రమంగా కఠినతరమవుతున్న ఈ పరిస్థితుల్లో, స్థిరమైన వ్యూహాలను అవలంబించడం అనివార్యం. స్థానిక నియామకాలనుపెంచడం,రిమోట్ డెలివరీ విధానాలను అభివృద్ధి చేయడం, అంతర్జాతీయ భాగస్వామ్యాలను బలోపేతం చేయడం ద్వారా సంస్థలు తమ స్వావలంబనను నిర్ధారించుకోవాలి. అదే సమయంలో స్వదేశీ ప్రతిభను పెంపొందించడం అత్యంత ప్రాధాన్యం కలిగిన అంశం.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### వికసిత భారత్ సాధ్యమా?

పన్నెండవ పంచ వర్షప్రణాళికలో పేర్కొన్నట్టు వేగవంతం అయిన సమ్మిళిత ఆర్థిక వృద్ధేభారత్ లాంటి దేశాలకు శ్రీరామ రక్షఎందుకని భారత్ ఇప్పటికి వ్యవసాయ ఆధారిత ఆర్థికవ్యవస్థతో,గ్రామీణ ఆర్థికవ్యవస్థతో ముడిపడి ఉంది. కాబట్టి గ్రామీణ అభివృద్ధి లక్ష్యంగా బడ్జెట్ కేటాయింపులు జరగాలి. భారత్ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం చేపుతున్నట్టు వికసిత భారతం వైపు అడుగులు వేయాలి.

- భారత అవినాష్, జనగామ

### కల్తీ నూనె విక్రయాల జోరు

వంటనూనెల ధరలు విపరీతంగా పెరిగిపోతుండటంతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో కల్తీ నూనె విక్రయాలు జోరుగా సాగుతున్నాయనే ఆరోపణలు వినవస్తున్నాయి. కొంతమంది వ్యాపారులు కల్తీనూనె విక్రయిస్తున్నారు. అధికారులు మొక్కుబడిగా తనిఖీలు నిర్వహించి వెళ్తున్నారే తప్ప కల్తీ నూనె విక్రయాలను అరికట్టలేకపోతున్నారనే విమర్శలు ఉన్నాయి. హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, వివిధ ప్రాంతాల నుంచి డ్రమ్ములు, క్యాన్లలో నూనెను వివిధప్రాంతాలకు తరలించి విక్రయిస్తున్నారు. అలాగే లూజు నూనె పేరుతో విక్రయిస్తున్నారు. కొన్ని ప్రాంతాలలో గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని కొంతమంది వ్యాపారులు నకిలీ నూనెను విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. విజిలెన్స్, రెవెన్యూ, ఫుడ్ ఇనస్పెక్టర్ అధికారు లు విస్తృతంగా తనిఖీలు నిర్వహించి కల్తీనూనె విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి..

- కామిడి సతీశ్ రెడ్డి,భూపాలపల్లి జిల్లా

### న్యాయస్థాన గౌరవానికి దెబ్బ

దేశ రాజధానిలోని సుప్రీంకోర్టులో జరిగిన ఘటన దేశాన్ని కలవరపరిచింది. ఢిల్లీకి చెందిన న్యాయవాది రాకేష్ కిశోర్ ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయి గారిపై కోర్టు మధ్యలో చెప్పు విసిరిన ఘటన తీవ్ర ఆగ్రహానికి కారణమైంది. సనాతన ధర్మానికి అవమానం సహించను" అని నినదిస్తూ ఈ ఘటన జరగడంతో కోర్టు వాతావరణం క్షణాల్లో ఉద్రిక్తమైంది. వెంటనే భద్రతా సిబ్బంది ఆ న్యాయవాదిని అదుపులోకి తీసుకున్నారు. ఈ చర్యను బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఖండిస్తూ, ఆయన న్యాయవృత్తి అనుమతిని తాత్కాలికంగా రద్దు చేసింది. న్యాయ వ్యవస్థ పట్ల అసంతృప్తి లేదా విభిన్నాభిప్రాయాలు ఉన్నా, వాటిని చట్టపరమైన మార్గాల్లోనే వ్యక్తపరచాలి.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### ప్రతిభను ప్రోత్సహించాలి

తల్లిదండ్రులు తమ పిల్లలను బాగా చదివి పైకిరావాలని ఆశించడం సహజమైనప్పటికీ వారికి ఏరంగంలో ఆసక్తిగలదో తెలుసుకోవాల్సిన అవసరంఉంది.అందుకు ఉపాధ్యాయులు విలువ గల విద్యను అందించి విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలి. చిన్న చిన్న తప్పులను క్షమించి మరోసారి పునరావృతం కాకూడదని గట్టిగా హెచ్చరించాలి. పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ విద్యార్థుల భవిష్యత్‌కు కీలకం కావాలి.

-ఆర్.వెంకటేష్ చరన్, బెంగళూరు

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# 'చేనేత'కు అక్కరకు రాని జిఎస్‌టి

**నిజానికి చేనేత వస్త్రాలు విలాసవంతమైన వస్తువులు కావు. అవి సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీక. ముఖ్యంగా, లక్షలాది మందికి జీవనోపాధి. అలాంటి వస్తువులపై జిఎస్‌టిని తీసివేయాలి. లేదా ధరల సీలింగ్ లిమిట్‌ను పెంచాలి. స్వదేశీ వస్తువులనే ప్రోత్సహించాలి. వోకల్ ఫర్ లోకల్, స్వదేశంలోనే ప్రతి వస్తువును తయారు చేయాలంటూ 'మేక్ ఇన్ ఇండియా'. ఆత్మనిర్భర్ భారత్ వంటి పథకాలకు శ్రీకారంచుట్టింది కేంద్ర ప్రభుత్వం. కానీ స్వదేశీ సంప్రదాయాలకు నిలువుటద్దంగా నిలిచే చేనేత వస్త్రాలపై 18 శాతం జిఎస్‌టి విధించడం సరికాదు. జిఎస్‌టి పెంపు ద్వారా చేనేత రంగంపై ఆధార పడ్డ కార్మికుల జీవనోపాధిని దూరం చేయడమే కాకుండా శతాబ్దాలుగా వారసత్వ సంపదగా వస్తున్న చేనేత సంస్కృతిని అడ్డుకోవడమే. ఒకవిధంగా ఈ నిర్ణయంతో గ్రామీణ జీవన విధానాలలో భాగమైన చేనేత వృతి కనుమరుగవడం కాయం. అందుకే, కేంద్ర ప్రభుత్వం చేనేత వస్త్రాలపై జిఎస్టిని పునఃసమీక్షించాలి.**


డాక్టర్ రామకృష్ణ బండారు

మన దేశంలో చేనేత పరిశ్రమ అత్యంత పురాతనమైన వృత్తి. దీనిని దేశ వారసత్వ సంపదగా కూడా గుర్తిస్తారు. వ్యవసాయ రంగం తరు వాత దేశంలో ఎక్కువమంది గ్రామీణ ప్రజలు ఆధారపడ్డ రంగం చేనేత రంగం. ముఖ్యంగా, ఎక్కువ మంది మహిళలు ఆధారపడ్డ రంగం ఇది. గ్రామీణ మహిళా సాధికారతకు అండ గా నిలిచేది చేనేత రంగం మాత్రమే చేనేత పరిశ్రమ మీద ఆధారపడి దేశం లో కొన్ని లక్షల మంది జీవనం సాగిస్తున్నారు. 2019-20 జాతీయ హ్యాండ్లూమ్ సెన్సస్ ప్రకారం సుమారు 26,73, 891 మంది నేతకార్మికులు మన దేశంలో ఉన్నారు. వారిలో 88.7 శాతం గ్రామీణ ప్రాంతాలవారు కాగా 11.3 శాతం పట్టణ ప్రాంతానికి చెందినవారు. మొత్తం చేనేత కార్మికుల లో 71.6 శాతం మహిళలు, 28.4 శాతం పురుషులు.సుమారు 2,10,751 మంది పరోక్షంగా ఈ రంగంపై ఆధారపడి ఉన్నారు. తెలుగు రాష్ట్రాలలో కూడా చేనేత కార్మికుల సంఖ్య ఎక్కువే. తెలంగాణలో సుమారు 27,916 కుటుం బాలు చేనేత పరిశ్రమ మీద ఆధారపడి ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాలలో 19,417 కుటుంబాలు, పట్టణ ప్రాంతాలలో 8,499 కుటుంబాలు చేనేత వృత్తినే నమ్ముకున్నాయి. అలాగే,ఆంధ్రప్రదేశ్‌లో 1,22,644 కుటుంబాలు ఉండగా,గ్రామీణ ప్రాంతాలలో 77,065,పట్టణ ప్రాంతాలలో 45,579 చేనేత కుటుంబాలు ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల చేనేత వస్త్రాలకు దేశవ్యాప్తంగా ఎంతో ప్రాముఖ్యత ఉన్నది. పోచంపల్లి, గద్వాల్, ఉప్పాడ, వేంకటగిరి మంగళగిరి ధర్మవరం వంటి ప్రాంతాలు చేనేత వస్త్రాల తయారీకి పెట్టింది పేరు. అలాగే ఈ ప్రాంతాలలు జియోగ్రాఫికల్ ఇండికేషన్ ట్యాగ్ సైతం కలిగివున్నాయి. దేశ వ్యాప్తంగా చేనేత వస్త్రాలు ఎంతో ప్రాముఖ్యత ఉన్నది. కానీ ఇటీవల వస్తు సేవల పన్ను (జిఎస్‌టి)లో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మార్పులలో భాగంగా చేనేత,టెక్స్టైల్ రంగంపై ఏకంగా 18 శాతం జిఎస్‌టిని విధించడంతో ఆయా రంగాలపై పెనుభారం పడనుంది. ఇప్పటికే 5శాతం జిఎస్‌టి వలన చేనేత పరిశ్రమ భారీగా నష్టపోతోంది. జిఎస్‌టి 20లో చేనేత దుస్తులను 18 శాతం స్లాబ్‌లో చేర్చడంపై పరిశ్రమ వర్గాలే కాకుండా ఇటు వినియోగదారులు సైతం అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం 1000 రూపాయల కంటే తక్కువ ధర ఉన్న చేనేత వస్త్రాలపై 12 శాతం జిఎస్‌టిని విధిస్తున్నారు. నూతన జిఎస్‌టి మార్పులలో భాగంగా, 2500 రూపాయల కంటే తక్కువ ధర ఉండే వస్త్రాలపై 5 శాతం,2500 రూపాయల కంటే ఎక్కువ ధర ఉండే చేనేత, ఇతర వస్త్రాలపైఉన్న 12 శాతం జిఎస్‌టిని 18 శాతంకు పెంచారు. ఈ నెల 22నుండి నూతన రేట్స్ అమలులోకి వచ్చాయి. వాస్తవానికి, జిఎస్‌టి మార్పులలో భాగంగా చేనేత వస్త్రాలపై పన్నును ఎత్తివేస్తారు అనిభావించిన పరిశ్రమ వర్గాలకు జిఎస్‌టిని 12 శాతం నుండి 18 శాతంకు పెంచడం ఆశ్చర్యానికి గురి చేసింది. జిఎస్‌టి పెంపుతో దేశవ్యాప్తంగా చేనేత వస్త్రాల ధరలుపెరుగుతాయి. ఫలితంగా డిమాండ్ తగ్గి చేనేత పరిశ్రమకు నష్టాలు వాటిల్లే అవకాశం ఉన్నది. మొదటి నుండి చేనేత రంగానికి జీఎస్టీ



భారంగా మారింది. 5శాతం పన్నుతో ఈ రంగం మనుగడ కోల్పోతున్న పరిస్థితి నెలకొంది. దేశంలో కొన్ని రాష్ట్రాలు ముడి సరుకుపై సబ్సిడీని, చేనేత వస్త్రాలపై జిఎస్‌టి పన్ను భారాన్ని భరించడానికి ముందుకు వచ్చినప్పటికీ దేశవ్యాప్తంగా చేనేత కార్మికులు, సంఘాలు, పరిశ్రమ పన్నుల భారంతో నష్టాలు ఎదుర్కుంటున్నారు. చేనేత కార్మికులు చేతితో తయారు చేసే వస్త్రాలు భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబాలు. చేనేత వస్త్రాలను తయారు చేయడం అంత సులభమైన ప్రక్రియకాదు. ఒక్కో చీరను తయారు చేయడానికి సుమారు 4 నుండి 5 గంటల సమయం పడుతుంది. సహజ సిద్ధమైన దారాలు, రంగులు వంటి ఇతర ముడిసరుకులను ఉపయోగించి భారతీయత కనిపించేలా చేనేత వస్త్రాన్ని తయారు చేస్తారు. అయితే గత కొన్నేళ్లుగా, మార్కెట్‌లో ముడి సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయి. ఫలితంగా వస్త్రాలధరలు పెంచడం ద్వారా 5 శాతం స్లాబ్ నుండి 12 శాతం స్లాబ్‌లోకి రావడంతో పన్నుభారం పెరిగి, ధరలు పెరిగి వస్త్రాలకు మార్కెట్‌లో డిమాండ్ లేకుండా పోతుంది.ఫలితంగా ఆదాయం లేక ఇప్పటికే చాలా కుటుంబాలు చేనేత వృత్తిని వదిలి ఇతర వృత్తులను ఎంచుకుంటున్నారు. ఇక ప్రస్తుత 12శాతం నుండి 18 శాతానికి జిఎస్‌టి పెంచడంతో రానున్న రోజుల్లో చేనేత పరిశ్రమ మరింత నష్టాలను ఎదుర్కోక తప్పదు. ఇప్పటికే, చేనేత వృత్తి లాభదాయకం కాకపోవడంతో యువత ఈ రంగాన్ని ఎంచుకోవడంలేదు. భవిష్యత్‌లో పన్నులు పెరగడంతో చేనేత వస్తువులకు ధరలు పెరిగి,మార్కెట్‌లో డిమాండ్ పడిపోయి మరింత నష్టాలు రావడం. తద్వారా చేనేత పరిశ్రమ కనుమరుగయ్యే అవకాశాలు లేకపోలేదు. కార్మికుడి శ్రమతో యంత్రాలు ఉపయోగించకుండా, చేతులతో తయారు చేసే చేనేత ఎంతో మన్నికైనవి. సహజ సిద్ధమైన ముడి సరుకుల ధర కూడా అధికం. ఎంతో కష్టంతో కూడుకుని ఉన్న చేనేత వస్త్రాలు 2500రూపాయల కంటే తక్కువ ధరతో మార్కెట్‌లో అమ్మడం సాధ్యమేనా? దేశంలో పేరొందిన పోచంపల్లి, కంచి, బెనారస్, ధర్మవరం, గద్వాల్ వంటి ఇతర చేనేత వస్త్రాలు కేవలం 2500 రూపాయలకు మార్కెట్‌లో దొరుకుతాయా? కొత్త జిఎస్‌టి ప్రకారం 2500 పైన ధర ఉండే వస్త్రాలపై 18 శాతం పన్ను విధింపపడతాయి. అంటే, భవిష్యత్‌లో ముడిసరుకు,ఇతర కారణాలతో చేనేత వస్త్రాల ధరలు పెరగక తప్పదు. ఫలితంగా, 5 శాతం పన్ను నుండి 18 శాతం పన్ను స్లాబ్‌లోకి రావడంతో ధరలు పెరిగి ఆ భారం వినియోగదారుని మీద పడుతుంది. అప్పుడు చేనేత వస్త్రాలకు మార్కెట్‌లో కొనుగోలు తగ్గి వాటి మీద ఆధార పడ్డ చేనేత కార్మికులకు నష్టాలు వస్తాయి. గమనించదగ్గ విషయం ఏమిటంటే,చేనేత వస్త్రాలపై జిఎస్‌టిని 18 శాతానికి పెంచిన కేంద్రం, ఎటువంటి శ్రమ లేకుండా కృత్రిమ దారాలతో, యంత్రాల సహాయంతో తయారు చేసే పాలిస్టర్ వంటి వస్త్రాలపై జిఎస్‌టిని 12 శాతం నుండి 5 శాతంకు తగ్గించింది. యంత్రాల సహాయంతో తయారు చేసిన వస్త్రాలు తక్కువ ధరలకు లభించడంతో వినియోగదారులు వాటిపై మొగ్గు చూపే అవకాశం ఉంటుంది. ఫలితంగా చేనేత పరిశ్రమకు మరింత నష్టాలు తప్పవు. నిజానికి చేనేత వస్త్రాలు విలాసవంతమైన వస్తువులు కావు. అవి సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీక. ముఖ్యంగా, లక్షలాది మందికి జీవనోపాధి. అలాంటి వస్తువులపై జిఎస్‌టిని తీసివేయాలి. లేదా ధరల సీలింగ్ లిమిట్‌ను పెంచాలి. స్వదేశీ వస్తువులనే ప్రోత్సహించాలి. వోకల్ ఫర్ లోకల్, స్వదేశంలోనే ప్రతి వస్తువును తయారు చేయాలంటూ 'మేక్ ఇన్ ఇండియా'. ఆత్మనిర్భర్ భారత్ వంటి పథకాలకు శ్రీకారంచుట్టింది కేంద్ర ప్రభుత్వం. కానీ స్వదేశీ సంప్రదాయాలకు నిలువుటద్దంగా నిలిచే చేనేత వస్త్రాలపై 18 శాతం జిఎస్‌టి విధించడం సరికాదు. జిఎస్‌టి పెంపు ద్వారా చేనేత రంగంపై ఆధార పడ్డ కార్మికుల జీవనోపాధిని దూరం చేయడమే కాకుండా శతాబ్దాలుగా వారసత్వ సంపదగా వస్తున్న చేనేత సంస్కృతిని అడ్డుకోవడమే. ఒకవిధంగా ఈ నిర్ణయంతో గ్రామీణ జీవన విధానాలలో భాగమైన చేనేత వృతి కనుమరుగవడం కాయం. అందుకే, కేంద్ర ప్రభుత్వం చేనేత వస్త్రాలపై జిఎస్టిని పునఃసమీక్షించాలి. •

# ప్రపంచ దేశాల నెత్తిన ఆర్థిక అస్థిరత్వం

ఐ.ప్రసాదరావు

కోవిడ్ 19 సంభవించిన నాటి నుంచి నేటివరకు దాదాపు అన్నిదేశాలు ఆర్థిక అస్థిరత్వంతో తల్లడిల్లుతున్నాయి. నేటికీ చాలా దేశాల్లో పూర్తిస్థాయిలో వ్యవసాయ పారిశ్రామిక సేవారంగాలు పుంజుకోలేదు. ప్రజల్లో కొనుగోలు శక్తి క్షీణించింది. ముఖ్యంగా మన దేశంలో పేద మధ్యతరగతి ప్రజలు కరోనా వైరస్ సృష్టించిన విలయతాండవం నుంచి నేటికీ తేరుకోలేదు. వలస వెళ్ళినవారు స్వస్థలాలకు చేరుకుని, తిరిగి వెళ్ళలేదు.దీంతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోల్పోయిరి. అల్ప ఉపాధితో కాలం గడుపుతున్నారు. దీనికి తోడు అధిక ధరలు, ద్రవ్యోల్బణం పెరుగుదలతో బ్రతుకులు బహు భారంగా మారింది. నిన్నటి వరకూ జి.యస్.టి భారం. ఇదే సమయంలో విద్యా, వైద్య వైద్యం ప్రైవేటీకరణ జరుగుటచే,సంపాదించిన ఆదాయం కాస్త వీటిపై ఖర్చు చేయడం ద్వారా, దాదాపు డెబ్భై శాతం కుటుంబాలు అప్పులు ఊబిలో చిక్కుకుపోయాయి. గతంలో పారు ( మొండి) బకాయిలు ఎక్కువగా బడా పారిశ్రామిక సంస్థలు, పారిశ్రామిక వేత్తల పేర్లు మీద ఉండేవి. వీటికితోడు, నేడు ఈ బకాయిలు ఎక్కువగా వ్యక్తిగత ఖాతాల్లో నమోదు అవుతున్నాయి.ఈ పరిణామాలు ఆందోళనకరమైనవి.దీనికి ప్రధాన కారణం ఉపాధి అవకాశాలు లేకపోవడం. నిరుద్యోగం పెరుగుతుంది. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. అన్నిటికీ మించి 'పొదుపు' కరువైంది. దీనికితోడు 'అనవసర వినియోగం' అనగా 'వినిమయ సంస్కృతి' పెరుగుతుంది. దీంతో మధ్య తరగతి ప్రజల్లో పొదుపు కరువైంది. అప్పులు కుప్పలుగా కుటుంబాలు నెలవు అవుతున్నాయి. ఇక పేద ప్రజల కష్టాలు వర్ణనాతీతం. దేశంలో నేటికీ ఎనభై శాతం మంది ప్రభుత్వాలు ఇచ్చే పెన్షన్, ఉచిత బియ్యం పథకం పై జీవనం సాగిస్తున్నారు. అయితే విచిత్రంగా దేశంలో మిలియనీర్లు, బిలియనీర్ల సంఖ్యపెరిగింది.. సంపద కేంద్రీకృతమైంది. ముఖ్యంగా జి.డి.పి పెరుగుతుంది. దీంతో ప్రపంచంలోనే అతిపెద్ద నాలుగో ఆర్థిక వ్యవస్థగా భారత్ కొనసాగుతోంది. వాస్తవానికి ఈ జీ.డి.పికి, దేశంలో ఎనభై శాతం ఉన్న పేద మధ్యతరగతి ప్రజల ఆదాయానికి, జీవన ప్రమాణాలకు,ఆర్థిక పరిస్థితులకు చాలా వ్యత్యాసం ఉంది. ఒక్కమాటలో చెప్పాలంటే నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా.ఇక్కడే పాలకులు, మేధావులు, వివిధ ఆర్థిక సర్వే సంస్థలు, ఆర్థికవేత్తలు బహు జాగ్రత్తగా పరిశీలించాలి. నేటికీ పేదరికం భారీస్థాయిలో ఉంది. చాలామంది వేతనాలు కనీసం మూడుపూటలా భోజనం చేయడానికి సరిపోవడం లేదు అనేది కఠోరవాస్తవం. బడా పారిశ్రామిక సంస్థలకు వ్యక్తుల కు కారుచౌకగా ప్రకృతి వనరులు ధారాదత్తం చేయరాదు. ఋణ మాఫీలు, రాయితీలు ఆర్థిక వ్యవస్థను బలహీన పరుస్తోంది. ముఖ్యంగా పాలకులుఆర్థిక వ్యవస్థను బలోపే తం చేసేందుకు సన్నాహాలు చేయాలి. ప్రజలకు, యువతకు ఉద్యోగఉపాధి అవకాశాలు మెరుగుపరచాలి. వ్యవసాయ పారిశ్రామిక రంగాలను అభివృద్ధి పరుచుకోవాలి. ఇక ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థలు ఆందోళనకరంగా మారడానికి కరోనా వైరస్ సృష్టించిన విలయతాం డవం ఒక కారణం అయితే, తదుపరి రష్యా, ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయెల్, పాలస్తీనా గాజాపై యుద్ధం, ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకుంటున్న 'టారిఫ్ నిర్ణయాలు' మొత్తం ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్నాయి. సాక్షాత్తూ అమెరికాలో కూడా 'షట్ డౌన్' అవుతుంది. అమెరికా డాలర్ విలువ క్షీణిస్తుంది. అమెరికా ఆంక్షల వల్ల యూరోపియన్ యూనియన్ దేశాలు కూడా గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నారు.చైనాలో పరిస్థితి గోప్యంగా ఉన్నా, కొంతమేరకు అక్కడ వస్తు ఎగుమతులు లేక పరిశ్రమలు మూతపడ్డాయి అని నిఘా వర్గాలు తెలుపుతున్నాయి.ఇక మన ఆసియా ఖండంలో ముఖ్యంగా మన ఇరుగు పొరుగు దేశాలైన శ్రీలంక, బంగ్లాదేశ్,నేపాల్, పాకిస్థాన్, మయన్మార్ రాజకీయ అస్థిరత్వంతో ఆర్థిక వ్యవస్థ కుప్పకూలింది. మరోవైపు భూకంపాలు,వరదలు వలనఎంతో నష్టం చవిచూస్తున్నాయి. రష్యా గత నాలుగు సంవత్సరాలుగా యుద్ధం చేయడంవల్ల, ఆర్థికపరిస్థితి దెబ్బతింటున్నది. వేళ్ళమీద లెక్కపెట్టే కొన్నిదేశాలు మినహా,దాదాపు ప్రపంచంలోని అన్నిదేశాలు ఆర్థిక అస్థిరత్వంతో తల్లడిల్లుతున్నాయి. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో ప్రపంచ దేశాల్లో ఆర్థిక పరిస్థితులు మెరుగుపరుచుకోవాలి అంటే ముఖ్యంగా దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, స్నేహసంబంధాలు మెరుగుపరుచుకోవాలి. ఆధిపత్యధోరణి తగ్గించుకోవాలి.గ్లోబలైజేషన్ వలన ప్రపంచం అంతా కుగ్రామంగా మారిన ప్రస్తుత పరిస్థితుల్లో అన్ని దేశాలు ఒకరికి ఒకరు సహకారించుకోవాలి. ఎగుమతి దిగుమతి సుంకాలు అందరికీ ఆమోదయోగ్యమైన రీతిలో ఉండాలి. వలస వృతి రేకత ఉండరాదు. ప్రతీకార సుంకాలతో పగలు పెంచుకోరాదు. ముఖ్యంగా యుద్ధాలు జోలికి పోకుండా, సమస్యలను చర్చల ద్వారా పరిష్కారించుకోవాలి.ఏ ఉద్దేశంతో అయితే 1945లో ఐక్యరాజ్యసమితి ఏర్పాటు చేయడం జరిగిందో, ఆ ఆశయాలు లక్ష్యాలు నెరవేర్చడానికి అన్ని దేశాలు ప్రయత్నాలు చేయాలి. •

# జపాన్ ప్రధాని ముందున్న సవాళ్లు

డి జె మోహన రావు

జపాన్ రాజకీయం మరోసారి కల్లోలంలో పడింది. మధ్యలోనే ప్రధాని పదవి ముగియడం, పార్టీలో అంతర్గత గొడవలు, ఆర్థిక సంక్షోభం, ప్రజల నమ్మకం కోల్పోవడం వంటి కారణాలతో దేశం అస్థిరతలోకి జారుకుంది. అయితే, ఈ సంక్షోభం ఒక చారిత్రక పరిణామానికి నాంది పలికింది. సనే తకైచి జపాన్ తొలి మహిళా ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ రాజకీయ సంక్షోభంలో పదవిని కోల్పోయిన మాజీ ప్రధాని షిగేరు ఇషిబా. 2024 అక్టోబర్‌లో ప్రధాని అయిన ఆయన, కేవలం ఒక సంవత్సరంలోనే రాజీనామా చేయాల్సి వచ్చింది. అవినీతి ఆరోపణలు, ఎన్నికల్లో ఘోర పరాజయాలు, లిబరల్ డెమోక్రటిక్ పార్టీ (ఎల్‌డిపి)పై ప్రజల్లో పెరిగిన అసంతృప్తి ఇందుకు ప్రధాన కారణాలు. దశాబ్దాల తర్వాత, ఎల్‌డిపి పార్లమెంట్‌లో తన మెజారిటీని కోల్పోయింది. యెన్ విలువ పడిపోవడం, నిత్యావసరాల ధరలు పెరగడం, జీతాలు పెరగకపోవడం వంటి ఆర్థిక సమస్యలు ప్రజల కోపానికి కారణమయ్యాయి. ఈ అంశాలతో పాటు, పార్టీలోని వారి ఒత్తిడి కారణంగా ఇషిబా రాజీనామా తప్పనిసరి అయ్యింది.ఇషిబా రాజీనామాతో ఎల్‌డిపిలో హోరాహోరీ పోటీ జరిగింది. ఈ పోటీలో సనే తకాయచి విజయం సాధించి, అక్టోబర్ మధ్య నాటికి పార్లమెంట్ ఆమోదంతో ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆమె గెలుపు కేవలం జపాన్ తొలి మహిళా ప్రధాని కావడమే కాదు, కఠిన సంప్రదాయవాద భావజాలం కలిగిన నాయకురాలు అధికారంలోకి రావడం కూడా ఒక చారిత్రక ఘట్టం. ఆమె దివంగత ప్రధాని షింజో అబేకు అత్యంత సన్నిహితురాలు.అబే జాతీయవాద విధానాలను ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యం ఆమెకు ఉంది. దేశం మార్పు కోరుకుంటున్న సమయంలో, ఆమె విజయం మరింత గంభీరమైన రాజకీయ మార్పుకు సంకేతం.నూతన ప్రధాని ముందు ఉన్న సవాళ్లు చిన్నవి కావు. దేశంలో రాజకీయ స్థిరత్వాన్ని తీసుకురావడం, ఆర్థిక ఒత్తిళ్లను తట్టుకోవడం, సామాజిక సమస్యలను పరిష్కరించడం ఆమెకు అత్యంత కీలకం. జపాన్ చరిత్రలో తరచుగా ప్రధానులు తక్కువ కాలంలోనే పదవీ విరమణ చేయడం సర్వసాధారణం. ఇప్పుడు అదే పరిస్థితి మళ్లీ ఎదురవుతుందేమోనని జపనీయులు ఆందోళన చెందుతున్నారు. తకాయచి ముందు ఉన్న అతిపెద్ద సవాలు ఇదే. ముఖ్యమైన చట్టాలు, బడ్జెట్ ఆమోదం పొందాలంటే ప్రతిపక్షం మద్దతు అనివార్యం.ప్రతిపక్షంతో కలిసి పనిచేస్తూ, ప్రభుత్వాన్ని స్థిరంగా నడిపించ



గలిగితేనే ఆమె నాయకత్వం నిలబడుతుంది. జపాన్ ఆర్థిక వ్యవస్థ దశాబ్దాలుగా స్తబ్దంగా ఉంది. యెన్ విలువ తగ్గిపోవడంతో జీవన వ్యయం పెరిగింది. అబే తరహాలోనే తకాయచి కూడా ప్రభుత్వవ్యయాన్ని పెంచేందుకు మొగ్గు చూపినా, ప్రజలు కోరుకునేది మాత్రం జీతాల పెంపు, మెరుగైన జీవన ప్రమాణాలు. ఈ దిశగా ఆమె తీసుకునే చర్యలుఆమె పాలనకు కీలకం కానున్నాయి. పెరిగిన వృద్ధ జనాభా వల్ల సామాజిక సంక్షేమ ఖర్చులు పెరుగుతూ, దేశంపై మరింత ఆర్థిక భారం పడుతోంది. ఎన్నికల ఓటములు పార్టీ నాయకత్వంపై నమ్మకాన్ని దెబ్బతీశాయి. 'జపాన్ ఫస్ట్' అనే నినాదంతో వలసలు, భద్రత, సైనిక బలోపేతంపై కఠిన వైఖరిని కోరుకునే వర్గాలు పార్టీలో బలంగా మారుతున్నాయి. తకాయచి కఠిన వైఖరి ఈ వర్గానికి అనుకూలంగా ఉన్నప్పటికీ, ప్రజల అసంతృప్తిని తగ్గించాలంటే ఆమె సమన్వయం సాధించాల్సి ఉంటుంది. దేశీయ సవాళ్ల మాదిరిగానే విదేశాంగ విధానం కూడా తకాయచికి కీలకం. ఆమె జపాన్ భద్రత కోసం బలమైన సైన్యం, అమెరికాతో పటిష్టమైన భాగస్వామ్యం, చైనాపై కఠిన వైఖరిని కోరుకుంటారు. అమెరికాతో సంబంధాలు బలంగానే కొనసాగే అవకాశం ఉన్నా,తిరిగి అధికారంలోకి వచ్చిన డొనాల్డ్ ట్రంప్ వల్ల కొత్త చిక్కులు తలెత్తవచ్చు. జపాన్ రక్షణ ఖర్చులను జీడీపీలో 3.5శాతం వరకు పెంచాలని ట్రంప్ డిమాండ్ చేసే అవకాశంఉంది. ఈ ఒత్తిడిని సమర్థంగా ఎదుర్కొంటూ, అమెరికా మద్దతును నిలుపుకోవడం తకాయచికి ఒక సవాలు.ఆసియా పొరుగు దేశాలైన చైనా, దక్షిణ కొరియా పట్ల ఆమె వైఖరి కఠినంగా ఉండవచ్చు. అబే జాతీయవాదానికి మద్దతు, రాజ్యాంగంలోని ఆర్టికల్ 9 మార్పు సూచనలు, యాసుకుని మందిర సందర్శన వంటి అంశాలు ప్రాంతీయ ఉద్రిక్తతలను పెంచవచ్చు.అయినప్పటికీ, చైనా జపాన్‌కు ప్రధాన వ్యాపార భాగస్వామి కాబట్టి, తకాయచి తన మాటల్లో కొంత మృదుత్వాన్ని పాటించే అవకాశం ఉంది. ఆమె భారతదేశం, ఆస్ట్రేలియా వంటి దేశాలతో సంబంధాలు బలోపేతం చేసి,క్వాడ్ కూటమిలో జపాన్ పాత్రను మరింత పెంచాలనుకుంటున్నారు. సనే తకాయచి అధికారంలోకి రావడం రాజకీయంగా అనివార్యమైనప్పటికీ, ఇది పాత సంప్రదాయవాదానికి కొత్త చారిత్రక మలుపుగా మారింది. ఎల్‌డిపి తన పట్టును నిలుపుకునే ప్రయత్నం చేస్తూనే, ఒక మహిళా నాయకురాలిని ప్రోత్సహించడం జపాన్ రాజకీయ మార్పుకుసంకేతం. తకాయచికి ముందు ఉన్న పరీక్షలు కఠినమైనవి. ప్రతిపక్షంతో సయోధ్య, ఆర్థిక స్థిరత్వం, విదేశాంగ సమతుల్యత. ఈ పరీక్షల ఫలితమే ఆమెను జపాన్ 'ఐరన్ లేడీ'గా మారుస్తుందా లేదా మరో తాత్కాలిక ప్రధానిగా మిగిలిపోతుందా అన్నది నిర్ణయిస్తుంది. యుద్ధానంతర రాజకీయ స్థిరత్వం ముగిసిన తర్వాత, జపాన్‌లో ప్రారంభమైన ఈ కొత్త అధ్యాయం ఎంతవరకు కొనసాగుతుందో చూడాలి. •

8-10Pg5.qxd:8-10Pg5.qxd 1/1/02 5:58 AM Page 1



# భారత్ గౌరవ్ పర్యాటక ప్రత్యేక రైలు



## తెలుగు రాష్ట్రాల మీదుగా గుజరాత్‌కు రాకపోకలు

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 7, ప్రభాత వార్త:** తీర్థయాత్రలలో భాగంగా వివిధ ప్రాంతాలను సందర్శించాలనుకునే ఔత్సాహిక యాత్రికుల సౌకర్యార్థం రైల్వేశాఖ సీమాంధ్ర మీదుగా గుజరాత్ కు భారత్ గౌరవ్ ప్రత్యేక పర్యాటక ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈనెల 26న మధ్యాహ్నం 03:00 గంటలకు రేణిగుంట నుండి బయలు దేరే 'భారత్ గౌరవ్' ప్రత్యేక పర్యాటక రైలు భవ్య గుజరాత్ ప్యాకేజ్ (9 రాత్రులు / 10 రోజులు) కోసం బయలు దేరుతుంది. ఈ రైలు ఈనెల 27న, సికింద్రాబాద్ కు ఉదయం 08:00 గంటలకు, నిజామాబాద్,నాందేడ్, పూర్ణాల మీదుగా ద్వారకాలోని ద్వారకాధీశ్ ఆలయం,నాగేశ్వర ఆలయం, బేట్‌ద్వారకా, సోమనాథ్‌లోని సోమనాథ్ ఆలయం, అహ్మదాబాద్‌లోని సబర్మతి ఆశ్రమం,మోడేరా లోని సూర్యదేవాలయం (మోడేరా), రాణి కి వావ్ (పటాన్), ఎకతా నగర్‌లోని స్టాచ్యూ ఆఫ్ యూనిటీలను యాత్రీకులకు చూపుతుంది.

**ప్రయాణ మార్గం:**
రేణిగుంట నుండి బయలుదేరి గూడూరు, నెల్లూరు,ఒంగోలు, చీరాల,తెనాలి,విజయవాడ, ఖమ్మం,కాజీపేట్, సికింద్రాబాద్, నిజామాబాద్, నాందేడ్,పూర్ణా మీదుగా ప్రయాణిస్తుంది.

**ప్యాకేజ్ ధరలు:** ఎకానమీ క్లాస్ (స్లీపర్) రూ.18, 400, స్టాండర్డ్ (3ఏసి) 30,200 వేలు, కంఫర్ట్ (2ఏసి) 39,900 వేల రూపాయలు.

**సౌకర్యాలు:** రోజుకు మూడు భోజనాలు, వసతి, రవాణా సదుపాయం, ప్రతి బోగీలో కూడా ఐఆర్‌సిటి సిబ్బంది అందుబాటులో ఉంటారు. తెలుగు రాష్ట్రాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సంబంధిత అధికారులు తెలిపారు.

**తిరుపతి-అనకాపల్లి మధ్య ప్రత్యేక రైళ్లు**
ప్రయాణీకుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రైల్వేశాఖ తిరుపతి-అనకాపల్లితిరుపతి మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. తిరుపతి నుంచి అనకాపల్లి వెళ్లే నెంబర్ 07481 ప్రత్యేక రైలు నవంబరు 02 నుంచి 30 వరకు ప్రతి ఆదివారం రాత్రి 0800 గంటలకు తిరుపతి నుంచి బయలుదేరి సోమవారం ఉదయం 09 30 గంటలకు అనకాపల్లి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో అనకాపల్లి నుంచి తిరుపతి వెళ్లే నెంబరు 07482 ఎక్స్ ప్రెస్ ఈనెల 03 నుంచి డిసెంబర్ 01 వరకు ప్రతి సోమవారం సాయంత్రం 0535 గంటలకు అనకాపల్లి నుంచి బయలుదేరి మంగళవారం ఉదయం 0740 గంటలకు తిరుపతి చేరుకుంటుంది.



జాన్ క్లార్క్



మైఖేల్ హెచ్. డివోరెట్



జాన్ ఎం. మార్టినిస్

# ఫిజిక్స్‌లో ముగ్గురికి నోబెల్

## క్వాంటం టన్నెలింగ్, ఎనర్జీ క్వాంటైజేషన్‌పై పరిశోధన

**స్టాక్‌హోమ్, అక్టోబరు 7:** భౌతికశాస్త్ర విభాగంలో నోబెల్ బహుమతి 2025ని ప్రకటించారు. ఈ అత్యంత ప్రతిష్ఠాత్మక అవార్డును ముగ్గురు అమెరికన్ శాస్త్రవేత్తలు సంయుక్తంగా గెలుచుకున్నారు. జాన్ క్లార్క్, మైఖేల్ హెచ్. డివోరెట్, జాన్ ఎం. మార్టినిస్‌లను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ మంగళవారం ప్రకటించింది. అణువుల స్థాయిలో మాత్రమే సాధ్యమనుకున్న క్వాంటం భౌతికశాస్త్ర సూత్రాలను, కంటికి కనిపించేంత పెద్ద ఎలక్ట్రిక్ సర్క్యూట్‌లో విజయవంతంగా ప్రదర్శించినందుకుగాను వారికి ఈ గౌరవం దక్కింది. క్వాంటం మెకానిక్స్ ప్రకారం, ఒక కణం తనకు అడ్డుగా ఉన్న గోడను సైతం దాటుకుని వెళ్లగలదు. దీనినే టన్నెలింగ్ అంటారు. అయితే ఇలాంటి వింత ప్రవర్తనలు కేవలం సూక్ష్మ ప్రపంచానికే పరిమితమని ఇప్పటివరకు భావించేవారు. కానీ, ఈ ముగ్గురు శాస్త్రవేత్తలు 1984-85 మధ్యలో చేసిన ప్రయోగాలతో ఈ అభిప్రాయాన్ని మార్చేశారు. వారు సూపర్ కండక్టర్లతో, మధ్యలో ఒక విద్యుత్ నిరోధక పొర (జోసెఫ్‌సన్ జంక్షన్) ఉండేలా ఒక ప్రత్యేకమైన ఎలక్ట్రిక్ సర్క్యూట్‌ను రూపొందించారు. ఈ సర్క్యూట్‌లో విద్యుత్‌ను ప్రవహింపజేసినప్పుడు, అందులోని కణాలన్నీ కలిసి ఒకే స్థూల కణంగా ప్రవర్తించడాన్ని వారు గమనించారు. ఈ స్థూల కణం, ఎలాంటి అడ్డంకి లేకపోయినా క్వాంటం టన్నెలింగ్ ద్వారా సున్నా వోల్టేజ్ స్థితి నుంచి బయటపడటాన్ని వారు నిరూపించారు. అలాగే, ఈ వ్యవస్థ నిర్దిష్ట పరిమాణంలో మాత్రమే శక్తిని గ్రహించడం లేదా విడుదల చేయడాన్ని కూడా ప్రయోగాత్మకంగా చూపించారు. ఈ ఆవిష్కరణపై నోబెల్ కమిటీ ఛైర్ ఓల్ ఎరిక్సన్ స్పందిస్తూ, "శతాబ్దాల నాటి క్వాంటం మెకానిక్స్ నిరంతరం కొత్త ఆశ్చర్యాలను అందిస్తుండటం అద్భుతంగా ఉంది. అన్ని డిజిటల్ టెక్నాలజీలకు క్వాంటం మెకానిక్సే పునాది కాబట్టి ఇది ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈ పరిశోధనలు క్వాంటం కంప్యూటర్లు, క్వాంటం సెన్సార్లు, క్వాంటం క్రిప్టోగ్రఫీ వంటి భవిష్యత్ టెక్నాలజీల అభివృద్ధికి మార్గం సుగమం చేస్తాయని శాస్త్ర ప్రపంచం భావిస్తోంది.



# ప్రజాజీవితంలో పాతికేళ్లు!

## ప్రధానిమోడీ పునఃశ్చరణం

**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** ప్రధాని నరేంద్ర మోడీ ఇవాళ తన రాజకీయ జీవితంలో కీలక మైలురాయి అందుకున్నారు. ప్రభుత్వాధినేతగా ఆయన 25 యేళ్లు పూర్తి చేసుకున్నారు. ఓ ప్రభుత్వానికి అధినేత హోదాలో ఆయన 25 యేళ్లుగా సేవలు అందిస్తున్నారు. అక్టోబర్ 7, 2025 నాటికి తనపరిపాలన 25 ఏళ్లకు చేరుకున్నట్లు ప్రధాని మోడీ తన ఎక్స్ అకౌంట్‌లో పేర్కొన్నారు. ఇదే రోజున 2001లో గుజరాత్ సిఎంగా బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. దేశ ప్రజల జీవితాలను బలోపేతం చేసేందుకు, దేశ ఉజ్వల ప్రగతి కోసం ఆనాటి నుంచి శ్రమిస్తున్నట్లు చెప్పారు. చాలా విపత్కర పరిస్థితుల్లో ఉన్న గుజరాత్‌కు తనను సిఎంగా చేశారని, ఆ బాధ్యతలను తనకు పార్టీ అప్పగించినట్లు గుర్తుచేశారు. భారీభూకంపం, సూపర్‌సైక్లోన్, వరుస కరవులతో సతమతం అవుతున్న గుజరాత్‌ను తన చేతుల్లోపెట్టారన్నారు. ఇక 2014 లోక్‌సభ ఎన్నికల తర్వాత ప్రధానిగా దేశానికి సేవ చేస్తున్నట్లు మోడీ తన ఎక్స్ అకౌంట్‌లో తెలిపారు.

# సిజెఐపై దాడిపై నాకెలాంటి పశ్చాత్తాపంలేదు

## ఆ దేవుడే ఇలా చేయించాడు: న్యాయవాది రాకేశ్ కిశోర్



**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) జస్టిస్ బీఆర్ గవాయ్‌పై దాడి చేసినందుకు తనకు ఎలాంటి పశ్చాత్తాపం లేదని న్యాయవాది రాకేశ్ కిశోర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మధ్యప్రదేశ్‌లోని ఓ విష్ణు మూర్తి విగ్రహానికి సంబంధించిన పిటిషన్‌పై సిజెఐ చేసిన వ్యంగ్య వ్యాఖ్యలు తనను తీవ్రంగా బాధించాయని, అందుకే ఈ చర్యకు పాల్పడ్డానని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం మాట్లాడుతూ ఆయన ఈ మేరకు వివరణ ఇచ్చారు. సెప్టెంబర్ 16న మధ్యప్రదేశ్‌లోని జవారీలో ఉన్న ఏడడుగుల విష్ణుమూర్తి విగ్రహం పునరుద్ధరణపై సిజెఐ ముందు పిటిషన్ విచారణకు వచ్చిందని రాకేశ్ కిశోర్ గుర్తుచేశారు. ఆ సమయంలో "వెళ్లి మీ దేవుడినే ఏదైనా చేయమని అడగండి" అంటూ సిజెఐ వ్యాఖ్యానించడం తనను కలచివేసిందన్నారు. "న్యాయం చేయకపోయినా పర్వాలేదు కానీ, నమ్మకాలను ఎగతాళి చేయకూడదు. పిటిషన్‌ను తిరస్కరించడం అన్యాయం" అని ఆయన పేర్కొన్నారు. తాను హింసకు వ్యతిరేకినని, అయితే ఒక సాధారణ పౌరుడు ఎందుకిలా చేశాడో ఆలోచించాలని అన్నారు. "నేను ఏ మత్తులోనూ లేను. ఆయన చర్యకు ఇది నా ప్రతిస్పందన మాత్రమే. నాకు భయంలేదు, పశ్చాత్తాపం లేదు. క్షమాపణ చెప్పే ప్రసక్తే లేదు. ఈ పని దేవుడే చేయించాడు. నన్ను జైలుకు పంపినా, ఉరితీసినా అది ఆయన చిత్తమే'నని రాకేశ్ కిశోర్ వ్యాఖ్యానించారు. సనాతన ధర్మం, గుర్తింపు ప్రమాదంలో ఉన్నాయని, ప్రజలు తమ హక్కుల కోసం ముందుకు రావాలని ఆయన పిలుపు నిచ్చారు. తనను బార్ కౌన్సిల్ సస్పెండ్ చేయడంపైనా రాకేశ్ కిశోర్ స్పందించారు. న్యాయవాదుల చట్టంలోని సెక్షన్ 35 ప్రకారం, క్రమశిక్షణా కమిటీని ఏర్పాటు చేసి, నోటీసు ఇచ్చి, తన వాదన విన్న తర్వాతే చర్యలు తీసుకోవాలని, కానీ బార్ కౌన్సిల్ ఆ నిబంధనలను ఉల్లంఘించిందని ఆయన ఆరోపించారు. ఇక, సిజెఐపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ మంగళవారం సుప్రీంకోర్టు ఎదుట నిరసన తెలిపింది. ఇది న్యాయవ్యవస్థపై జరిగిన దాడిగా అభివర్ణించింది. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది.

# జాఫర్ ఎక్స్‌ప్రెస్‌పై దాడి

## ఏడుగురికి తీవ్ర గాయాలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** పాకిస్థాన్‌లో ప్రయాణికుల రైలుపై మరోసారి దాడి జరిగింది. క్వెట్టా వెళుతున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను లక్ష్యంగా చేసుకుని దుండగులు జరిపిన పేలుడులో కనీసం ఏడుగురు ప్రయాణికులు గాయపడ్డారు. సింధ్ ప్రావిన్స్‌లోని షికార్‌పూర్ జిల్లాలో మంగళవారం ఉదయం ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ రైలుపై దాడులు జరగడం ఇదే మొదటిసారి కాదు. షికార్‌పూర్ జిల్లాలోని సుల్తాన్ కోట్ రైల్వే స్టేషన్‌కు కిలోమీటరు దూరంలో ఉదయం 8:15 గంటల సమయంలో రైల్వే ట్రాక్‌పై దుండగులు అమర్చిన బాంబు పేలింది. జాఫర్ ఎక్స్‌ప్రెస్ ఆ మార్గం గుండా వెళుతున్నప్పుడు ఈపేలుడు సంభవించినట్లు షికార్‌పూర్ డిప్యూటీ కమిషనర్ షకీల్ అబ్రో ధృవీకరించారు. ఈ ఘటనలో గాయపడిన ఏడుగురిలో నలుగురిని కంబైన్డ్ మిలిటరీ ఆసుపత్రికి, మిగిలిన ముగ్గురిని షికార్‌పూర్‌లోని సివిల్ ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు. పేలుడు తర్వాత ప్రయాణికులను సమీప స్టేషన్లకు తరలించి, రైల్వే ట్రాక్ మరమ్మతు పనులు ప్రారంభించినట్లు సుక్కూర్ డివిజనల్ ట్రాన్స్‌పోర్ట్ అధికారి మోహాసిన్ అలీ సియాల్ వివరించారు. జాఫర్ ఎక్స్‌ప్రెస్ రైలు తరచూ దాడులకు గురవుతోంది. గత నెల సెప్టెంబర్ 24న బలూచిస్థాన్‌లోని మస్తుంగ్ ప్రాంతంలో ఇదే రైలుపై జరిగిన బాంబు దాడిలో 12 మంది గాయపడ్డారు. అంతకు ముందు ఈ ఏడాది మార్చిలో బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్‌ఏ) ఉగ్రవాదులు ఇదేరైలును హైజాక్ చేసి, 400 మంది ప్రయాణికులను బందీలుగా పట్టుకోవడం తీవ్ర కలకలం సృష్టించింది.

# నాభార్య రాత్రిళ్లు నాగినిగా మారిపోతోంది!

## రక్షించాలంటూ ప్రజావాణిలో ఫిర్యాదు



**లక్నో, అక్టోబరు 7:** ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ఫిర్యాదులు సాధారణంగా కరెంటు, నీళ్లు, రోడ్లు, రేషన్ కార్డుల వంటి సమస్యలపై ఉంటాయి. కానీ, ఉత్తరప్రదేశ్‌లోని సీతాపూర్ జిల్లాలో ఓ వ్యక్తి చేసిన ఫిర్యాదు విని అధికారులు నివ్వెరపోయారు. తన భార్య రాత్రిపూట పాముగా మారి తనను కాటు వేయడానికి ప్రయత్నిస్తోందని ఓ భర్త చేసిన ఆరోపణ ఇప్పుడు సంచలనంగా మారింది. మహమూదాబాద్ పరిధిలోని లోధ్సా గ్రామానికి చెందిన మెరాజ్ అనే వ్యక్తి సమాధాన్ దివస్ (ప్రజావాణి) కార్యక్రమంలో భాగంగా జిల్లా మేజిస్ట్రేట్‌ను కలిశాడు. "అయ్యా, నా భార్య నసీమున్ రాత్రి అయితే చాలు పాములా మారిపోతోంది. నన్ను కాటు వేయడానికి వెంట పడుతోందని ఫిర్యాదు చేశాడు. తన భార్య వల్ల తనకు ప్రాణహాని ఉందని, ఆమె తనను మానసికంగా తీవ్రంగా హింసిస్తోందని వాపోయాడు. ఇప్పటికే చాలాసార్లు తనను చంపడానికి ప్రయత్నించిందని, అయితే ప్రతీసారి తాను మెలకువతో ఉండటంతో ప్రమాదం నుంచి బయటపడ్డానని మెరాజ్ తెలిపాడు. నిద్రలో ఉన్నప్పుడు ఏదో ఒక రాత్రి తనను చంపేయగలదని భయం వ్యక్తం చేశాడు. ఈ మేరకు జిల్లా మేజిస్ట్రేట్‌కు లిఖితపూర్వకంగా కూడా ఫిర్యాదు సమర్పించాడు. ఈ వింత ఫిర్యాదుతో ఆశ్చర్యపోయిన జిల్లా కలెక్టర్, వెంటనే దీనిపై విచారణ చేపట్టాలని సబ్‌డివిజనల్ మేజిస్ట్రేట్ (ఎస్డీఎం), పోలీసులను ఆదేశించారు. పోలీసులు దీన్ని మానసిక వేధింపుల కోణంలో దర్యాప్తు ప్రారంభించినట్లు సమాచారం. ఈ విషయం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో వేగంగా వైరల్ అయింది. నెటిజన్లు దీనిపై సరదాగా కామెంట్లు చేస్తున్నారు. ఆమె ఇంకెంత మందిని కరుస్తోందో ఏమో అని ఒకరు వ్యాఖ్యానించగా, ఏమైనా నాగమణి దాచిపెట్టావా? అని మరొకరు చమత్కరించారు. నీ పెళ్లి జీవితంలో శ్రీదేవి దొరికింది, చాలా అదృష్టవంతుడివి అంటూ 1986 నాటి నాగిన్ సినిమాలో నటి శ్రీదేవి పోషించిన ఇచ్ఛాధారి పాము పాత్రను గుర్తుచేస్తూ మరో నెటిజన్ కామెంట్ చేశారు. ఈ విచిత్రమైన కేసులో అసలు నిజం ఏంటో తేల్చే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు.

# యేడాది తర్వాత కేజ్రీవాల్‌కు అధికారిక నివాసం కేటాయింపు

**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీపార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు ఎట్టకేలకు అధికారిక బంగ్లా లభించింది. సిఎం అధికారిక నివాసాన్ని విడిచిపెట్టిన దాదాపు ఏడాది తర్వాత ఆయనకు కేంద్రం అధికారిక బంగ్లాను కేటాయించింది. 95, లోధీ ఎస్టేట్‌లోని టైప్ 7 బంగ్లాను కేటాయించింది. అయితే, బీఎస్పీ అధినేత్రి మాయావతి గతంలో నివసించిన లోధి ఎస్టేట్ లోని బంగ్లాను కేజ్రీవాల్‌కు కేటాయించాలని ఆప్ కోరింది. కానీ ఆ బంగ్లాను జూన్‌లో కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరికి కేటాయించడంతో.. కేజ్రీకి వేరే బంగ్లా అలాట్ చేశారు. 2024 అక్టోబర్‌లో ఢిల్లీ సిఎం పదవి నుంచి వైదొలిగిన అరవింద్ కేజ్రీవాల్, ఫ్లాగ్‌స్టాఫ్ రోడ్‌లోని అధికార నివాసాన్ని ఖాళీ చేశారు. నాటి నుంచి మండి హౌస్ సమీపంలోని మరో పార్టీ సభ్యుడి అధికారిక గృహంలో ఆయన నివసిస్తున్నారు.ఈ క్రమంలో తనకు అధికారిక బంగ్లా కేటాయించాలంటూ కేజ్రీవాల్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. విచారణ సందర్భంగా పదిరోజుల్లోగా ప్రభుత్వనివాసం కేటాయిస్తామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది.

# సింగర్ జుబీన్ బాడీగార్డ్ ఖాతాల్లో రూ. కోటి లావాదేవీలు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 7:** అస్సాంకు చెందిన ప్రముఖ గాయకుడు జుబీన్ గార్గ్ ఇటీవల సింగపూర్‌లో మృతిచెందిన సంగతి తెలిసిందే. ఆయన మృతిపై అనుమానాలు వ్యక్తమవుతున్న వేళ ఓ కీలకవిషయం వెలుగులోకి వచ్చింది. గాయకుడి భద్రతా సిబ్బంది బ్యాంకు ఖాతాల్లో రూ.కోటి లావాదేవీలు జరిగాయి. గార్గ్ మృతిపై సిట్ దర్యాప్తు కొనసాగుతోంది. ఈ క్రమంలోనే ఆయనకు చెందిన ఇద్దరు వ్యక్తిగత భద్రతా సిబ్బంది బ్యాంకు ఖాతాలను అధికారులు పరిశీలించారు. వారి ఖాతాల్లో దాదాపు రూ.కోటి లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు. దీంతో గార్గ్ మరణంలో వారి ప్రమేయం ఉందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వారికి అంత డబ్బు ఎలా వచ్చిందనే దానిపై అధికారులు విచారణ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గాయకుడి మృతి కేసును ఆర్థిక కోణంలో కూడా దర్యాప్తు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసిందని సిఎం హిమంత బిశ్వశర్మ పేర్కొన్నారు. ఇటీవల జుబీన్ బ్యాండ్‌మేట్ శేఖర్‌జ్యోతి గోస్వామి తన వాంగ్మూలంలో సంచలన ఆరోపణలు చేశారు. గాయకుడికి ఆయన మేనేజర్, ఫెస్టివల్ ఆర్గనైజేషన్ విషమిచ్చి దాన్నిప్రమాదకరంగా చిత్రీకరించే ప్రయత్నం చేసి ఉంటారన్నారు. జుబీన్ నోరు, ముక్కు నుంచి నురగ వస్తున్నప్పుడు కూడా మేనేజర్ ఏ మాత్రం కంగారు పడలేదన్నారు. వెంటనే చికిత్స అందించకుండా ఆలస్యం చేశారని పేర్కొన్నారు. దీనిపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

## వలసలపై ట్రంప్ ఉక్కుపాదం

# యుఎస్ వెళ్లేందుకు భారతీయ విద్యార్థుల అనాసక్తత




**వాషింగ్టన్, అక్టోబర్ 7:** మాస్ డిపోర్టేషన్, అరెస్టులు, చట్టపరమైన ప్రవేశాలపై ఆంక్షలతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి వలసదారులపై విరుచుకుపడుతున్నారు. అమెరికా ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తోన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు. దీంతో బంగారు భవిష్యత్తును తలుచుకుంటూ ఆ దేశానికి వెళ్లాలనుకునే వారి సంఖ్య తగ్గిపోతోంది. ఆగస్టులో ఉన్నత విద్య కోసం అమెరికాకు వెళ్లే భారతీయ విద్యార్థుల సంఖ్య భారీగా పడిపోయిందని ఇంటర్నేషనల్ ట్రేడ్ కమిషన్ వెల్లడించింది. ట్రంప్ చర్యల నేపథ్యంలో ఆగస్టులో విదేశీ విద్యార్థులకు జారీచేసే వీసాల్లో తగ్గుదల కనిపించింది. గత ఏడాది ఇదే నెలతో పోలిస్తే అమెరికాకు వచ్చే విద్యార్థుల సంఖ్య 19 శాతం తగ్గింది. కరోనా మహమ్మారి తర్వాత ఇదే రికార్డు స్థాయి తగ్గుదల కావడం గమనార్హం. ఇక భారతీయ విద్యార్థుల విషయానికొస్తే 44 శాతం మేర క్షీణత కనిపించింది. సాధారణంగా యుఎస్ విశ్వవిద్యాలయాలు ప్రారంభమయ్యే ఆగస్టులో అమెరికా 3,13,138 విద్యార్థి వీసాలు జారీ చేసింది. గత ఏడాది ఇదే సమయానికి అగ్రదేశానికి వెళ్లిన విద్యార్థుల సంఖ్యలో భారత్ ముందంజలో ఉండగా, ఈసారి ఆ సంఖ్య భారీగా తగ్గింది. మరోవైపు చైనా విద్యార్థులకు యుఎస్ 86,647 వీసాలు జారీ చేసింది. భారతీయులకు జారీ చేసిన వీసాల సంఖ్యకంటే ఇది రెట్టింపు కావడం గమనార్హం. ఈ యేడాదిమేలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికా రాయబార కార్యాలయాల్లో కొత్తగా దరఖాస్తు చేసుకునే విద్యార్థుల వీసా ఇంటర్వ్యూల షెడ్యూలింగ్‌ను తాత్కాలికంగా నిలిపివేసిన సంగతి తెలిసిందే. సోషల్ మీడియా వెట్టింగ్ కోసం వీసాల జారీని నిలిపివేశామని అప్పట్లో ఆ దేశ విదేశాంగ శాఖ వెల్లడించింది. వీసా దరఖాస్తుదారులకు అనుమతి ఇవ్వొచ్చా లేదా అనే దాన్ని అంచనావేయడం కోసం వారి ఆన్‌లైన్ యాక్టివిటీని అధికారులు తనిఖీ చేయనున్నారు. దీన్నే సోషల్ మీడియా వెట్టింగ్ అంటారు. సంబంధిత విద్యార్థుల సోషల్ మీడియా ప్రొఫైళ్లను పరిశీలించిన తర్వాతే వీసా మంజూరు చేస్తారు. అయితే తర్వాత వీసా ఇంటర్వ్యూలను షెడ్యూల్ చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు ట్రంప్ హెచ్1బి వీసా దరఖాస్తు రుసుమును భారీగా పెంచిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాలన్నీ అమెరికా వెళ్లే భారతీయ విద్యార్థులపై ప్రభావం చూపిస్తున్నాయి.

# ఇంపోర్టెడ్ ట్రక్కులపై 25 శాతం సుంకాలు

## ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్!



**న్యూయార్క్, అక్టోబరు 7:** మధ్య శ్రేణి, హెవీ డ్యూటీ ఇంపోర్టెడ్ ట్రక్కులపై 25 శాతం సుంకాలను విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. వచ్చే నెల 1 నుంచి ఇది అమల్లోకి రానుందని తెలిపారు. ఈ ట్రక్కులను అమెరికాకు అధికంగా ఎగుమతి చేసే 5 దేశాల్లో మెక్సికో, కెనడా, జపాన్, జర్మనీ, ఫిన్లాండ్ ఉన్నాయి.

# 4 రైల్వే ప్రాజెక్టులకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్

## మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్, ఛత్తీస్‌గఢ్‌లలో 18 జిల్లాల అనుసంధానం

**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** ఐదురాష్ట్రాలపరిధిలోని 18 జిల్లాలను కలుపుతూ నాలుగు ప్రాజెక్టుల రైల్వే నెట్‌వర్క్‌కు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. మంగళవారం ప్రధానిమోడీ అధ్యక్షతన జరిగిన ఆర్థికవ్యవహారాల కేబినెట్‌కమిటీ సమావేశంలో ఈ నాలుగు ప్రాజెక్టులకు సుమారు రూ.24, 634 కోట్ల వ్యయం కాగలదని అంచనావేసారు. వాటిలో మహారాష్ట్రలోని వార్ధా భూసావాల్‌ల మధ్య ఉన్న మూడు, నాలుగో లైన్లు 314 కిలోమీటర్లు, మహారాష్ట్ర ఛత్తీస్‌గఢ్‌పరిధిలోని గోండియా, డోంగర్‌గఢ్ నాలుగోలైన్ 84 కిలోమీటర్లు, గుజరాత్, మధ్యప్రదేశ్ పరిధిలోని 259 కిలోమీటర్ల నిడివికలిగిన వడోదర, రత్లాం మూడు నాలుగు లైన్లను అభివృద్ధి చేస్తారు. ఇటార్సీ, భోపాల్, బీనాలమధ్య నాలుగోలైన్ 237 కిలోమీటర్ల నిడివికలిగింది కూడా ఈ రైల్వే నెట్‌వర్క్ పరిధిలోఉంది. ఈ మల్టీట్రాకింగ్ ప్రాజెక్టు వల్ల సుమారు 85.84 లక్షల జనాభా ఉన్న 3633 గ్రామాలకు, రెండు ప్రధాన స్ఫూర్తిదాయక జిల్లాలు విదిషా, రాజ్‌నంద్‌గావ్‌లకు రవాణాసదుపాయం మరింతగా మెరుగుపడుతుందని కేబినెట్ అనంతరం సమాచార మంత్రి అశ్వినివైష్ణవ్ వెల్లడించారు. అంతే కాకుండా 18 జిల్లాల పరిధిలో సమగ్రాభివృద్ధితో పాటు స్వయం ఉపాధికూడా పెరుగుతుందని, ప్రజల్లో ఆత్మనిర్భరతను మరింత పెంచాలన్న ప్రధానిమోడీ లక్ష్యానికి అనుగుణంగా ఈప్రాజెక్టులు రూపుదిద్దుకుంటాయని తెలిపారు.

# సంక్షిప్తంగా..

## పికెతో చిరాగ్ చెట్టాపట్టాల్

**పాట్నా, అక్టోబరు 7:** బీహార్‌లో వచ్చే నెలలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో కొత్త పొత్తు కుదిరే అవకాశం ఉంది. కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ, ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ నేతృత్వంలోని జన్ సూరజ్ పార్టీ కూటమి కట్టనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఎన్డీఏ కూటమిలో ఉన్న పాశ్వాన్‌కు కూటమిలోని ఇతర పార్టీలైన బీజేపీ, జేడీయూతో సీట్ల షేరింగ్‌లో లెక్క కుదరడం లేదు. ఎన్డీఏ కూటమిలో షీట్ల షేరింగ్‌పై తాను బీజేపీతో మాత్రమే మాట్లాడుతానని, జేడీయూతో సంబంధం లేదని చిరాగ్‌అన్నారు. బిజెపి కూడా తన డిమాండ్‌ను ఒప్పుకోకపోతే ఏ క్షణంలోనైనా కూటమి నుంచి బయటికి వెళ్లే ఆప్షన్ తనకు ఉన్నదని అన్నారు.

## 'కమల్‌హాసన్ అంతరాత్మను అమ్ముకున్నారు'



**చెన్నై, అక్టోబరు7:** ప్రముఖ నటుడు, మక్కల్ నీది మయ్యం చీఫ్, రాజ్యసభ సభ్యుడు కమల్ హాసన్‌పై బీజేపీ నేత అన్నామలై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కరూర్ తొక్కిసలాట ఘటనలో ప్రభుత్వానికి అనుకూలంగా మాట్లాడటంపై మండిపడ్డారు. కమల్ అధికార డిఎంకెకి అనుకూలంగా ఉన్నారని ఆరోపించారు. రాజ్యసభ సీటు కోసం తన ఆత్మగౌరవాన్ని అమ్ముకున్నారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కరూర్ బాధితుల పరామర్శకు వెళ్లి తొక్కిసలాటలో ప్రభుత్వం తప్పు లేదని అంటే ఎవరైనా అంగీకరిస్తారా ఆయన మరీ ఇంత దిగజారాలా అసలు ఆయన మాటలను తమిళనాడు ప్రజలు పట్టించుకునే పరిస్థితిలో లేరని అన్నామలై అన్నారు.

## అధైర్య పడకండి.. నేనొస్తా, ఆదుకుంటా!

**చెన్నై, అక్టోబరు 7:** టివికె పార్టీ అధ్యక్షుడు విజయ్ కరూర్‌లో నిర్వహించిన ప్రచార ర్యాలీ తీవ్ర విషాదాన్ని నింపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 41 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో మృతుల కుటుంబాలతో మంగళవారం విజయ్ వీడియోకాల్‌లో మాట్లాడారు. వారిని ఓదార్చిన ఆయన త్వరలో కరూర్‌లో పర్యటిస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. కరూర్‌లో విజయ్ నిర్వహించిన ర్యాలీలో జరిగిన తొక్కిసలాట దేశవ్యాప్తంగా దిగ్భ్రాంతికి గురిచేసింది. దీనిపై స్వతంత్ర దర్యాప్తు కోరుతూ విజయ్ పార్టీ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించింది. దీన్ని తొలుత వ్యతిరేకించిన న్యాయస్థానం ఆ తర్వాత సిట్ దర్యాప్తుకు ఆదేశించింది. ఈ విషాదం వేళ విజయ్‌పై రాజకీయంగా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కాగా కరూర్‌లో ఘటనాస్థలిని ఎంఎన్‌ఎం అధినేత కమల్‌హాసన్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమిళగ వెట్రి కళగం సభలో తప్పు జరిగిందని, దానిని ఒప్పుకొని బాధితులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. దాన్ని కప్పిపుచ్చుకొనేలా ఇతరులపై నిందలు వేయడం సరికాదన్నారు.

## బిజెపి నేతపై కాల్పులు.. దుర్మరణం

**బర్హంపూర్, అక్టోబరు 7:** ఒడిశాలోని బరంపురంలో భారతీయ జనతా పార్టీ (బిజెపి) నేత, సీనియర్ న్యాయవాది పీతాబాస్ పాండాను గుర్తుతెలియని వ్యక్తులు దారుణంగా కాల్చి చంపారు. గత రాత్రి ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. ఓ కార్యక్రమాన్ని ముగించుకుని రాత్రి 10 గంటల సమయంలో బైకుంఠనగర్‌లోని తన నివాసానికి తిరిగి వస్తుండగా ఈ దాడి జరిగింది. ఇంటి సమీపంలోనే మాటువేసిన ఇద్దరు దుండగులు బైక్‌పై వచ్చి పాండాను అడ్డగించారు. అత్యంత సమీపం నుంచి ఆయనపై రెండు రౌండ్లు కాల్పులు జరిపి అక్కడి నుంచి పరారయ్యారు. ఈ ఘటనలో పాండా చాతీలోకి బుల్లెట్లు దూసుకెళ్లడంతో ఆయన అక్కడికక్కడే మరణించారు.

## గ్రేస్ ఓమైలీకి బ్రిటన్ పౌర పురస్కారం

**లండన్, అక్టోబర్ 7:** రెండేళ్ల క్రితం నాటింగ్‌హాంలో స్నేహితురాలిని కాపాడే ప్రయత్నంలో కత్తిపోట్లకు గురై ప్రాణాలు కోల్పోయిన భారత సంతతి యువతి గ్రేస్ ఓమైలీ కుమార్ (19)కి మరణానంతరం బ్రిటిష్ ప్రభుత్వం ద్వితీయ అత్యున్నత పౌర పురస్కారం జార్జ్ మెడల్‌ను ప్రకటించింది. 2023 జూన్ 13న గ్రేస్ తన స్నేహితురాలు జానబీ వెబర్‌తో కలిసి ఇంటికి ఇంటికి తిరిగి వస్తున్నప్పుడు దాడి జరిగింది. వాల్డోకైలోకేన్ అనే వ్యక్తి వెబర్‌పై వెనకనుంచి కత్తితో దాడి చేయగా, గ్రేస్ ధైర్యంతో అతన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించింది. దాడిలో స్నేహితులిద్దరూ ప్రాణాలు కోల్పోయారు. నిందితుడిని అధికారులు అదుపులోకి తీసుకున్నారు. గ్రేస్ క్రీడాకారిణి కూడా. ఆమె ధైర్యం అసలైన శౌర్యానికి మంచి ఉదాహరణ అని బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ కొనియాడారు. గ్రేస్ కుటుంబ సభ్యులకు పురస్కారాన్ని ప్రదానం చేస్తారు. ఇలా మొత్తం 20 మందిని గౌరవిస్తారు.

8-10pg6exHMNWJQE.qxd:8-10pg6exHMNWJQE.qxd 1/1/02 6:27 AM Page 1



# ప్రత్యేక కమిషన్‌తో బిసిల కులగణన నిర్వహించాలి

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

**విజయవాడ, అక్టోబరు 7, ప్రభాతవార్త :** స్థానిక సంస్థల ఎన్నికలలో వెనుకబడిన తరగతులకు దామాషా రిజర్వేషన్ల అమలుకు ముందస్తుగా విద్య, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యం కోసం ప్రత్యేక కమిషన్ ద్వారా కుల గణన నిర్వహించాలని రాష్ట్ర గవర్నరు అబ్దుల్ నజీర్‌కు విజ్ఞప్తి చేసినట్లు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ సమాజ్ వాది పార్టీ అధ్యక్షులు పాశం వెంకటేశ్వర్లు యాదవ్ వెల్లడించారు. కర్ణాటక, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాల తరహాగా రాష్ట్రంలోను జనగణనలో కులగణన చేపట్టాలని, ఆ దిశగా స్థానిక సంస్థల్లో బీసీ వర్గాలకు రిజర్వేషన్లు కల్పించేలా కూటమి ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరామన్నారు. విజయవాడ రాజ్‌భవన్‌లో గవర్నరు అబ్దుల్ నజీర్‌కు రామకృష్ణ నేతృత్వంలో సమాజ్ వాది పార్టీ రాష్ట్ర నాయకులు, వంగేపురం కార్తీక్ రాజు, ఆర్‌జెడి రాష్ట్ర నాయకులు, శ్రీనివాస్, వాసు సత్యనారాయణ మూర్తి, పార్టీ మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, బీసీ సంఘాల నేతలు డాక్టర్ అలా వెంకటేశ్వర్లు, సమాజ్‌వాద్ పార్టీ నాయకులు వెంకటేశ్వర్లు, ఆర్జేడీ నాయకులు ఆర్‌ఎస్ యాదవ్ తదితరులతో కూడిన బృందం వినతిపత్రం అందజేసింది. విద్య, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యానికిగాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విధానాలను అనుసరించి బీసీలకు దామాషా రిజర్వేషన్లను అమలు చేయాలని విజ్ఞప్తి చేసింది. ఈ కీలకమైన చర్యలు అమలయ్యే వరకు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణను వాయిదా వేయాలని అభ్యర్థించింది. అనంతరం రాజ్‌భవన్ ఎదుట వివిధ రాజకీయ, బీసీ సంఘాల ప్రతినిధులతో కలిసి విలేకరులతో రామకృష్ణ మాట్లాడారు. వెనుకబడిన తరగతుల సామాజికఆర్థిక పరిస్థితులను శాస్త్రీయంగా అంచనా వేయడానికి, ఖచ్చితమైన ఆధారాల ఆధారిత విధాన ప్రణాళిక కోసం ఒక ప్రత్యేక కమిషన్ ద్వారా కుల గణన నిర్వహించాలని ప్రభుత్వాన్ని ఆదేశించాలని అభ్యర్థించామని వివరించారు. బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లను అమలు చేయడం చాలా అవసరమని, అంకితమైన బీసీ కమిషన్ ద్వారా కుల గణన నిర్వహించిన తర్వాత, వాస్తవ వెనుకబడిన తరగతుల జనాభాను ప్రతిబింబించే ఫలితాల ఆధారంగా, విద్య, ఉపాధి మరియు స్థానిక సంస్థలలో బీసీలకు దామాషా రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యా, ఉపాధిలలో వెనుకబడిన తరగతులకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయడానికిగాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నమూనాను గవర్నరు దృష్టికి తీసుకెళ్లామన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లు గవర్నర్, రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్నప్పటికీ, రాజ్యాంగ ఆమోదాలు ఎదురుచూస్తున్నప్పటికీ, అడ్డంకులు కొనసాగుతున్నప్పటికీ, బీసీలను రక్షి ంచడానికి రాష్ట్ర స్థాయిలో నిర్ణయాత్మక కార్యనిర్వాహక చర్య సాధ్యమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధైర్యంగా ప్రదర్శించిందని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లోని స్థానిక సంస్థల ప్రస్తుత పదవీకాలం ఏప్రిల్ 2025 వరకు పొడిగించారని, రాష్ట్ర ఎన్నికల సంఘం ద్వారా, ప్రభుత్వం షెడ్యూల్‌ను ముందుకు తీసుకెళ్లడానికి సన్నాహాలు చేస్తోందన్నారు. 2026 జనవరిలో ఎన్నికలు నిర్వహించాలని, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ముందు, పెండింగ్‌లో ఉన్న అన్ని అడ్డంకులను మొదటి కుల జనాభా గణన ద్వారా పరిష్కరించాలని, దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని కోరగా, ఆయా అంశాలపై గవర్నరు సానుకూలంగా స్పందించినట్లు రాష్ట్ర కుల గణన కమిషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని కోరామన్నారు.

# జిల్లాల పర్యటనకు పవన్‌కళ్యాణ్

## - షెడ్యూల్ సిద్ధం చేస్తున్న ఉప ముఖ్యమంత్రి కార్యాలయం

**విజయవాడ,అక్టోబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:** ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఈ నెలలో జిల్లాల పర్యటనకు సిద్ధమవుతున్నారు. ఇందుకు సంబంధించిన షెడ్యూలును ఉప ముఖ్యమంత్రి కార్యాలయం సిద్ధం చేస్తోంది. తొలుత పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం వెళ్తారు. అక్కడ గురుకుల పాఠశాలలో విద్యార్థినులు అస్వస్థతకు గురైన నేపథ్యంలో ఆ పాఠశాలను పరిశీలిస్తారు. అనంతరం పిఠాపురం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. కోనసీమ జిల్లా రాజోలులో పంచాయితీరాజ్ శాఖ కార్యక్రమాల్లో పాలొ ్గంటారు. ప్రకాశం,పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా లోనూ పర్యటిస్తారు. ప్రభుత్వ కార్యక్రమాల అనంతరం ఆ ప్రాంత ప్రజలతో పవన్ కళ్యాణ్ సమావేశమవుతారు.

# జంగారెడ్డిగూడెంలో కల్తీ మద్యం తాగి ప్రజలు చనిపోతే మాజీ మంత్రి జోగి రమేష్ అన్న మాటలు మరిచిపోలేదు : మంత్రి నారా లోకేష్

**విజయవాడ,అక్టోబరు 7,ప్రభాతవార్త ప్రతినిధి:** వైసీపీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జంగారెడ్డ ిగూడెంలో కల్తీ మద్యం తాగి ప్రజల చనిపోతే మాజీ మంత్రి జోగి రమేష్ అన్న మాటలు మాజీ సీఎం జగన్ గుర్తు తెచ్చుకోవాలని మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. కల్తీ మద్యం తాగి జగన్ పాలనలో ఎంతమంది చనిపోయారో జనానికి తెలుసునన్నారు. జంగారెడ్డ ిగూడెం ఘటనప్పుడు పోతే పోయారు...ఇంకా ఏడుస్తారేంటి?' అని అప్పట్లో మంత్రిగా ఉన్న జోగి రమేష్ అహంకారంతో చేసిన వ్యాఖ్యలు ఇప్పటికీ ప్రజలకు గుర్తున్నాయని ఆరోపించారు. కల్తీ మద్యం మరణాల్ని సహజ మరణాలని చెప్పి నిందితుల్ని కాపాడే ప్రయత్నం చేశారని మాజీ ముఖ్యమంత్రి జగన్‌పై ధ్వజమెత్తారు. ఇప్పుడు కల్తీ మద్యం నిందితుల్లో టిడిపి నేతలున్నా తమ ప్రభుత్వం అరెస్ట్ చేయించిందని ఎక్స్ సామాజిక మాధ్యమంలోని తన ఖాతాలో మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. 'కల్తీ మద్యం పట్టుకుంది మా ప్రభుత్వం. నిందితుల్లో ఇద్దరు మా పార్టీ వారుంటే వెంటనే వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేశారు మా అధ్యక్షుడు. మీ ఐదేళ్ళ పాలనలో ఏం చేశారో మరిచిపోయి ఆరోపణలు చేయొద్దు. డబ్బు కక్కుర్తితో జే బ్రాండ్‌తో వేల ప్రాణాలు తీశారు'అని జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితుడైన డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని చంపి శవాన్ని డోర్ డెలివరీ చేసిన వైకాపా ఎంఎల్‌సీ అనంతబాబుని పార్టీ నుంచి ఎందుకు సస్పెండ్ చేయలేదని జగన్‌ను ప్రశ్నించారు. 'సరికదా...ఇంటికి పిలిపించుకొని భోజనం పెట్టి సన్మానించారు. కల్తీ మద్యం గురించి, నిందితులకు వత్తాసు పలకడం గురించి మాట్లాడే అర్హత మీకు ఎక్కడుందని ప్రశ్నించారు.

# ఉద్యోగులకు మీరిచ్చిన హామీలేమయ్యాయి?



**విజయవాడ, అక్టోబరు 7,ప్రభాత వార్తప్రతి నిధి:** ఎన్నికల ముందు ఉద్యోగులకు మీరిచ్చిన హామీల్లో ఇప్పుడు ఒక్కటైనా అమలు చేశారా అని సిఎం చంద్రబాబును మాజీ సిఎం జగన్ సోమవారం ఎక్స్‌లో ప్రశ్నించారు. బకాయిలపై మంత్రివర్గ సమావేశం జరిగినప్పు డల్లా ఏమైనా ప్రకటన వస్తుందేమోనని ఉద్యోగులు వేచి చూస్తున్నారు. మీరు మాత్రం ప్రతిసారీ ఉసూరుమ నిపిస్తున్నారు. అధికారం లోకి రాగానే ఐఆర్ ఇస్తామన్నారు. ఇచ్చారా?మెరుగైన పీఆర్సీ ఇప్పటికీ ఇవ్వలేదు. మీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి మొత్తం 4 డిఏలు పెండింగ్ పెట్టారు. ఉద్యోగస్థులకు ఇవ్వాల్సిన జీపీఎఫ్,ఏపీజీఎల్ఐ మెడికల్ రీయింబర్స్ మెంట్, పదవీ విరమణ ప్రయోజ నాలు, సరెండర్/ఎన్‌క్యాష్‌మెంట్ సెలవులు ఇలాంట వన్నీ కలిపి సుమారు రూ.31వేల కోట్ల బకాయిలు పెట్టారు. ఒకటో తేదీనే జీతాలన్నారు. ఎక్కడిస్తున్నారు? ఒప్పంద, పొరుగుసేవల ఉద్యోగులకు వర్తింప చేస్తామన్న ప్రభుత్వ పథకాలని వారికిస్తున్నారా? సీపీఎస్/జీపీఎస్‌లను పునఃసమీక్షించి ఆమోద యోగ్యమైన పరిష్కారం చేస్తామన్నారు. దానిపై ఒక్కసారైనా సమీక్షించారా?'అని జగన్ ప్రశ్నించారు.

# టిడిపి కేంద్ర కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి



**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, అక్టోబర్ 7:** టీడీపీ కేంద్ర కార్యాలయంలో నేడు వాల్మీకి మహర్షి జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు టీడీ జనార్ధన్, కడప జిల్లా టీడీపీ అధ్యక్షులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి, ఏపీ ఉమెన్స్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ పీతల సుజాత, ఏపీ స్టేట్ బిల్డింగ్, అధర్ కన్స్‌ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజరీ కమిటీ ఛైర్మన్ గొట్టిముక్కల రఘురామరాజు, శ్రీశైలం ఆలయ బోర్డు మెంబర్ ఏవీ రమణ, నేతలు పర్చూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు.

# తెలంగాణ సెక్రటేరియట్‌లో లీకేజీలు.. నిలిచిపోయిన ఇంటర్నెట్ సేవలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబరు7:** సెక్రటేరి యట్‌లో మరోసారి డొల్లతనం బయటపడింది. దాదాపు రూ.1200 కోట్లతో నిర్మించిన సచివాలయ బిల్డింగ్ పెచ్చులు ఊడడం, స్లాబ్ నుంచి లీకేజ్ కావడం వంటి ఘటనలు తరచూ జరుగుతున్నాయి. మంగళవారం 4వ అంతస్తులో మంత్రి కొండా సురేఖ పేషీలోకి వర్షపు నీరు చేరింది. పైపుల్లో వర్షం నీళ్ల నిలవడంతో ఇంటర్నె ట్‌కు అంతరాయంఏర్పడింది. విద్యుత్ వైర్లు,ప్రింటర్లు, కం ప్యూటర్లు వర్షంనీటిలోనే ఉన్నాయి. దీంతో సెక్రటేరియట్ లోని పలు శాఖల్లో ఇంటర్నెట్ సేవలు నిలిచిపోయాయి. ఇంటర్నెట్ ఆగిపోవడంతో ఫైళ్ల అప్లోడ్‌కి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో ఇంటర్నెట్ పునరుద్ధరణకు సిబ్బంది చర్యలు చేపట్టింది. 2025 ఫిబ్రవరి 12న కూడా సెక్రటేరియట్‌లో పెచ్చులూడి పడ్డాయి. ఆరో ఫ్లోర్(సిఎం చాంబర్ ఉండే అంతస్తు) పై నుంచి పీఓపీ పెచ్చులు కూలి రామగుండం మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెహికల్‌పై పడ్డాయి. దీంతో వాహనం పైభాగం దెబ్బతింది. అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది.

# అప్పుల బాధతో ముగ్గురు రైతుల బలవన్మరణం

**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** చేసిన అప్పులు తీర్చలేక, ఆర్థిక ఇబ్బందులతో రాష్ట్రంలోని వేర్వేరు జిల్లాలకు చెందిన ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. రాష్ట్రంలోని సిరిసిల్లా, హనుమకొండ, మహబూబాబాద్ జిల్లాల్లో ఈ సంఘటనలు చోటుచేసుకున్నాయి. స్థానికుల కథనం ప్రకారం సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం అచ్చన్నపే టకు చెందిన మొగిలి లక్ష్మణ్ (45) వేములవాడలోని రాజీవ్‌నగర్‌లో నివాసం ఉంటున్నారు. అద్దె వాహనాలతో జీవనోపాధి పొందుతూనే గ్రామం లో ఉన్న ఎకరంలో వ్యవసాయం చేస్తున్నాడు. రెండు బోర్లు వేసినా నీళ్ల పడకపోవడం, అద్దె వాహనాలు సరిగ్గా నడవకపోవడంతో అప్పులు పెరిగాయి. వీటిని తీర్చే స్థోమత లేక గత్యంతరం లేని పరిస్థితుల్లో సోమవారం పొలం వద్దకు వెళ్లిన లక్ష్మణ్ పురుగులమందు తాగి బలన్మరణానికి పాలపడ్డారు. అలాగే మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణపురం శివారు పీక్లా తండాకు చెందిన గుగులోత్ భాస్కర్ (40) శివారులో 3 ఎకరాలలో వ్యవసాయం చేస్తున్నారు. అయితే సాగు కలిసిరాకపోగా, చేసిన అప్పులు పెరిగిపోయి, కుటుంబ ఖర్చులు ఎక్కువై ఆర్థికంగా ఇబ్బందిపడుతున్నారు. ఈ క్రమంలో తన భూమికి పట్టా పాస్‌పుస్తకం లేకపోవడంతో దాన్ని అమ్ముకునే అవకాశం కూడా లేకుండాపోయింది. దీంతో అప్పులు తీర్చేమార్గం లేక ఇంటి ఆవరణలో ఉన్న పశువుల పాకలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. అలాగే హనుమకొండ జిల్లా శాయంపేట మండలానికి చెందిన నాలికె అనిల్ (29)కు సొంతంగా ఎకరం భూమి ఉండగా, మరో నాలుగు ఎకరాలు కౌలుకు తీసుకొని మూడేళ్లుగా సాగు చేస్తున్నారు. వ్యవసాయ పెట్టుబడి నిమిత్తం సుమారు రూ.2 లక్షల వరకు అప్పు చేశారు. అయితే ఈ యేడు వేసిన పత్తి పంట వరుసగా కురిసిన వర్షాలతో దెబ్బతిన్నది. ఈ క్రమంలో పంట పెట్టుబడికి చేసిన అప్పు తీర్చే మార్గం కానరాక, తీవ్ర మనస్తాపానికి గురై ఇంట్లో గడ్డిమందు తాగి ప్రాణాలు తీసుకున్నారు.

# వర్షాలతో దెబ్బతిన్న సోయాబీన్

**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇటీవల, ప్రస్తుతం కొన్ని జిల్లాల్లో కురుస్తున్న వర్షాలతో సోయాబీన్ పంట దెబ్బతినడంతో రైతాంగం ఆందోళన చెందుతోంది. రాష్ట్రంలోని నిర్మల్, ఆదిలాబాద్ తదితర జిల్లాల్లో సోయాబీన్ తోటలు పుష్పించే మరియు కోత దశలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు పంటను దెబ్బతీయడంతో రైతులు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారుల అంచనాల ప్రకారం, నిర్మల్ జిల్లాలో 1.05 లక్షల ఎకరాల్లో, ఆదిలాబాద్ జిల్లాలో 50 వేల ఎకరాల్లో సోయాబీన్ సాగు చేశారు. నిర్మల్ జిల్లాలో దాదాపు 72 వేలమంది రైతులు సోయాబీన్ పంటను పండించగా, ఆదిలాబాద్ జిలాలో 40 వేల మంది ఈ పంటను సాగు చేన్నారు. అయితే వర్షాలతో సోయాబీన్ దెబ్బతిని ఎకరానికి దిగుబడి 5 నుండి 3 క్వింటాళ్లకు పడిపోయి రైతులు నష్టం పోయారు. వర్షాల వల్ల జరిగిన నష్టం కారణంగా దిగుబడి బాగా తగ్గిందని రైతులు తెలిపారు. చాలా మంది ఎకరానికి రూ.20 వేల కంటే ఎక్కువ పెట్టుబడి పెట్టారని, కానీ వారి రాబడి ఎకరానికి రూ.15 వేలకు పడిపోయిందని వాపోయారు. దీనికి తగినట్లుగా సాగు పెట్టుబడులు రాబడిని మించిపోయాయి. సోయాబీన్‌కు కనీస మద్దతు ధరగా కేంద్ర ప్రభుత్వం క్వింటాలుకు రూ.5,328గా నిర్ణయించగా, గత కొన్ని రోజులుగా పంట కోతలు కొనసాగుతున్నాయి.

# కామన్వెల్త్ పార్లమెంటరీ 68వ సదస్సులో స్పీకర్ అయ్యన్నపాత్రుడు



లండన్‌లోని ఇండియా హౌస్‌లో స్పీకరు అయ్యన్నపాత్రుడు,ఇతర ప్రముఖులు

**విజయవాడ, అక్టోబర్ 7,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు బార్బడోస్‌లో జరగనున్న 68వ కామన్వెల్త్ పార్లమెంటరీ సదస్సు (సిపిసి)లో పాల్గొంటారు. మంగళవారం నుండి ఈ నెల 10వ తేదీ వరకు ఈ సదస్సు జరగనుంది. ఈ సదస్సులో పాల్గొనేందుకు ఆయన మంగళవారం లండన్ నుండి బార్బడోస్‌లోని బ్రిడ్జ్‌టౌన్‌కు బయలుదేరి వెళ్లారు. కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (సిపిఏ) ఆంధ్రప్రదేశ్ శాఖ తరఫున ఆయన ప్రతినిధిగా హాజరవుతున్నారు. స్పీకంతో పాటు శాసనసభ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర కూడా ఉన్నారు. కామన్వెల్త్ దేశాలలోని శాసనసభల సభాధ్యక్షులు తమ అనుభవాలను పంచుకోవడానికి, ఆలోచనలను మార్పిడి చేసుకోవడానికి మరియు ఆధునిక శాసనసభలు ఎదుర్కొంటున్న కీలక సమస్యలను చర్చించడానికి ఈ సదస్సు ఒక ప్రపంచ వేదికను అందిస్తుంది. 68వ సిపిసి సదస్సుకు బార్బడోస్ పార్లమెంట్ మరియు సిపిఏ బార్బడోస్ శాఖ ఆతిథ్యం ఇస్తున్నాయి. కామన్వెల్త్ పార్లమెంటేరియన్ల అతిపెద్ద సమావేశంగా సిపిసికి పేరుంది. ఈ సదస్సుకు కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (సిపిఏ) సభ్య దేశాల నుండి స్పీకర్లు, సభాధ్యక్షులు, పార్లమెంట్ సభ్యులు మరియు పార్లమెంటరీ సిబ్బంది హాజరవుతారు. జాతీయ, రాష్ట్ర, ప్రాంతీయ మరియు ప్రాదేశిక శాసనసభలను ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఏకైక పార్లమెంటరీ సంఘం సిపిఏ. సిపిఏ సభ్యత్వంలో దాదాపు 180 పార్లమెంట్లు మరియు శాసనసభలు ఉన్నాయి. భారత బృందానికి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నాయకత్వం వహిస్తారు. ఈ పర్యటన సందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్ శాసనసభ తరఫున 68వ కామన్వెల్త్ పార్లమెంటరీ సదస్సు,సిపిఏ జనరల్ అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహించడం మాకు చాలా సంతోషంగా ఉంది. సిపిఏ వార్షిక సదస్సు కామన్వెల్త్ పార్లమెంట్‌లలోని సహచరులతో ఉత్తమ పద్ధతులను పంచుకోవడానికి, నేర్చుకోవడానికి సభ్యులకు అద్భుతమైన అవకాశం కల్పిస్తుంది. ఈ అనుభవం ఆంధ్రప్రదేశ్ శాసనసభ పనితీరును మరింత మెరుగుపరచడంలో సహాయపడుతుందని నేను ఆశిస్తున్నాను," అని అన్నారు. ది కామన్వెల్త్: ఎ గ్లోబల్ పార్టనర్ అనే ప్రధాన ఇతివృత్తంతో 68వ సిపిసి సదస్సు జరగనుంది. ప్రజాస్వామ్యానికి మద్దతుగా పార్లమెంట్‌లను బలోపేతం చేయడం,పార్లమెంట్‌లను మార్చేందుకు సాంకేతికత మరియు కృత్రిమ మేధ (ఎఐ)ను ఉపయోగించడం, ప్రపంచ ఆరోగ్యంపై వాతావరణ మార్పుల ప్రభావాన్ని పరిశీలించడం,శాసనసభలపై విశ్వాసం పెంచడంఖ వంటి అనేక అంశాలపై ఈ సదస్సులో చర్చిస్తారు. ఆంధ్రప్రదేశ్ శాఖ ప్రతినిధిగా అయ్యన్నపాత్రుడు ప్రజాస్వామ్యానికి మద్దతుగా మన సంస్థలను బలోపేతం చేయడం.పజాస్వామ్యంలో విశ్వాసం మరియు పారదర్శకతను పెంచడం: పార్లమెంట్‌లు, ఎన్నికలలో ఆర్థిక పారదర్శకత.,జాతీయ పార్లమెంట్‌లు వర్సెస్ ప్రాంతీయ, ప్రాదేశిక బదిలీ చేయబడిన శాసనసభలు: అధికారాల విభజనను రక్షించడం మరియు పరిరక్షించడంఖ అనే అంశాలపై జరిగే వర్క్‌షాప్‌లలో పాల్గొంటారు. ఇక రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్‌తో లండన్‌లో అయ్యన్నపాత్రుడు భేటీ అయ్యారు. 68వ కామన్వెల్త్ పార్లమెంటరీ సదస్సులో పాల్గొనేందుకు బార్బడోస్‌లోని బ్రిడ్జ్‌టౌన్‌కు వెళ్తున్న భారత ప్రతినిధుల గౌరవార్థం యూకేలోని భారత హైకమిషనర్ లండన్‌లోని ఇండియా హౌస్‌లో విందు ఏర్పాటు చేశారు. ఈ విందులో స్పీకర్ అయ్యన్నపాత్రుడు రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ పాల్గొన్నారు.

# అత్యున్నత న్యాయస్థానంపై దాడి అంటే దేశంపైనే దాడి

## బార్ కౌన్సిల్ సభ్యుడు సుంకర రాజేంద్రప్రసాద్




**విజయవాడ,అక్టోబరు 7,ప్రభాతవార్త** అత్యున్నత న్యాయస్థానంపై దాడి అంటే దేశం పైనే దాడి అని రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు సుంకర రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. సుప్రీం కోర్టులో దేశ ప్రధాన న్యాయమూర్తి అయిన జస్టిస్ బిఆర్ గవాయ్‌పై అనాగరిక దాడిని ఖండిస్తూ ది కృష్ణాజిల్లా బార్ ఫెడరేషన్ పిలుపు మేరకు విజయవాడలో న్యాయవాదులు కోర్టుల విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు నిరసనను ప్రదర్శిస్తూ కోర్టు నుండి బీసెంట్ రోడ్డు మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీని కొనసాగించి అక్కడ సేవ్ జ్యుడీషియరీ సేవ్ నేషన్ అన్న నినాదాలు చేస్తూ ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ కౌన్సిల్ సభ్యులు సుంకర రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ న్యాయస్థానం లోనే ఇలా జరిగితే ఇక సామాన్య న్యాయమూర్తికి,న్యాయవాదులకు రక్షణ ఎక్కడుందని ప్రశ్నించారు. ఇటువంటి హీనమైన చర్యలు ఇక ముందు జరగకుండా ప్రభుత్వమే తగు చర్యలు తీసుకోవాలన్నారు. బెజవాడ బార్ అధ్యక్షులు ఎకె భాషా మాట్లాడుతూ ఛీఫ్ జస్టిస్ గవాయ్‌పై జరిగిన దాడిని ఖండించారు. ఇది వ్యక్తిగత దాడి కాదని,న్యాయస్థానాల మీద దాడి అంటే భారత రాజ్యాంగం పైనే దాడన్నారు. ఇటువంటి హీనమైన చర్యలు ఇక ముందు జరుగకుండా ప్రధాని మోడీ సత్వరమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మహిళా న్యాయవాదులతో పాటు బార్ కౌన్సిల్ మెంబరు చలసాని అజయ్‌కుమార్,బార్ మాజీ అధ్యక్షులు సంపర దుర్గా శ్రీనివాసరావు,మట్టా జయకర్,మహిళా న్యాయవాదులు నరహరిశెట్టి జ్యోతి,రాజా,సీనియర్ జూనియర్ న్యాయవాదులు అధిక సంఖ్లఓ పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు. అనంతరం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశాకు ఈ దాడిపై తగిన చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వానికి సూచనలు చేయాలని వినతిపత్రాన్ని అందచేశారు.

# ఈక్రాప్ నమోదు గడువు 25 వరకు పొడిగింపు

**విజయవాడ,అక్టోబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:** ఈ ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ఈక్రాప్ నమోదు గడువును ప్రభుత్వం ఈ నెల 25వ తేదీ వరకు పొడిగించింది. సామాజిక తనిఖీ, సవరింపులు, మార్పుచేర్పులకు ఈ నెల 30వ తేదీ వరకు అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈక్రాప్ తుది జాబితాను ఈ నెల 31న రైతు సేవా కేంద్రాల్లో ప్రదర్శించనున్నట్లు వివరించారు. గతంలో ఈక్రాప్ నమోదుకు వెళ్తే సాంకేతిక సమస్య వల్ల నమోదు చేయలేదని, ఇప్పుడు అటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ప్రభుత్వం గడువు పెంచినందుకు తమకు మంచి జరుగుతుందని రైతులు చెబుతున్నారు. రైతులు పండించిన పంటల సేకరణ, ప్రకృతి వైపరీత్యాల సమయంలో నష్టపోయిన పంటలకు పరిహారం చెల్లింపునకు ప్రభుత్వం ఈక్రాప్ ను ప్రామాణికంగా తీసుకుంటోంది. పంటల సాగు ప్రారంభమై రెండు నెలలు దాటినా కూడా కృష్ణా జిల్లాలో ఈక్రాప్ నమోదు అనుకున్న స్థాయిలో జరగడం లేదని రైతులు చెబుతున్నారు. ఈ ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో వ్యవసాయశాఖ సహాయకుల బదిలీలు రైతులకు శాపంగా మారాయి. ప్రభుత్వం తొలుత సెప్టెంబర్ నెలాఖరుకు గడువు తేదీని నిర్దేశించింది. జిల్లాలో ఈక్రాప్ నమోదులో ఇబ్బందులు తలెత్తడం వల్ల పంట నమోదు ముందుకు సాగలేదు. ప్రారంభం నుంచి కూడా పంట నమోదు ప్రక్రియ రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. నమోదుకు రైతు సేవా కేంద్రాల చుట్టూ అన్నదాతలు ప్రదక్షణలు చేస్తున్నారు. రైతులు క్షేత్రస్థాయిలో సాగు చేసిన పంటలను పరిశీలించి వాటి వివరాలను వీవీఏలు ఈక్రాప్ నమోదు చేయాల్సి ఉంది. ఈ సీజన్ ప్రారంభంలో ఉమ్మడి కృష్ణా జిల్లాలో 475 మంది వీవీఏలను బదిలీ చేశారు. జిల్లాలో 3,55,824 హెక్టార్లలో రైతులు ఖరీఫ్ ను సాగు చేస్తున్నారు. ఈసారి ఈకేవైసీని నోటిఫైడ్ పంటలకు మాత్రమే పరిమితం చేసినట్లు వ్యవసాయశాఖ అధికారులు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంకా వ్యవసాయ, ఉద్యాన, పట్టు, సామాజిక అడవులు, సాగు చేయని బీడు భూములను ఈపంటలో నమోదు చేయాల్సి ఉంది. సచివాలయ ఉద్యోగులు బదిలీ కావడం, కొత్త ప్రాంతాల్లో సిబ్బంది భూ సర్వే నంబర్లు గుర్తించలేకపోవడం, గత రెండు నెలలు అధికారులు యూరియా సరఫరాపైనే పూర్తిస్థాయిలో దృష్టి పెట్టడం, సాంకేతిక సమస్యలు వంటి కారణాలతో ఈక్రాప్ నమోదులో ఇబ్బందులు తలెత్తాయని రైతులు చెబుతున్నారు.పంట నమోదులో జాప్యం జరిగి తాము పంటను ఈ క్రాప్ చేయించుకోలేకపోతే తర్వాత ఆర్థిక ఇబ్బందులు పడాల్సి వస్తుందని గతంలో జరిగిన ఘటనలను గుర్తుకు తెచ్చుకుని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రకృతి విపత్తులు సంభవించిన సమయంలో తాము పెట్టిన పెట్టుబడి గంగలో కలిసిపోతుందన్నారు.

# దేశంలో అసహనం అత్యున్నత స్థాయికి

## జస్టిస్ గవాయ్‌పై దాడిని ఖండించిన కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబరు7:** సుప్రీంకోర్టులో విచారణ జరుగుతుండగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్‌పై ఓ న్యాయవాది దాడికి యత్నించటాన్ని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎక్స్ వేదికగా తీవ్రంగా ఖండించారు. దేశంలో అసహనం అత్యున్నత స్థాయికి చేరుకుందని, ఇలాంటి దాడులు ప్రజాస్వామ్య మూలాలకే ముప్పు అని పేర్కొన్నారు. ఇది వ్యక్తిపై దాడి కాదు అని, వ్యవస్థపైనే దాడి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మన దేశంలో అసహనం అత్యున్నత స్థాయికి చేరుకుందని, దీనికి సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి గవాయిపై దాడి జరగడం ఒక దారుణమైన సంకేతం అని వ్యాఖ్యానించారు. ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయిపై జరిగిన దాడి యత్నాన్ని తీవ్రంగా, నిర్ద్వంద్వంగా ఖండిస్తున్నానని పేర్కొన్నారు. న్యాయవ్యవస్థ గౌరవంపై జరిగిన ఈ సిగ్గుచేటైన దాడి కేవలం ఒక వ్యక్తిపై దాడి కాదు, ఆ వ్యవస్థపైనే జరిగిన దాడి అని చెప్పారు. విశ్వాసం వంటి సున్నితమైన అంశాలపై ఎలాంటి విభేదం ఉన్నా కూడా హింసను సమర్థించదు అని, ఇటువంటి దాడులు ప్రజాస్వామ్య మూలాలకే ముప్పు కలిగిస్తుందని అన్నారు.

# లాభాల్లో రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ

**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని రామ గుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ మిటెడ్ (ఆర్ఎఫ్‌సీఎల్) 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.510 కోట్ల లాభం ఆర్జించింది. ఈ ఆర్థిక సంవత్సరానికి గాను 11.95 లక్షల టన్నుల యూరియాను ఉత్పత్తి చేసినట్లు అధికారవర్గాలు వెల్లడించాయి. ఉత్పత్తి చేసిన యూరియాను అంతే మొత్తంలో వివిధ రాష్ట్రా లకు సరఫరా చేయగా, రూ.5,300 కోట్ల టర్నోవర్ సాధించింది. ఉత్పత్తి చేసిన యూరియాలో తెలంగాణకు 4,68,954.76 టన్నులు, ఆంధ్ర ప్రదేశ్‌కు 1,78,363.39 టన్నులు, కర్ణాటకకు 1,91,288.07 టన్నులు, మహారాష్ట్రకు 82,986.39 టన్నులు, ఛత్తీస్‌ఘడ్‌కు 60,640.38 టన్ను లు, తమిళనాడుకు 1,01,520.99 టన్నులు, మధ్యప్రదేశ్‌కు 1,11,167.19 టన్నుల చొప్పున సరఫరా చేసింది. అదే 2023 -24 ఆర్థక సంవత్సరంలో 11.19 లక్షల టన్నుల యూరియాను ఉత్పత్తి చేయగా. తద్వారా రూ.441 కోట్ల లాభాన్ని ఆర్జించింది. ఈ లెక్కన గతేడాదితో పోల్చితే 76 వేల మెట్రిక్ టన్నులను అధికఉత్పత్తిచేసి, రూ.69కోట్ల లాభం అదనంగా పొందగలిగింది.

# అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వైసీపీని రాష్ట్రం నుంచి బాయ్‌కాట్ చేయాలి

## -టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, అక్టోబర్ 7:** భారత రాజ్యాంగ నిర్మాత డా.బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసి.. శాంతి భద్రతలకు విఘాతం కల్పించి కుట్ర చేసిన వైసీపీని రాష్ట్రం నుంచి బాయికాట్ చేయాలని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం ఈమేరకు ప్రకటన చేశారు. రాష్ట్రంలో అల్లర్లు సృష్టించేందుకు తాడేపల్లి ప్యాలెస్ నుంచి వచ్చే పెద్దల డైరెక్షన్ తోనే వైసీపీ నేతలు ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని, డా.బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసి ప్రభుత్వం మీద బురద జల్లడానికి ప్రయత్నించిన వైసీపీ నీచ సంస్కృతిని ప్రజా సంఘాలు, కుల సంఘాలు ముక్తకంఠంతో ఖండించాలన్నారు.

క్రూరత్వమే తప్ప మానవత్వం తెలియని నేతలు తాడేపల్లి ప్యాలెస్ లో ఉన్నారని, అంబేద్కర్ విగ్రహాన్ని నాశనం చేసి నరరూప రాక్షసుల్లా వ్యవహరిస్తున్న వైసీపీ నేతలను సభ్యసమాజం నుంచి వెలివేయాలన్నారు. రాజ్యాంగం అన్నా, ప్రజాస్వామ్యం అన్నా లెక్కే చేయని క్రూర స్వభావం ఉన్న జగన్ రెడ్డి.. రాష్ట్రంలో ఉండటానికి అర్హుడు కాదన్నారు.. చిత్తూరు జిల్లా వెదురుకుప్పంలో డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహంపై దాడి చేయడం దళితుల మనోభావాలపై దాడి చేయడమేనని, ఇది దళితులను అవమానించడమే అని పేర్కొన్నారు. విగ్రహ ధ్వంసం కేసులో వైసీపీ నేతలు గోవిందయ్య, ఇతరులు స్వయంగా పట్టుబడి జైలుకు వెళ్లినా జగన్ రెడ్డి మౌనంగా ఉండటం దేనికి సంకేతం అని అన్నారు. దళితులంటే జగన్ కి ఎందుకు అంత చిన్న చూపు అని ఆనంద్‌బాబు ప్రశ్నించారు. ఇలాంటి దిగజారుడు రాజకీయాలు మానుకొని హుందా రాజకీయాలు చేయాలని జగన్ రెడ్డికి హితవు పలుకుతున్నానని ఎమ్మెల్యే ఆనంద్‌బాబు పేర్కొన్నారు.

# తీర్పుకు లోబడే నియామకాలు స్పష్టం చేసిన హైకోర్టు

**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మత్స్యకారుల సహకార సంఘాలకు చీఫ్ ప్రమోటర్లు, పర్సన్ ఇన్‌చార్జీల నియామకాలు తాము ఇచ్చే తీర్పునకు లోబడే ఉంటాయని హైకోర్టు స్పష్టం చేసింది. తీర్పునకు లోబడి జీవో నెంబర్ 60 అమలు ఉంటుందన్నారు. జిల్లా మత్స్యకారుల సహకార సంఘాల చీఫ్ ప్రమోటర్లు లేదా పర్సన్ ఇన్‌చార్జీల నియామకం నేరుగా ప్రభుత్వం చేసేలా గత నెల 3వ తేదీన తెచ్చిన జీవో నెంబర్ 60 చట్ట వ్యతిరేకమంటూ హన్మకొండ జిల్లా మత్స్యకారుల సహకార సంఘాల చీఫ్ ప్రమోటర్ తదితరులు వేసిన పిటిషన్‌ను జస్టిస్ టి మాధవీదేవి విచారించారు. దీనిపై విచారించిన ధర్మాసనం ప్రతివాదులైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పశుసంవర్థక, మత్స్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర మత్స్యకార సహకార సంఘాల సమాఖ్య లిమిటెడ్ ఎండీ సహా పలువురికి నోటీసులు జారీ చేసింది.



మంగళవారంప్రజాభవన్‌లో ప్రజావాణిలో చిన్నారెడ్డిని సన్మానించిన గ్రూప్-2 సభ్యులు

# ప్రజావాణికి 302 దరఖాస్తులు

## స్వీకరించిన చిన్నారెడ్డి, దివ్య

**హైదరాబాద్ (బేగంపేట), అక్టోబరు 7,ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన సీఎం ప్రజావాణీ కార్యక్రమంలో మొత్తం 302దరఖాస్తులు అందాయి. వీటిలో పంచాయితీరాజ్ గ్రామీణ భివృద్ధి శాఖకు సంబంధించి 87దరఖాస్తులు, ఎనర్జీ శాఖకు సంబంధించి 42దరఖాస్తులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం 102దరఖాస్తులు, ప్రవాసీ ప్రజావాణికి 3 దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 68దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలియజేసారు.సీఎం ప్రజావాణీ ఇంచార్జి,రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా.జి.చిన్నారెడ్డి, స్టేట్ నోడల్‌అధికారి దివ్య దేవరాజన్ దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు వినిసంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పలు సమస్యలను పరిష్కరించారు.


**చిన్నారెడ్డిని సన్మానించిన గ్రూప్ 2 సభ్యులు**

రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్-2పరీక్షలలో ఎంపికైన అభ్యర్థులు చిన్నారెడ్డిని మంగళవారం ప్రజాభవన్‌లో శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.గ్రూప్ 2 ఫలితాలు ఆలస్యమవుతున్న నేపథ్యంలో పలు మార్లు అభ్యర్థులు ప్రజాభవన్‌లో జరిగే సీఎం ప్రజావాణీకి వచ్చి చిన్నారెడ్డిని కలవగా పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ సెక్రటరీలతోఫోన్ ద్వారా మాట్లాడి ధైర్యం నింపిన చిన్నారెడ్డిని కలిసి వారు ధన్యవాదాలు తెలిపి పోస్టింగ్స్ కూడా త్వరగా ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని అభ్యర్థులు ఆయనను కోరారు.

# అడ్డదారులు తొక్కిన అధికారులు

## ఎసిబి చిక్కిన డ్రగ్ కంట్రోల్ అధికారులు

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:** ప్రజలకు నమ్మకం కలిగించేందుకు నిరంతరం ఫార్మసీలను తనిఖీలు చేసి నాణ్యమైన మందులు, సేవలందిస్తున్నారని నిర్ధారించాల్సిన అధికారులు అడ్డదారులు



తొక్కారు. ఓ ప్రైవేట్ ఆస్పత్రి ఫార్మసీని తనిఖీచేసి సర్టిఫికెట్ ఇచ్చేందుకు డబ్బులు డిమాండ్‌చేసి ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా మంగళవారం జిల్లా కేంద్రంలో పట్టుబడ్డారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ప్రతి జిల్లా కేంద్రానికి డ్రగ్ కంట్రోల్ విభాగం ఉంటుంది.ఫార్మసీలను, అనుమతులు లేకుండా మార్కెట్లో లభ్యమయ్యే మందులను తనిఖీలు చేసి వాటి వినియోగంపై పూర్తిస్థాయి సమాచారం ఇవ్వాల్సిన పని డ్రగ్ కంట్రోల్ విభాగం విధి. ప్రతి ఏటా ప్రైవేట్ ఆస్పత్రుల ఫార్మసీ దుకాణాలను తనిఖీలు చేసి సర్టిపై చేయాల్సి ఉంటుంది.ఆదేవిధంగా ఫార్మసీస్ట్ లైసెన్సులు పునరుద్ధరించడం వారి విధుల్లో భాగం..అయితే దీనికోసం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో గల ఫార్మసీకి క్లీన్ చిట్ ఇచ్చేందుకు డ్రగ్ కంట్రోల్ విభాగం అధికారులు డబ్బులు డిమాండ్ చేశారు.అధికారుల అవినీతికి అడ్డు అదుపు లేకుండా పోవడంతో మందుల దుకాణాల నిర్వాహకులు అవినీతి నిరోధకశాఖ అధికారులను సంప్రదించారు. బాధితుల నుంచి ఫిర్యాదు అందుకున్న ఏసీబీ అధికారులు మంగళవారం రంగంలోకిదిగారు. బాధితుని నుంచి డిమాండ్ చేసిన లంచం డబ్బులు రూ.20,000 అధికారులకు చెందిన ఓ ప్రైవేటు వ్యక్తి తీసుకుంటుండగా దాడులు నిర్వహించడంతో రెడ్‌హ్యాండెడ్‌గా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు.డబ్బులు తీసుకున్న రాములు అదుపులోకి తీసుకొని అతనిని పురమాయించిన డ్రగ్ కంట్రోల్ అసిస్టెంట్ డైరెక్టర్ మర్యాల శ్రీనివాసులు,డ్రగ్ ఇన్స్పెక్టర్ కార్తిక్ భరద్వాజలను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి లంచంగా తీసుకున్న డబ్బులను రికవరీచేసి రసాయన పరీక్షలు నిర్వహించి, నిర్ధారించి అధికారులు ఎసిబి కార్యాలయానికి తరలించి విచారణ అనంతరం నిందితుల ముగ్గురిని కరీంనగర్ ప్రత్యేక ఏసీబీ కోర్టులో హాజరుపరుస్తామని ఏసీబీ డీఎస్పీ తెలిపారు.



మంగళవారం మీడియాతో మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

# మంత్రి పొన్నం క్షమాపణలు చెప్పాలి

## సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్‌పై దాడిని ఖండిస్తున్నాం: మందకృష్ణ మాదిగ

**హైదరాబాద్,(తార్నాక), అక్టోబరు 7 ప్రభాతవార్త :** మాదిగ సామాజిక వర్గానికి చెందిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను అవమానించేలా వ్యాఖ్యలు చేసిన బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తక్షణమే క్షమాపణలు చెప్పాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ముందు నిర్వహించిన కార్యక్రమంలో మంద కృష్ణమాదిగ మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గానికి చెందిన పొన్నం ప్రభాకర్ మాదిగ సామాజిక వర్గానికి చెందిన అడ్లూరి లక్ష్మణ్ ఉద్దేశించి దున్నపోతు అనేమాటను ఉపయోగించి మాట్లాడినందుకు ఖండిస్తున్నామన్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని వారు తప్పు జరిగిందని వాస్తవమే నని పొన్నం చేత క్షమాపణ చెప్పించే విధంగా చూస్తామని తెలిపారని అన్నారు. పొన్నం ప్రభాకర్ క్షమాపణ చెప్పకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ కార్యచరణను తీసుకోవలసి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సందే కార్తిక్ మాదిగ, రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ముశేఖర్ మాదిగ, జాతీయ ఉపాధ్యక్షులు తోకల చిరంజీవి, పల్లెర్ల సుధాకర్, భైర పోగు శివకుమార్, జన్న పాల మహేష్, ఎడెపల్లి అజయ్, అదిత్య, మంద అనీల్ మాదిగ, మహేంద్ర మదిగ, మామిడి ప్రశాంత్, రవికుమార్, అజయ్ కుమార్, కొమ్ము తురుపతి, మహేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# 12 వరకు ఆర్‌టిఐ అవగాహన వారం

## విసిలతో ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి వీడియో కాన్ఫరెన్స్

**హైదరాబాద్, ప్రభాతవార్త, అక్టోబరు7:** పాలనలో పారదర్శకత, జవాబుదారీతనంపై సమచార హక్కు చట్టం(ఆర్‌టిఐ) కీలకంగా మారిందని తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి అన్నారు. సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పిం చడంలో భాగంగా ఈ నెల 5నుంచి 12 వరకు ఆర్‌టిఐ వీక్-2025ను నిర్వహించనున్నట్టు తెలిపారు. అందులో భాగంగా మంగళవారం ఆయన యూనివర్సిటీ విసిలు, రిజిస్ట్రార్లతో వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి వైస్ ఛైర్మన్-1 ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం, 2005 ప్రజా స్వామ్య పరంపర, పారదర్శకత, జవాబు దారీతనం కోసం కీలకమైన చట్టమని తెలిపారు. భారతదేశంలో ఆర్‌టిఐ చట్ట చరిత్ర, రాజ్యాంగ పరిరక్షణలు (ఆర్టికల్ 19(1) (ఎ) అండ్ 21) ప్రధానమైన సుప్రీంకోర్టు తీర్పులను వివరించారు. ఆర్‌టిఐచట్టం అంతర్జాతీయ మానవహక్కుల ప్రమాణాలను భారత రాజ్యాంగ హామీలతోకలిపి పనిచేస్తుందన్నారు.ఆర్‌టిఐ చట్టంలోని సెక్షన్4 (పబ్లిక్ అథారిటీల బాధ్యతలు), సెక్షన్ 8(మినహాయింపులు) పై విశేషంగా దృష్టిపెట్టారు. ఏ సమాచారం వెల్లడించవచ్చునో, ఏదికాదు అనే దిశానిర్దేశాలను విసి, రిజిస్ట్రార్లకు వివరించారు.విశ్వవిద్యాలయాలకు ఆర్‌టిఐ క్వెరీస్ నిర్వహణ కోసం సాధారణ బుక్లెట్, హ్యాండ్‌బుక్ తయారీలో భాగస్వామ్యం చేయాలని కోరారు. కార్యక్రమం ముగింపులో ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్, పాల్గొన్న వారికి కృతజ్ఞతలు తెలిపారు. అన్ని విశ్వవిద్యాలయాలు ఆర్‌టిఐ వారం (5నుంచి 12 అక్టోబర్) అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ఫోటోలు, నివేదికలను ఈనెల 15 నాటికి తెలంగాణ ఇన్ఫర్మేషన్ కమిషన్, తెలంగాణ ఉన్నత విద్యా మండలికి సమర్పించాలని సూచించారు.

## పిజిఇ సెట్ ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్‌లో

# 2926 మందికి సీట్ల కేటాయింపు

## 9లోగా కాలేజీల్లో చేరాలి: అడ్మిషన్ల కన్వీనర్ పాండురంగా రెడ్డి

**హైదరాబాద్, ప్రభాతవార్త, అక్టోబరు 7:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో ఎంఈ, ఎంటెక్ ఇంజనీరింగ్ పీజీ కోర్సుల్లో చేరడం కోసం నిర్వహించిన పిజిఈసెట్-2025 కౌన్సెలింగ్‌లో భాగంగా ఫైనల్ ఫేజ్ సీట్ల కేటాయింపు మంగళవారం చేశారు. ఫైనల్ ఫేజ్‌లో 3345 సీట్లు అందుబాటులో ఉండగా వాటిలో 2926 మందికి సీట్లకేటాయింపు చేశారు. ఫైనల్ ఫేజ్‌లో 5370 మంది వెబ్ ఆప్షన్లు ఇవ్వగా వారిలో 2926 మందికి సీట్ల కేటాయింపు చేసినట్టు అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీట్లు పొందిన విద్యార్థులు ఈనెల 9లోగా ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుందని సూచించారు. మొదటి విడతలో 5529 సీట్లు అందుబాటులో ఉండగా వాటి కోసం 7471 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు.అందులో 4320 మందికి సీట్ల కేటాయింపు చేయగా వారిలో 2521 మంది కాలేజీల్లో చేరినట్టు తెలిపారు. ఫైనల్ ఫేజ్‌లో 3345 సీట్లకిగానూ 2926 సీట్లను కేటాయించారు.

# కులధ్రువీకరణ పత్రాలు మళ్లీ సమర్పించండి

**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్ర ఆర్టీసిలో డ్రైవర్లు, శ్రామిక్ పోస్టులకు దరఖాస్తు చేసిన ఎస్‌సి అభ్యర్థులు తమ కుల ధృవీకరణ పత్రాలను తాజా జిఓ అనుసారం నూతన ఫార్మట్‌లో సంబంధిత తహసీల్‌దార్ కార్యాలయాల నుంచి తీసుకుని, వాటిని సమర్పించాలని పోలీసు నియామక మండలి కోరింది. ఈ మేరకు పోలీసు నియామక మండలి ఛైర్మన్ శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్‌సి అభ్యర్థులకు కుల ధృవీకరణ పత్రాలను నూతన ఫార్మట్‌లో ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు.




పోటీలను ప్రారంభిస్తున్న అదనపు జిఎం సత్యప్రకాష్ తదితరులు

# ఆల్ ఇండియా రైల్వే కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీలు ప్రారంభం

**తార్నాక, అక్టోబరు 7 ప్రభాతవార్త :** రైల్వే స్పోర్ట్స్ ప్రమోషన్ బోర్డ్ (ఆర్.ఎస్.పి.బి) ఆధ్వర్యంలో మంగళవారం దక్షిణ మధ్య రైల్వే స్పోర్ట్స్ అసోసి యేషన్ 47వఆల్ ఇండియా రైల్వే కబడ్డీ (మహిళలు) ఛాంపియన్ షిప్ పోటీలను ఈ నెల 7నుండి 10 అక్టోబర్ వరకు నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమాన్ని దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ సత్యప్రకాష్ మంగళవారం సికింద్రాబాద్‌లోని రైల్వే స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో దక్షిణ మధ్య రైల్వే స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు ప్రిన్సిపల్ చీఫ్ సెక్యూరిటీ కమిషనర్ అరోమా సింగ్ ఠాకూర్, దక్షిణ మధ్య రైల్వే స్పోర్ట్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఫైనాన్షియల్ అడ్వైజర్ మరియు చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్,స్టోర్స్ వర్క్‌షాప్ పి.కోటేశ్వరరావు ఇతర సీనియర్ రైల్వే అధికారులు మరియు క్రీడా సిబ్బంది సమక్షంలో ప్రారంభించారు. ఈ సంవత్సరం సౌత్ ఈస్టర్న్ రైల్వే, ఈస్టర్న్ రైల్వే, వెస్ట్రన్ రైల్వే, సెంట్రల్ రైల్వే, ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ, నార్త్ ఈస్టర్న్ రైల్వే, ఈస్ట్‌కోస్ట్ రైల్వే మరియు ఆతిథ్య వహిస్తున్న సౌత్ సెంట్రల్ రైల్వేలకు సంబంధించిన మొత్తం తొమ్మిదిజట్లు ఈ పోటీలో పాల్గొంటున్నాయి.ఈ టోర్నమెంట్‌లో అంతర్జాతీయ, జాతీయ స్థాయి ఆటగాళ్ళు పాల్గొంటారు. తొలి నాకౌట్ ప్రారంభ మ్యాచ్ దక్షిణ మధ్య రైల్వే,నార్త్ ఈస్టర్న్ రైల్వే మధ్య జరిగింది. ఈ మ్యాచ్‌లో దక్షిణ మధ్యరైల్వే 48పాయింట్లు సాధించి విజేతగా నిలువగా, నార్త్ ఈస్టర్న్‌రైల్వే 25 పాయింట్లు సాధించింది.ఈ సందర్భంగా సత్య ప్రకాష్ మాట్లాడుతూ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనే జట్లకు ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ ఫలితాలను సాధించడానికి నిజమైన క్రీడా స్ఫూర్తి, నిబద్ధత మరియు కృషిని ప్రదర్శించాలని ఆయన పాల్గొనే వారిని ప్రోత్సహించారు.

# గోల్ఫ్ టోర్నీలో కోరుకొండ విజయఢంకా

**హైదరాబాద్,అక్టోబరు 7, ప్రభాతవార్త :** అత్యంత ఆసక్తిగా ఎదురుచూసిన ఆర్మీ ఇంజినీరింగ్ సైనిక్ స్కూల్స్ అలుమ్ని గోల్ఫ్ టోర్నమెంట్ 2025హైదరాబాద్‌లోని బౌల్డర్ హిల్స్ గోల్ఫ్ అండ్ కంట్రీ క్లబ్ లోని బ్యాంక్వెట్ హాల్‌లో ఘనంగా ముగిసింది.గాలా డిన్నర్, అవార్డుల ప్రదానో త్సవంతో ఆ సాయంత్రం సైనిక,సివిల్ అధికారులు, పరిశ్రమ నాయకులు, వ్యాపారవేత్తలు, గోల్ఫ్ అభిమానులతో కళకళలాడింది. 2 రోజుల ఉత్కంఠభరితమైన పోటీల అనంతరం, సైనిక్ స్కూల్ కోరుకొండ ఛాంపియన్‌గా నిలిచింది.సైనిక్ స్కూల్ చిత్తోర్గఢ్ రన్నరప్ స్థానం సాధించింది.



# భీమ్ పోరాట స్ఫూర్తి ప్రపంచానికి ఆదర్శం: మంత్రి జూపల్లి

**హైదరాబాద్,అక్టోబరు 7, ప్రభాతవార్త :** జల్.. జంగిల్.. జమీన్ కోసం పోరాడిన కుమ్రం భీం పోరాట స్ఫూర్తి తెలంగాణకే కాదు యావత్ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కొమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం జోడేఘాట్‌లో ఆదివాసీల ఆరాధ్యదైవం కుమ్రం భీం 85వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కుమ్రం భీం విగ్రహానికి సంప్రదాయ బద్ధంగా నివాళర్పించి,సమాధి వద్ద పుష్పాంజలి ఘటించి పూజలు చేసి



భీం స్మృతి చిహ్నం చుట్టూ ప్రదక్షిణలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ ఆదివాసీల ఆశాజ్యోతి కుమ్రం భీం పోరాట స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్ర సాధన సాధ్యమైందని, ప్రజల కోసం, తాను నమ్మిన సిద్ధాంతాల కోసం.. బానిసత్వపు సంకెళ్ల తెంచడానికి తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడని, స్వయంపాలన ఉద్యమానికి పితామహుడిగా నిలిచిన కుమ్రం భీం చరిత్ర భావితరాలకు ఆదర్శనీయమని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, ఎమ్మెల్సీ దండే విఠల్, కొమ్రం భీం మనువడు సొనేరావు, ఆదివాసీ సంఘాల నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# డిజిపి కార్యాలయంలో వాల్మీకి జయంతి



**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు డిజిపి కార్యాలయంలో మంగళవారం ఘనంగా జరిగాయి, ఈ సందర్బ ంగా వాల్మీకి చిత్ర పటానికి శాంతి భద్రతల అదనపు డిజి మహేష్ భగవత్ పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించడంతో పాటు వాల్మీకి సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. మహర్షి వాల్మీకి ఆలోచనలు, ఆత్మ నిబ్బరత, సత్యం ధర్మం కోసం ఎంతో సేవలు చేశారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఐజి రమణ కుమార్ సహా ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వాల్మీకులపై ప్రభుత్వం చిన్నచూపు

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు

**హైదరాబాద్,అక్టోబరు 7, ప్రభాతవార్త :** బిజెపి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు మహర్షి వాల్మీకి చిత్రపటానికి పుష్పాం జలి ఘటించి, ఆయన స్ఫూర్తిదాయక జీవితాన్ని స్మరించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహర్షి వాల్మీకి వారసత్వానికి సంబంధించిన వర్గాన్ని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది. వాస్తవానికి వాల్మీకి సమాజం వెనుకబడిన తరగతులలో భాగంగా ఉంది. అయితే వాల్మీకి సమాజాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని మండి పడ్డారు.ఇటీవల గద్వాల ప్రాంతంలో బోయ వాల్మీకి సోదరులు నన్ను కలిసి తమ సమస్యలను వివరించారని,వారికి ఎమ్మార్వో ఆఫీసుల్లో కనీసం కుల ధృవపత్రాలు కూడా ఇవ్వడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.



వాల్మీకి సమాజం పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం చేస్తుందని ఇప్పటికైనా వాల్మీకి బోయల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు. కాంగ్రెస్ నేతలు బిజెపి నేతలను విమర్శించడమే ధ్యేయంగా పెట్టుకున్నారు:బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ కాంగ్రెస్ నాయకులు నిత్యం బీజేపీ నేతలను విమర్శించడమే తమ ధ్యేయంగా పెట్టుకున్నారని బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ విమర్శించారు. మంగళవారం ఆయన పార్టీ కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నేతృత్వంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుపై ఇష్టాను సారంగా, అవహేళన చేస్తూ వ్యాఖ్యలు చేస్తున్నార న్నారు. ఒక రాజకీయ పార్టీలో మంత్రి పదవిని పొందిన పొన్నం ప్రభాకర్ వంటి నాయకులు దిగజారి మాట్లాడటం తగదని హితవు పలికారు. మొన్నటికి మొన్న సొంత మంత్రివర్గం లోని మాదిగ సమాజానికి చెందిన అడ్లూరు లక్ష్మణ్ కుమార్‌పై పొన్నం ప్రభాకర్ కించపరుస్తూ వ్యాఖ్యలు చేయడం సమాజం చూసిందన్నారు. భారతీయ జనతా పార్టీ మొదటి నుండి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల విష యంలో మద్దతు తెలిపిందని,బిజెపి ఎమ్మె ల్యేలు సంపూర్ణ మద్దతు ప్రకటిం చారని గుర్తుచేశారు.



మంగళవారం వివరాలు వెల్లడిస్తున్న రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

# రిజర్వేషన్లపై 30 బిసి సంఘాల కేసులు

**హైదరాబాద్,అక్టోబరు 7 ప్రభాతవార్త:** స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్లు 42 శాతం రిజర్వేషన్ల కేసులో 30కి పైగా బీసీ సంఘాలు మంగళవారం తెలంగాణ హైకోర్టులో ఇంప్లీట్ కేసులు వేశారు.కేసులో ఇంప్లీడ్ అయిన వారిలో రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణ, కన్వీనర్ గుజ్జ కృష్ణ, ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం, తెలంగాణ బి.సి మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి పగడాల కావణి, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అల్లంపల్లి రామకోటి, బీసీ విద్యార్థి యువజనసంఘం అధ్యక్షుడు జామ్మూర్తి గౌడ్, తెలంగాణ బీసి సంఘం అధ్యక్షుడు రాజేందర్, తెలంగాణ బి.సి ఐక్యవేదిక అధ్యక్షుడు అనంతయ్య, కార్మికసంఘం నేత చెదుకు మణికంఠ, తెలంగాణ బి.సి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్, గ్రేటర్ అధ్యక్షుడు బి.సాగర్, తెలంగాణ బి.సి విద్యార్థి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పగళ్ళ సతీష్, తెలంగాణ బి.పి యువజన సంఘం కన్వీనర్ భాస్కర్ ప్రజాపతి, నాయి బ్రాహ్మణ సంఘం నేత జగదేశ్. జాతీయ బి.సి సంక్షేమ సంఘం నేత పరదాల సుధాకర్ తదితర సంఘం ప్రతినిధులు పెద్ద ఎత్తున కేసులు వేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-డి6 ప్రకారం స్థానిక సంస్థలోని బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగ అధికారం ఇచ్చింది కావున అసెంబ్లీ చట్టం చేశారు. జీవో తీసి వెంటనే ఎన్నికలు జరపవచ్చు ఏమైనా న్యాయపరమైన సమస్యలు వస్తే సుప్రీంకోర్టుకు ఎవరైనా వెళ్లిన బీసీల కేసులు గెలిచే అవకాశం ఉందన్నారు.

# మద్యం, గంజాయి, నల్లబెల్లం స్వాధీనం

**హైదరాబాద్,అక్టోబరు 7, ప్రభాతవార్త :** వేర్వేరు కేసుల్లో ఎక్సైజ్ అధికారులు 44 మద్యం బాటిళ్ళను,2.5 కేజిల గంజాయి,120 కేజిల బెల్లంను మంగళవారం పట్టుకున్నారు.ఢిల్లీ నుంచి హైదరాబాద్ కు వచ్చే తెలంగాణ ఎక్స్ ప్రెస్ రైల్లో సికింద్రాబాద్ డిటిఎఫ్ సిఐ సౌజన్య సిబ్బంది కలిసి నిర్వహించిన తనిఖీల్లో 44 మద్యం బాటిల్లు పట్టుబడ్డాయి.ఈ మద్యం బాటిళ్లను సికింద్రాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు. అదే విధంగా నాంపల్లి మెట్రో స్టేషన్ సమీపంలో గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయని ఎస్‌టిఎఫ్ ఏ టీం లీడర్ అంజిరెడ్డి ఇచ్చిన సమాచారంమేరకు ఎస్టిఎఫ్ ఏ టీం లీడర్ సిబ్బంది దాడులు నిర్వహించి తనిఖీల్లో 2.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.గంజాయితోపాటు టు వీలర్ సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకొని హాట్ గోడ సంజయ్ అనే వ్యక్తిని అరెస్ట్ చేశారు.ఈ కేసులో సంజయ్ తో పాటు శేఖర్ బాబు, క్రామే బాబు, గంగోలి బహు అనే ముగ్గురు పై కూడా కేసు నమోదు చేశారు.

మరో కేసులో హైదరాబాద్ హైదరాబాదు ఎంజీబీఎస్ బస్ స్టేషన్ నుంచి నాగర్ కర్నూల్ కు బస్సులో తరలిస్తున్న బెల్లాన్ని ఎస్టిఎఫ్ బీ టీం సీఐ భిక్ష రెడ్డి ఎస్సై బాలరాజు సిబ్బంది కలిసి పట్టుకున్నారు. బెల్లాన్ని తీసుకవెళుతున్న ఎల్లమ్మ అనే మహిళను అరెస్ట్ చేసి ఆమె వద్ద నుంచి 120 కేజీల బెల్లం, 30 కేజీల ఆలమును స్వాధీనం చేసుకొని ఎక్సైజ్ స్టేషన్‌లోఅప్పగించారు.అదే విధంగా మరో కేసులో నాగర్ కర్నూల్‌కు హైదరాబాదు నుంచి బయలుదేరినటువంటి బొలెరో వాహనాన్ని బిటిఎఫ్ ఎక్సైజ్ సిబ్బంది పట్టుకుని అందులోని 900 కేజీల బెల్లాన్ని, 20 కేజీల ఆలమును, వాహనాన్ని నాగర్ కర్నూల్ డి టి ఎఫ్ సిబ్బంది పట్టుకున్నారు. బొలెరో వాహనంతో పాటు బిజినేపల్లి భాస్కర్ రెడ్డి, డ్రైవర్ రాంబాబును అరెస్ట్ చేశారు.

# టెక్నాలజీ మానవాళికి ఉపయోగపడాలి: గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

## దేశాన్ని ముందుకు తీసుకువెళ్లాలంటే ఆవిష్కరణ, నైపుణ్యం మీద దృష్టి సారించాలి: డాక్టర్ క్రిష్ణా ఎల్లా

### ఘనంగా హెచ్‌సియు స్నాతకోత్సవం

**హైదరాబాద్ (గచ్చిబౌలి), అక్టోబరు 7 ప్రభాతవార్త:** టెక్నాలజీ మానవాళికి ఉపయోగపడే విధంగా ఉండాలని, దానిని భర్తీ చేయకూడదని తెలంగాణ రాష్ట్ర గవర్నర్, హెచ్‌సియు చీఫ్ రెక్టార్ జిష్ణుదేవ్ వర్మ అభిప్రాయపడ్డారు. విద్య సమాజంలో సమగ్రమైన, అందరికీ సమానమైన సమాజాన్ని నిర్మించే విధంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 25వ స్నాతకోత్సవ వేడుకలను మంగళవారం బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆడిటో రియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మతో కలిసి భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు, ఎక్జిక్యూటీవ్ చైర్మన్ క్రిష్ణ ఎల్లా ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఈ సంవత్సరం మొత్తం 1717మంది గ్రాడ్యుయేషన్ పూర్తి చేసినట్లు ప్రకటించగా, అందులో 990మంది తమ పట్టాలను అందుకున్నారు. అనంతరం గవర్నర్ జిష్ణుదేవ్




స్నాతకోత్సవంలో పాల్గొన్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, భారత్ బయోటెక్ చైర్మన్ క్రిష్ణ ఎల్లా తదితరులు. అవార్డులను అందజేస్తున్న హెచ్‌సియు చాన్సిలర్ నర్సింహారెడ్డి, వైస్ చాన్సిలర్ బిజె.రావు

వర్మ మాట్లాడుతూ మెరుగైన భవిష్యత్తుకు ఆలోచన, విద్యార్థుల కష్టానికి వేడుకగా స్నాతకోత్సవాన్ని అభివర్ణించారు. మానవుడి ఉనికి అంతిమ లక్ష్యం మేధస్సును పెంచడమే కావాలని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మాటలను ఊటంకించారు. నేటి యువతకు అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని సమాజానికి, తోటి వారికి సేవ చేసేందుకు ఉపయోగించాలని సూచించారు. పట్టాలు అందుకున్న గ్రాడ్యుయేట్లు వనయాన్ని వదులుకోవద్దని, ఇతరులకు అవకాశాలు సృష్టించే విధంగా ఎదగాలని పిలుపునిచ్చారు. భారత్ బయోటెక్ వ్యవస్థాపకుడు క్రిష్ణ ఎల్లా మాట్లాడుతూ భారతదేశాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లాలంటే మన యువత ఆవిష్కరణలు, నైపుణ్యం మీద దృష్టి సారించాలని సూచించారు. విశ్వవిద్యాలయం డిగ్రీ పట్టాను ఇస్తుందని, కానీ ఉత్తమ ఆవిష్కరణ, నైపూణ్యం జీవితంలో ముందుకు తీసుకువెళ్తాయని అన్నారు. నేటి విద్యార్థులు ఉద్యోగాల వేటలో పడి ఉద్యోగ అన్వేషకులుగా మారుతున్నారని, ఉద్యోగ సృష్టికర్తలుగా మారాలని పిలుపునిచ్చారు. దేశంలో ఉన్న సామాజిక సమస్యలకు పరిష్కారాలను కనుగొనాలని సూచించారు. కోవిడ్ మహమ్మారి సమయంలో భారతీయ శాస్త్రవేత్తల సందేహాలు వ్యక్తం చేశారని, కానీ కోవిడ్ వ్యాక్సిన్‌ను సొంతంగా తయారు చేసి భారతీయుల సైన్స్‌ను, మేధోసంపత్తిని ప్రపంచానికి చూపించామన్నారు.

**EASTERN POWER DISTRIBUTION COMPANY OF A.P. LTD**
**OPERATION CIRCLE : VIZIANAGARAM**
**e-Tender Notice No. 08/2025-2026 of SE/O/VZM**
e-tenders are invited from Registered Class-I Contractors of APEPDCL for "Carrying out continuous monthly spot billing work on work contract basis in the 2 Nos Operation Sub Divisions in Operation Circle, Vizianagaram from **01.11.2025** to **30.09.2027**" vide Tender Specification No: 22 & 23/2025-26. For downloading detailed Tender Notice explore website **www.apeprocurement.gov.in** or contact Phone No. **9490610848**. Last date & time for receipt of bids: **23.10.2025 upto 11:00 Hrs**
Advt-100 Sd/- SUPERINTENDING ENGINEER


8-10pg10.qxd:08-10pg10.qxd 1/1/02 6:01 AM Page 1



### ఆసియా అక్వాటిక్స్ ఛాంపియన్‌షిప్

## వాటర్ పోలోలో భారత్ వరుస ఓటమి

**న్యూఢిల్లీ:** ఆసియా అక్వాటిక్స్ ఛాంపియన్‌షిప్-2025, వాటర్ పోలోలో భారత పురుషులు వరుసగా మూడో మ్యాచ్‌లో ఓడిపోయారు. వాటర్ పోలో, ఆర్టిస్టిక్ స్విమ్మింగ్ మూడవ రోజు వీర్ సావర్కర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో కజకిస్తాన్ చేతిలో భారత పురుషుల వాటర్ పోలో జట్టు 6-20 తేడాతో ఓడిపోయింది. కజకిస్తాన్‌కు చెందిన కరీనా మాగ్రుపోవా, పురుషుల సోలో ఫ్రీలో వరుసగా అగ్రస్థానాన్ని దక్కించుకున్నారు. పురుషుల గ్రూప్ బి లో కజకిస్తాన్ 20-6 తేడాతో భారత్‌పై ఘన విజయం సాధించింది. బాల్తాబ్‌కులీ ఆదిల్, నెడోకొంట్సేవ్ 4 గోల్స్ సాధించగా, తోసోయ్ ఎడ్వర్డ్ మూడుసార్లు గోల్స్ చేయగా, లామాయేవ్ మాగ్జిమ్, షకెనోవ్



మురాత్, అకింబే అల్దియార్ తలా రెండు గోల్స్ సాధించారు. అలాగే అఖ్మెటోవ్ రుస్లాన్, మాడిమార్ అల్మాట్, బొబ్రోవ్స్కి మిస్టిస్లావ్ తలా 1 గోల్ చేశారు. భారత్ తరపున భాగేష్ కుథే 3 గోల్స్ చేయగా, ఉదయ్ ఉత్తేజ్, ప్రవీణ్ గోపీనాథన్ తలా ఒక గోల్ చేశారు. కాగా మహిళల గ్రూప్ ఎ లో జపాన్ 26-13 తేడాతో సింగపూర్‌ను ఓడించింది. కోబయాషి మహో 6 గోల్స్‌తో ఆధిక్యంలో ఉండగా, సోబాజిమా సాకురా (4), కెప్టెన్ ఫుకుడా షోకా, లోరే నినా, సాండా యుమెకా మరియు శిరోనోషిత కహో (3 చొప్పున) ఉన్నారు. షిబాట కనడే 2 గోల్స్ చేయగా, బాండో రికో, ఎగుచి సెయిరా తలా 1 గోల్స్ చేశారు. సింగపూర్ తరపున యాప్ జింగ్జువాన్ 4, లిమ్ వాన్ జున్, లీ జువాన్ హై తలా 3 గోల్స్ సాధించగా, టియో జి సువాన్, కో టింగ్, యో యింగ్ తలా 1 గోల్స్ చేశారు.

### ఆస్ట్రేలియాతో రెండో టెస్టు తొలి రోజు

## భారత్ 9 పరుగుల ఆధిక్యం

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా పర్యటనలో భారత్ అండర్19 జట్టు తొలిసారి బ్యాటింగ్‌లో తడబాటుకు లోనైంది. మెక్‌కే వేదికగా మొదలైన రెండో టస్ట్ తొలి రోజు మంగళవారం ఆట ముగిసే సమయానికి భారత్ 7 వికెట్లు నష్టానికి 144 పరుగులు చేసింది. వన్‌డౌన్‌లో వచ్చిన వైభవ్ సూర్యవంశీ (14 బంతుల్లో 20, 2 ఫోర్లు, 1 సిక్స్) ఆశించిన రీతిలో ఆడలేక తేలిపోయాడు. ఈ మ్యాచ్ ఓపెనరల్‌గా ప్రమోష్ పొందిన విహాన్ మల్హోత్రా (11) నిరాశపరిచాడు. మరో ఓపెనర్, కెప్టెన్ ఆయుష్ మాత్రే (4) వైఫల్యాల పరంపర కొనసాగించాడు. వేదాంత్ త్రివేది (25) నిలదొక్కుకునేందుకు ప్రయత్నించి విఫలమయ్యాడు. రాహుల్ కుమార్ (9), వికెట్ కీపర్ హర్వంశ్ పంగాలియా (1) సింగిల్ డిజిట్ స్కోర్‌కే పరిమితమయ్యారు. ఖిలన్ పటేల్ (26)



కాసేపు పోరాడినప్పటికీ ఆట ముగిసే సమయానికి కొద్ది ముందు ఔటయ్యాడు. హెనిల్ పటేల్ (22 నాటౌట్), దీపేశ్ దేవేంద్రన్ (6 నాటౌట్) సహకారంతో భారత్‌కు గౌరవ ప్రదమైన స్కోరు అందించేందుకు ప్రయత్నిస్తూ క్రీజులో ఉన్నారు. ఇకఆస్ట్రేలియా బౌలర్లలోకేజీ బార్టన్, విల్ బైరోమ్ టీమిండియా టాపార్డర్‌ను ఇబ్బంది పెట్టారు. కేజీ, బైరోమ్ తలో 2 వికెట్లు పడగొట్టగా, ఛార్లెస్‌లచ్‌మండ్, జూలియన్‌కు తలో వికెట్‌దక్కింది. అంతకు ముందు భారత్ బౌలర్లు చెలరేగడంతో తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 136 పరుగులకే కుప్పకూలింది. హెనిల్ పటేల్(9-3-21-3), ఖిలన్ పటేల్ (12-5-23-3), ఉధవ్ మోహన్ (6-0-23-2), దీపేశ్ దేవేంద్రన్ ( 7.3-2-22-1 కలిసికట్టుగా ఆస్ట్రేలియా ఇన్నింగ్స్‌ను కుప్పకూల్చారు. ఆసిస్ ఇన్నింగ్స్‌లో వికెట్ కీపర్ లీ యంగ్ (66) ఒక్కడే అర్ధ సెంచరీతో రాణించాడు.



### జూడో వరల్డ్ ఛాంపియన్‌షిప్:

## లింతోయ్ విక్టరీతో భారత్‌కు తొలి పతకం

**న్యూఢిల్లీ:** జూనియర్ జూడో ప్రపంచ ఛాంపియన్‌షిప్-2025లో లింతోయ్ చనంబం భారతదేశానికి తొలి పతకం అందించింది. పెరూలోని లిమాలో మంగళవారం జరిగిన జూడో జూనియర్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో భారతదేశం తరపున తొలి పతకాన్ని గెలుచుకున్న లింతోయ్ చనంబమ్ చరిత్ర సృష్టించింది. మహిళల 63 కిలోల విభాగంలో 19 ఏళ్ల చనంబమ్ కాంస్య పతక పోరులో నెదర్లాండ్స్‌కు చెందిన జోనీ గీలెన్‌పై విజయం సాధించి కాంస్య పతకాన్ని గెలుచుకుంది. అంతకుముందు, చనంబమ్ తన చివరి గ్రూప్ డి మ్యాచ్‌లో జపాన్‌కు చెందిన సో మోరిచికా చేతిలో ఓడిపోయింది. మోరిచికా మహిళల 63 కిలోల ఫైనల్‌కు చేరుకున్న తర్వాత మణిపూర్‌కు చెందిన జూడోకా రెపిచేజ్ మార్గం ద్వారా పతక పోరులోకి ప్రవేశించింది. రెపిచేజ్ రౌండ్‌లో, చనంబమ్ మొదట స్లోవేకియాకు చెందిన ఇలారియా సుర్కాన్‌ను ఓడించి, గీలెన్‌తో కాంస్య పతక పోటీకి సిద్ధమైంది. ఇది చానంబంకు లభించిన రెండవ వయసు గ్రూప్ ప్రపంచ ఛాంపియన్‌షిప్ పతకం. క్యాడెట్ ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన తొలి భారతీయ జూడోకాగా కూడా ఆమె గుర్తింపు పొందింది. ఆమె మూడు సంవత్సరాల క్రితం 2022లో ఆ ఘనతను సాధించింది. కాగా గత సంవత్సరం కాలంగా, చనంబం గాయాలతో ఇబ్బంది పడింది. తిదిలి గాయంతో ఆమె చాలా కాలం పాటు ఆటకు దూరంగా ఉండి, ఈ సంవత్సరం ప్రారంభంలోనే పోటీ జూడోకు తిరిగి వచ్చింది.

### ఆస్ట్రేలియా పర్యటనలో..

# భారత్ హిట్ ఇన్నింగ్స్



**టాప్5లో 2 సార్లు రోహిత్**

**న్యూఢిల్లీ:** భారత్, ఆస్ట్రేలియా మధ్య మూడు వన్డేల సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్ ఈ నెల 19 నుండి ఆస్ట్రేలియా గడ్డపై జరుగుతుంది. ఆస్ట్రేలియాతో తలపడే టీమిండియాలో మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీకి చోటు కల్పించారు. అయితే ఇప్పటి




వరకూ ఆస్ట్రేలియాపై జరిగిన వన్డేల్లో అత్యధిక ఇన్నింగ్స్‌లు ఆడిన పలువురు బ్యాట్స్‌మెన్‌లు ఉన్నారు. టాప్ ఐదు ఇన్నింగ్స్‌ల్లో రోహిత్ శర్మ పేరు రెండు సార్లు రికార్డయింది. జనవరి 2016లో పెర్త్‌లో ఆస్ట్రేలియాపై రోహిత్ 171 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఇది అతని వన్డే కెరీర్‌లో అత్యుత్తమ ఇన్నింగ్స్‌లలో ఒకటిగా ఉంది. ఆ సమయంలో పిచ్ వేగంగా మరియు బౌన్సీగా ఉండేది. పరుగులు చేయడం కష్టతరం చేసింది. అయితే, భారత ఇన్నింగ్స్‌ను స్థిరంగా ఉంచడానికి రోహిత్ అద్భుతమైన ఓర్పు మరియు సమయస్ఫూర్తిని ప్రదర్శించాడు. తర్వాత సౌరవ్ గంగూలీ 2000లో అడిలైడ్‌లో పాకిస్థాన్‌పై 141 పరుగుల చిరస్మరణీయ ఇన్నింగ్స్ ఆడాడు. ఈ ఇన్నింగ్స్ కార్టన్




యునైటెడ్ సిరీస్‌లో భాగం. 267 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో గంగూలీ కెప్టెన్‌గా ఆడి జట్టును నడిపించాడు. అతని ఇన్నింగ్స్ అద్భుతమైన పోరాట స్ఫూర్తిని ప్రదర్శించింది. ఇక జనవరి 2004లో యువరాజ్ సింగ్ ఆస్ట్రేలియాతో సిడ్నీలో జరిగిన మ్యాచ్‌లో 139 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఈ ఇన్నింగ్స్ ఒత్తిడిలో కూడా ఆడగల అతని సామర్థ్యాన్ని ప్రదర్శించింది. 5వ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన యువరాజ్, భారత్ 80 పరుగులకే 3 వికెట్లు కోల్పోయినప్పుడు జట్టును స్థిరపరిచి ఇన్నింగ్స్‌ను నడిపించే బాధ్యతను స్వీకరించాడు. జనవరి 2015లో మెల్‌బోర్న్‌లో ఆస్ట్రేలియాపై 138 పరుగులు చేసిన రోహిత్ రెండో సారి ఈ లిస్ట్‌లో స్థానం సంపాదించాడు. ప్రారంభ వికెట్లు కోల్పోయిన తర్వాత, రోహిత్ ఓపికగా ఇన్నింగ్స్‌ను నిలబెట్టాడు. అతను సింగిల్స్‌తో పరుగులు సాధించాడు. తన విలక్షణమైన శైలిలో ఫోర్లు, సిక్సర్లు కొట్టాడు.

2015 ప్రపంచ కప్‌లో మెల్‌బోర్న్‌లో దక్షిణాఫ్రికాపై శిఖర్ ధావన్ 137 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఇది అతని కెరీర్‌లో అత్యుత్తమ ఇన్నింగ్స్‌లలో ఒకటి. ఇన్నింగ్స్ ప్రారంభించిన ధావన్ దక్షిణాఫ్రికా ఫాస్ట్ బౌలర్లను ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొన్నాడు.

## జ్వెరెవ్ సంచన ఓటమి

### అగ్రస్థానానికి రిండర్‌క్నెచ్

**న్యూఢిల్లీ:** షాంఘై మాస్టర్స్ 2025లో అలెగ్జాండర్ జ్వెరెవ్ సంచలన ఓటమి చెందాడు. ఫ్రాన్స్‌కు చెందిన రిండర్‌క్నెచ్ చేతిలో ఘోర పరాజయం పాలయ్యాడు. షాంఘై మాస్టర్స్ టోర్నమెంట్‌లో ప్రపంచ మూడో నంబర్ అలెగ్జాండర్ జ్వెరెవ్‌ను ఫ్రాన్స్‌కు చెందిన ఆర్థర్ రిండర్‌క్నెచ్ 4-6, 6-3, 6-2 తేడాతో ఓడించి, టోర్నమెంట్‌లో అగ్రస్థానంలో చేరుకున్నాడు. క్లిష్ట పరిస్థితుల్లో, 54వ ర్యాంక్‌లో ఉన్న ఫ్రెంచ్ ఆటగాడు ఒక సెట్ నుండి తిరిగి వచ్చి, మరింతగా ఉక్కిరిబిక్కిరి అయిన జ్వెరెవ్‌ను గందరగోళానికి గురయ్యేలా చేశాడు. షాంఘైలో తన చివరి మ్యాచ్ ముగిసే సమయానికి జ్వెరెవ్ బొటనవేలికి గాయమైంది. కానీ అతను ఈ టోర్నీ మూడవ గేమ్‌లో ఫోర్‌హ్యాండ్‌తో రిండర్‌క్నెచ్‌ను బ్రేక్ చేయడంలో ఇబ్బందులు పడలేదు. రెండవ సెట్ ప్రారంభంలోనే అతను దాదాపు ముందుకు వెళ్ళాడు. అయితే రిండర్‌క్నెచ్ పుంజుకుని సరైన సమయంలో, తెలివిగా దాడి చేయడంతో జ్వెరెవ్ ఒకింత ఇబ్బందికి గురయ్యాడు.



నాల్గవ గేమ్‌లో ఒత్తిడిని పెంచి చివరికి బ్రేక్ చేశాడు. అదే జోరును కొనసాగిస్తూ, మూడవ సెట్‌లో 30 ఏళ్ల అతను మూడవ గేమ్‌లో బ్రేక్ చేశాడు. ఏడో గేమ్‌లో డబుల్ ఫాల్ట్ రిండర్‌క్నెచ్‌ను మళ్ళీ బ్రేక్ చేయడానికి దారితీసేలా ప్రయత్నించాడు. కానీ రిండర్‌క్నెచ్ జ్వెవ్‌ను ఓడించడంతో ప్రపంచ నెంబర్ 3 టోర్నమెంట్ నుండి నిష్క్రమించక తప్పలేదు.

## రూ.2700 పెరిగిన బంగారం!

**ముంబయి, అక్టోబరు 7:** బంగారం ధరలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. పసిడి పరుగులు ఆగడం లేదు. ప్రతిరోజు సరికొత్త గరిష్టాలకు చేరుకుంటూ రికార్డులు నమోదు చేస్తోంది. తాజాగా బంగారం ధర మళ్లీ పెరిగింది. మంగళవారం హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం



రూ.1, 23, 850కు చేరింది. అలాగే 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం రూ.1, 15, 500ను తాకింది. మరోవైపు కిలో వెండి ధర రూ.1, 54, 350కు చేరింది.పండగల సీజన్ కావడం, అంతర్జాతీయంగా మార్కెట్ల అస్థిరత, డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి పతనం బంగారం పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గ చూపుతుండడంతో బంగారానికి డిమాండ్ పెరుగుతోంది బంగారం ధర మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. మరోవైపు వెండి కూడా పరుగులు తీస్తోంది. వెండి కిలో రూ.2 లక్షలకు చేరే అవకాశం ఉందని ఇటీవల మార్కెట్ పండితులు అంచనా వేసిన సంగతి తెలిసిందే.

## కనీస పింఛన్ రూ.2500..

### ఇపిఎఫ్ఒ ట్రస్టీ సమావేశంలో వెలువడనున్న నిర్ణయం

**ముంబయి, అక్టోబరు 7:** ప్రైవేట్ రంగంలోని ఉద్యోగులకు అదిరే శుభవార్త. ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్ఓ)కు చెందిన అత్యున్నత నిర్ణయాధికార కమిటీ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ ఈనెల 10, 11 తేదీల్లో బెంగళూరులో సమావేశం కానుంది. ఈ సమావేశంలో కనీస పెన్షన్ పెంపుపై ప్రధానంగా చర్చ ఉండనుందని తెలుస్తోంది. కనీస పెన్షన్ రూ. 1000 నుంచి




రూ. 2500లకు పెంచే ప్రతిపాదనలపై చర్చించి ఓ నిర్ణయం తీసుకోనున్నారు. అదే జరిగితే లక్షల మందికి ప్రయోజనం చేకూరనుంది. ఎంప్లాయీస్ పెన్షన్ స్కీమ్ పరిధిలో కనీస పెన్షన్ ప్రస్తుతం నెలకు రూ. 1000గా ఉంది. దీనిని 2014లో నిర్ణయించారు. అప్పటి నుంచి అదే పెన్షన్ కొనసాగిస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో వివిధ ఉద్యోగుల సంఘాలు కనీస పెన్షన్ రూ. 1000 అనేది చాలా తక్కువగా ఉందని, ప్రస్తుత ద్రవ్యోల్బణానికి అనుగుణంగా పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. కనీస పెన్షన్ రూ. 7500లకు పెంచాలని పలు ట్రేడ్ యూనియన్లు, పెన్షనర్ల అసోసియేషన్లు చాలా కాలంగా డిమాండ్ చేస్తున్నాయి. పలు నివేదికల ప్రకారం సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీలు కనీస పెన్షన్‌ను 7.5 రెట్లు పెంచేందుకు సుముఖంగా లేరు. అయితే, రూ.1000 నుంచి రూ.2500లకు పెంచేందుకు ఆమోదం తెలపవచ్చని తెలుస్తోంది. ఎంప్లాయీస్ పెన్షన్ స్కీమ్ (ఈపీఎస్) పరిధిలో పెన్షన్ లెక్కించేందుకు ఒక స్థిరమైన ఫార్ములా ఉంది. పెన్షన్ శాలరీ అంటే బేసిక్ శాలరీ ప్లస్ గత 60 నెలల డీఏ (గరిష్ఠంగా రూ. 15000)గా లెక్కలోకి తీసుకుంటారు. పెన్షనేబుల్ శాలరీ గరిష్ఠ పరిమితి రూ. 15000గా ఉంది. ఉదాహరణకు ఒక వ్యక్తి 35 సంవత్సరాలు సర్వీసులో ఉంటే అతనికి నెలకు రూ. 7500 వరకు పెన్షన్ లభిస్తుంది. 58 ఏళ్ల వరకు సర్వీసులో కొనసాగాల్సి ఉంటుంది. ముందే ఉద్యోగం వదిలేస్తే విత్‌డ్రాయల్ బెనిఫిట్స్‌తో పాటు తగ్గించిన పెన్షన్ లభిస్తుంది. అంటే చేతికి అందే పెన్షన్ భారీగా తగ్గిపోతుంది. పూర్తి సర్వీసులో ఉన్న వారికి గరిష్ఠ పెన్షన్ లభిస్తుంది.

## టాటా ఇన్వెస్ట్‌మెంట్ షేర్లలో భారీ పతనం!

**ముంబయి, అక్టోబరు 7:** టాటా గ్రూప్ నుంచి దాదాపు రెండేళ్ల తర్వాత మరో పెద్ద ఐపీఓ వస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే టాటా క్యాపిటల్ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ ప్రారంభమైంది. అయితే ఈ ఐపీఓ బజ్‌తో ఇటీవల భారీగా పెరిగిన టాటా గ్రూప్‌కే చెందిన టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ షేర్ ధర మంగళవారం భారీగా పతనమై ఇన్వెస్టర్లకు తీరని నష్టాల్ని మిగిల్చింది. ఇంట్రాడేలో దాదాపు 7 శాతం వరకు పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఒక శాతానికిపైగా లాభంతోనే ప్రారంభమైంది. ఇంట్రాడేలో 2 శాతం వరకు పెరిగింది. అక్కడి నుంచి వరుసగా పతనమవుతూనే వచ్చింది. ఇంట్రాడేలో 8 శాతానికిపైగా పతనంతో రూ. 9,123 వద్ద కనిష్టాన్ని తాకింది. ఇక్కడ చూస్తే షేర్ ధర కిందటి క్లోజింగ్ నుంచి ఏకంగా రూ. 800కుపైగా పడిపోయింది. ఇంట్రాడే గరిష్టం నుంచి




చూస్తే రూ. 1000కిపైగా పడిపోవడం గమనార్హం. టాటా ఇన్వెస్ట్‌మెంట్ స్టాక్ ఇటీవల భారీగా పుంజుకుంది. కొన్ని నెలలుగా50 శాతానికిపైగా స్థిరంగా రిటర్న్లు ఇస్తూ వచ్చింది. ఐదేళ్లలో చూస్తే ఏకంగా 900 శాతానికిపైగా రాబడి అందించింది. స్టాక్ స్ప్లిట్, ఐపీఓ వంటివి ఉన్నాయి. ఇన్వెస్టర్లను ఊరించేలా టాటా క్యాపిటల్ ఐపీఓపై ప్రకటన వచ్చింది. మరోవైపు టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ తొలిసారిగా స్టాక్ స్ప్లిట్ కూడా ప్రకటించింది. స్టాక్ 52 వారాల గరిష్ట ధర రూ. 11,847 కాగా కనిష్ట ధర రూ. 5,145 గా ఉంది. కంపెనీ మార్కెట్ విలువ ప్రస్తుతం రూ. 47.61 వేల కోట్లుగా ఉంది. సెప్టెంబర్ నెలలో ఈ స్టాక్ ఏకంగా 50 శాతానికిపైగా పుంజుకుంది.



### రెండోరోజూ లాభాల్లోనే

## స్టాక్ మార్కెట్లు

**ముంబయి, అక్టోబరు 7:** భారత స్టాక్ మార్కెట్లు మంగళవారం రెండో రోజు కూడా పాజిటివ్ ధోరణిలో కొనసాగాయి. ఈ క్రమంలో ప్రధానంగా రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతి ఎయిర్‌టెల్ వంటి దిగ్గజ కంపెనీల షేర్లలో భారీగా కొనుగోళ్లు జరిగాయి. మధ్యాహ్నం 2 గంటల సమయంలో బీఎస్ఈ సెన్సెక్స్ 462.15 పాయింట్లు ఎగసి 82,252.27 స్థాయికి చేరుకుంది. అదే సమయంలో ఎన్ఎస్ఈ నిఫ్టీ50 సూచీ 124.55 పాయింట్లు పెరిగి 25,197.70 వద్ద నిలిచింది. ఈ నిఫ్టీ రికార్డ్ స్థాయికి చేరుకోవడంతో ఇన్వెస్టర్లు పెద్ద ఎత్తున లాభపడ్డారు. సెన్సెక్స్‌లో టాప్ గెయినర్స్, లూజర్స్ ఈ క్రమంలో సెన్సెక్స్‌లోని కంపెనీల్లో భారతి ఎయిర్‌టెల్, హెచ్‌సీఎల్ టెక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, పవర్ గ్రిడ్ వంటి షేర్లు 1.9 శాతం వరకు లాభాలను అందుకోగా, యాక్సిస్ బ్యాంక్, టాటా మోటార్స్, ట్రెంట్, హిందుస్థాన్ యూనిలీవర్, కోటక్ బ్యాంక్ షేర్లు 2 శాతం వరకు నష్టపోయాయి. వీటి పనితీరు మార్కెట్‌లో మిశ్రమ ఫలితాలను చూపించింది. ఈ క్రమంలో మార్కెట్లలో నిఫ్టీ మిడ్‌క్యాప్100, స్మాల్‌క్యాప్100 సూచీలు వరుసగా 0.42 శాతం, 0.34 శాతం లాభాలతో ట్రేడయ్యాయి. సెక్టోరల్ సూచీల్లో నిఫ్టీ ఆయిల్ అండ్ గ్యాస్, నిఫ్టీ రియల్టీ, కన్స్యూమర్ డ్యూరబుల్స్ 0.8 శాతం వరకు పెరిగి అగ్రగామిగా నిలిచాయి. కానీ నిఫ్టీ ఎఫ్ఎమ్‌సీజీ, మీడియా, పీఎస్‌యూ బ్యాంక్ సూచీలు 0.3 శాతం వరకు తగ్గాయి. వొడాఫోన్ ఐడియా షేర్లు మంగళవారం అద్భుత జోష్‌తో దూసుకెళ్లాయి. బీఎస్ఈలో కంపెనీ షేరు 8 శాతం పెరిగి రూ. 9.2 వద్ద ఎనిమిది నెలల గరిష్ట స్థాయిని తాకింది. సెప్టెంబర్ నుంచి ఈ షేరు ధర ఏకంగా 42 శాతం పెరిగింది. బిఎస్ఇలో మిడ్‌ఖ్యాప్‌సూచీ 0.45శాతం లబ్ధిపొందితే స్మాల్‌క్యాప్‌సూచీ మాత్రం 0.15శాతం క్షీణించింది.

## డిబిటితో రూ.4.31 లక్షల కోట్లు ఆదా

### కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్



**ముంబై, అక్టోబర్ 7:** వివిధ ప్రభుత్వ పథకాలకు సంబంధించిన నగదు మొత్తాల్ని ఆయా లబ్దిదారులకు నేరుగా వాళ్ల బ్యాంకు ఖాతాలకు బదిలీ చేస్తున్న విషయం విదితమే. ఇలా చేయడం వల్ల ప్రభుత్వానికి అక్షరాలా నాలుగు లక్షల 31 వేల కోట్ల రూపాయలు ఆదా అయిందని కేంద్రం చెపుతోంది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ వివరాలు స్వయంగా వెల్లడించారు. ముంబైలో జరుగుతున్న గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్టివల్‌లో ఆమె ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ కార్యక్రమం పాల్గొన్న కేంద్రమంత్రి ఈరోజు విదేశీ కరెన్సీ సెటిల్‌మెంట్ సిస్టమ్‌ను కూడా ప్రారంభించారు. ఈ ఆధునిక వ్యవస్థ విదేశీ కరెన్సీ లావాదేవీలను రియల్‌టైమ్ ప్రాతిపదికన పూర్తి చేస్తుందని ఆమె చెప్పారు. ప్రస్తుతం, ముంబైలో విదేశీ కరెన్సీని సెటిల్ చేయడానికి 36 నుండి 54 గంటలు పడుతుందని.. ఇవాళ ప్రారంభించిన గిఫ్ట్ సెటిల్ మెంట్ వ్యవస్థతో ఈ సమయం చాలా ఆదా అవుతుందని కేంద్రమంత్రి తెలిపారు. ఫలితంగా భారత్ ఇప్పుడు, హాంకాంగ్, టోక్యో, మనీలా సరసన చేరిందని మంత్రి తెలిపారు. దేశంలో బ్యాంకింగ్, ఫైనాన్స్, ఫిన్‌టెక్, ఆధార్, యుపిఐ డిజిలాకర్ వ్యవస్థల్ని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించి ఎలా ముందుకెళ్తున్నామన్న విషయాన్ని కూడా మంత్రి ఈ సందర్భంగా వెల్లడించారు. దేశంలోని అన్ని వ్యవస్థలు టెక్నాలజీ వారధిగా ముందుకు సాగాలని ఆమె పిలుపునిచ్చారు. గోప్యతను కాపాడుతూ, ప్రతి పౌరుడిని ఉద్ధరించేలా, టెక్నాలజీ దినదినాభివృద్ధి చెందాలని ఆమె సూచించారు. తద్వారా దేశం మరింత త్వరితగతిన అభివృద్ధి చెందుతుందని నిర్మలా సీతారామన్ అన్నారు. ఇప్పటి వరకూ భారత్‌లో ఉన్న బ్యాంకులు లేదా కంపెనీలు అమెరికా డాలర్లు, యూరోలు, యెన్ వంటి విదేశీ కరెన్సీల్లో లావాదేవీలు చేయాలంటే, అవి ఇప్పటివరకు హాంకాంగ్, టోక్యో లేదా లండన్ బ్యాంకుల ద్వారా సెటిల్ చేసేవి. ఈ ప్రక్రియకు 36 నుండి 54 గంటల సమయం పట్టేది. కానీ ఇప్పుడు,గిఫ్ట్ సిస్టమ్ ద్వారా భారత్‌లోనే ఈ లావాదేవీలను రియల్ టైమ్‌లో (తక్షణమే) పూర్తి చేయొచ్చు. గిఫ్ట్ ట్రాన్సాక్షన్స్ ద్వారా భారత్ ఇప్పుడు హాంకాంగ్, టోక్యో, మనీలా సరసన నిలిచింది. విదేశీ కరెన్సీ సెటిల్‌మెంట్స్‌లో సమయం, ఖర్చు రెండూ తగ్గుతాయి. బ్యాంకులు, కంపెనీలు, ఇన్వెస్టర్లకు తక్కువ సమయంలో సులభమైన లావాదేవీలు జరిగే వీలు. భారత్ అంతర్జాతీయ ఫైనాన్షియల్ హబ్‌గా ఎదగడంలో ఇది కీలకం.




### నేటి నుంచి యుపిఐ చెల్లింపుల్లో

## బయోమెట్రిక్ ఫీచర్

### ముఖ గుర్తింపు లేదా వేలిముద్రలతోనే చెల్లింపులు

**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** డిజిటల్ చెల్లింపుల రంగంలో మరో అద్భుతమైన మార్పురాబోతోంది.రేపటి నుంచిబుధవారంనుంచి యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) వినియోగదారులు పిన్ లేదా పాస్‌వర్డ్ నొక్కకుండానే చెల్లింపులు చేసుకోవచ్చు. మీ ముఖం లేదా వేలిముద్ర ద్వారా చేసుకునే ఛాన్సుంది. బయోమెట్రిక్ ఆధారిత గుర్తింపు విధానంతో యూపీఐ చెల్లింపులు ఇకపై మరింత సులభం కానున్నాయి. ఇప్పటివరకు యూపీఐ ద్వారా చెల్లింపులు చేయడానికి మనం నాలుగు లేదా ఆరు అంకెల పిన్‌ను ఎంటర్ చేయాల్సి వస్తుంది. కానీ ఇకపై ఆ పిన్ అవసరం లేదు. భారతదేశంలో ప్రత్యేక గుర్తింపు వ్యవస్థ అయిన ఆధార్ ఆధారంగా నమోదైన మీ బయోమెట్రిక్ డేటా (ముఖ గుర్తింపు లేదా వేలిముద్ర) ద్వారా చెల్లింపులు చేసుకోవచ్చు. ఈ సాంకేతికత మీ గుర్తింపును త్వరగా ధృవీకరించి, సురక్షితంగా లావాదేవీలను పూర్తి చేస్తుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ఇటీవల డిజిటల్ చెల్లింపులకోసం పిన్‌తో పాటు ఇతర గుర్తింపు పద్ధతులను అనుమతించింది. దీనిలో భాగంగా బయోమెట్రిక్ ఆధారిత ధృవీకరణ విధానం అమల్లోకి వస్తోంది. ఈ కొత్త ఫీచర్ యూపీఐ చెల్లింపులను మరింత వేగవంతం చేయడమే కాకుండా, వినియోగదారులకు సౌలభ్యాన్ని అందిస్తుంది. పిన్‌ను గుర్తుంచుకోవడం లేదా టైప్ చేయడం వంటి ఇబ్బందులు ఇక ఉండవు. మీరు యూపీఐ యాప్ ద్వారా చెల్లింపు చేయాలనుకున్నప్పుడు, పిన్ ఎంటర్ చేయడానికి బదులు మీ స్మార్ట్‌ఫోన్ కెమెరా ద్వారా ముఖ గుర్తింపు లేదా వేలిముద్ర స్కానర్ ద్వారా ధృవీకరణ చేయాలి. ఈ డేటా ఆధార్ డేటాబేస్‌తో సరిపోల్చబడి, క్షణాల్లోనే మీ లావాదేవీ పూర్తవుతుంది. ఈ ప్రక్రియ వేగవంతం కావడమే కాదు, ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ డేటా కారణంగా సురక్షితంగా ఉంటుంది. ఈబయోమెట్రిక్ ఫీచర్ ప్రతిఒక్కరికీ ఉపయోగపడుతుంది. ప్రధానంగా టెక్నాలజీ పెద్దగా పరిచయంలేనివారు, పిన్‌ను గుర్తుంచుకోవడంలో ఇబ్బంది పడేవారికి ఇది సౌలభ్యంగా ఉంటుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.



# సత్య దేవుని ఆలయంలో విశేషంగా ఆశ్వయుజ (గౌరి) పౌర్ణమి

విశాఖపట్నం, అక్టోబర్ 7, ప్రభాతవార్త

పూర్ణ మార్కెట్ ఇసుక కొండపై వేంచేసియున్న దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో ఆశ్వీయుజ (గౌరి) పౌర్ణమి మంగళవారం వైభవంగా జరిగింది. శ్రీ పాంచరాత్ర ఆగమ సంప్రదాయంలో ఆలయ ప్రధాన అర్చకులు పి.నరసింహచార్యులు స్వామివారికి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 4గంటల నుండి భక్తులందరూ ముందుగా ధ్వజస్తంభాన్ని మ్రొక్కి ఐదు ప్రదక్షణలు చేసినంతరం శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామివారిని దర్శించుకున్నారు. మూడు బ్యాచ్‌లలో మొత్తం 132 సత్యనారాయణ స్వామి వ్రతములు జరిగాయి. వ్రతంలో పాల్గొన్న దంపతులకు శేష వస్త్రం, స్వామి వారి ఫోటో, నూక ప్రసాదం అందజేసి వేద ఆశీర్వచనం చేశారు. మధ్యాహ్నం 1000 మంది భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.

# లండన్‌లో రాజ్యసభ డిప్యూటీ చైర్మన్‌తో స్పీకర్ అయ్యన్నపాత్రుడు భేటీ





విశాఖపట్నం, అక్టోబర్ 7, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి చింత కాయల అయ్యన్నపాత్రుడు, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్‌తో సోమవారం లండన్‌లో భేటీ అయ్యారు. 68వ కామన్వెల్త్ పార్లమెంటరీ సదస్సులో పాల్గొనేందుకు బార్బడోస్‌లోని బ్రిడ్జ్‌టౌన్‌కు వెళ్తున్న భారత ప్రతినిధుల గౌరవార్థం యూకేలోని భారత హైకమి షనర్ ఈ నెల 6న లండన్‌లోని ఇండియా హౌస్‌లో విందు ఏర్పాటు చేశారు. ఈ విందులో స్పీకర్ అయ్యన్న పాత్రుడు, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ పాల్గొన్నారు. అనంతరం, 68వ కామన్వెల్త్ పార్లమెంటరీ సదస్సులో పాల్గొనేందుకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు మంగళవారం ఉదయం లండన్ నుంచి బ్రిడ్జ్‌టౌన్‌కు బయలుదేరి వెళ్లారు.

# గురుకులం విద్యార్థినులకు ఆరోగ్య శాఖ మంత్రి పరామర్శ

మెరుగైన వైద్య చికిత్స అందించాలని వైద్యాధికారులకు ఆదేశాలు -మంత్రితో పాటు వెళ్లిన ఎమ్మెల్యే వంశీకృష్ణ, జేసీ మయూర్ అశోక్



10లో

## హేతుబద్ధ వినియోగంతోనే..

# రక్త సరఫరా కొరతను అధిగమించవచ్చు

రెండు రోజుల జాతీయ వర్క్‌షాప్ ప్రారంభోత్సవంలో రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్




విశాఖపట్నం, అక్టోబర్ 7, ప్రభాతవార్త

సుమారు 140 కోట్లకు పైగా జనాభా ఉన్న మన దేశంలో రక్త అవసరాన్ని తీర్చడం అంత సులభం కాదని, ఇలాంటి పరిస్థితుల్లో "హేతుబద్ధ వినియోగం" అనేది ఒక జీవన విధానంగా మారాలని, తద్వారా రక్త సరఫరా కొరతను అధిగమించవచ్చని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. మన దేశంలో ఏటా అవసరమైన రక్త పరిమాణం సుమారు 1.5 కోట్ల యూనిట్లు అంచనా కాగా, దేశవ్యాప్తంగా 10 నుంచి 40 లక్షల యూనిట్ల కొరత ఉందని నివేదికలు చెబుతున్నాయని వివరించారు. డబ్ల్యు.హెచ్.వో. ప్రమాణాలకు అనుగుణంగా 10వ పేజీలో



# భీమిలి కంచుకోటలో ఫలితాలు ఏకపక్షం

కొత్త కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో గంటా





10లో

# మెడికల్ కాలేజీలను అడ్డుకుంటున్న జగన్ రెడ్డి

పీపీపీకి ప్రైవేటైజేషన్‌కు తేడా తెలియని వ్యక్తి జగన్ -జగన్ అబద్ధాల స్టోరీలను నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరు : టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు

(ప్రభాతవార్త- విశాఖపట్నం)

అబద్ధం అవినీతి = జగన్ అన్న విషయం సాక్ష్యాధారాలతో సహా బట్టబయలు అయింది. కన్నులు పొడుచుకున్నా భవిష్యత్తు కనిపించని గాఢాంధకారంలో చిక్కుకున్న జగన్, ఏ అబద్ధం అన్నా రక్షించలేక పోతుందా అనే ఆశతో అబద్ధాల తుపానులో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజల కంటే ప్రతి పక్ష హోదా ముఖ్యమని అసెంబ్లీకి రాని పులివెందుల ఎమ్మెల్యేకు జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత లేదు.. జగన్ రెడ్డి చేష్టలకు గురివింద కూడా సిగ్గు పడుతున్నాయి.. ప్రజలు 10వ పేజీలో



## ఏఐ ఏలుతుంది..

# సినీ నిర్మాణ వ్యయం తగ్గుతుంది

ఆ టెక్నాలజీతో కంపోజ్ చేసి పాడిన తొలి గీతాన్ని ఆవిష్కరించిన భీమిలి ఎమ్మెల్యే గంటా



10లో

# హెలికాప్టర్‌లో వచ్చేందుకు అనుమతి

జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా




10లో

## ఐసీసీ ఉమెన్ వరల్డ్ కప్

# మ్యాచ్‌ల సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు

ఈ నెల 10,12,13,16,26 తేదీలలో మ్యాచ్‌లు -విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి



10లో

## అనధికార లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలుదారులకు..

# అద్భుతమైన మరో అవకాశం

ప్లాట్లు క్రమబద్ధీకరణకి అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం

(ప్రభాతవార్త -విశాఖపట్నం)

అనధికార లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేసుకొన్న మధ్యతరగతి ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అద్భుతమైన అవకాశం కల్పించింది. ఈ ఏడాది జూన్ 30 లోపు రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్లాట్స్‌ను క్రమబద్ధీకరించుకొనే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించినట్లు వీఎంఆర్డీఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటన్ కమిషనర్ కేఎస్ విశ్వనాథన్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎల్ఆర్ఎస్ -2020 పథకంకు కొనసాగింపు ద్వారా ఈ అవకాశాన్ని కల్పించినట్లు వారు వివరించారు. ఈ అవకాశాన్ని 10వ పేజీలో

# వై.ఎస్.జగన్ పర్యటనకు పోలీస్ అనుమతి లేదు

నగర పోలీసు కమిషనర్ బాగ్చి 10లో

## పదిమంది నిరుపేదలకు

# తోపుడుబండ్లు పంపిణీ

ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రారంభం



10లో

## ఇనిస్టెంట్ లోన్ యాప్ బాధితులకు

# రూ.7.20 లక్షలు అందజేత

26 మంది బ్యాంకు ఖాతాలో జమ -క్రిప్టో కరెన్సీ రూపాయలోకి మార్పు -గతంలో 100 మంది ఖాతాలోకి రూ.48 లక్షలు జమ -మీడియా సమావేశంలో పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి



## ఏఐ ఏలుతుంది...

విశాఖపట్నం, అక్టోబర్ 7, ప్రభాతవార్త

రాబోయే రోజుల్లో సినీ పరిశ్రమను కృత్రిమ మేధ (ఏఐ) ఏలుతుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. మొట్టమొదటి సారిగా ఏఐ టెక్నాలజీతో కంపోజ్ చేసి పాడిన హిందీ గీతాన్ని ఎంవీపీ కాలనీ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏఐతో సినిమా నిర్మాణ బడ్జెట్ తగ్గుతుందని పేర్కొన్నారు. గేయ రచయిత, సంగీత దర్శకుడు, గాయకుడు చేసే పనిని ఏఐ నిపుణుడు ఒక్కరే తక్కువ సమయంలో చేయగలగడం టెక్నాలజీ గొప్పతనమన్నారు. భవిష్యత్ లో ఏఐ సాయంతో పూర్తి స్థాయి సినిమాలు వస్తాయని చెప్పారు. ఏఐ రంగంలో లియో 9 వి.ఎఫ్.ఎక్స్. వ్యవస్థాపకుడు అద్దూరి సునీల్ చరణ్ విజయాలు సాధించి విశాఖకు ఖ్యాతి తీసుకురావాలని ఆకాక్షించారు. ఏఐతో సినీ పరిశ్రమ సహా వ్యవసాయం, వైద్యం తదితర కీలక రంగాల్లో విప్లవాత్మక మార్పులు రానున్నాయని వెల్లడించారు. టెక్నాలజీని మంచికి వాడాలని, చెడుకు వాడితే అనేక జీవితాలు సర్వనాశనం అవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. మారుతున్న పరిస్థితుల్లో ఏఐపై అవగాహన లేకపోతే విద్యావంతులు కూడా నిరక్షరాస్యులుగానే మిగిలిపోతారన్నారు. విజనరీ నాయకుడైన ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిలో ఏఐ యూనివర్సిటీ, విశాఖలో డేటా సిటీ నెలకొల్పుతున్నారని వివరించారు. కార్యక్రమంలో బి.ఎస్. చంద్రశేఖర్, జె.శ్రీనివాస్, కోడిగుడ్ల సురేష్, పి.రాము, శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.

## హెలికాప్టర్‌లో వచ్చేందుకు అనుమతి

అనకాపల్లి, అక్టోబర్ 7, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనకాపల్లి జిల్లా పర్యటనకు పోలీస్ శాఖ అనుమతి నిరాకరించినట్లు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. మంగళవారం పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 9న మాకవరపాలెం వైద్య కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విచ్చేస్తున్న సందర్భంగా ఈ చర్య తీసుకున్నట్లు తెలిపారు. పార్టీ శ్రేణులు చేసుకున్న విజ్ఞప్తిని పరిశీలించిన అనంతరం ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. భద్రతా కారణాలు దృష్ట్యా అనుమతి నిరాకరిస్తున్నట్లు ప్రకటించారు. తమిళనాడులో జరిగిన కరూర్ వంటి సంఘటనలు పునరావతం కాకుండా ఈ చర్య చేపట్టినట్లు తెలిపారు. అవసరమైతే హెలికాప్టర్ ద్వారా అనుమతి ఇవ్వాలని కోరితే సదరు ప్రతిపాదన పరిశీలిస్తామని ప్రకటించారు. ఎటువంటి పరిస్థితుల్లో అనుమతులు లేకపోయినా పర్యటన చేయాలని చూస్తే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## భీమిలి కంచుకోటలో ఫలితాలు ఏకపక్షం

భీమిలి, అక్టోబర్ 7, ప్రభాతవార్త:

టీడీపీ కంచుకోటైన భీమిలి నియోజకవర్గంలో ఏ ఎన్నికలు వచ్చినా ఘన విజయాలు నమోదు చేయాలని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కొత్తగా నియమించిన భీమిలి రూరల్ మండలం కమిటీతో మంగళవారం ఆయన ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో రీ సౌండ్ వచ్చేలా 93 వేల మెజారిటీ ఇచ్చిన భీమిలిని అభివృద్ధి చేసి ఈ ప్రాంత ప్రజల రుణం తీర్చుకుంటున్నానని చెప్పారు. జీవీఎంసీలో వీలీనమైతే కార్పోరేషన్ ఎన్నికల్లో.. లేని పక్షంలో పంచాయతీ, ఎంపీపీ, జెడ్పీ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో గెలిచి సత్తా చాటాలన్నారు. ప్రపంచంలోనే మొదటి సారిగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కోసం సంక్షేమ నిధి ఏర్పాటు చేసిందని తెలిపారు. భీమిలి రూరల్ అధ్యక్షుడు సరగడ అప్పారావు కూడా తనలాగే ఓటమి ఎరుగని నేత అని.. ఆయన సారథ్యంలో పార్టీ మరింత బలోపేతం అవ్వాలని ఆకాంక్షించారు. చెప్పిన హామీలతో పాటు వాహన మిత్ర వంటి చెప్పని వాటిని కూడా నెరవేర్చామన్నారు. ఇంట్లో పిల్లలందరికీ అమ్మఒడి ఇస్తానని, చివరికి ఒక్కరికే ఆ పథకం ఇచ్చి మోసం చేసిన జగన్మోహన్ రెడ్డి, పెన్షన్ పెంచే విషయంలోనూ ప్రజలను వంచించారని విమర్శించారు. జీఎస్టీ సంస్కరణల వల్ల దేశ ఎకానమీ అగ్ర దేశాలతో పోటీ పడుతుందన్నారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రధాని మోదీ.. విజనరీ సీఎం చంద్రబాబు.. జనాకర్ష నేత డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ల నేతృత్వంలో ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధిలో అగ్రపధాన దూసుకుపోతోందని చెప్పారు. యువ నాయకుడు గంటా రవితేజ మాట్లాడుతూ సంక్షేమాన్ని, అభివృద్ధిని సమన్వయం చేసుకుంటూ కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. కొత్త కమిటీ ఆధ్వర్యంలో విజయయాత్ర కొనసాగించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన సరగడ అప్పారావు మాట్లాడుతూ పార్టీని శక్తిమంతంగా నడిపించడానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గాడు వెంకటప్పుడు, ఆనందపురం పార్టీ అధ్యక్షుడు తాట్రాజు అప్పారావు, పద్మనాభం పార్టీ అధ్యక్షుడు కోరాడ రమణ, కార్పొరేటర్ లొడగల అప్పారావు, రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, పార్టీ నాయకులు చిక్కాల విజయ్ బాబు, గాడు అప్పలనాయుడు, సూరాల సత్య వరప్రసాద్, గొలగాని నరేంద్ర, అక్కరమాని వెంకట్రావు, చెట్టిపల్లి గోపీ, మొల్లి లక్ష్మణరావు, పొట్నూరి లక్ష్మణ్, డి.ఎస్.ఎన్.రాజు, కురుమిన లీలావతి, పాసి నరసింగరావు, గరే గుర్నాథ్, వాండ్రాసి అప్పలరాజు, గాడు తాతినాయుడు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు అవంతి కాలేజీ జంక్షన్ నుంచి చిప్పాడ వరకూ భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానికంగా ఉన్న షిర్డీ సాయిబాబా ఆలయాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు చేశారు.

## ఇనిస్టెంట్ లోన్ యాప్ బాధితులకు..

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

సైబర్ నేరగాళ్ల నుంచి సొమ్ము రికవరీ చేయడంలో ఏపీ పోలీసులు సత్తా చాటుతుండగా... విశాఖ సైబర్ క్రైమ్ పోలీసులు రాష్ట్రంలోనే మొదటిసారిగా సీజ్ చేసిన క్రిప్టో కరెన్సీని మన రూపాయల్లోకి మార్చి బాధితుల బ్యాంకు ఖాతాల్లో వేసి రికార్డు సృష్టించిన సంగతి తెలిసిందే. గతంలో వంద మంది బ్యాంకు ఖాతాల్లో రూ.48 లక్షలు జమ చేయగా తాజాగా మరో 26 మంది బ్యాంకు ఖాతాల్లో 7.20 లక్షలు జమ చేసినట్టు పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాఘ్చి తెలిపారు . మంగళవారం సాయంత్రం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలను తెలియజేసారు. సైబర్ క్రైమ్ గణాంకాల ప్రకారం విశాఖ నగరంలో 317 మంది లోన్‌యాప్ బాధితులు ఉండగా.. సుమారు వంద మందికి పైగా అధిక మొత్తంలో నష్టపోయారని గుర్తించామని తెలిపారు. ఇన్‌స్టంట్ లోన్‌యాప్‌లో సీజ్ అయిన క్రిప్టో కరెన్సీని ఇండియన్ కరెన్సీలోకి మార్చి, న్యాయపరమైన చర్యలు తీసుకుని బాధితుల ఖాతాల్లో గతంలో రూ.48 లక్షలు జమ చేశామని తదుపరి దర్యాప్తులో భాగంగా మరో 26 మంది బాధితులకు బ్యాంక్ ఖాతాల్లో రూ 7,20,647/- లక్షల జమచేయడం జరిగిందన్నారు. రోజురోజుకి సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయనీ , ప్రజలలో ఎంతో అవగాహన కల్పిస్తున్న కూడా ప్రజలు ఇంకా, ఇంకా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతూ ఉన్నారనీ ఆవేదన వ్యక్తం చేసారు. సైబర్ నేరాలని అరికట్టడానికి,వాటి మూలాలను ఛేదించడానికి విశాఖపట్నం పోలీసులు నిరంతరం పాటుపడుతున్నారనీ తెలిపారు. సైబర్ నేరగాళ్లు ఇచ్చే కమిషన్‌కు ఆశ పడి బ్యాంకు ఖాతా ప్రారంభించినా, అకౌంట్లు బదిలీ చేసినా, బ్యాంకు అధికారులు సరిగ్గా పరిశీలించకుండా కరెంట్ బ్యాంకు ఖాతాలు తెరిచినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సైబర్ క్రైమ్ ఫిర్యాదుల కోసం రిపోర్టింగ్ పోర్టల్ సైబర్‌క్రైమ్.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్ లేదా టోల్ ఫ్రీ నంబరు 1930 లేదా కమిషనర్ 7995095799 నంబరుకు ఫిర్యాదు చేయాలని సూచించారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయి డబ్బు పోగొట్టుకుంటే గోల్డెన్ అవర్ (గంటలోపు)లో ఫిర్యాదు చేస్తే రికవరీ చేసుకోవచ్చన్నారు. జాప్యం చేస్తే ఆ డబ్బు మూల్ బ్యాంకు ఖాతాలకు జమ చేస్తారని, తర్వాత వివిధ దేశాలకు క్రిప్టో కరెన్సీగా వెళ్లిపోతుందని, దానిని వెనక్కి తీసుకురావడం కష్టంగా మారుతుందని అన్నారు.

## గురుకులం విద్యార్థినులకు..

విశాఖపట్నం, అక్టోబర్ 7, ప్రభాతవార్త

అస్వస్థత, అనారోగ్యానికి గురై కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న కురుపాం గురుకుల పాఠశాల విద్యార్థినులను రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పరామర్శించారు. విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్‌లతో కలిసి మంగళవారం మధ్యాహ్నం మంత్రి కేజీహెచ్‌కు వెళ్లారు. క్యాజువాలిటీలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను పరామర్శించి వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని, భయపడవద్దని భరోసా ఇచ్చారు. విద్యార్థినులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఇప్పటి వరకు 53 మంది చికిత్స నిమిత్తం కేజీహెచ్‌కు రాగా మంగళవారం 13 మంది డిశ్చార్జి అయినట్లు మీడియాతో మాట్లాడుతూ మంత్రి వెల్లడించారు. పూర్తిస్థాయిలో నయమైన తర్వాత మిగిలిన వారిని ఒకటి, రెండు రోజుల్లో డిశ్చార్జి చేయిస్తామని చెప్పారు. కురుపాం ఘటనపై, అక్కడి పరిస్థితులపై విచారించేందుకు ఇప్పటికే అధికారుల బృందం వెళ్లిందని మంత్రి గుర్తు చేశారు. ఆ నివేదికల ఆధారంగా భవిష్యత్తు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆయన వెంట కేజీహెచ్ సూపరింటెండెంట్, సీఎస్ఆర్ఎంవో, అడ్మినిస్ట్రేటర్, వైద్యాధికారులు ఉన్నారు.

## పదిమంది నిరుపేదలకు ..

విశాఖపట్నం, అక్టోబర్ 7, ప్రభాతవార్త

సమాజంలో ఎంతోమంది నిరుపేదలకు, అన్నార్తులకు సేవలు అందించి దాతృత్వానికి చిరునామాగా కార్పొరేటర్ కందుల నాగరాజు ముందు వరుసలో నిలిచారని విశాఖ దక్షిణ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ కొనియాడారు.. మంగళవారం అల్లిపురంలో కందులు క్యాంపు కార్యాలయం వద్ద కేఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసిన పది తోపుడు బండ్లను వంశీకృష్ణ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం వాటిని పదిమంది నిరుపేద లబ్ధిదారులకు వంశీ చేతుల మీదుగా కందుల నాగరాజుతో కలిపి అందజేశారు. అనంతరం వాటిని పదిమంది నిరుపేద లబ్ధిదారులకు వంశీ చేతుల మీదుగా కందుల నాగరాజుతో కలిపి అందజేశారు. శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతిరోజు కూడా ఏదో ఒక రూపంలో నిరుపేదలకు కందుల తనవంతు సహాయం అందిస్తున్నారని ఇది అందరికీ సాధ్యం కాదన్నారు. అలాగే 10 మంది నిరుపేదలకు తన ద్వారా తోపుడుబండ్లు అందజేయడం ఎంతో మహత్తర కార్యక్రమంగా తాను భావిస్తున్నట్లు చెప్పారు. వీటి వల్ల నిరుపేదలకు జీవనోపాధి లభిస్తుందన్నారు. సంఘ సేవకులు.. జనసేన కార్పొరేటర్ కందుల నాగరాజు మాట్లాడుతూ నిరుపేదలను ఆదుకోవాలనే ఉన్నతమైన ఆశయంతో కేఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ కందులు అందిస్తున్న సేవలు ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో కెఎన్ఆర్ ట్రస్ట్ డైరెక్టర్లు కందుల బద్రీనాథ్.. కేదార్నాథ్ సభ్యులు శాలివాహనతోపాటు అనేకమంది పాల్గొన్నారు. అనంతరం వీరంతా దుర్గాదేవిని దర్శించుకుని అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ శ్రీనివాస్‌ని, జర్నలిస్టుల సంఘం నాయకులు గంట్ల శ్రీనుబాబుని కందుల నాగరాజు ఘనంగా సత్కరించారు.

## హేతుబద్ధ వినియోగంతోనే..

9వ పేజీ తరువాయి ..

జనాభాలో కనీసం 1 శాతం మంది రక్తదాతలుగా ఉండాల్సిన ఆవశ్యకత ఉందని, దాని ప్రకారం, ఆంధ్రప్రదేశ్‌లో 5.3 లక్షల యూనిట్లు అవసరం కాగా, గత ఆర్థిక సంవత్సరంలో 7 లక్షల యూనిట్లకు పైగా సేకరించగలిగామని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ రక్త మార్పిడి సేవల విభాగం, రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రాడిసన్ బ్లూ రిసార్ట్‌లో "రక్తం, రక్త ఉత్పత్తుల హేతుబద్ధ వినియోగం" అనే అంశంపై ఏర్పాటు చేసిన రెండు రోజుల జాతీయ వర్క్‌షాప్ ప్రారంభోత్సవంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ వర్క్‌షాప్ ద్వారా రక్త వినియోగంలో శాస్త్రీయ దృక్పథం, మానవతా దృక్పథం రెండింటినీ సమన్వయం చేయాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. రక్తం జీవానికి ఆధారం, మన ఉనికికి ప్రాణాధారం అని అభివర్ణించారు. రక్తం, దాని ఉత్పత్తులను హేతుబద్ధంగా వినియోగించడం అంటే సరైన సమయంలో, సరైన వ్యక్తికి, సరైన రక్త భాగాన్ని అందించడమని స్పష్టం చేశారు. ఎర్ర రక్త కణాలు, ప్లేట్‌లెట్లు, ప్లాస్మా వంటి భాగాలుగా విభజించి, అవసరానుసారం మాత్రమే ఉపయోగించడం ద్వారా ఫలితాలను మెరుగు పరవచ్చని హితవు పలికారు. ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, క్లినికల్ అవసరాలు వంటి సందర్భాల్లో అవసరమైన ప్రతి ఒక్కరికీ రక్తం, రక్త ఉత్పత్తులను సమయానుకూలంగా అందించటం, సమర్థవంతంగా వినియోగించడం మన ముందున్న లక్ష్యాలని నొక్కి వక్కాణించారు. శస్త్రచికిత్సల ముందు రక్తహీనతను తగ్గించే చర్యలుగా ఐరన్ సప్లిమెంట్లు, ఎరిత్రోప్రొటీన్ వంటివి రక్త మార్పిడికి ప్రత్యామ్నాయాలు గా ప్రోత్సహించాలని హితవు పలికారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే రక్త మార్పిడి జరగాలని సూచించారు. నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ నివేదికల ప్రకారం దేశవ్యాప్తంగా సురక్షితమైన, సమయానుకూలమైన రక్త సరఫరాలో ఇంకా సవాళ్లు ఉన్నాయని, రక్తదాతల అవగాహన, నిల్వ, పంపిణీ, హేతుబద్ధ వినియోగం ద్వారా సమగ్ర రక్త నిర్వహణను సాధించవచ్చని పేర్కొన్నారు. మన రాష్ట్రం ఈ దిశగా ఇప్పటికే ముందంజలో ఉందని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. 394 రక్త నిల్వ కేంద్రాలు ఉన్నాయని, ఈ-రక్త కోష్, ఇతర ఆధునిక విధానాల ద్వారా సమర్థ వినియోగం పెరుగుతోందని వివరించారు. స్వచ్ఛంద రక్తదాతల సంఖ్య పెరుగుతోందని, రక్త బ్యాంకుల మౌలిక సదుపాయాలు పెరుగుతున్నాయని, డిజిటల్ ట్రాకింగ్ వ్యవస్థలు పారదర్శకతను తీసుకువస్తున్నాయని ఉద్ఘాటించారు. రక్త నిల్వలు, ఇతర వివరాలతో కూడిన జాబితాలను ఆయా కేంద్రాల వద్ద ఉంచాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. సమష్టి కృషితో, రక్తదానం, రక్త వినియోగం, నిర్వహణలో భారతదేశం ఆదర్శంగా నిలిచేందుకు మనమంతా సమష్టి కృషి చేయాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. వివిధ రకాల అపోహలు కారణంగా 85 శాతం యువత రక్తదానం చేయడానికి ఆసక్తి చూపటం లేదు.. దీన్ని అధిగమించి వారంతా స్వచ్ఛందంగా ముందుకు రావాలని మంత్రి పిలుపునిచ్చారు. ఒకరు రక్తదానం చేయటం ద్వారా ముగ్గురు ప్రాణాలను కాపాడవచ్చని హితవు పలికారు.

### ఏజెన్సీ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు అందిస్తాం..

ఇటీవల జరిగిన కొన్ని పరిణామాలపై విలేకరులు అడిగిన ప్రశ్నలకు బదులుగా ఏజెన్సీ ప్రాంతాల్లో మరింత మెరుగైన రీతిలో వైద్య సేవలను అందిస్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. నీటి కాలుష్యం ద్వారా వ్యాపి చెందే వ్యాధుల పట్ల ఇప్పటికే అవగాహన కల్పిస్తున్నామని, డ్రైడేలు నిర్వహిస్తున్నామని వివరించారు. కురుపాం ఘటనపై అధికారులను అప్రమత్తం చేశామని చెప్పారు. బాధితులకు అండగా ఉంటామని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని పేర్కొన్నారు. జాతీయ వర్క్ షాప్‌లో భాగంగా కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రిత్వ శాఖ డైరెక్టర్ జెనరల్ డా.సునీత శర్మ, డిప్యూటీ డైరెక్టర్ జెనరల్ డా. మేగా ప్రవీణ్ ఖోబ్రగడే, ఎన్ బీటీసీ డైరెక్టర్ డా.కృషణ్ కుమార్, ఏపీ స్టేట్ బ్లడ్ ట్రాన్స్ఫ్యూషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డా.కె.నీలకంఠ రెడ్డి, జాయింట్ డైరెక్టర్ డా.బి.ప్రసన్నవివిధ అంశాలపై మాట్లాడారు. రక్త, రక్త ఉత్పత్తుల వినియోగం సమర్థంగా సాగాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. అనంతరం త్రైమాసిక న్యూస్ లెటర్‌ను అతిథుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. డబ్ల్యు.హెచ్.వో. ప్రతినిధి డా.మాధుర్ గుప్తా, ఆర్.గణపతిరావు, డా.శాంతా సింగ్, వివిధ రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాల వైద్యాధికారులు, ఇతర అధికారులు, వైద్య రంగ నిపుణులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీలను అడ్డుకుంటున్న జగన్ రెడ్డి

9వ పేజీ తరువాయి ..

ఛీ కొట్టిన అబద్దాలు వల్లె వేయడంలో ఏ మాత్రం జగన్ తగ్గడం లేదు.. కేవలం అబద్దాలు చెప్పడానికే నెలకొకసారి తాడేపల్లి ప్యాలెస్‌లో వైసీపీ నేతలతో జగన్ రెడ్డి సమావేశం ఏర్పాటు చేస్తున్నాడు.. జగన్ రెడ్డి అబద్దాలను వైసీపీ పార్టీ నాయకులు ఛీ కొడుతున్నారు.. మంగళవారం తాడేపల్లి ప్యాలెస్‌లో ఏర్పాటు చేసిన వైసీపీ పార్టీ సమావేశంలో జగన్ అబద్దాలే అజెండాగా మాట్లాడం సిగ్గుచేటు.. జగన్ రెడ్డి పాలనలో మద్యం తాగిన వారు నరాల వ్యాధి, కిడ్నీ వ్యాధులు, కాలేయం వ్యాధులతో 30వేల మంది పేదలు మరణించారు. అలాగే విషపూరిత మద్యంవల్ల రాష్ట్రవ్యాప్తంగా 35లక్షల మంది ఆరోగ్యాల ధ్వంసమయ్యాయి. జే బ్రాండ్ల మద్యంలో విషపూరిత పదార్థాలు ఉన్నట్టు చెన్నై, బెంగళూరుతోపాటు అమెరికాలోని ప్రముఖ ల్యాబ్ లు నిర్ధారించింది.. జే బ్రాండ్ మద్యంతో పేదల ప్రజల ప్రాణాలు తీసిన జగన్ అండ్ కో మద్యంపై మాట్లాడటం సిగ్గుచేటు.. కమీషన్లకు కక్కుర్తిపడి నాసిరకం మద్యం మహిళల తాళిబొట్లు తెంచింది మీరు కాదా? గత 5 ఏళ్లు మద్యం పాపుల్లో డిజిటల్ పేమెంట్లు లేకుండా చేసి వేల కోట్లు దోచుకున్నారు.. వైసీపీ హయాంలో రూ. 3,500 కోట్ల కుంభకోణం జరిగినట్టు సిట్ నిర్ధారించింది వాస్తవం కాదా..? జగన్ రెడ్డి మద్యం రేట్లను 150 శాతానికి పైగా పెంచి తాడేపల్లి ప్యాలెస్ ఖనాజా నింపుకున్నాడు. జగన్ రెడ్డి హయాంలో డిజిటల్ పేమెంట్లు లేకుండా 99.38 శాతం లావాదేవీలు క్యాష్ అండ్ క్యారీ మాత్రమే జరిపారు. గత ఐదు సంవత్సరాల పాటు మద్యంలో నాణ్యతను గాలికి వదిలేసి నేడు సిగ్గులేకుండా అబద్దాలు చెబుతున్నాడు.. గతంలో కల్తీ మద్యం కారణంగా జంగారెడ్డి గూడెంలో ఏకంగా 27 మంది ప్రాణాలు కోల్పోయారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో కల్తీ మద్యాన్ని పూర్తిగా నిషేధించాం. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా ఈఎన్ఏని 13 రకాల పరీక్షలు నిర్వహిస్తున్నాం. విస్కీ, బ్రాందీ, జిన్, వోడ్కాను 9 రకాలుగా పరీక్షిస్తున్నాం. రమ్ 9 రకాల పరీక్షలు, బీర్ ఏడు రకాల పరీక్షలు నిర్వహిస్తున్నాం. శాంపిల్ పరీక్షలను ముడి సరుకు, బ్లెండ్, బాటిలింగ్ సహా డిపోల్లో కూడా పరీక్షలు చేస్తున్నాం. మద్యం ఏ స్థాయిలో కూడా కల్తీ అయ్యేందుకు ఆస్కారం లేకుండా డిస్టిలరీలు, డిపోలు, మద్యం షాపులు, బార్లలో కూడా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, శాంపిళ్లను సేకరించి పరీక్షిస్తున్నాం.

### మెడికల్ కాలేజీలను అడ్డుకుంటున్న జగన్ రెడ్డి

జగన్ అసమర్థ పాలన వలన రాష్ట్రంలోని మెడికల్ కళాశాలలకు గ్రహణం పట్టింది. కేంద్ర ప్రభుత్వం పార్వతీపురం జిల్లాకు మెడికల్ కళాశాలను మంజూరు చేస్తే గత ఐదేళ్లలో కనీసం భూసేకరణ కూడా చేయలేదని.. జగన్ ఇప్పుడు విమర్శలు చేస్తున్నారు. పాడేరులో మెడికల్ కళాశాలను కూటమి ప్రభుత్వంలో పూర్తి చేయడం జరిగింది. ఇప్పుడు మెడికల్ కాలేజీలు పర్యటనలు అంటూ జగన్ కొత్త డ్రామాకు తెరలేపాడు.. జగన్ రెడ్డి చేసిన పాపాలు మెడికల్ కాలేజీలకు శాపాలుగా మారాయి. పీపీపీకి ప్రైవెటైజేషన్‌కు తేడా తెలియకుండా జగన్ మాట్లాడుతున్నాడు. వైద్య విద్యను రాష్ట్రంలో పేద విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతోంది. ఉత్తరాంధ్ర మెడికల్ కాలేజీలకు గత 5 ఏళ్లలో రూ.200కోట్లు కూడా ఖర్చు చేయలేదు కానీ...రుషి కొండ ప్యాలెస్‌కు మాత్రం రూ.500కోట్లు ఖర్చు పెట్టింది నిజం కాదా..? జగన్ రెడ్డి విలాసవంతంపై ఉన్న శ్రద్ధ వైద్య కళాశాల నిర్మాణంపై లేదు.. వివేకానందరెడ్డిని హత్యచేసి నెత్తుటి మరకలు తుడిచేసి, సాక్ష్యాధారాలను చెరిపేసి, శవానికి కుట్లువేసి ఆయన మరణానికి కారణం గుండెపోటు అని ప్రచారం చేసిన జగన్నాటక సూత్రధారులకు, మెడికల్ కాలేజీలు కట్టకుండానే కట్టినట్లు ప్రచారం చేసి ప్రజలను నమ్మించాలని చూడటంలో ఆశ్చర్యం ఏముంది? జగన్ రెడ్డి ఎన్ని అబద్దాలు స్టోరీలు చెప్పిన మరోసారి నమ్మడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా లేరు.

## అనధికార లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలుదారులకు..

9వ పేజీ తరువాయి ..

ఉపయోగించుకోవడం ద్వారా చద్దబద్దమైన భవన నిర్మాణ అనుమతులు పొందవచ్చని, లేఅవుట్లలో మౌలిక సదుపాయాలు కల్పించబడతాయన్నారు.భవిష్యత్తులో న్యాయబద్ధమైన లావాదేవీలు, సులభతరమైన రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేసుకోవచ్చని వివరించారు. భవన నిర్మాణానికి సంబంధించి బ్యాంకుల నుంచి రుణ సదుపాయం పొందవచ్చునని పేర్కొన్నారు. ఈ నెల 31 లోపు నిర్దేశిత దస్తావేజులు, ఇతర పత్రాలతో స్వయంగా కాని లైసెన్స్ టెక్నికల్ పర్సన్ (ఎల్‌టీపీ) ద్వారా కానీ దరఖాస్తు చేసుకొని.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. సమాచారం నిమిత్తం వీఎంఆర్‌డీఏ ఆఫీస్ గ్రౌండ్ ఫ్లోర్‌లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటన్ కమిషనర్ కేఎస్ విశ్వనాథన్‌లు తెలియజేశారు.

## వై.ఎస్.జగన్ పర్యటనకు పోలీస్ అనుమతి లేదు




(విశాఖ క్రైమ్- ప్రభాతవార్త)

వైయస్ జగన్ పర్యటనకు పోలీసుల అనుమతి లేదని విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి అన్నారు.. మంగళవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 9న ఉమ్మడి విశాఖలో వై ఎస్ జగన్ పర్యటన ఉన్నట్లు తమకు సమాచారం ఇచ్చారనీ అన్నారు.విశాఖ ఎయిర్ పోర్ట్ కి 11 గంటలకు చేరుకుంటానీ,రోడ్ మార్గంలో మాకవరపాలెం వరకు వెళ్ళే యోచన ఉన్నట్టు చెప్పారనీ అన్నారు. అదే రోజు ఐసిసి ఉమెన్స్ వరల్డ్ కప్ మ్యాచ్ ఉందనీ, ఆ రోజు పెద్ద సంఖ్యలో మ్యాచ్‌కు వీక్షకులు వస్తున్నారన్నారు. పోలీసులు మొత్తం ఆ బందోబస్తుకు సేవలు అందిస్తారనీ స్పష్టం చేశారు. ఆ రోజు చిన్న పొరపాటు జరిగితే నగరానికి చెడ్డ పేరు వస్తుందనీ, అందుకే పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశాం అన్నారు.విశాఖ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎయిర్ పోర్ట్ కూడలి నుంచి 11 కిలోమీటర్లు మద్రిపాలెం కూడలి వరకు వైఎస్ జగన్ పర్యటన మార్గం ఉందన్నారు. ర్యాలీగా వేల వేల మంది వస్తారని సమాచార ఉందనీ, జాతీయ రహదారి బ్లాక్ అవుతుందన్నారు.తమిళ నాడులో సినీ నటుడు విజయ్ రోడ్ షో కి ఏ విధమైన ఇబ్బంది వచ్చిందో అదే పరిస్థితి రావచ్చున్నారు..ఈ కారణాలతో వై ఎస్ జగన్ పర్యటనకు పోలీసుల అనుమతి లేదన్నారు.ఈ విషయాన్ని నేరుగా వారికి లేఖ లో తెలియజేశామని సిపి తెలిపారు.

## రామాయణం మూల రచయిత మహర్షి వాల్మీకి

### జీఎంసీలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

విశాఖపట్నం, అక్టోబర్ 7, ప్రభాతవార్త



సంస్కృత సాహిత్యంలో పేరనికగల మహాకవి వాల్మీకి అని, ఆదికవిగా, మహా జ్ఞానిగా, సంస్కృతంలో రామాయణ మహా కావ్యాన్ని రచించిన మహనీయుడని, మహర్షి వాల్మీకి జీవిత విశేషాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని జీవీఎంసీ అదనపు కమిషనర్ డివి రమణమూర్తి అన్నారు. ఆయన మంగళవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో జీవీఎంసి అదనపు కమిషనర్ ఎస్.ఎస్. వర్మ, ఇతర అధికారులతో కలిసి మహర్షి వాల్మీకి జయంతి వేడుకను నిర్వహించారు. అదనపు కమిషనర్ జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులతో కలిసి మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. శ్రీరాముని కథను చెప్పే సంస్కృత ఇతిహాసం, రామాయణాన్ని రచించి ఈ ప్రపంచానికి అందించిన మహా కవి వాల్మీకి అని, అవి హిందూ మతంలో మరియు దక్షిణాసియా సాహిత్యంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన గ్రంథాలని, ఆదికవిగా శ్లోకం అనే ప్రక్రియను కనుగొన్న మహా ప్రసిద్ధుడని, ప్రపంచంలో అందరూ రామాయణ గ్రంథాన్ని వాల్మీకి రామాయణంగా పిలుచుకుంటామని గుర్తు చేస్తూ వాల్మీకి జీవిత జీవిత ప్రాముఖ్యతను వివరించారు. జీవీఎంసీ ఫైనాన్సర్ అడ్వైజర్ మల్లికాంబ, పరిపాలన విభాగాధికారి అప్పలనాయుడు, పర్యవేక్షకులు శ్రీనివాస్, రియాజ్, జివిఎంసి ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఐసీసీ ఉమెన్ వరల్డ్ కప్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో ఏసీఏ-విడిసిఎ క్రికెట్ స్టేడియంలో ఈ నెల 10,12,13, 16,26 తేదీలలో ఐసీసీ ఉమెన్ వరల్డ్ కప్ మ్యాచ్‌లు జరగనున్న నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్టు నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాఘ్చి తెలిపారు. మంగళవారం మీడియా సమావేశంలో ఆయన ట్రాఫిక్ ఆంక్షల వివరాలను తెలిపారు.. ఈ నెల 9వ తేదీన భారతదేశం- దక్షిణాఫ్రికా దేశాల మధ్య మ్యాచ్ జరుగుతుందని అలాగే 12వ తేదీన భారతదేశం - ఆస్ట్రేలియాల మధ్య, 13వ తేదీన బంగ్లాదేశ్ - దక్షిణాఫ్రికాల మధ్య, 16వ తేదీన ఆస్ట్రేలియా- బంగ్లాదేశ్ల మధ్య 26వ తేదీన ఇంగ్లాండ్ - న్యూజిలాండ్‌ల మధ్య మ్యాచ్‌లు జరగనున్నట్టు తెలిపారు. స్టేడియం కెపాసిటీ 28,000 కావున మధురవాడ క్రికెట్ స్టేడియంకు 28,000 మంది వీక్షకులు వస్తారనీ, అలాగే వారి వాహనాలు కూడా వేల సంఖ్యలో ఉంటాయన్నారు మ్యాచ్ తో సంబంధంలేని వాహనదారులు మధురవాడ క్రికెట్ స్టేడియం వైపు ప్రయాణించకుండా పోలీసులు సూచించిన మార్గాల్లోనే ప్రయాణించాలని తెలిపారు.

### శ్రీకాకుళం వైపు నుంచి వచ్చు వాహనదారులకు సూచనలు

శ్రీకాకుళం, విజయనగరం, ఆనందపురం వైపు నుండి వచ్చే భారి వాహనాలు, ఇతర కమర్షియల్ వాహనాలు ఆనందపురం వైపు నుండి విశాఖపట్నం నగరంలోకి ప్రవేశించకుండా నేరుగా ఎన్హెచ్ మీదుగా సొంట్యం, పెందుర్తి, సబ్బవరం మీదుగా అనకాపల్లి వైపు వెళ్ళవలెను.శ్రీకాకుళం, విజయనగరం, ఆనందపురం వైపు నుండి వచ్చే బస్సులు, ఇతర చిన్న కమర్షియల్ వాహనాలు మారికవలస వద్ద ఎడమవైపు తిరిగి జురాంగ్ జంక్షన్ మీదుగా తిమ్మాపురం చేరి కుడివైపు తిరిగి బీచ్ రోడ్డు గుండా ప్రయాణించి ఋషికొండ, సాగర్ నగర్, జోడిగుడ్లపాలెం మీదుగా వెళ్ళవలెను. శ్రీకాకుళం, విజయనగరం, ఆనందపురం వైపు నుండి వచ్చే కారులు, ద్విచక్ర వాహనాలు, ఆటోలు మొదలైనవి కార్ షెడ్ ముందు గల పెప్సీ కట్టింగ్ గుండా మిధులాపురి కాలనీ మీదుగా ఎంవివి సిటీ వెనుకగా వెళ్లి లా కాలేజీ రోడ్డు మీదగా ఎన్ హెచ్-16 చేరుకుని నగరంలోకి వెళ్ళవలెను. లా కాలేజ్ రోడ్డు నుండి పనోరమ హిల్స్ మీదుగా ఋషికొండ మీదుగా నగరంలోకి వెళ్ళవచ్చును.

### విశాఖపట్నం నగరం నుండి ఆనందపురం వైపు వచ్చు వాహనదారులకు సూచనలు..

అనకాపల్లి వైపు నుండి విశాఖపట్నం నగరంలోకి వచ్చే భారి వాహనాలు, ఇతర కమర్షియల్ వాహనాలు విశాఖపట్నం నగరంలోకి ప్రవేశించకుండా లంకెలపాలెం వద్ద డివెర్షన్ తీసుకొని నేరుగా ఎన్హెచ్ మీదుగా సబ్బవరం, పెందుర్తి, సొంట్యం మీదు గా ఆనందపురం వైపు వెళ్ళవలెను.విశాఖపట్నం నగరంలో నుండి ఆనందపురం, విజయనగరం, శ్రీకాకుళం వైపు వెళ్ళు బస్సులు ఇతర కమర్షియల్ వాహనములు హనుమంతవాక నుండి ఎడమవైపు తిరిగి ఆరిలోవ బీఆర్టీఎస్ రోడ్డులో వెళ్లి అడవివరం వద్ద కుడివైపు తిరిగి సొంట్యం, నీలకుండీలు మీదుగా ఆనందపురం వైపు వెళ్ళవలెను.విశాఖపట్నం నగరంలో నుండి ఆనందపురం, విజయనగరం, శ్రీకాకుళం వైపు వెళ్ళు కార్లు ద్విచక్ర వాహనాలు ఆటోలు మొదలైనవి హనుమంతవాక జంక్షన్ నుండి ఎడమవైపు తిరిగి అడవివరం మీదుగా ఆనందపురం వెళ్ళవచ్చు లేదా హనుమంతవాక జంక్షన్ లేదా విశాఖ వ్యాలీ జంక్షన్ లేదా ఎండాడ జంక్షన్ వద్ద కుడివైపు తిరిగి బీచ్ రోడ్ గుండా తిమ్మాపురం వద్ద ఎడమవైపు తిరిగి మారికవలస వద్ద ఎన్హెచ్ -16 చేరుకోవచ్చును.

### క్రికెట్ మ్యాచ్ వీక్షించడానికి వచ్చే వాహనదారులకు సూచనలు..

వివిఐపి పార్కింగ్: వివిఐపి పార్కింగ్ పాసులు కలిగిన వాహనదారులు ఎన్హెచ్-16 స్టేడియం వరకు ప్రయాణించి ఏ గ్రౌండ్ లోపల (పి -1 పార్కింగ్) చేరుకొని వారి వాహనములను పార్క్ చేసుకొనవలెను.

### విఐపి పార్కింగ్..

విఐపి పార్కింగ్ పాసులు కలిగిన వాహనదారులు ఎన్హెచ్-16 స్టేడియం వరకు ప్రయాణించి స్టేడియం దగ్గరలో గల బి గ్రౌండ్ లోపల, వి కన్వెన్షన్ (పి -3 పార్కింగ్-12వ తేది మినహా)లలో వారి వాహనములను పార్క్ చేసుకొనవలెను.

### సాధారణ వాహనదారుల పార్కింగ్..

విశాఖపట్నం వైపు నుండి క్రికెట్ స్టేడియంకు వచ్చు ఇతర టికెట్ హోల్డర్స్ ఎన్హెచ్-16 పై ప్రయాణించి స్టేడియం వద్ద గల హోల్‌ఏజ్ హోం జంక్షన్ వద్ద ఎడమవైపు తిరిగి సాంకేతిక ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్లో(పి -4 పార్కింగ్) పార్కింగ్ చేసుకొనవలెను.శ్రీకాకుళం, విజయనగరం, ఆనందపురం, గంభీరం, బోయపాలెం, కొమ్మాది వైపు నుండి వచ్చువారు కార్ షెడ్ జంక్షన్ వద్ద కుడివైపు తిరిగి సాంకేతిక కాలేజ్ పార్కింగ్ గ్రౌండ్ (పి-4 పార్కింగ్) చేరవలెను.శ్రీకాకుళం, విజయనగరం, ఆనందపురం, గంభీరం, బోయపాలెం, కొమ్మాది వైపు నుండి వచ్చు వాహనదారులు కార్ షెడ్ జంక్షన్ ముందు గల పెప్సీ కట్టింగ్నుం డి ఎడమవైపు తిరిగి మిధులాపురి కాలనీ మీదుగా వచ్చి పోలిశెట్టి వేణుగోపాలరావు గ్రౌండ్(పి-6 పార్కింగ్) నందుగాని లేదా ఎంవివి సిటీ డబల్ రోడ్డు (పి-7 పార్కింగ్) నందులో గాని పార్కింగ్ చేసుకొన వలెను. అదేవిదంగా ద్విచక్ర వాహనములనుజివిఎంసి సిపార్క్ (పి-8 పార్కింగ్) నందుగాని లేదా కళ్యాణ్ కుమార్ సైట్ (పి-9 పార్కింగ్) నందులో గాని పార్కింగ్ చేసుకొనవలయును. విశాఖపట్నం నగరం నుండి లేదా భీమిలివైపు నుండి బీచ్ రోడ్డు మీదగా స్టేడియం కు వచ్చు వారుఐటి సెజ్ మీదుగా వచ్చి ఎంవివి సిటీ డబుల్ రోడ్డు (పి-7 పార్కింగ్)కు చేరి వారి వాహనాలను పార్కింగ్ చేసుకొనవలయును.

### పత్రికా విలేకరుల పార్కింగ్..

పత్రికా విలేకరులు తమ వాహనాలను తమకు కేటాయించిన గేట్ నెంబర్.10 అండ్ 11 (శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి వద్ద) పార్కింగ్ స్థలమునకు(పి -5 పార్కింగ్) కార్ షెడ్ మీదుగా చేరుకొని పార్కింగ్ చేసుకొనవలయును.

### అధికారులకు పార్కింగ్..

డ్యూటీకి వచ్చిన పోలీస్, రెవిన్యూ మరియు ఇతర అధికారులు వారియొక్క 4 వీలర్ వాహనములను ఎంవివి. బిల్డర్స్ అపార్ట్మెంట్స్ ముందర ఖాళీ స్తలములో(పి-10 పార్కింగ్) పార్కింగ్ చేసుకొనవలయును. అలాగే సిబ్బంది తమ ద్విచక్ర వాహనముల ను సాంకేతిక కాలేజీ గ్రౌండ్స్‌లో (పి-4 పార్కింగ్) పార్కింగ్ చేసుకొనవలయును.

### ఆర్టీసీ స్పెషల్ బస్సుల పార్కింగ్..

విశాఖపట్నం నగరం నుండి ఆర్టీసీ వాళ్ళు క్రికెట్ స్టేడియంనకు రావడానికి నిర్వహించే స్పెషల్ బస్సులు ఎన్హెచ్-16పై రాకుండా బీచ్ రోడ్‌లో వచ్చి ఐటి సెజ్మీదుగా లా కాలేజీ రోడ్డు(పి-11)లో పార్కింగ్ చేయవలెను.శ్రీకాకుళం, విజయనగరం, ఆనందపురం వైపు నుండి క్రికెట్ స్టేడియంనకు రావడానికి నిర్వహించే ఆర్టీసీ స్పెషల్ బస్సులు మారికవలస వద్ద ఎడమవైపు తిరిగి తిమ్మాపురం రోడ్డు మీదుగా వచ్చి జురాంగ్ జంక్షన్ వద్ద కుడివైపుకు తిరిగి లా కాలేజ్ (పి -11) వద్దకు చేరుకుని పార్కింగ్ చేసుకొనవలయును.

### తిరుగు ప్రయాణం..

మ్యాచ్ అనంతరం సాంకేతిక ఇంజనీరింగ్ కాలేజ్ పార్కింగ్ గ్రౌండ్‌లో పార్కింగ్ చేసుకున్న వాహన దారులు తిరిగి వెళ్ళేటప్పుడు విజేత సూపర్ మార్కెట్, కార్ షెడ్ మీదుగా ప్రయాణించవలెను. అలాగే నగరములోనికి వెళ్ళేవారు హోల్డ్‌ఏజ్ హోం జంక్షన్ వద్ద కుడి వైపు తిరిగి ఎండాడ మీదుగా నగరాములోనికి ప్రయనించవలెను.

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, BONDUPALLI PRATHIBA JAYA MADURI, mother of BAAVANYA GURUGUNTLA D/O BASAVALINGAM GURUGUNTLA previously called BAAVANYA THANMAYA RUTHVIKA GURUGUNTLA R/O 3-232/1, SARADA NAGAR, NARSIPATNAM, ANAKAPALLI, now changed my daughter name from BAAVANYA THANMAYA RUTHVIKA GURUGUNTLA to BAAVANYA GURUGUNTLA. Henceforth my daughter will be called as BAAVANYA GURUGUNTLA for all purposes.
(Ro.No. 25402)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## జీఎస్టీపై విద్యార్థులకు పోటీలు



ఆనందపురం అక్టోబర్ 7, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన జీఎస్టీ సూపర్ సేవింగ్ పథకంపై ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ మంగళవారం వివిధ రకాల పోటీలను నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు కామేశ్వరరావు ఆధ్వర్యంలో క్విజ్, వ్యాసరచన తదితర పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జానకి మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలకు ఉపయోగపడే వస్తువులపై జీఎస్టీ రేట్లు తగ్గించి, కొన్ని అవసరమైన వస్తువులపై పూర్తిగా పన్ను మినహాయింపులు కల్పించారని తెలిపారు. జీఎస్టీపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా విద్యార్థులు భవిష్యత్తులో ఆర్థిక వ్యవస్థను అర్థం చేసుకునే సామర్థ్యాన్ని పొందుతారని పేర్కొన్నారు. పోటీలలో విజేతలకు ఎంపీడీవో వి.జానకి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జీఎస్టీ అధికారి పి.ఫాల్గుణరావు, పంచాయితీ కార్యదర్శి రఘునాథ్ బాబు, డిజిటల్ అసిస్టెంట్ చందక వెంకట్రావు, వెల్ఫేర్ అసిస్టెంట్ మనోహర్, ఉపాధ్యాయులు భాస్కరరావు, ముత్యాల నాయుడు, ప్రేమానాదం, ఈశ్వరి పాల్గొన్నారు.

## భూముల రీసర్వేకు రెడ్డిపల్లి గ్రామ ప్రజలు సహకరించాలి




పద్మనాభం,అక్టోబరు 7, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలా మేరకు మండలంలో రెడ్డిపల్లి గ్రామంలో ఈనెల 8 నుండి ప్రారంభం కానున్న భూముల రీసర్వేను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దారు కె.ఆనందరావు అన్నారు. మంగళవారం గ్రామ సచివాలయంలో భూముల రీసర్వేపై ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో సుమారు 3200 ఎకరాల భూముల రీసర్వే జరుగుతుందని అన్నారు. ముందస్తుగా రైతులకు అధికారులు సమాచారం అందిస్తారని అన్నారు. ఈ రీసర్వే పకడ్బందీగా జరగడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కె.దామోదరరావు, పిఎసిఎస్ అధ్యక్షుడు కర్నెడ్డి శ్రీరాములు, ఉప సర్పంచ్ సిరుగుడి ఆదిబాబు, రైతులు పాల్గొన్నారు.

## మానసిక ఆరోగ్యంపై అవగాహన

ఆనందపురం అక్టోబర్ 7, ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు విభాగంలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలకు సొంట్యాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం వాసవ్య మహిళా మండలి లీవ్ లవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మానసిక ఆరోగ్యం పై అవగాహన కల్పించారు. వాసవ్య మహిళా మండలి సాంత్వన ప్రాజెక్టు సూపర్ వైజర్ ఎం.నాగరాజు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలన్నారు. కార్యక్రమంలో పిహెచ్‌సి డా.పద్మ, కమ్యూనిటీ యానిమేటర్ శిరీషా సిబ్బంది పాల్గొన్నారు.

## మద్దిగ్రామంలో భక్తి శ్రద్ధలతో గౌరమ్మతల్లి ఉత్సవాలు



పద్మనాభం,అక్టోబరు 7, ప్రభాతవార్త

మండలంలో మద్దిగ్రామంలో కనకలవారు ఆధ్వర్యంలో సోమవారం అర్ధరాత్రి గౌరమ్మతల్లి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం పూర్వ సాంప్రదాయ ప్రకారం కనకలవారు నంది విగ్రహంకి సంబందించి మట్టిని రాజు వెంకటపతి రాజు చెరువు వద్దనుండి తీసుకొచ్చి షరాబులకి అందజేసారు. అయితే రాత్రి ప్రజలు కనకల వీధిలో ఉన్న దేవుడింటి నుండి సంబరాలతో బయలుదేరి షరాబులు తయారు చేసిన నందీశ్వరుడిని, కాళ్లప్పయ్యగారు,పోతలవారి ఇళ్ల వద్ద నుండి గౌరీ,పార్వతీ ప్రతి రూపాలైన వరిదుబ్బులను తీసుకొచ్చి దేవుడింటిలో ప్రతిష్ఠించారు. అక్కడ పున్నమి బూర్లు, జానపద గీతాలతో మహిళలు నోములు నోచారు. గౌరీ,నందీశ్వరులను మోయడానికి పెళ్లికాని యువతలు పోటీపడ్డారు.

## అక్రమంగా మందుగుండు కలిగిఉన్న ఇద్దరి అరెస్ట్

ఆనందపురం అక్టోబర్ 7, ప్రభాతవార్త

మండలంలోని రెండు వేర్వేరు ప్రాంతాలలో అక్రమంగా మందుగుండు సామాగ్రి కలిగిఉన్న ఇద్దరి వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్టు సిఐ చింతా వాసునాయుడు తెలిపారు. మండలంలోని నేల్తేరు, వెల్లంకి గ్రామాలలో పోలీసులు తనిఖీలు నిర్వహించగా ఎటువంటి అనుమతులు లేకుండా మందుగుండు సామగ్రి తయారు చేసి నిల్వ చేసినట్టు గుర్తించారు. ఈ మేరకు నేల్తేరులో దాసరి దేముడు (75), వెల్లంకి పంచాయితీ బొడ్డపాలెం కాలనీలో చల్లా లక్ష్మి అనే మహిళను అరెస్ట్ చేసి భీమిలి కోర్టుకు తరలించగా వారికి రిమాండ్ విధించింది. కేసుని ఆనందపురం ఎస్ఐ లు శివ, సంతోష్ దర్యాప్తు చేస్తున్నారు.

## గోస్తనీ నదికి రోజురోజుకి పెరుగుతున్న వరద ఉధృతి

పద్మనాభం, అక్టోబరు 7, ప్రభాతవార్త

మండలంలో పలు గ్రామాల గుండా ప్రవహిస్తున్న గోస్తనీ నదికి రోజురోజుకి వరద ఉధృతి పెరుగుతుంది. నదికి ఎగువ ప్రాంతంలో ప్రతి రోజు కురుస్తున్న బారీ వర్షాలకి గోస్తనీ నదికి అనూహ్యంగా వరద ఉధృతి పెరుగుతుంది. అలాగే ఇప్పటికే పాండ్రంగి గ్రామం వద్ద నదిలో కాజువే వరద నీరు ప్రవహించడంతో ప్రజలకు సుమారు రెండు నెలల నుండి రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ప్రజలు పద్మనాభం, రేవిడి గ్రామాలకి చేరుకోవడానికి సుమారు ఆరు కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తుంది.



## వైభవంగా ప్రారంభమైన దామోదర దీపోత్సవం



ఆనందపురం అక్టోబర్ 7, ప్రభాతవార్త

మండలంలోని గంభీరంలో ఉన్న శ్రీ రాధా మధన మోహన్ మందిరం, హరే కృష్ణ వైకుంఠంలో హరే కృష్ణ మూవ్ మెంట్ ఆధ్వర్యంలో మంగళవారం దామోదరా దీపోత్సవం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. మొదటి రోజు శ్రీ రాధామదన్ మోహన్ విగ్రహాలకు హారతి, సంకీర్తన నిర్వహించారు. దామోదర మాసం ప్రాముఖ్యత గురించి హరే కృష్ణ మూవ్ మెంట్ ప్రెసిడెంట్ డాక్టర్ నిష్క్రించిన భక్త దాస భక్తులకు వివరించారు. భక్తులు దామోదర అష్టకాన్ని లయ బద్దంగా పాడుతూ వారే స్వయంగా దామోదర కృష్ణునికి నెయ్యి దీపాలతో హారతి ఇచ్చారు. ఆత్మకు హత్తుకునే రీతిలో సంగీత వాయిద్యాలతో దామోదర అష్టకం భజన కార్యక్రమం నిర్వహించారు.

## జీవీఎంసీ 68వ వార్డులో విద్యార్థులకు దుస్తులు పంపిణీ



గాజువాక,అక్టోబర్ 7,ప్రభాతవార్త

జీవీఎంసీ 68వ వార్డు అక్కిరెడ్డిపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్లో వార్డ్ కార్పొరేటర్ గుడివాడ అనూష లతీష్ సౌజన్యంతో మంగళవారం నిర్వహించబడిన కార్యక్రమంలో గొంతెన నూకరాజు స్మరణార్థం, ఆయన కుమారులు గొంతెన శంకర్, సుధాకర్, పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గుడివాడ అనూష లతీష్ మాట్లాడుతూ విద్యా క్రీడా అభివృద్ధిలో సమాజం భాగస్వామ్యం వహిస్తే సమగ్ర అభివృద్ధి సాధ్యమౌతుందన్నారు. విద్యార్థులలో నైతిక విలువలు, ఐక్యత, స్ఫూర్తి, సేవాదృక్పథం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కాంతం,గుడివాడ లతీష్, సంద్రాన నూకరాజు, సంద్రాన అంజి, సత్యారావు, ఇస్మాయిల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్.ఎస్.ఎస్ శతాబ్ది ఉత్సవాలు



గాజువాక,అక్టోబర్ 7,ప్రభాతవార్త

గాజువాక హైస్కూలు మైదానంలో గూటూరు శంకరరావు ఆధ్వర్యంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలు మంగళవారం ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా డా.గొర్లె సత్యనారాయణ, గౌరవ అతిథిగా కరణంరెడ్డి నరసింగరావు పాల్గొన్నారు. ముఖ్య వక్తగా పాల్గొన్న డా.శేషు ప్రసాద్ మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసం వందేళ్లుగా నిరంతరం శ్రమించే నిస్వార్థ సంస్థ ఆర్.ఎస్.ఎస్ అని అన్నారు. డా.గొర్లె సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సంఘ్‌లో చేరి దేశానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. సంఘం చేసిన సేవలను కొనియాడారు. నరసింగరావు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఆర్.ఎస్.ఎస్ శతాబ్ది ఉత్సవాలు జరుగుతున్నాయని అన్నారు. గాజువాకలో మొత్తం ఇరవై వార్డుల్లో ఆయా ప్రాంతాల స్వయంసేవకుల ఆధ్వర్యంలో జరుగుతున్నాయని తెలిపారు. అక్టోబర్ 12 వరకు ప్రతి వార్డులో జరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో కృష్ణ, వాసు,గోపాలకృష్ణ,రంగనాయకులు,జగదీష్, లీలాకృష్ణ పాల్గొన్నారు.

## పేదలకు దుప్పట్లు గొడుగులు పంపిణీ



గాజువాక,అక్టోబర్07,ప్రభాతవార్త

పాతకర్నవానిపాలెం రామాలయం దరి సామాజిక భవనంలో బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు తండ్రి కీ.శే కరణంరెడ్డి అచ్చన్న 13వ వర్థంతి కార్యక్రమం ఘణంగా జరిగింది. పలువురు పేదలకు దుప్పట్లు, చీరలు, గొడుగులు ఉచితంగా పంపిణీ చేసారు. ఈ సందర్భంగా కేఎన్ఆర్ మాట్లాడుతూ తన తండ్రి అచ్చన్న సాదారణ రైతు కుటుంబానికి చెందిన వారని అన్నారు. వ్యవసాయం చేసుకుంటూ ఐదుగురు పిల్లలను పెంచి పోషించారని అన్నారు. గత 14 యేళ్ళ క్రితం తల్లి అప్పలనర్సమ్మ, 13 యేళ్ళ క్రితం తండ్రి అచ్చన్న అనారోగ్యంతో మృతి చెందారని తెలిపారు. చిన్నప్పుడు తన తండ్రి అచ్చన్న తనను భుజాలపై ఎత్తుకొని ఇంటి నుండి పొలానికి, పొలం నుండి ఇంటికి కాలి నడకన తీసుకెళ్లి, తీసుకొని వచ్చేవారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. వారి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరీకం రోజు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో కేఎన్ఆర్ కుటుంబ సభ్యులు జ్యోతి, సాహితి, చిరు, బంధువులు కరణంరెడ్డి మల్లమ్మ, కరణంరెడ్డి దేవుడమ్మ, సిరసపల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



**నగరంలో ఉన్న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో నిర్వహించిన అష్టదళ పద్మారాధన, లక్ష కుంకుమార్చన, శ్రీ చక్ర నవవర్నర్చన, లక్ష్మి హెూమం. ఈ కార్యక్రమంలో వేదపండితులు, అర్చకులు, పాల్గొన్నారు. (విశాఖపట్నం - ప్రభాతవార్త)**

## అదానీ సిమెంట్ ఫ్యాక్టరీ అనుమతులు రద్దు చేయాలని కోరుతూ ఎంఆర్ఓకు వినతి



గాజువాక, అక్టోబర్ 7,ప్రభాతవార్త

అదానీ సిమెంట్ ఫ్యాక్టరీ అనుమతులు రద్దు చేయాలని కోరుతూ ఎంఆర్ఓకు వినతిపత్రాన్ని అందజేశారు. 75వ వార్డు వైసిపి అధ్యక్షులు గోందేశీ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మార్థపూడి పరదేశి, శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అదానీ సిమెంటు ఫ్యాక్టరీ కోసం పెదగంట్యాడలో 97,98, 99, 101 పి సర్వే నెంబర్లు సుమారు 20 ఎకరాల స్థలాన్ని, కేటాయించి ఈనెల 8వ తారీఖున ప్రజా అభిప్రాయ సేకరణకు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు, పత్రిక ప్రకటన ఇవ్వడంతో, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు, తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. ఇప్పటికే గంగవరం పోర్టు కాలుష్యం వలన డంపింగ్ యార్డ్ దుర్వాసన వలన ప్రజలు, అనేక రకాల జబ్బులతో ఇబ్బంది పడుతుంటే, మళ్లీ ఇదే ప్రాంత ప్రజలపై అంబుజా అదాని సిమెంట్ ఫ్యాక్టరీని తీసుకురావడం దుర్మార్గమని అన్నారు. దీనిని రద్దు చేయాలని కోరుతూ పెదగంట్యాడ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ప్రజాభిప్రాయం సేకరణలో ప్రజలు పాల్గొని సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పడకుండా తరమి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోందేశీ మహేశ్వరరెడ్డి, గాజువాక వైసీపీ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు గోందేశీ వెంకటరమణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ సర్వేర్‌గా రమణమూర్తి నియామకం



విశాఖపట్నం, అక్టోబర్ 7, ప్రభాతవార్త

సర్వే, భూమి రికార్డుల శాఖ విశాఖ జిల్లాలో కె.రమణమూర్తిని డిప్యూటీ డైరెక్టర్‌గా రాష్ట్ర ప్రభుత్వం నియమించారు. సర్వే, భూమి రికార్డుల శాఖ విజయవాడ వారిచే పదోన్నతిపై విశాఖ జిల్లా కలెక్టరేట్‌లో కొత్తగా డైరెక్టర్ ఆఫ్ సర్వేగా నియమించబడ్డారు. విశాఖ జిల్లాలో డిప్యూటీ డైరెక్టర్ అధికారి ఆధ్వర్యంలో జరుగుతున్న ఆంధ్ర ప్రదేశ్ వారి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్ట్ జిల్లా, డివిజన్ల, గ్రామ సర్వే అధికారులు మీద భూమిపై రిసర్వే పై ప్రజలకు అవగాహన కల్పించి అధికారులకు తగు సూచనలు చేశారు. బిబిబివి రాజుకి జిల్లా సహాయ సంచాలకులు ఎఫ్ఏసిగా నియమించినందుకు పంపాన కనకబాబు, డివిజనల్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే భీమిలి డివిజన్ విశాఖ జిల్లా, జిల్లా అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ సర్వే ఎంప్లాయిస్ సంఘం విశాఖ సభ్యులు, సర్వే రెవెన్యూ అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

## అక్టోబర్ 7న మన్యుసూక్త హెూమం



విశాఖపట్నం, అక్టోబర్ 7, ప్రభాతవార్త

స్థానిక మెయిన్ రోడ్‌లో గల శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో ఆశ్వయుజ పౌర్ణమి నాడు ఉదయం 9 గంటలకు మాన్యుసూక్త హెూమం జరిగింది కార్యనిర్వహణాధికారి అల్లు జగన్నాథరావు తెలిపారు. రుసుము 516 ప్రతి నెల పౌర్ణమి తిది నాడు మన్యు సుక్త హెూమం జరుగును. సదరు హెూమం ఫలితం నరగోషా, శత్రుగోషా, ఋణబాధ, గ్రహదోషా నివారణ, కార్యసిద్ధి కలుగును.

## దక్షిణ నియోజకవర్గం భూ సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే వంశీకృష్ణ హామీ



విశాఖపట్నం, అక్టోబర్ 7, ప్రభాతవార్త

రెండు నెలల్లో దక్షిణ నియోజకవర్గం తో పాటు నగర పరిధిలో దేవాదాయశాఖ భూముల సమస్య పరిష్కరిస్తానని విశాఖ దక్షిణ శాసనసభ్యుడు వంశీకృష్ణ శ్రీనివాస్ హామీ ఇచ్చారు. విశాఖ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు విల్లూరి డా.చక్రవర్తి ఆధ్వర్యంలో మంగళవారం వెంకటేశ్వరమెట్ట సర్వే నెంబర్‌లు 1261/1450 దేవాదాయశాఖ భాదితులు ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌ను కలిసి సుదీర్ఘకాలంగా తాము ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా వంశీకృష్ణను శాలువాతో సత్కరించారు. అనంతరం విల్లూరి మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ వంద సంవత్సరాలుగా నివాసితులుగా ఉన్న తమ దేవాదాయశాఖ సమస్య పరిష్కారం కాలేదని ప్రస్తావించారని గుర్తుచేశారు. తమసమస్య పరిష్కరానికి విశేష కృషి చేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌కు విల్లూరి డాక్టర్ చక్రవర్తి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ 33వ వార్డ్ క్లస్టర్ ఇన్చార్జ్ తిరుమల దేవి చక్రవర్తి శ్రీ వెంకటేశ్వర మెట్ట హౌస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి శెట్టి శ్రీను,హానరబుల్ ప్రెసిడెంట్ శరగడం మోహన్రావు, హౌస్ వెల్ఫేర్ సభ్యులు కోరుబిల్లి దేవరాజ్ ప్రసాద్, పీల రవి, పెంటకోట వెంకట గణేష్ అప్పారావు, సింగంపల్లి మాధవి, పొట్నూరు మీనాక్షి,ఆర్ అరుణ, గందా సత్య, యశోద, బొడ్డేటి బిందు, బూబమ్మ, కిల్లో సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెదగంట్యాడ దయాల్ నగర్ సచివాలయాల సిబ్బందిపై ప్రజలు అసహనం

గాజువాక,అక్టోబర్ 07,ప్రభాతవార్త



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 296 పట్టాల ఉచిత రిజిస్ట్రేషన్ కార్యక్రమం పేదలకు శాపంగా మారుతోంది. దయాల్ నగర్ సచివాలయం 3, సచివాలయం 4 పరిధిలో సంబంధిత సిబ్బంది చేతివాటం ప్రదర్శించడంపై లబ్ధిదారు లు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఒక్కొక్క లబ్ధిదారుడు నుంచి అందిన కాడికి దోచుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానికులు చెబుతున్న వివరాల ప్రకారం, రిజిస్ట్రేషన్ అవసరమైన పత్రాలలో ఏమైనా చిన్న చిన్న లోపాలు వున్నా దానిని వంకగా చూపించి అక్రమ వసూలుకు తెర తీస్తున్నట్లు వాదన బలంగా వినబడుతుంది. ఇటీవల ఈ వ్యవహారంపై ఎంఆర్ఓ కార్యాలయం ఆర్ఐ, గ్రేడ్-1 వీఆర్ఓలు సచివాలయాలను సందర్శించి హెచ్చరికలు జారీ చేయడంతో, ప్రస్తుతం ఈ వసూళ్లు నేరుగా కాకుండా జిరాక్స్ షాప్, ఆర్పీలు, చుట్టుపక్కల షాప్‌ల ద్వారా కొనసాగుతున్నట్లు సమాచారం. అడిగినంత ఇవ్వకపోతే రోజులు తరబడి మీ దరఖాస్తూ రాలేదు వస్తే ఫోన్ చేస్తామని చెప్పి తిప్పుతున్నారని స్థానికలు ఆరోపిస్తున్నారు. స్థానికుల మాటల్లో, ఈ అవినీతి వ్యవహారం వెనుక గతంలోనే అనేక ఆరోపణలు ఎదుర్కొన్న ఇక్కడ నుండీ బదిలీ పై వెళ్ళిపోయిన అడ్మిన్ ఒక వ్యక్తి పేరు మళ్లీ వినిపిస్తోంది. బదిలీ అయినప్పటికీ, ఆయన ఇప్పుడు కొత్తగా భాద్యతలు స్వీకరించిన వీఆర్ఓలతో కుమ్మక్కై ప్రజల నుంచి డబ్బు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఉన్నత స్థాయి అధికారులు వెంటనే విచారణ జరిపి, పేదల నుంచి జరుగుతున్న ఈ అన్యాయ వసూళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

Main tab page 12_Main tab page 12.qxd 10/7/2025 10:27 PM Page 1






# ఉత్తమ స్థాయికైవసం చేసుకోవాలి: ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**- జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్**

**పాడేరు, అక్టోబర్ 7, ప్రభాతవార్త**

ఉత్తమ స్థాయికైవసం చేసుకోని, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ హితవుపలికారు. ప్రతీ ఒక్కరిలో ఏదో ఒక నైపుణ్యం ఉంటుందని మంగళవారం పాడేరు మండలం గుత్తులు పుట్టు గ్రామం ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ బాలికల పాఠశాలలో సూపర్ 50 విద్యార్థుల మూడవ బ్యాచ్ ప్రారంభోత్సవ కార్యక్రమాని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలనే లక్ష్యంతో ఇక్కడికి వచ్చారు.




ఈ పాఠశాలలో 580 విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 25,50 మంది ఎంపిక అవుతారు. ప్రతీ ఒక్కరిలో ఏదో ఒక స్కిల్ దాగివుంది. మీలో ఒక విధమైన టేలెంట్ ఉన్నందున మీరు ఇక్కడ ఎంపిక అయ్యారన్నారు. కొంతమందికి చదువుతున్న సబ్జెక్ట్‌లో ఉంటుంది, కొంతమందికి ఆటలు, పాటలు ఉంటుంది, కొంతమందికి లీడర్‌షిప్ స్కిల్స్ బాగా ఉండవచ్చు, కొంతమంది ఈవెంట్ ఆర్గనైజ్ చేస్తారు. సో, అట్లా ఒక్కొక్కరికి డిఫరెంట్ డిఫరెంట్ స్కిల్స్ వచ్చి ఉంటాయి. పరీక్షల సమయం ఆసన్నమైందని ఇంకా 6 నెలలు మాత్రమే ఉందని సబ్జెక్ట్స్ పై పట్టుసాధించడమే కాదు ప్రెజెంట్ చేయడం చాలా కీలకమన్నారు. మీరంతా చిన్న చిన్న గ్రూప్ లుగా ఏర్పడి సబ్జెక్ట్ పై చర్చించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ, ట్రైబల్ వెల్ఫేర్ ఉప సంచాలకులు పి.బి.కె పరిమళ, ఏ టి డబ్ల్యూ, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## హోరాహోరీగా సాగుతున్న ఎస్‌జిఎఫ్ మండల స్థాయిగేమ్స్

**ఎటపాక: అక్టోబర్ 7, ప్రభాతవార్త**



మండల పరిధిలోని నల్ల కుంట గిరిజన ఆశ్రమ పాఠశాలలో మండల స్థాయి గేమ్స్ ను పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు తాటి సీతారాములు మంగళవారం ప్రారంభించారు. నల్లకుంట పాఠశాలలో వేదికగా ఎస్‌జిఎఫ్ మండల సెక్రెటరీ ఆవుల రమేష్ మండల విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో మండలంలో ఉన్న అన్ని యాజమాన్యాల ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు అండర్ 14 అండర్ 17 లలో వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో అథ్లెటిక్స్ నిర్వహించడం జరిగింది ఈ గేమ్స్ లో సెలెక్ట్ అయిన వారిని రంపచోడవరం నందు డివిజనల్ స్థాయి సెలక్షన్స్ కి పంపించడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ... క్రీడలు శరీర ఆరోగ్యానికి మాత్రమే కాకుండా అనేక రంగాల్లో స్థిరపడడానికి అలాగే మానసిక ఒత్తిడి అనేది పిల్లల స్థాయి నుండి మొదలవుతుంది అని అన్నారు.క్రీడలు అనేవి మానసిక ఉల్లాసానికి ఒత్తిడిని జయించడానికి చాలా తోడ్పాటును అందిస్తాయని తెలియజేశారు. విద్యార్థులు ప్రతిరోజు యోగా మెడిటేషన్ తో పాటు క్రీడలు ఆడాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అన్ని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్లు అయిన సవలం కన్నారావు, దుమ్మిరి రాజేష్, పెనుబల్లి లక్ష్మణరావు, సవలం ప్రసాద్, రాందాస్, కృష్ణవేణి, నూపా. అనిల్, భువనేశ్వరి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రంలో 36,226 పాఠశాలల్లో విద్యాభివృద్ధికి 45 వేల కిట్లు..

**- రాష్ట్ర టెర్ల నోడల్ ఆఫీసర్ కల్పన**

**రాజవొమ్మంగి, అక్టోబర్ 7, ప్రభాతవార్త**



రాష్ట్రంలో ప్రాథమిక పాఠశాల స్థాయి నుండే విద్యాభివృద్ధికి 36, 226 పాఠశాలలకు 45 వేల కిట్లు ఇవ్వడం జరిగిందని రాష్ట్ర టెర్ల నోడల్ ఆఫీసర్ కల్పన అన్నారు. మంగళవారం రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ న్నత పాఠశాలలో జరుగుతున్న ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈసందర్భంగా ప్రభాతవార్తతో ఆమె మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లాలో విద్యాసామర్థ్యలు బాగా తక్కువగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ రాష్ట్ర సర్వ శిక్షఅభియాన్ డైరెక్టర్ శ్రీనివాస్ తెలుపడంతో కేవలం అల్లూరి జిల్లాలో గల 22 మండలాల్లో 6,455 మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. విద్యార్థులు వారి యొక్క విద్యా సామర్థ్యలను గుర్తించి వారు ఏస్థాయిలో ఉన్నారో గుర్తించి వారికి అర్థమయ్యే రీతిలో బోధన సాగించడానికి శిక్షణ ఇస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో గల 36, 226 పాఠశాలల్లో ప్రతీ 30 మంది విద్యార్థులకు గణితం, తెలుగు బోధనకు టీచర్ లెర్నింగ్ మెటీరియల్ కిట్స్ ఇవ్వనున్నారు. ప్రతీ విద్యార్థి చదవడం, వ్రాయడం, పదాలు, అక్షరాలు, కదాంశాలు అన్ని వారు స్థాయిని బట్టి బోధనకు శిక్షణ అని వివరించారు. ఉచ్చారణ దోషం, కూడికలు, తీసివేతలపై కూడా పరిశీలించి వారికి సులభమైన పద్ధతిలో గణిత బోధన ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో రాజవొమ్మంగి యం. ఇ. ఓ. కె. వి. వి. సత్యనారాయణదొర, సీఆర్పీలు శ్రీనివాస్, మంగరాజు, విష్ణు వర్ధన్, ఆదినారాయణరెడ్డి, సతీష్, రిసోర్స్ పర్సన్స్ మఠం శేఖర్ బాబు, కోటేశ్వరరావు, మఠం ఉదయ్ మనోహర్, ఐస్ వార్డ్ జంపా రాంబాబు, గెజిటెడ్ హెచ్. యం. లు ఆదిలక్ష్మి, ప్రసన్న, సుబ్రమణ్యేశ్వరి, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బిఎస్.ఎన్.ఎల్ టవర్స్ పనిచేయక గిరిజనులు ఇబ్బందులు

**రాజవొమ్మంగి, అక్టోబరు 7, ప్రభాతవార్త**



మండలంలో అమినాబాద్, దుర్గా నగర్ గ్రామాల్లో బి.ఎస్.ఎన్.ఎల్ టవర్స్ పని చేయకపోవడంతో అత్యవసర సేవలకు ఇబ్బందులు పడుతున్నామని గిరిజనులు తెలిపారు. అలంకారంగా టవర్స్ ఉన్నాయని గిరిజనులు అంటున్నారు. సెల్ సిగ్నల్ లేక గిరిజనులు పడుతున్న ఇబ్బందులను గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు నేరుగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి బి. ఎస్. ఎన్. ఎల్ మేనేజర్ పి. రాజుతో మాట్లాడినట్లు ప్రభాతవార్తకు తెలిపారు. సమస్యను పరిష్కరిస్తామని రాజమండ్రి జనరల్ మేనేజర్ పి. రాజు అన్నారని రామారావు వెల్లడించారు.

## 15న మండలపరిషత్ సర్వసభ్య సమావేశం

**రాజవొమ్మంగి, అక్టోబరు 7, ప్రభాతవార్త**

ఈనెల 15 తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు రాజవొమ్మంగి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి గోము వెంకట లక్ష్మి అధ్యక్షతన జరుగుతుందని ఎంపిడిఒ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు సమగ్ర సమాచారంతో హాజరు కావాలని ఎంపిడిఒ తెలియజేస్తున్నారు.

## కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష..

**గూడెం కొత్తవీధి, అక్టోబర్ 7, ప్రభాతవార్త**



మండలంలోని పెదవలస, చాపరాతిపాలెం గ్రామలలో కాఫీ భూములు కోల్పోయిన రైతుల రిలే నిరాహార దీక్ష రెండో రోజుకి చేరుకుంది.ఎన్ హెచ్ 516 ఈ రహదారి నిర్మాణంలో బాగంగా నష్ట పోయిన కాఫీ రైతుల నష్టపరి హారం చెల్లించటంలో నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఉన్నతాధికారులకు విన్నవించుకున్న సమస్య పరిష్కరించకుండా ఆలస్యం చేయడంతో రైతులు చేపడుతున్న రిలే నిరాహార దీక్ష రెండో రోజుకి చేరుకుంది. నష్టపరిహారం చెల్లించేంతవరకు శాంతియుతంగా దీక్ష కొనసాగిస్తామని నష్ట పోయిన కాఫీ రైతులు తెలిపారు. త్వరలోనే కుటుంబ సభ్యులతో సహా కలెక్టర్ ఆఫీస్ ముట్టడికి సన్నాహాలు చేస్తున్నామని బాధిత కాపీ రైతులు పేర్కొన్నారు.

## హెచ్‌పిసిఎల్ స్కాలర్షిప్‌కు 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలి

**- చింతపల్లి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం విజయ భారతి**

**చింతపల్లి, అక్టోబర్ 7, ప్రభాతవార్త**



చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల 202526 విద్యా సంవత్సరం లో ప్రథమ ద్వితీయ తృతీయ సంస్థ విద్యార్థులు హెచ్పీసీఎల్(హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్) అందించి ఉపకార వేతనాలను పొందడానికి అప్లికేషన్లను ఈ నెల 10వ తేదీలోగా సమర్పించాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం విజయభారతి అన్నారు. మంగళవారం హామీ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ అందించే ఉపకార వేతనాలను విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్కాలర్షిప్ కొరకు దరఖాస్తులను ఈ నెల 10వ తేదీలోగా కళాశాలలోని కెమిస్ట్రీ అధ్యాపకులైన ఐ రవీంద్ర నాయక్, రాజనీతి శాస్త్రంప్రదించవలసినదిగా జి. జగదీష్ బాబు లను సంప్రదించవలసినదిగా ఆమె తెలిపారు. పూర్తి వివరాలకై 9490364177 నెంబర్ కు ఫోన్ చేసి సంప్రదించాలని అన్నారు. హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ అందించే ఉపకార వేతనాలు 5000 రూపాయల నుండి 9వేల రూపాయలకు ఉంటుందన్నారు. ఈ చక్కని అవకాశాన్ని విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## ఖాళీగా ఉన్న 27ఆశా కార్యకర్తల పోస్టులుభర్తీ

**- ఐటీడిఏపిఓ చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేత**

**చింతూరు, అక్టోబర్ 7, ప్రభాతవార్త**



చింతూరు డివిజన్లో ఖాళీగా ఉన్న 27 ఆశా వర్కర్ల పోస్టులను ఏపీ రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేసింది. మంగళవారం ఆశా వర్కర్లకు నియామక పత్రాలను చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శుభం నాక్వాల్ చేతుల మీదుగా అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ అనుమతితో డా.టి. విశ్వేశ్వర నాయుడు, జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి, జిల్లా పరిధిలోని వివిధ గ్రామాల్లో ఖాళీగా ఉన్న ఆశా కార్యకర్త ల నియమాకానికి శ్రీకారం చుట్టారు. అలా ఏంపికైన వారికీ నియామక పత్రాలు అందజేశారు. చింతూరు డివిజన్ పరిధిలో మరో 18 పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటి భర్తీ కొరకు ప్రభుత్వానికి ప్రతి పాదనలు పంపిస్తామని ప్రాజెక్ట్ అధికారి తెలిపారు.

## డ్వాక్రా సంఘాలకు 2.20 కోట్ల రుణాలు మంజూరు

**- ఇండియన్ బ్యాంక్ మేనేజర్ టి.పి.జీవన్**

**గూడెంకొత్త వీధి, అక్టోబర్ 7, ప్రభాతవార్త**



మండలంలోని పెదవలస రాంపుల,జదుమూరు, లక్కవరపుపేట, సంకాడ, సురవరం ,వసువాడ పరిధి డ్వాక్రా సంఘాలకు రుణాలు మంజూరు చేసిన కేడీపేట ఇండియన్ బ్యాంక్ మేనేజర్ టి.పి.జీవన్. సుమారు 2 కోట్ల 20 లక్షల రూపాయలు మంజూరు చేసినట్టుగా వివరించారు. గత సంవత్సర కాలంగా ఆరు కోట్ల రూపాయల లోన్లు మంజూరు చేయడం జరిగిందని. లోన్ తీసుకొని చెడు ఖర్చులు చేయకుండా కుటుంబ పోషణ చిరు వ్యాపారాలు మరియు పిల్లల ఉన్నత స్థాయి చదువులకు ఉపయోగించుకోవాలని అలాగే తీసుకున్న లోను సకాలంలో చెల్లించేలా డ్వాక్రా సంఘాలు ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఎపిఎం సూర్యారావు, ఇండియన్ బ్యాంక్ మేనేజర్ టి పి జీవన్, ఫీల్డ్ అసిస్టెంట్ శశి కుమార్, పెద్దవలస సిసి సత్యబాబు, రాజబాబు, కూటమి నాయకులు, వైస్ ఎంపీపీ సప్పగడ్డ ఆనంద్, కంకిపాటి గిరిబాబు, 16 సంఘాల డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## ఉత్తమ అంగన్వాడీ కార్యకర్తగా అవార్డు అందుకున్న సోవేరి లక్ష్మీ

**అనంతగిరి, అక్టోబర్ 7, ప్రభాతవార్త**



మండలంలోని కొండిభ పంచాయితీ దముకు అంగన్వాడీ కార్యకర్త సోవెరి లక్ష్మీ అరుదైన గౌరవం దక్కింది.. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అవార్డులను ప్రకటిం చింది. ఉత్తమ అంగన్వాడీ కార్యకర్తగా సోవేరీ లక్ష్మి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, ఐటీడీఏ పీవో శ్రీపూజ చేతుల మీదుగా అవార్డును సోమవారం అందుకున్నారు. తోటి అంగన్వాడీ కార్యకర్తలు, ఐసీడీఎస్ అధికారులు ఆమెను అభినందించారు.

## రెండు గ్రామాల్లో ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమాలు

**రాజవొమ్మంగి, అక్టోబరు 7, ప్రభాతవార్త**



తంటికొండ గ్రామపంచాయతీ గింజర్తి, తంటికొండ గ్రామాల్లో ఆధికర్మయోగి కార్యక్రమాలు సర్పంచ్ ఆగూరి సుబ్బలక్ష్మీ అధ్యక్షతన ఆదికర్మ యోగి అభియాన్ కార్యక్రమాలు మంగళవారం జరిగాయి. గింజర్తి గ్రామంలో ప్రత్యేక అధికారి ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది. మండల విద్యాధికారి టి. సూరయ్యరెడ్డి ఆధ్వర్యంలో తంటికొండ గ్రామలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ రెండు గ్రామాల్లో ఉన్న ప్రధానమైన సమస్యలుగా సీసీ రోడ్లు డ్రైనేజీలు. కమ్యూనిటీ హాల్, లైబ్రరీ, దేవాలయాలు, గింజర్తి వద్ద వట్టిగడ్డ వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని గిరిజనులు కోరారు. ఈ కార్యక్రమలో సర్పంచ్ ఆగూరి సుబ్బలక్ష్మి, ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, యం. ఇ. ఓ టి. సూరయ్యరెడ్డి, వార్డు సభ్యులు మిరియాల కృష్ణవేణి,బారంగి సత్తిబాబు, పేసా కమిటీ సభ్యులు యాట్ల. సూర్యారెడ్డి, ఈపూరి. వెంకట రమణ, పంచాయతీ కార్యదర్శి బాలురెడ్డి, సచివాలయం సిబ్బంది మాజీ కొంగర సావిత్రి పాల్గొన్నారు.

## అమ్మవారిఆలయంలో అన్న ప్రసాదం

**పాడేరు, అక్టోబర్ 7, ప్రభాతవార్త**

మంగళవారం పాడేరు శ్రీశ్రీ మోదకొండమ్మ వారి అమ్మవారి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నేరోడి వలస గ్రామస్తులు నందోలి ఉమా మహేష్ భాగ్యలక్ష్మి ఆర్థిక సహాయంతో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటీబాబు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నాటి సమాజాభివృద్ధికి వాల్మీకి మహర్షి చేసిన మేలు మారువ లేనిది..

**- రామాయణం లాంటి అద్భుత కావ్యరచన చేసిన ఆదికవి వాల్మీకి**

**- ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ**

**పాడేరు, అక్టోబర్ 7, ప్రభాతవార్త**

నాగరికత పూర్తిగా అభివృద్ధి చెందని నాటి సమాజ అభివృద్ధిలో మహర్షి వాల్మీకి రచనలు ప్రముఖ పాత్ర పోషించిందని ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ అన్నారు. మంగళవారం ఆదికవి వాల్మీకి జయంతి ఉత్సవాలలో భాగంగా ఐటిడిఎ కార్యాలయ సమావేశమందిరంలో వాల్మీకి చిత్ర పటానికి పూల మాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రామాయణం లాంటి అద్భుత కావ్యాన్ని రచించారని, తన రచనలతో సమాజంలో అసమానతలను తొలగించే ప్రయత్నం చేశారన్నారు. చెడును విడిచిపెట్టి, మంచిని స్వీకరించడం ద్వారా మనుషులు ఋషులవుతారని, వాల్మీకి జీవితం మనకు స్ఫూర్తిని కల్పిస్తుందన్నారు. ఇలాంటి మహాత్ములను ప్రభుత్వం గుర్తు చేసుకోవడం సంతోషదాయకమ న్నారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి వెంకటేశ్వరరావు, ఏ. ఓ హేమలత కార్యాలయ అధికారులు సిబ్బంది ఉన్నారు.



### మానవాళికి రామాయణం లాంటి మహత్తరమైన గ్రంథాన్ని అందించిన

## మహానుభావుడు మహర్షి వాల్మీకి..

**- జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్**

**పాడేరు,అక్టోబర్7, ప్రభాతవార్త**



మానవాళికి రామాయణం లాంటి మహత్తరమైన గ్రంథాన్ని అందించిన మహానుభావుడు మహర్షి వాల్మీకి అని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ కొనియాడారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శ్రీ మహర్షి వాల్మీకి జయంతోత్సవం సందర్భంగా మంగళవారం అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు జిల్లా కలెక్టరేట్ సమావేశమందిరలో శ్రీ మహర్షి వాల్మీకికి ఘన నివాళులరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చరిత్రలో, పురాణాల్లో మనం చిన్నప్పటి నుంచి చదువుకుంటూ పెరిగిన మహనీయునిగాదలను మరొక్కసారి గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మానవుడు మారగలడు అనేదానికి వాల్మీకి మహర్షిని మించిన ఉదాహరణ మానవజాతి చరిత్రలో ఎక్కడ వెదికినా కనిపించదని, వేటతో జీవిస్తున్న ఆనాటి పరిస్థితుల నుంచి రామాయణాన్ని రచించిన మహనీయుడుగా మారడం అనేది కష్టంతో, ఇష్టంతో మనిషి సాధించలేనిది లేదని చూపించగలిగిన మహనీయుడు మహర్షి వాల్మీకి అని అన్నారు. మానవాళికి రామాయణం లాంటి ఒక మహత్తరమైన గ్రంథాన్ని అందించిన మహానుభావుడు మహర్షి వాల్మీకి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కలెక్టర్ సాహిత్, జిల్లా రెవెన్యూ అధికారి కె పద్మలత, ప్రత్యేక ఉప కలెక్టర్ ఎం.వి.ఎస్. లోకేశ్వర రావు తదితరులు ఉన్నారు.

## వాల్మీకి రామాయణం ఒక అద్భుత గ్రంధం..

**- మండల వాల్మీకి సంఘ అధ్యక్షులు కూంట్రూ అర్జున్**

**రాజవొమ్మంగి, అక్టోబరు 7, ప్రభాతవార్త**



వాల్మీకి మహర్షి వ్రాసిన రామాయణం ఒక అద్భుత గ్రంధమని మండల వాల్మీకి సంఘ అధ్యక్షులు కూంట్రూ అర్జున్ అన్నారు. మంగళవారం వంచంగి గ్రామంలో వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాల్మీకి చిత్రపటానికి అర్జున్ పూలమాలలను వేశారు. ఈసందర్భంగా అర్జున్ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి సంస్కృతి కావ్యం రామాయణాన్ని రచించిన ఆధికవిగా గుర్తింపు పొందారని అన్నారు. 24 వేల శ్లోకాలు, ఏడు కండాలులో రామాయణం ఉందని అన్నారు. ఈకార్యక్రమంలో సి. హెచ్. ప్రసన్న, సి. హెచ్. చిన్నారావు, కె. మాణిక్యం, డి. ఇజ్రాయెలు, సి. హెచ్. సూర్యనారాయణ, పి. చిన్నబాబు, సి. హెచ్. జయబాబు, బి. జయబాబు, కొర్రాబు సత్యనారాయణరెడ్డి, జర్తా సత్తిబాబు, బి. శోభన్ బాబు, మహిళలు పాల్గొన్నారు. రాజవొమ్మంగి వాల్మీకి నగర్ లో ప్రతిభ గిరిజన యువశక్తి సంఘ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల వాల్మీకి సంఘ గౌరవ అధ్యక్షులు వజ్రపు అప్పారావు వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలను వేశారు. ఈకార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వజ్రపు అప్పారావు, వజ్రపు చిన్నబ్బాయి, దూరిపల్లి నాగరాజు, మొల్ల ఈశ్వరరావు, బుడమ బాబూ రావు, వజ్రపు లవకుశల, రాంబాబు కదుల్ల నూకరాజు,బారంగి శేఖర్, బుడమ రామకృష్ణ, బుడమ మహేష్, కదుళ్ల అచ్చిరాజు, పాల్గొన్నారు

## ప్రాసెసింగ్ యంత్రాలకు దరఖాస్తులు ఆహ్వానం

**- జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్**

**పాడేరు అక్టోబర్7, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం స్పైసెస్ బోర్డు సహకారంతో గిరిజన రైతులకు రాయితీపై మిరియాలు, పసుపు, అల్లం, చింతపండు వలిచే యంత్రాలు, శుభ్రపరిచే యంత్రాలు పంపిణీ చేయడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తునట్లు జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మిరియాలు వలవడానికి, ఎండబెట్టిన తరువాత శుభ్రం చేయడానికి ఉపయోగ పడే యంత్రాలను, పసుపు ఆవిరి పై ఉడకబెట్టు మరియు పోలిష్ చేయు యంత్రాలు, చింతపండు పిక్క తీసే యంత్రాలు మరియు అల్లం శుభ్రపరిచు, ముక్కలు చేసే, ఎండబెట్టే యంత్రాలు గిరిజన రైతులకు 75 శాతం రాయితీపై అందిస్తామన్నారు. ఈ యంత్రాలు, విద్యుత్తు, డీజిల్, పెట్రోల్ సహాయంతో పనిచేస్తాయన్నారు. ఈ యంత్రాలు తో పాటు మిరియాలు కోసే నిచ్చెనలు, టార్పాలిన్ షీట్స్ ను ఒక యూనిట్ గ రాయితీ లో అందిస్తునమన్నారు. మిరియాలు, అల్లం, పసుపు మరియు చింతపండు సాగు చేస్తున్న గిరిజన రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు 90 శాతం రాయితీపై అందిస్తామన్నారు. ఆర్గానిక్/ఇండిగాప్(ఇండ్గాప్) సర్టిఫికేషన్ కొరకు రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు50 శాతం రాయితీపై అందిస్తామన్నారు. రైతులకు వానపాముల ఎరువు తొట్టెలు కు (వెర్మి కంపోస్ట్ ట్యాంక్) 75 శాతం రాయితీని అందిస్తామన్నారు. ఐటిడిఏ పాడేరు లో స్పైసెస్ బోర్డు కార్యాలయం లో అక్టోబరు 25వ తేదీలోగా దరఖాస్తులను అందజేయాలని కోరారు. దరఖాస్తులకు ఆధార్ కార్డు, పాన్ కార్డు, కులదృవీ కరణ పత్రం, బ్యాంకు పాసు పుస్తకం మొదటి పేజీ, పోడు పట్టా లేదా భూమి పట్టా జెరాక్స్ కాపీలను (కనీసం 25 సెంట్లు భూమి), తెల్ల రేషన్ కార్డు, మొబైల్ ఫోన్ నంబరు, 2 పాస్ పోర్టు సైజు ఫోటో లను దరఖాస్తులకు జత చేయాలని పేర్కొన్నారు. పూర్తి వివరాలు కొరకు కార్యాలయ పనివేళ లో సంప్రదించాల్సిన నెంబర్ 8919475787 తెలిపారు. ఈ అవకాశాన్ని రైతుల అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## శ్రీనిధి యాప్ వాల్ పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

**పాడేరు,అక్టోబర్7, ప్రభాతవార్త**



శ్రీనిధి యాప్ వాల్ పోస్టర్ జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో పలువురు జిల్లా అధికారులతో కలిసి శ్రీనిధి యాప్ వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శ్రీనిధి యాప్ ని తయారు చేశారని తెలిపారు. ఈ యాప్ ద్వారా డ్వాక్రా మహిళలు, శ్రీనిధి లోన్ తీసుకున్న ప్రతి సభ్యురాలు బ్యాంకులకు వెళ్లకుండా తమ మొబైల్ లోనే తిరిగి చెల్లించవచ్చున్నారు. యాప్లో రీపేమెంట్ షెడ్యూల్ వివరాలు పొందుపరచబడ్డాయని తెలియజేశారు. ఈ యాప్ ద్వారా తిరిగి చెల్లించవలసిన డబ్బునీ దుర్వినియోగం అవ్వకుండా చెల్లించవచ్చని తెలిపారు. శ్రీనిధి యాప్‌కు పోస్టర్ కి సంబంధించిన ఉపయోగాలు ను డ్వాక్రా మహిళా సంఘాలకు అవగాహన కల్పించాలని డిఆర్డిఏ సిబ్బందిని ఆదేశించారు. శ్రీనిధి మహిళ తమ మొబైల్ డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కె.పద్మలత, డిఅర్డిఎ పిడి పి. మురళి, గ్రామ వార్డ్ సచివాలయం నోడల్ అధికారి పి ఎస్ కుమార్, శ్రీనిధి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వి జయకుమార్, శ్రీనిధి మేనేజర్స్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 10/7/2025 10:27 PM Page 1






# రోడ్డు ప్రమాదాలను నిరోదించుటకు తక్షణచర్యలు తీసుకోవాలి

*- జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్*

**అనకాపల్లి, అక్టోబరు 7, ప్రభాతవార్త**

రోడ్డు ప్రమాదాలను నివారించుటకు గుర్తించిన ప్రదేశాలలో అవసరమైన చర్యలు తక్షణమే తీసుకోవాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయి రహదారి భద్రతా కమిటీ సమావేశం జిల్లా కలెక్టరు అధ్యక్షతన కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం మధ్యాహ్నం నిర్వహించారు. సమావేశంలో గత సమావేశంలో చర్చించిన విషయాలపై తీసుకున్న చర్యలు, ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాలు (బ్లాక్ స్పాట్స్) గా గుర్తించిన 26 ప్రాంతాలలో ప్రమాదాల నివారణకు తక్షణమే చర్యలు చేపట్టాలని, 15 రోజులలో నివేదిక అందజేయాలని అధికారులను ఆదేశించారు. వ్యక్తిగత వాహనాలతో పాటు, మైనింగు రవాణా వాహనాలను నిత్యం పర్యవేక్షించాలని, ఓవర్ లోడు చేస్తున్న వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాలుగా గుర్తించిన 26 ప్రాంతాలకు 200 మీటర్లకు ముందుగా హెచ్చరిక బోర్డులను ప్రతి యాభై మీటర్లకు ఏర్పాటుచేయాలని తెలిపారు. ఓవర్ లోడు, అత్యదికవేగం, వ్యతిరేక మార్గంలో ప్రయాణాలపై చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో లంకెల పాలెం నుండి పాయకరావుపేట వరకు జాతీయ రహదారి నిర్వ



హణపై అసంతృప్తి వ్యక్తం చేసారు. జాతీయ రహదారులపై ఆక్రమణలు తొలగించాలని, పార్కింగు, దుకాణాలు ఏర్పాటు చేయకుండా నిరోధించాలని తెలిపారు. జాతీయ రహదారులపై నిరంతరం పెట్రోలింగు నిర్వహించాలని తెలిపారు. మైనింగు ప్రాంతాలలో శాశ్వత తనిఖీ కేంద్రాలు ఏర్పాటుచేసి ఓవర్ లోడు, ఓవర్ స్పీడు, రాంగ్ రూట్ డ్రైవింగ్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు, రెవిన్యూ అధికారులు సూచించిన ప్రదేశాలలో ప్రమాదాలు జరుగకుండా జాతీయ రహదారులు, రోడ్లుభవనాలు, పంచాయతీ రాజ్ అధికారులు తగినచర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాలు (బ్లాక్ స్పాట్స్)గా కొత్తగా గుర్తించిన ప్రాంతాలలో కమిటీ సభ్యులు ఉమ్మడి తనిఖీలు నిర్వహించి, తీసుకోవలసిన చర్యలపై నివేదిక అందించాలన్నారు. బొజ్జన్న కొండ వద్ద భారీ వాహనాలు యుటర్న్ తీసుకోకుండా నిరోదించాలని, వాహనాలు నిర్దేశించిన మార్గంలోనే ప్రయాణించేలా సిబ్బందిని నియమించి పర్యవేక్షణ చేయాలని రోడ్లు భవనాలు, రవాణాశాఖ అధికారులను ఆదేశించారు. ప్రతి ప్రమాద కేసును ఐరాడ్ యాప్ నందు తప్పని నమోదు చేయాలని తెలిపారు. ప్రైవేటు ఆసుపత్రులన్ని రిజిస్ట్రేషను చేయించుకోవాలని, యాక్సిడెంటు కేసులను తప్పని సరిగా రిజిస్టరు చేయాలని తెలిపారు. కేసులు నమోదు, యాప్ నిర్వహణపై ఆసుపత్రి సిబ్బందికి శిక్షణ అందించాలని రవాణా, వైద్య శాఖ అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, నర్సీపట్నం ఆర్.డి.ఒ. వివి రమణ, జిల్లా రవాణా అధికారి జి.మనోహర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖఅధికారి హైమావతి, రోడ్లు భవనాల శాఖ ఇఇ ఎన్.సాంబశివరావు, డిఇఇ విద్యాసాగరరావు, పోలీసు, మైనింగు, ఆర్.టి.సి. అధికారులు పాల్గొన్నారు.

## ఏం ఉద్ధరించారని ఈ పర్యటనలు

**అనకాపల్లి, అక్టోబర్ 7, ప్రభాతవార్త**



మెడికల్ కాలేజీల విషయంలో ఏం ఉద్ధరించారని జగన్ రెడ్డి పర్యటనలు చేస్తున్నారని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ద నాగ జగదీశ్ అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్త మెడికల్ కాలేజీ పేరుతో ఆంధ్రప్రదేశ్ కి దేశంలో మంచి గుర్తింపు పొందిన అనకాపల్లి చెరుకు పరిశోధన కేంద్రంలో ఉన్న భూములను దోచుకోవడానికి ప్రయత్నం చేసిన జగన్ రెడ్డి నిర్ణయానికి రాజకీయ పార్టీలు తిప్పికొట్టాయని అన్నారు. అనకాపల్లి ప్రాంతంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఉన్నందున అనకాపల్లి పరిసర ప్రాంతాల్లోనే మెడికల్ కాలేజీ చేపట్టవలసి ఉండగా ఎటువంటి సౌకర్యాలు లేని నర్సీపట్నం నియోజకవర్గంలో మాకవరపాలెం లో మెడికల్ కాలేజీ నిర్మాణం పూర్తి చేసి అక్కడ కాలేజీ కార్యకలాపాలు పరిశీలన నిమిత్తం పర్యటించేందుకు జగన్ రెడ్డి ఈనెల 9 తేదీన మాకవరపాలెం లో మెడికల్ కాలేజీని సందర్శిస్తానని జగన్ రెడ్డి ప్రకటించడం హాస్యాస్పదమని అన్నారు. మీ 5 సంవత్సరాల పాలనలో మెడికల్ కాలేజీ నిర్మాణానికి అంచన వ్యయం 500 కోట్లు బడ్జెట్లో పెట్టి కేవలం 11 కోట్ల మాత్రమే ఖర్చు పెట్టి తానే మెడికల్ కాలేజీలకి గాడ్ ఫాదర్ గా మెడికల్ విద్యార్థుల భవిష్యత్తు నేనే కాపాడుతున్నానని జగన్ రెడ్డి ఉత్తర కుమార ప్రగల్భాలు పలుకుతున్నారన్నారు. ఉత్తరాంధ్రలో మెడికల్ కళాశాలలు ముఖ్యమంత్రిగా ఐదు సంవత్స రాలు కాలంలో మెడికల్ కళాశాల నిర్మాణాలకు 2100 కోట్లకు గాను, నాలుగు మెడికల్ కళాశాలకు మాకవర పాలెం, విజయనగరం, పాడేరు, పార్వతీపురం కేవలం 212 కోట్లు ఖర్చు చేశారని, ఇందులో పార్వతీపురం మెడికల్ కళాశాలకు కనీసం టెండర్లు కూడా పిలవలేని అసమర్ధ ముఖ్యమంత్రిగా పేరుగాంచిన జగన్ రెడ్డి ఋషికొండలో 500 కోట్లతో విలాసవంతమైన నిర్మాణం మీద ఉన్న ధ్యాస మెడికల్ కళాశాలపై లేకపోవడం మీ అహంకారానికి, అజ్ఞానానికి నిదర్శనమని అన్నారు. రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలకు మంజూరు చేయించానని గొప్పలు చెప్తున్నా జగన్ రెడ్డి ఉత్తరాంధ్రకు ఒక ప్రాజెక్టు గానీ, నీటిపారుదల ప్రాజెక్టు గానీ, పోలవరం ఎడమ కాలువగాని, కనీసం చిన్నపాటి గ్రోయిన్ మరమ్మతులు చేయలేని అసమర్ధ ముఖ్యమంత్రిగా చిరస్థాయిగా చరిత్రలో మిగిలిపోతావని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కోట్ని రామకృష్ణ, బోడి వెంకటరావు, కాండ్రేగుల సత్యనారాయణ, కుప్పిలి జగన్ పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కార దిశగా ప్రజాదర్బార్

**మాకవరపాలెం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**



మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించి సమస్యల పరిష్కార దిశగా ప్రయత్నించేందుకే ప్రజా దర్బారు ఏర్పాటు చేయడం జరిగిందని మండల టిడిపి అధ్యకులు ఆర్.వె ప్రాతుడు అన్నారు. ఈ మేరకు మంగళవారం మండల పరిషత్ ఆవరణలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆదేశాల మేరకు నర్సీపట్నం నియోజకవర్గంలో నాలుగు మండలాలలో ప్రతి మంగళవారం ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుందని ప్రాతుడు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో సంక్షేమం అభివృద్ధి సమానంగా వృద్ధి చెందుతుందని అన్నారు. మండల స్థాయి కార్యాలయాల్లో వివిధ గ్రామాలకు సంబంధించి ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉత్పన్నమైన వాటిని పరిష్కరించేందుకు మండల తెలుగుదేశం పార్టీ సిద్ధంగా ఉందన్నారు. పరిష్కరించేందుకు వీలైన సమస్యలు అధికారులతో చర్చించి ప్రజలకు అవసరమైన కార్యక్రమాలను తరత వేగంగా జరిపించేందుకు ఈ కార్యక్రమం రూపకల్పన చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పి ఎ సి అధ్యక్షులు శీరంరెడ్డి వెంకట నాగ చినబాబు మండల టిడిపి కార్యదర్శి వబ్బల రెడ్డి వెంకటరమణ(గోవింద) మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు మండల టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి బిటికల బుచ్చి రాంప్రసాద్, మండల తెలుగు మహిళ నాయకురాలు రుత్తల రమణమ్మ, టిడిపి నాయకులు సింగంపల్లి వెంకటరమణ, జి.వెంకటాపురం ఎంపీటీసీ, అడిగర్ల శ్రీనివాసరావు, వంటాకుల శ్రీరామూర్తి,గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ పై చేనేత కార్మికులకు అవగాహన

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని నెల్లిపూడి గ్రామంలోని వీవర్స్ కాలనీలో చేనేత కుటుంబములు తయారు చేసిన పట్టు వీరలు అమ్ముతున్న ఇంటి వద్ద సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ లో భాగంగా ఒడిపి కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు పరిశీలించారు. వీరలు తయారీ విషయమై పలు విషయాలు అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. వీర తయారీకి ఎంత ఖర్చు అవుతుందనేది అడిగి తెలుసుకున్నారు. ఆయనతోపాటు డిప్యూటీ ఎంపీడీవో కే. చలపతిరావు, ఏపిఎం శ్రీనివాసరావు, కార్యదర్శి,వెలుగు సిబ్బంది ఉన్నారు.

## పి జి ఆర్ ఎస్ పై పెద్ద ఎత్తున విచారణ

**నక్కపల్లి, ప్రభాతవార్త**



పలు సమస్యలపై పీజీఆర్ఎస్ లో దరఖాస్తు చేసుకున్న ఫిర్యాదులపై ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు, డిప్యూటీ ఎంపీడీవో కే. చలపతిరావు తదితరులు కలసి మంగళవారం ఆయా గ్రామాల్లో పూర్తిస్థాయిలో ఫిర్యాదారుల సమక్షంలో విచారణ చేపట్టారు. మండలంలోని ఒడ్డిమెట్ట, ఉద్దండ పురం, చిన్న దొడ్డిగల్లు గ్రామాల్లో విచారణ నిర్వహించారు. ఇరుపక్షాలతో మాట్లాడి సమస్య పరిష్కారాన్ని పూర్తి చేశారు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామాల వారీగా విచారణ చేపట్టడం జరిగిందని ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు తెలిపారు. ఆయనతోపాటు కార్యదర్శులు గ్రామ పెద్దలు ఉన్నారు.

## పారిశుద్ధ్య పనులు పరిశీలన.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని దేవవరం గ్రామపంచాయతీ పరిధిలో మంగళవారం ఉదయం పారిశుధ్య పనులను ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు పరిశీలించారు. నేలబావులను ఈ సందర్భంగా క్షుణ్ణంగా పరిశీలించి తక్షణమే క్లోరినేషన్ చేయాలని కార్యదర్శి ఆదేశించారు. గ్రామంలో ఎక్కడ కూడా తడి పొడి చెత్త కనిపించడానికి వీలులేదని ప్రతి ఒక్కరు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సహకరించాలని కోరారు. ఆయనతోపాటు డిప్యూటీ ఎంపీడీవో కే. చలపతిరావు, గ్రామ సర్పంచ్ గొర్ల రాఘవ కుమారి, భర్త నరసింహమూర్తి, పంచాయతీ కార్యదర్శి తదితరులు ఉన్నారు.

## వైకాపా నాయకులు "వీసం" కి పోలీసులు నోటీస్.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**

గురువారం నర్సీపట్నం నియోజకవర్గం మాకవరపాలెం గ్రామానికి ప్రతిపక్ష నేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి వస్తున్న నేపథ్యంలో పోలీసులు విధించిన ఆంక్షలు లోబడి ఉండాలని కోరుతూ రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వీసం రామకృష్ణకు మంగళవారం సాయంత్రం నోటీసు అందజేశారు. పోలీసు నిబంధనలు అమలులో ఉన్న నేపథ్యంలో వాహనాల్లో ఎవర్ని తరలించవద్దని నిబంధనలకు లోబడి ఉండాలని కోరుతూ ఈ నోటీసు అందజేశారు.

## రైతులకు అన్నివేళలా అండగా ఉండేలా పనిచేయాలి

*- ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్*

**ఎలమంచిలి, అక్టోబర్ 7, ప్రభాతవార్త**



నియోజకవర్గ మునగపాక మండలం ప్రాథమిక వ్యవ సాయ పరపతి సంఘాల (పి ఎ సి ఎస్) ల ద్వారా రైతులకు మేలు చేకూర్చడమే ధ్యేయంగా ఆయా సంఘాల ఛైర్మన్లు, పాలవర్గ సభ్యులు, సిబ్బంది పనిచేయాలని ఎమ్మెల్యే సుం దర్ విజయకుమార్ అన్నారు. మండలంలోని నాగులపల్లి పిఎసిఎస్ లో గల సంఘ సభ్యులకు డివిడెంట్ పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్ పాల్గొని, సంఘ సభ్యులకు, రైతులకు డివిడెంట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ నాగులాపల్లి పిఎసిఎస్ లో గల 3655మంది సభ్యులకు వారి చేరితనంలో 15 చొప్పున డివిడెంట్లు కింద మొత్తం ఆరు లక్షల 60 వేల రూపాయలను అందజేయడం అభినందనీయమని అన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జీఎస్టి ద్వారా రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, దీనిపై ప్రతి రైతు అవగాహన కల్పించుకుని వినియోగించుకోవాలని అన్నారు. రైతులకు ఉపయోగపడే అన్ని రకాల పనిముట్లు, యంత్రాలు పరికరాలపై 12 శాతం నుంచి




ఐదు శాతం కు జీఎస్టీ తగ్గించారని, దీనివలన ప్రతి రైతుకు మేలు జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లో రాష్ట్రంలో ఎవరికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నారని, ముఖ్యంగా రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. పిఎసిఎస్ ఛైర్మన్ ఎల్లపు వెంకట భాస్కరరావు అధ్యక్షత నిర్వహించిన ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు సుందరపు శ్రీనివాసరావు, పార్వతి జగదీశ్వరరావు, సంగం సీఈఓ మల్ల స్వామి, జనసేన మండల పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం, బిజెపి మండల నాయకులు మల్ల కాళేశ్వరరావు, మునగపాక పిఎసిఎస్ ఛైర్మన్ విల్లూరి నూక నరసింహారావు, దాడి ముసలి నాయుడు, నీతి సంఘ అధ్యక్షులు దొడ్డి వీర వెంకటరావు, జెకె నాయుడు, సుందరపు ధనలక్ష్మి, సంఘ సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గింపుపై విద్యార్థులకు అవగాహన

**నక్కపల్లి, ప్రభాతవార్త**



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సవరించిన వస్తు సేవల పన్ను( జీఎస్టీ 2.0) పై ప్రజలకు, వ్యాపారులకు స్పష్టమైన అవగాహన ఉండవలసిన అవసరం ఉందని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వల్లభ దాసు బాలాజీ అన్నారు. నక్కపల్లి మండలం చిన దొడ్డి గల్లు లో మంగళవారం విద్యార్థులతో కలిసి గ్రామములో ఉన్న వ్యాపార దుకాణాలు వద్దకు వెళ్లి తగ్గింపుపై, దుకాణదారులకు, వినియోగదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ చాలా వస్తువులపై కేంద్ర ప్రభుత్వము పన్నును 0 చేసిందని, కొన్ని రకాల వస్తువులపై 18 శాతం నుంచి,4 శాతానికి, 22 నుంచి 8 శాతానికి తగ్గింపు చేసిందని, ముఖ్యముగా ఎలక్ట్రానిక్, గృహోపకర ణాలైన మిక్సీలు, గైండర్లు, టీవీలు, ఫ్రిజ్లు మొదలైన వాటి ధరలు భారీగా తగ్గాయని, వాహనాల ధరలు కూడా జీఎస్టీ తగ్గడం వలన, ప్రతి కుటుంబానికి ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందని బాలాజీ వివరించారు. పాఠశాల 9,10 తరగతుల విద్యార్థులతో జీఎస్టీ పై ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక రవీంద్రనాథ్ ఠాగూర్ క్లబ్ వ్యవస్థాపకుడు, ఆంగ్ల ఉపాధ్యాయుడు వై. వెంకటరమణ, తది తర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైయస్ జగన్ పర్యటన విజయవంతం చేయండి.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నర్సీపట్నం నియోజకవర్గం మాకవరపాలెం గ్రామానికి గురువారం వస్తున్న రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పర్యటన విజయవంతం చేయాలని పాయకరావుపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. మండలం అడ్డు రోడ్డు పార్టీ కార్యాలయం వద్ద మంగళవారం సాయంత్రం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు, మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణ రాజు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చిక్కాల రామారావు, వీసం రామకృష్ణ, సాగి దత్తుడు రాజు బాబు మాట్లాడుతూ అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాకరపాలెం కి మెడికల్ కాలేజ్ మంజూరు చేశారని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత జరుగుతున్న పనులను నిలుపుదల చేశారని, ఆ పనులను పరిశీలించేందుకు నేరుగా ప్రతిపక్ష నేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి వస్తున్నారని, అటువంటి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్క కార్యకర్త ప్రతిష్టాత్మకంగా జగన్మోహన్ రెడ్డి పర్యటన విజయవంతం చేసేందుకు కృషి చేయాలని వీసం రామకృష్ణ కోరారు. జిల్లా, మండల, వివిధ అనుబంధ సంఘాల నాయకులు సిరం నరసింహమూర్తి, మధువర్మ, దగ్గుపల్లి సాయి, ధని శెట్టి బాబురావు, వెలగా ఈశ్వరరావు, పొడగట్ల పాపారావు, లోడగల చంద్రరావు, ఎలమంచిలి తాతబాబు, జగతా శ్రీనివాస రావు, గొర్ల గోవిందు, కొప్పిశెట్టి హరిబాబు ,సూరకాసుల గోవిందు, తల్లా భార్గవ్, గంటా తిరుపతిరావు ,శ్రీరామచంద్రరాజు, సింహాద్రి ,పిక్కి తాతయ్యలు లతోపాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే సుందరపు

**ఎలమంచిలి, అక్టోబర్ 7, ప్రభాతవార్త**



నియోజకవర్గ అచ్యుతాపురం మండలం ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం 12 మంది బాధితులకు ఐదు లక్షల 35 వేల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే సుంద రపు విజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ పేద ప్రజలు సమస్యలపై కష్టాలలో ఉన్నట్లు జనవాని కార్యక్రమంలో తెలిపిన వెంటనే సంబంధిత అధికారులకు సమస్యలు తీరుస్తున్నామన్నారు. పార్టీలకు అతీతంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆరోగ్య సంబంధిత ఖర్చులకు నిధులు మంజూరు చేస్తున్నామని అన్నారు. గతంలో మాదిరిగా నెలలు పట్టకుండా తక్షణం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నిధులు మంజూరు అవుతున్నాయని అన్నారు. కూటమి ప్రభుత్వం నిరంతరం ప్రజల అందరి శ్రేయస్సు కోరుకునేది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మరిడిమాంబ పండగ మహోత్సవమునకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

**ఎలమంచిలి, అక్టోబర్ 7,ప్రభాతవార్త**



మండలంలోని జంప పాలెం గ్రామంలో ఈనెల తొమ్మిదో తారీఖున గురువారం మరిడిమాంబ అమ్మవారి మహోత్సవ సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్‌కు ఆహ్వాన పత్రాన్ని అందజేసిన ఆలయ కమిటీ సభ్యులు. ఈ సందర్భంగా ఆలయకమిటీ సభ్యులు మాట్లాడుతూ గురువారం అమ్మవారి పండుగ మహోత్సవ సందర్భంగా భారీ విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## పోలీసుల అదుపులో కాంగ్రెస్ పార్టీ నాయకులు

**నక్కపల్లి /పాయకరావుపేట ప్రభాతవార్త**



బల్క్ డ్రగ్స్ పార్క్ వద్దు రాజయ్యపేట ముద్దు అనే నినాదంతో మత్స్యకారులు చేస్తున్న ఆందోళనకు మద్దతు తెలిపేందుకు వస్తున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీసాల సుబ్బన్నను పాయకరావుపేట పోలీసులు అదుపులో తీసుకున్నారు. మత్స్యకారులు శాంతియుతంగా చేస్తున్న పోరాటం మంగళవారం నాటికి 24 రోజులకు చేరుకున్న విషయం తెలిసినదే.! ఈ మేరకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు బల్క్ పార్క్ వద్దంటూ చేస్తున్న మత్స్యకారులను కలిసేందుకు మీసాల సుబ్బన్న తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజయ్యపేట గ్రామానికి బయలుదేరారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు మీసాల సుబ్బన్నను దీక్షా శిబిరం వద్దకు వెళ్ళవద్దు అంటూ అడ్డుకున్నారు. ఈ మేరకు పాయకరావుపేట పోలీసులు మాట్లాడుతూ 30 యాక్ట్ అమలులో ఉండటం వలన నిరసనకారుల వద్ద ఎటువంటి అసంఘటిత కార్యక్రమాలు చోటు చేసుకోకుండా ముందుగానే ప్రాంతీయతర వాసులకు అనుమతి లేదని, అందువలనే కాంగ్రెస్ పార్టీ నాయకులను అదుపులకు తీసుకోవడం జరిగిందని, వారందరికీ నోటీసులు ఇవ్వడం కుడా జరిగిందని సీఐ అప్పన్న తెలిపారు. మీసాల సుబ్బన్న తో పాటు పాయకరావుపేట నియోజకవర్గం కోఆర్డినేటర్ మారుతి నారాయణ చక్రవర్తి, జిల్లా కార్యదర్శి పోలవరపు అప్పలరాజు, జిల్లా కిసాన్ సెల్ చైర్మన్ గుమ్మల గోవిందు, జిల్లా ప్రధాన కార్యదర్శి మేడేటి శంకర్, నక్కపల్లి మండల అధ్యక్షులు ప్రగడ చంద్రరావు, కోటవురట్ల మండల అధ్యక్షులు నడింపల్లి నూకరాజు, ఓ బి సి వైస్ చైర్మన్ బీర జగన్నాథం తదితరులను అదుపులోకి తీసుకున్నారు. వ్యక్తిగత సమాచారాన్ని బట్టి సాయంత్రం వరకు పోలీస్ స్టేషన్ నుంచి విడిచిపెట్టారు. బాధ్యతగా ధర్నా చేస్తున్న మత్స్యకారులు కలిసేందుకు వెళ్లిన కాంగ్రెస్ పార్టీ నాయకులను అడ్డుకోవడం దారుణమని జిల్లా అధ్యక్షులు మీసాల సుబ్బన్న అన్నారు.

## డొంకాడ గ్రామ సంఘానికి అవార్డు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



స్వచ్ఛ ఆంధ్రా అవార్డ్స్ కార్యక్రమంలో భాగంగా నక్కపల్లి మండలంలో డొంకాడ గ్రామ సంఘము నకు కిచెన్ గార్డెన్స్ ఈవెంట్ నందు సంఘ అధ్యక్షురాలు కర్రీ శ్రీదేవి ,చిన్నారి లు ఎంపిక కావడంతో వారికి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మాడుగుల బండారు సత్యనారాయణ మూర్తి, ఏపీఎం శ్రీనివాస్ లు అవార్డు అందుకుని సమయంలో ఉన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మీనాక్షి ,వెలుగు సీసీలు అప్పారావు, వి ఓ ఏ లు కళ్యాణి, పార్వతీ లు పాల్గొన్నారు.

## చమ్మచింత మహిళాశక్తి ఆధ్వర్యంలో అగరబత్తుల తయారీ

**- ఆవిష్కరించిన జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర**

**నర్సీపట్నం(నాతవరం),అక్టోబర్ 7,ప్రభాతవార్త**



నాతవరం మండలం మాధవనగరం గ్రామంలో శ్రీనల్లకొండమ్మ పండుగ సందర్భంగా చమ్మచింత మహిళా శక్తి ఆధ్వర్యంలో మహిళలు స్వయంగా ఆర్గానిక్ అగరబత్తులను తయారు చేశారు. ఈ అగరబత్తుల ప్రొడెక్ట్ ను జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీరసూర్యచంద్ర ముందుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ఈ ప్రొడక్ట్ ను ఆవిష్కరించారు. అనంతరం భక్తులకు స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ మహిళలు స్వయంగా ఆర్గానిక్ అగరబత్తుల తయారు చేసి పంపిణీ చేయడం హర్షణీయమన్నారు. ప్రభుత్వపరంగా వీరికి అవసరమైన రుణాలు అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చమ్మచింత శ్రేయోభిలాషి నానాజీ, ఆలయ ధర్మకర్త కూనిశెట్టి జోగురాజు, మహిళలు అనూష, సుజాత, తులసి, ధనలక్ష్మీ, మేరీ తదితరులు పాల్గొన్నారు.

Main tab page 8_Main tab page 8.qxd 10/7/2025 10:27 PM Page 1



## అన్న బాగున్నావా..చెంగలను పలకరించిన వైఎస్ జగన్మోహన్‌రెడ్డి.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



అన్న చెంగల వెంకటరావు బాగున్నావా అంటూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పలకరించారు. తాడేపల్లిలోని వైఎస్ జగన్మోహన్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర పార్టీ నాయకులు చెంగల వెంకటరావు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకత్వంలో చోటు కల్పించిన సందర్భంగా జగన్మోహన్ రెడ్డికి చెంగల వెంకటరావు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయనతో పాయకరావుపేట నియోజకవర్గానికి సంబంధించిన పలు విషయాలు చెంగల వెంకటరావు మాట్లాడారు. ప్రధానంగా బల్క్ డ్రగ్స్ పార్క్ విషయమై మత్స్యకారులు చేస్తున్న ఆందోళన కార్యక్రమాలు ఈ సందర్భంగా ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈమెరకు స్థానిక విలేకరులతో ఫోన్లో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలవడం ఎంతో ఆనందంగా ఉందని, ఆయన నాయకత్వంలో పనిచేయాలని ఆలోచన మరింతగా రెట్టింపు ఉత్సాహాన్ని కలిగించిందని అన్నారు.

## మోడల్ రైల్వేస్టేషన్‌గా దువ్వాడ రైల్వేస్టేషన్

**అనంపూడి ప్రభాతవార్త**




అమృత్ భారత్ పథకము కింద దువ్వాడ రైల్వే స్టేషన్లో చేస్తున్న పనులను వాల్తేరు రైల్వే డివిజనల్ కమర్షియల్ మేనేజర్ పూజ సింగ్ మంగళవారం సందర్శించారు.ప్రత్యేక ప్రచారంలో భాగంగా 5.0అభివృద్ధి నేషనల్ ఫౌండేషన్ అమృత్ సంవాద్ రైల్వే సెంటర్ నేషనల్ గోల్డ్ జర్నీ సమావేశాన్ని దువ్వాడ స్టేషన్ విఐపి లాంచ్ లో మంగళవారం నిర్వహించారు. దువ్వాడ యూజర్స్ అసోసియేషన్, ప్రయాణికులు అమృత భారత్ పథకం కింద దువ్వాడ రైల్వే స్టేషన్ మరింత అభివృద్ధి చేయడానికి పలు సూచనలు చేశారు ప్రధానంగా ఎస్కలేటర్లు ఏర్పాటు,ద్విచక్ర వాహనాల పార్కింగ్ కు షెడ్డు ఏర్పాటు, ప్లాస్టిక్ నివారించే దానిలో భాగంగా వస్త్ర సంచులు, హ్యాండీక్రాఫ్ట్స్ వస్తువులు, చేతి మగ్గాల పై తయారైన వస్త్రాలు మొదలైన వాటి కోసం దుకాణాలు ఏర్పాటు చేయడం, ఫుడ్ స్టాల్ ఏర్పాటు చేయడం నాలుగో నెంబర్ ప్లాట్ఫారం వద్ద లోకాస్ట్ షాపులు ఏర్పాటు చేయడం, వి ఎస్ సి జెడ్ వంతెన వద్ద వే టు ప్లాట్ఫారం1, మరియు 4 అనే నేమ్ బోర్డులను ఏర్పాటు చేయాలని, వీల్ చైర్లు, బ్యాటరీ కార్లు సులువుగా రాకపోకలు సాగించేలా ప్లాట్ఫాములను ఇంటర్ కనెక్షన్ ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ సందర్భంగా దువ్వాడ రైల్వే యూజర్స్ అసోసియేషన్ అసోసియేషన్ డిసిఎం ను ఘనంగా సత్కరించారు. నాలుగో నెంబర్ ప్లాట్ఫారం వద్ద పి ఆర్ఎస్ కౌంటర్ ఏర్పాటు, పార్కింగ్ స్థలాలు ఇరువైపులా ద్విచక్ర వాహనాలు మరియు కార్లకు పార్కింగ్ రేట్లు తగ్గింపు చేయాలను కోరుతూ వినతి పత్రాలు సమర్పించారు. అనంతరం దువ్వాడ ప్లాట్ఫారం 1లో నిర్మిస్తున్న భవనాన్ని ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో దువ్వాడ రైల్వే యూజర్స్ అసోసియేషన్ కమిటీ ప్రతినిధులు కే ఈశ్వర్, వి. జాషువా, వీర్రాజు, కామేశ్వరరావు, విజయకుమార్, సరోజినీ, లక్ష్మణ్, భాస్కర్, రైల్వే విభాగం అధికారులు రవి కిరణ్,ఎం.ఎస్.రావు, గణేష్,రైల్వే ప్రజా సంబంధాల అధికారి జయరాం తదితరులు పాల్గొన్నారు.

## పాల్మన్ పేట సముద్రంలో గల్లంతైన విద్యార్థి

### - మృతదేహం కొర్లయ్యపేట తీరంలో లభ్యం

**పాయకరావుపేట,అక్టోబర్ 7, ప్రభాతవార్త**



మండలంలోని పాల్మన్ పేట సముద్ర తీరంలో గత సాయంత్రం గల్లంతైన విద్యార్థి అశోక్ (19) మృతదేహం మండలంలోని కొర్లయ్య పేట తీరంలో మంగళవారం ఉదయం లభ్యమైనట్లు స్థానిక పోలీసులు తెలిపారు. కోటవురట్ల మండలం కె.వెంకటాపురం గ్రామానికి చెందిన పాలిటెక్నిక్ విద్యార్థి పోలుపర్తి అశోక్ స్నేహితులతో కలిసి సోమవారం సాయంత్రం పాల్మన్ పేట సముద్రతీరంలో స్నానం చేస్తుండగా ఒక్కసారిగా వచ్చిన పెద్ద కెరటానికి అశోక్ సముద్రంలో గల్లంతయిన విషయం తెలిసిందే.ప్రమాదం జరిగిన రోజు ఆ గ్రామానికి చెందిన గజ ఈతగాళ్లు సహా మెరైన్ పోలీసులు ఎంత వెతికినా అశోక్ మృతదేహం లభ్యం కాలేదు.అయితే మరుసటి రోజు ఉదయం అశోక్ మృతదేహం కొర్లయ్య పేట గ్రామ సమీపంలో గల సముద్రం ఒడ్డుకు కొట్టుకు వచ్చినట్లు మెరైన్ పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి అశోక్ మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ పురుషోత్తం తెలిపారు.

## జిఎస్టిపై అహగాహన కార్యక్రమం

**మోతుగూడెం, అక్టోబర్ 7, ప్రభాతవార్త**



చింతూరు మండలం మోతుగూడెం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మంగళవారం నాడు జిఎస్టీ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జి ఎస్ టి 2.0 పై అవగన కల్పించుటకు గాను ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు పాఠశాల లో విద్యార్థుల తో వ్యాసరచన పోటి మరియు డ్రాయింగ్ పోటిలను నిర్వహించటం జరిగింది. విశాఖపట్నం నుండి జిఎస్టి అధికారులు అమరేశ్వర రావు వారి బృందం పాఠశాలను సందర్శించి జిఎస్టి పై పిల్లలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో కోరాడ రాంచన్ రవ్వ నవ్వ దీప్తి వేముల ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## సింగంపల్లి ఆశ్రమోన్నత పాఠశాలలో జి.ఎస్.డిపై వ్యాసరచన పోటీలు

**రాజవొమ్మంగి, అక్టోబరు 7, ప్రభాతవార్త**



సింగంపల్లి గిరిజన సంక్షేమ బాలికొన్నత ఆశ్రమ పాఠశాలలో హెచ్. యం. సుబ్రమన్యేశ్వరి అధ్యక్షతన 30 మంది గిరిజన విద్యార్థినులకు జి. ఎస్. డి తగ్గింపులో ఉపయోగంపై వ్యాసరచన, చిత్రలేఖన, క్విజ్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమానికి ముందుగా ప్రభుత్వం తగ్గించిన జి. ఎస్. డి తగ్గింపుపై ఉపయోగాలను విద్యార్థినులకు హెచ్. యం., ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో హెచ్. యం. సుబ్రమన్యేశ్వరి, ఉపాధ్యాయులు లక్ష్మీబాయి, గౌతమీదేవి, కె. భవాని, కె. శాంతి, ఫ్లొరెన్స్ మణి, వీరలక్ష్మీ, వీరబాబు, సీతా మహాలక్ష్మి, సావిత్రి, విద్యార్థినులు పాల్గొన్నారు.రాజవొమ్మంగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ బల్లంకి శ్రీనివాసరావు అధ్యక్షతన జి. ఎస్. టి. 2.0 విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో జి. ఎస్. టి ప్రయోజనాలు ప్రభుత్వంద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలపై అర్థశాస్త్ర అధ్యాపకులు డి. సుబ్బారావు వివరించారు.. అద్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## ఆక్రమణల నిర్మాణాలు తొలగింపు తహసిల్దార్ హెచ్ అన్నాజీ రావు

**గూడెంకొత్తవీధి, అక్టోబర్ 7, ప్రభాతవార్త**



గూడెం కొత్తవీధి మండలం పెదవలస గ్రామపంచాయతీ కేంద్రంలో గల పెదవలస గ్రామంలో గట్టుపై ఉన్న ఆక్రమ నిర్మాణాలను జీకే వీధి తహసిల్దార్ హెచ్ అన్నాజీ రావు ఆదేశాల మేరకు రెవెన్యూ సిబ్బంది మరియు



పోలీస్ సిబ్బంది సహకారంతో మంగళవారం అక్రమ నిర్మాణాలను తొలగించారు. చెరువులు ఇతర ప్రభుత్వ స్థలాలను ఆక్రమించకూడదని ఆక్రమణకు గురైన స్థలాలను గుర్తించి అక్రమ నిర్మాణాలను తొలగించడం జరుగుతుందని హెచ్చరించారు.

# సూపర్ జీఎస్టీసూపర్ సేవింగ్స్‌తో ప్రతి ఇంటికీ లాభం

### - రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

**పాడేరు, అక్టోబర్ 7, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా దుంబ్రిగుడ మండల కేంద్రంలో అరకు వేలి అసెంబ్లీ ఇంచార్జి విజయనగరం జోన్ ఆర్టీసీ చైర్మన్ సియ్యారి దొన్నుదొర ఆధ్వర్యంలో జరిగిన సూపర్ జీఎస్టీ... సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో రాష్ట్ర జీసీసీ చైర్మన్, టీడీపీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ ముఖ్యతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల టీడీపీ కూటమి నాయకులు పూలబొకే ఇచ్చి ఘన స్వాగతం పలికిన అనంతరం రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్రం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణలు పేద, మధ్యతరగతి వర్గాలకు గొప్ప ఉపశమనం కలిగిస్తాయని టీడీపీ కూటమి నాయకులతో కలిసి సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు.దుంబ్రిగుడ మండల కేంద్రంలోని దుకారణాలు, ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందచేసి సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ జీఎస్టీతో ప్రజలకు పెద్ద ఎత్తున మేలు జరుగుతుందన్నారు. జీఎస్టీ సంస్కరణలతో మేక్ ఇన్ ఇండియాకు ఊతమిస్తూ, భారతీయ బ్రాండ్లు గ్లోబల్ మార్కెట్‌లో పోటీ పడే పరిస్థితులు ఏర్పడతాయన్నారు. దేశీయ ఉత్పత్తులు కొనుగోలు చేస్తే దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవుతారని, ఈ సంస్కరణలు ప్రతి ఇంటికీ లాభం కలిగిస్తాయి అని అన్నారు.అలాగే సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు ఎలా మేలు జరిగిందో, అదే విధంగా ప్రస్తుత సంస్కరణలతో కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని సూపర్ జీఎస్టీగా మార్చిందని.. దీని ద్వారా కూడా ప్రజలకు పెద్ద ఎత్తున ప్రయోజనం కలుగుతుందన్నారు. అనంతరం అరకు నియోజకవర్గం ఇంచార్జి సియ్యారి దొన్నుదొర మాట్లాడుతూ జీఎస్టీ 2.ఓ కింద అనేకమైన స్లాబ్స్ ఏద్కెతే ఉన్నాయో మధ్యతరగతి, దిగు మధ్యతరగతి వారికి చాలా ఉపయుక్తంగా ఉన్నాయన్నారు. కిరాణా సామాగ్రి గతంలో ఉన్న శ్లాబ్‌ను తగ్గించడం జరిగిందని, కొన్నింటిపై జిఎస్టీ తీసివేయడం జరిగిందన్నారు. జిఎస్టీ 2.ఓ ద్వారా ప్రతి కుటుంబానికి కూడా నెలసరి రూ. 15,000 ఆదా కానుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అలాగే ఫైనాన్స్ మినిస్టర్ నిర్మల సీతారామన్ తీసుకున్న నిర్ణయాన్ని ఈ రోజు భారతదేశంలో ఉన్న ప్రజానీకం అందరు కూడా హర్షిస్తా ఉన్నారని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ఈ రాష్ట్రం ప్రగతి పథంలో నడుస్తుందన్నారు.అలాగే జిఎస్టీలో తీసుకువచ్చిన నూతన సంస్కరణల వల్ల సుమారు రూ.8,000 కోట్లు రాష్ట్ర ప్రజలకు ఆదా అవుతుందని చెప్పారు. పేదలు, మధ్యతరగతి ప్రజల జీవితాలను మార్చటమే లక్ష్యంగా జీఎస్టీ సంస్కరణలు తెచ్చారన్నారు. 2047 నాటికల్లా రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకున్న లక్ష్యాల సాధనకు జీఎస్టీ సంస్కరణలు, సూపర్ సిక్స్, పీ4 కార్యక్రమాలు శక్తివంతంగా పని చేస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో అరకు అసెంబ్లీ ఇంచార్జి సియ్యారి దొన్నుదొర, మండల అధ్యక్షులు కిల్లో ఆనంద్,రాష్ట్ర కనీస వేతనలా సంఘం డైరెక్టర్ తుడుము సుబ్బారావు, స్థానిక ఎంపీటీసీ మండ్యాగురు గీత, మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు,దుంబ్రిగుడ పి ఎ సి ఎస్ చైర్మన్ పాంగి సుబ్బారావు,మాజీ ఎంపీపీ కొర్ర దాన్నేరావు,గుంటగన్నెలా మాజీ ఎంపీటీసీ,దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, శోభకోట సర్పంచ్ పలాసి శశి భూషణం నాయుడ, అరకు అసెంబ్లీ అధికార ప్రతినిధి తేడాబారికి చిన్న గెన్ను,మాజీ సర్పంచులు చట్టారి వెంకటరావు,గుంట గంగాధర్, బోయిన పొత్తి,మాజీ బ్యాంకు డైరెక్టర్ భాస్కర్ రావు,క్లస్టర్ ఇంచార్జి రూడి త్రినాథ్,కొర్ర నాగరాజు,యూనిట్ ఇంచార్జి శెట్టి జక్కయ్య,పంచాయతీ అధ్యక్షులు గుజ్జెలి బొంజుబాబు,సూపర్ ఎంపీటీసీ మండ్యాగురు సింహాద్రి, టీడీపీ యువ కూటమి నాయకులు,సునీల్,గొల్లోరి ప్రసాద్,కిల్లో దన్ను, నాగేష్ కొర్ర నాన్నారావు,శంకర్ హరిబారికి నర్సయ్య, వంతల భీమరాజు,దామోదర్, కుమార్, మురళి, శివ సాగర్,మహిళ మండల ప్రధాన కార్యదర్శి రామి, రాజు, భాస్కరారావు టీడీపీ కార్యకర్తలు, కూటమి నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కిల్కారిపై గ్రామాల్లో గర్భిణీలు బాలింతలకు అవగాహన కల్పించాలి..

**రాజవొమ్మంగి, అక్టోబరు 7, ప్రభాతవార్త**




గ్రామాల్లో గర్భవతులు, శిశువులు బాలింతలకు ఆరోగ్య సమాచారాన్ని అందించే మొబైల్ యాప్ పై గ్రామాల్లో మరింత అవగాహన కల్పించి కాల్ వెంటనే స్పందించే విధంగా చూడాలని ఆశ వర్కర్స్, వైద్య సిబ్బందికి హెచ్. వి బి. వెంకటరమణ సూచించారు. మంగళవారం జడ్డంగి పి. హెచ్. సి లో ఆశ వర్కర్స్ సమావేశం జరిగింది. ఈసందర్భంగా హెచ్. వి మాట్లాడుతూ కిల్కారి కాల్ వచ్చిన పూర్తి సమాచారాన్ని గర్భిణీలు, బాలింతలు చాలా తక్కువగా వింటున్నారని అన్నారు. గర్భం దాల్చిన నాలుగో నెల నుండి బిడ్డకు ఏడాది వయస్సు వచ్చేవరకూ వారానికి ఒక కిల్కారి కాల్ 911600103660 నెంబర్ నుండి ఫోన్ వస్తుందన్నారు. 14423 నెంబర్ కూడా సేవ్ అయి ఉండాలన్నారు. ఆశలు, ఏ. ఎన్. యం లు గర్భిణీల రిజిస్ట్రేషన్ చేసేటప్పుడే వాళ్లకు కిల్కారి గురించి వివరంగా చెప్పి వాళ్ళు నంబర్స్ సేవ్ చేసుకునేలా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో హెచ్. వి. బి. వెంకటరమణ, యంపి. హెచ్. ఇ. ఓ గొడుగు నాగవాసు, హెల్త్ అసిస్టెంట్స్ కంచెం శ్యామ్యూల్, కొండ్ల రాజబాబు, సింగిరెడ్డి పద్ధరాజు, యం. ఎల్. హెచ్. పి లు మురళీ, సరస్వతి, భవాని, రమ్య, కుమారి, ఏ. ఎన్. యం. లు, ఆశవర్కర్స్ పాల్గొన్నారు.

## జడ్డంగిలో వాల్మీకి జయంతి కార్యక్రమం

**రాజవొమ్మంగి, అక్టోబరు 7, ప్రభాతవార్త**



జడ్డంగి గ్రామంలో మంగళవారం వాల్మీకి నగర్ లో గల వాల్మీకి జయంతి సందర్భంగా వాల్మీకి విగ్రహానికి ముంగారి గణపతి రావు, మఠం సత్తిబాబు, బారంగి సూర్యప్రకాశం పూలమాలలు వేశారు. వాల్మీకి రామాయణం విశిష్టతపై గణపతిరావు వివరించారు. ఈ కార్యక్రమంలో మద్దికొండ కృష్ణ, ముంగారి అమ్మన్న, భారంగి అనుదీప్, బొంకు దొరబాబు, దబ్బా దివాకర్, తలారి అర్జున్, పులిమెట్ల వెంకటరమణ, బారంగి రాజబాబు, ముంగారి పొన్నాలు, చెక్కా పండుబాబు, చవల కుమార్ యువకులు పాల్గొన్నారు.

## తుమ్మనవలసలో ఆదికర్మ యోగి అభియాన్

**అనంతగిరి, అక్టోబర్ 7, ప్రభాతవార్త**



మండలంలోని కొత్తూరు పంచాయతీ తుమ్మనవలస గ్రామంలో స్థానిక సర్పంచ్ సారా సీతయ్య, ఉపసర్పంచ్ గాలి నరేంద్ర అధ్యక్షతన సోమవారం ఆదికర్మ యోగి అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ సీతయ్య ఉప సర్పంచ్ నరేంద్ర గ్రామస్థులతో మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం చేపడుతున్న ఆదికర్మ యోగి అభియాన్ కార్యక్రమం ద్వారా దేశంలో లక్ష గిరిజన గ్రామాలకు మౌలిక సదుపాయలు కల్పించాలని ముఖ్య ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని వివరించారు. దత్తత తీసుకున్న గ్రామాల్లో అధికారులు, స్థానికులు సమన్వయంతో ఇంటింటా సర్వే నిర్వహించి, కల్పించాల్సిన మౌలిక సదుపాయాలు నివేదికను అందించనున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శి పి.ధర్మరావు తెదేపా పంచాయితీ గ్రామ కమిటీ అధ్యక్షులు డి.కృష్ణ పెసా కార్యదర్శి అన్వేష్ కుమారి అంగన్వాడీ కార్యకర్త మహాలక్ష్మి సచివాలయ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గుండాల ఇసుక ర్యాంపు నుండి తెలంగాణకు అక్రమ ఇసుక తరలింపు

### - జనసేన మండల అధ్యక్షులు గంగాధర్

**ఎటపాక, అక్టోబర్ 7, ప్రభాతవార్త**



మండల పరిధిలోని గుండాల గ్రామంలో ఉన్న ఇసుక ర్యాంపు నుండి అక్రమంగా ఇసుకను తరలించి సరిహద్దు ప్రాంతమైన భద్రాచలానికి తరలిస్తున్నారు అని జన సేన మండల అధ్యక్షులు గంగాధర్ మంగళవారం స్థానిక తహసీల్దార్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అక్రమ ఇసుక రవాణా అధికారు కనుసన్నల్లో జరుగుతుంది అని ఆరోపించారు. గతం లో కూడా అక్రమ ఇసుక నిల్వలపై అధికారుల దృష్టికి తీసుకెళ్ళడం జరిగింది అని అయిన అధికారులు పట్టించుకోలేదు అని విమర్శించారు.. వినతి పత్రం ఇచ్చిన వారిలో యూత్ ప్రెసిడెంట్ కొమ్ము వెంకటేష్,మండల ఉపాధ్యక్షులు గోవింద్ వెంకట్, ఎడ్ల లోకేష్, మండల కమిటీ సభ్యుడు రాపోలు కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## నిరసన కార్యక్రమం జయప్రదం చేద్దాం

**గూడెం కొత్త వీధి, అక్టోబర్ 7, ప్రభాతవార్త**



రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ ఈనెల 9 న జరిగే కార్యక్రమానికి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాల్గొని నిరసన కార్యక్రమానికి అనకాపల్లి ఉత్తరాంధ్ర పర్యటన కార్యక్రమం విజయవంతం చేద్దామని మండల కార్యకర్తలకు పిలుపునిచ్చిన జీ.కే వీధి వైసీపీ మండల అధ్యక్షులు కంకిపాటి గిరిప్రసాద్. మండలం నుండి అధిక సంఖ్యలో వైసీపీ శ్రేణులు నాయకులు నిరసన కార్యక్రమంలో పాల్గొని కూటమి సర్కార్ విధానాలపై కదం తొక్కాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ అధ్యక్షులు లంబసింగి రమేష్,జికె విధి ఎస్టీ సెల్ అధ్యక్షులు కంకిపాటి నారాయణ,జికె వీధి ఆర్టిఐ విభాగం అధ్యక్షులు శోబోయి రామ్మూర్తి,మండల ప్రధాన కార్యదర్శి పంతల చంటిబాబు, పాంగి చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## వాతంగిలో ఏడుగురుకి సన్మానం

**రాజవొమ్మంగి, అక్టోబరు 7, ప్రభాతవార్త**



వాతంగి గ్రామంలో మంగళవారం జిల్లా వాల్మీకి సంఘ కార్యదర్శి రాళ్ళ గడ్డ అర్జున్ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి జరిగింది వాల్మీకి విగ్రహానికి సర్పంచ్ బీమిరెడ్డి సుబ్బలక్ష్మి, పెద్దలు సంయుక్తంగా కలిసి పూలమాలలు వేశారు. వాల్మీకి చరిత్రను మాజీ ఎంపిపి రెడ్డి రమణ వివరించారు. గ్రామానికి చెందిన పెద్దలు మఠం విక్టోరియా ప్రమీలారాణి, చింతల క్రిష్టియనమ్మ, మద్దికొండ నీలవేణి, శెట్టిపల్లి నూకరాజు, రాజామణి దంపతులు, బల్లుల డేవిడ్ రాజు లను సర్పంచ్ సుబ్బలక్ష్మి, రెడ్డి రమణ, జుర్రా లక్ష్మయ్య లు సన్మానించారు. ఈకార్యక్రమంలో శెట్టిపల్లి హనుమంతురావు, జుర్రా లక్ష్మయ్య, జమితి పెద్దిరాజు, బీమిరెడ్డి చిన్నారావు, తుంపాటి పెంటారావు, కోటం కన్నయ్యమ్మ, కొండబాబు, స్థానికులు పాల్గొన్నారు. జడ్డంగి గ్రామ వాల్మీకి నగర్ లో గల వాల్మీకి విగ్రహానికి ముంగారి గణపతి రావు, మఠం సత్తిబాబు, బారంగి సూర్యప్రకాశం పూలమాలలు వేశారు. కార్యక్రమంలో మద్దికొండ కృష్ణ, ముంగారి అమ్మన్న, భారంగి అనుదీప్, బొంకు దొరబాబు, దబ్బా దివాకర్, తలారి అర్జున్, పులిమెట్ల వెంకటరమణ, బారంగి రాజబాబు, ముంగారి పొన్నాలు, యువకులు పాల్గొన్నారు.

## చట్టి గ్రామపంచాయతీ మౌలిక సమస్యలపై దృష్టి సారించాలి

### - మండల టిడిపి అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్

**చింతూరు, అక్టోబర్ 7, ప్రభాతవార్త**



చట్టి గ్రామ పంచాయతీలో పేరుకు పోయిన మౌలిక సమస్యలపై తెలుగుదేశం కార్యకర్తలు,గ్రామ కమిటీ ప్రతినిధులు, దృష్టి సారించాలని ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేలా ప్రజల మధ్యనే ఉండి పరిష్కరించే దిశగా పనిచేయాలనీ చింతూరు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్ చట్టి లో జరిగిన గ్రామసభలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి,మఠం భాస్కర్ల ఆదేశానుసారం గ్రామ సభలను నిర్వహించడం జరుగుతుందని ఈ సభల్లో గ్రామాల్లోని త్రాగునీటి సమస్య రోడ్లు,డ్రైన్లు,వీధిలైట్లు ఇతర వ్యక్తిగత ప్రజా సమస్యలను పరిష్కారం చేయాలని అన్నారు. సభను ఉద్దేశించి హాజరైన చట్టి గ్రామ ప్రజలు తమ గ్రామంలో రోడ్లు సరిగా లేవని, వీధిలైట్లు కూడా ఏర్పాటు చేయకపోవడంతో చీకటి పడితే అంధకారం నెలకొంటుందని, త్రాగునీటి సమస్య కూడా తీవ్రంగా ఉందన్నారు. వితంతు, వృద్ధాప్య పింఛన్లు కూడా కొందరికి అందడం లేదని సాంకేతిక కారణాలతోనే నేటికీ పింఛన్ అర్హత ఉండి కూడా పొందలేకపోతున్నారని వారి సమస్యను పరిష్కరించాలని, వరదలతో నష్టపోయిన పంటలకు పూర్తి స్థాయిలో పరిహారం అందించాలని. వరదలు సంభవించినప్పుడు పోలవరం వద్ద 36 అడుగుల నీటి మట్టానికే తమ గ్రామం మొత్తం ముంపునకు గురి అవుతుందని 41.15 కాంటూరు స్థాయిలో వరద వచ్చి ఉంటే గ్రామం మొత్తం కనుమరుగు అవుతుందని అటువంటి సమస్య ఉన్నప్పటికీ 41.15 కాంటూరులో చట్టి గ్రామం పొందుపరచకపోవడం తో పంచాయతీ ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారని, మొదటి ప్రాధాన్యత క్రమంలో చట్టి గ్రామాన్ని కూడా చేర్చి వీరాపురం, గిరిజన గ్రామాన్ని కూడా ముంపులోనే పరిగణించాలని ప్రజలు కోరారు. అధ్యక్షులు మాట్లాడుతూ ఈ విషయంపై సంబంధిత మంత్రులకు ఇప్పటికే దరఖాస్తు పత్రాలు తయారు చేయడం జరిగిందని, త్వరలో వాటిని మంత్రులకు శాఖల వారీగా పంపించడం జరుగుతుందని తెలిపారు. చట్టి గ్రామంలోని వీధిలైట్లు, రోడ్లు, త్రాగునీరు సమస్యను తప్పకుండా సంబంధిత అధికారులకు తెలియజేసి సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తానని గ్రామసభలో హామీ ఇచ్చారు. ఈ సభలో కమిటీ అధ్యక్షులు కుంజ కన్నయ్య, కార్యదర్శి దానియ వెంకటేశ్వర్లు. నాయకులు తుర్రం ముత్తయ్య, తుర్రం బాబురావు. అప్పయ్య. మాజీ మండల అధ్యక్షులు చిన్నారెడ్డి,మాజీ మండల అధ్యక్షులు ఎండి జహంగీర్, అజం వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యుడు పి సాల్మన్ రాజు,జానీ, ఆసిఫ్, ఓబులనేని నరసింహారావు, జంగం నరసింహం, సునీత లక్ష్మి పాల్గొన్నారు

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు...

**ఎటపాక: అక్టోబర్ 7, ప్రభాతవార్త**



మండల పరిధిలోని గౌరీదేవిపేట గ్రామంలో మంగళవారం నాడు వాల్మీకి జయంతి వేడుకలు అమరవరపు రాము ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి గౌరీదేవిపేట మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బిస్కెట్లు చాక్లెట్లు పంచి పెట్టారు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ గుజ్జుల వెంకటనారాయణ వాల్మీకి కులానికి చెందిన సతీమణి గుజ్జుల మంగతాయారు కి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉలవల శివకనకరాజు అమరవరపు చిన రాము మల్ల పద్మారావు ఉలవల శివ కర్రి శ్రీనివాసరావు గంధం జయమ్మ పల్లంటి సత్యనారాయణ గడ్డం కొండయ్య కాటిబోయిన మోహన్ రావు కాటిబోయిన నాగేశ్వరరావు గ్రామస్తులు పాల్గొన్నారు

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## ఫోర్త్ సిటీ స్కూల్ ఆధ్వర్యంలో అన్న సమారాధన

విజయనగరం, అక్టోబర్ 7, ప్రభాతవార్త ప్రతినిధి




ఉత్తరాంధ్ర కల్పవల్లి చల్లని తల్లి పైడి తల్లమ్మ పండగ సందర్భంగా విజయనగరం పోర్ట్ సిటీ స్కూల్ ఆధ్వర్యంలోసుమారు రెండు వేల మందికి మంగళవారం అన్న ప్రసాద్ వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ కె.ఏ.పి.ప్రసాద్ రాజు (శివ) మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పోర్ట్ సిటీ స్కూల్ పాఠశాల తరఫున అన్నదాన కార్యక్రమం చేపట్టడం చాలా సంతోషకరమైన విషయమని ఇందులో సిబ్బంది పాల్గొని తల్లి సేవలు అందించినందుకు మనస్ఫూర్తిగా సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఇలాగే ప్రతి ఏడూ నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అయిన చంటి, ప్రిన్సిపల్ డాక్టర్ రోయినా ఖాన్, డైరెక్టర్లు మధు, నీలిమ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పొట్ట దశలో పొటాష్ ఎరువులు తప్పనిసరిగా వేయాలి..

పాచిపెంట, అక్టోబర్ 7, ప్రభాతవార్త



రైతులు కేవలం యూరియా మీద మాత్రమే ఆధారపడకుండా పంటకు కావలసిన నత్రజని భాస్వరం మరియు పొటాష్ ఎరువులను సమ తూల్యంలో వినియోగించుకోవాలని లేని యెడల పోషక లోపాలు ఏర్పడి దిగుబడి తగ్గుతుంది అని వ్యవసాయ అధికారి కే.తిరుపతిరావు అన్నారు. మండలంలో మంగళవారం మోసూరు గ్రామంలో విఏఏఎల్ దుర్గా ఆధ్వర్యంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మాట్లాడుతూ రైతులు పొటాష్ ఎరువులు రెండు విడతలు గా వేసుకోవాలని మొదటిసారి దమ్ములో 15 కిలోలు రెండవ విడత లో చిరు పొట్ట సమీపిస్తున్న దశలో 15 కిలోలు వేసుకోవడం వలన చీడపీడలు గురికాకుండా పంటకు శక్తి వస్తుందని అలాగే గింజల బరువు నాణ్యత బాగా పెరుగుతాయి అని తెలిపారు. యూరియా మూడు దశలలో వరి పంటకు 25 కిలోల చొప్పున మొక్కదశ పిలక దశ చిరు పొట్ట దశలో వేసుకోవాలని భాస్వరం మరియు కాంప్లెక్స్ ఎరువులను కేవలం దుక్కిలో లేదా దమ్ములో మాత్రమే వేసుకోవాలని తెలిపారు. రైతులందరూ ఈ పంట నమోదు చేసుకోవాలని పంట నష్టాలకు వ్యవసాయ రుణాలకు పంటల బీమా పథకాలకు మద్దతు ధరతో పంటల కొనుగోలుకు ఈ పంట అవసరమని తెలిపారు. అనంతరం క్షేత్ర సందర్శన చేసి వరి పంటకు ఆకుముడత పురుగు మరియు సుడిదోమ ఉన్నట్లుగా గుర్తించారు. వీటి నివారణకు ఎసిఫేట్ లేదా కర్తాఫ్ హైడ్రోక్లోరైడ్ లేదా చెస్ వంటి మందులను పిచికారి చేసుకోవాలని తెలిపారు. ఎలాంటి ఖర్చు లేకుండా కేవలం తూటి కాడ కషాయం ద్వారా దోమపోటును సమర్థవంతంగా నివారించవచ్చని తెలిపారు. అనంతరం సిఆర్పి తిరుపతి నాయుడు ఆధ్వర్యంలో జిల్లేడు ద్రావణం తయారు చేయించారు. ఈ జిల్లేడు ద్రావణం లో అనేక పోషకాలు ఉంటాయని రసాయన ఎరువులైన పొటాష్ వంటివి బస్తా 18 పైగా ఉంటుందని ఎలాంటి ఖర్చు లేకుండా జిల్లేడు గ్రామం ద్వారా పంటకు మంచి పొటాషియం అందించవచ్చని తెలిపారు.

## కోడూరులో వైభవంగా పైడితల్లి అమ్మవారి ఉత్సవం

గరివిడి అక్టోబర్,7 ప్రభాత వార్త



మండలలోని కోడూరులో పైడితల్లి అమ్మ వారి ఉత్సవాలు వైభవోపేతంగా జరిగాయి. విజయనగరం పైడితల్లి అమ్మవారి ఉత్సవాలు నిర్వహించే సమయంలో కోడూరులో పైడితల్లి అమ్మవారి ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. గత రెండురోజుల గా అమ్మవారి ఉత్సవ మూర్తిని సన్నాయి మేళాలతో ఊరేగించి అనంతరం ప్రతి ఇంటికి తీసుకువెళ్లి అమ్మవారిని ప్రజలకు దర్శనము కల్పించారు. జానపద నృత్యాలు, పలు వేషాలతో అమ్మవారి గుడికి వెళ్లిన భక్తులు అమ్మవారిని కొలుచుకొని మొక్కులు చెల్లించారు. భక్తి ప్రపత్తులతో అమ్మవారిని భక్తులుదర్శించుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు భక్త జనావళి ని విశేషంగా ఆకర్షించాయి. ఉత్సవాల్లో గ్రామ పెద్దలు గేదెల ఆదినారాయణ, అడపా సూర్యనారాయణ, గేదెల శంకర రావు, వెంకీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్ల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి..

కురుపాం, అక్టోబర్7 ప్రభాతవార్త



ఆశా వర్కర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా నాయకులు వి.ఇందిరా డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలో మొండెంఖల్, నీలకంఠాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆశా వర్కర్లతో కలిసి వారి సమస్యలపై నిరసన తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆశ వర్కర్ల కనీస వేతనం 26000 రూపాయలు, దహన సంస్కారం నిమిత్తం 20,000 రూపాయలు,5 జి మొబైల్ సిమ్ కార్డులను, నాణ్యమైన యూనిఫారం, పీహెచ్సీలకు వెళ్తున్న సమయంలో టిఏడిఎలను కమ్యూనిటీ హెల్త్ వర్కర్లుగా ఉన్న వారిని ఆశ వర్కర్లుగా గుర్తించి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలనిన్నారు. లేనిచో ఆశ వర్కర్ల అందరిని కదిలించి కలెక్టరేట్ అమరావతిలో ధర్నా చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ యూనియన్ నాయకులు సరోజినీ, దమయంతి, గౌరీ, రవణమ్మ, అంజలి, కల్పనా, మీనాక్షి, రాములమ్మ పాల్గొన్నారు.

## వన్యప్రాణులను కాపాడడం అందరి బాధ్యత

మక్కువ అక్టోబర్ 7 ప్రభాతవార్త



వన్యప్రాణి వారోత్సవాలులో భాగంగా మెండంగి, దుగ్గేరు, బాగుజోల, మూల వలస గ్రామాల్లో సాలూరు అటవీ పరిధి అధికారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చారు. వన్యప్రాణుల ప్రాముఖ్యత, అవి లేకపోవడం వలన పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని, అడవులు తగ్గుదల, పంటల నష్టం జరుగుతుందని, వాటిని కాపాడాల్సిన భాధ్యత అందరికీ ఉందని చెప్పడం జరిగింది. వన్య ప్రణులను వేటాడిన,చంపిన,తరలించిన వన్యప్రాణి సంరక్షణ చట్టం - 1972 ప్రకారం నేరం మరియు కఠినమైన శిక్షలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓ సిహెచ్.గంగరాజు, ఎఫ్బిఓ కె.గణపతి, యు.శ్రీనువాసరావు మరియు బేసుక్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో ఆధార్ శిబిరాలు

గజపతినగరం, అక్టోబర్ 7, ప్రభాతవార్త



జాతీయ పోస్టల్ వారోత్సవాలు సందర్భంగా గజపతినగరం సబ్ డివిజన్ పరిధిలో ప్రత్యేక ఆధార్ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పోస్టల్ ఇన్స్పెక్టర్ బి.ఉపేంద్ర తెలిపారు.మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 8,9 తేదీలలో సాయి గౌతమ్ పాఠశాలలో, 10,11 తేదీలలో సురేష్ పాఠశాలలో, 13, 14 తేదీలలో గజపతి నగరంలో ప్రత్యేకంగా ఆధార్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు, మొబైల్ నెంబర్ అప్డేట్, చిరునామా మార్పు, పుట్టిన తేదీ మార్పు తదితర సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గ్రామాభివృద్ధికి బాటలు వేసుకోవాలి : ఎంపీడీవో సూర్యనారాయణ




వేపాడ, అక్టోబరు 7, ప్రభాతవార్త

గ్రామ సభల ద్వారా సమస్యలను పరిష్కరిం చుకొని గ్రామాభివృద్ధికి బాటలు వేసుకోవాలని ఎంపీడీవో సిహెచ్ సూర్యనారాయణ కోరారు. మంగళవారం వేపాడ గ్రామ సచివాలయంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. గ్రామ సచివాలయం పరిధిలో ప్రజలకు అవసర మైన పనులను గుర్తించి, అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. అలాగే ఉపాధి హామీ పనులను రైతుల అవసరం మేరకు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారిణి స్వాతి, కార్యదర్శి శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గించడంతో ఏడాదికి రూ 15వేలు ఆదా

కొమరాడ, ఆగస్టు 7, ప్రభాతవార్త



కొమరాడ మండలం కెమిసీల గ్రామంలో మంగళవారం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడం వల్ల ప్రతి కుటుంబానికి పదివేల నుంచి 15 వేల రూపాయల వరకు ఏడాదికి లబ్ది చేకూరుతుందనిరాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ శేఖర్ పాత్రుడు అన్నారు.ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలను తీసుకొస్తున్నారని అన్నారు.వాటిని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు బలరాం ప్రతాప్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సొంత వనరుల ఆదాయంపై శిక్షణ

మక్కువ అక్టోబర్ 7 ప్రభాతవార్త



రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ కార్యాచరణ ప్రణాళిక 2025-26పై శిక్షణా తరగతులు మండల పరిషత్ కార్యాలయం- మక్కువలో నిర్వహించడం జరిగినది. ఈ శిక్షణా కార్యక్రమములో పంచాయతీ సెక్రటరీలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లకు, సర్పంచులకు ఎంపీడీవో అర్జునరావు, డిఎల్పిఓ ఎన్ నాగభూషణరావు, డి పి ఆర్ సి జిల్లా కోఆర్డినేటర్ ఎన్ ఖాన్లు తరగతులను నిర్వహించారు.

### పీఎం జన్మన్ కార్యక్రమం..

అంటి వలస గ్రామములో పీఎం జన్మన్ కార్యక్రమం పై గ్రామస్థాయి వర్క్ షాప్ ను ఎంపీడీవో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్ వైజర్ -రాజశ్రీ, పంచాయితీ కార్యదర్శి, సచివాలయం సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాలికల మృతులు ప్రభుత్వం హత్యలే : మాజీ ఉప ముఖ్యమంత్రి పుష్ప శ్రీవాణి

కురుపాం, అక్టోబర్ 7 ప్రభాతవార్త



కురుపాం గురుకులంలో చదువుతున్న బాలికలు ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే మృతి చెందారని కేవలం ఇవి ప్రభుత్వ హత్యలేనని మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీవాణి అన్నారు. సోమవారం రాత్రి మృతి చెందిన కల్పన, అంజలి బాలికల ఇళ్లకు వెళ్లి వారి కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వారికి సరిఅయిన వైద్యం వెంటనే అందివ్వటం లో విఫలం అయ్యారని ఆమె అన్నారు. వారి కుటుంబసభ్యులు సమీపంలో గల ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్సలు నిమిత్తం తీసుకువెళ్లారనిన్నారు. మంత్రులు తమ తప్పిదాలను ఒప్పుకోలేక ఇళ్లవద్దే చని పోయారు అని చేతులు దులుపుకునే విధంగా వ్యవహరిస్తున్నారనిన్నారు. ఇక్కడ జరిగిన తప్పిదాలను పునరావర్తన కాకుండా మౌలిక సదుపాయాలు కల్పించి చర్యలు చేపడతామని గాని, బాధిత కుటుంబాలకు కనీసం నష్టపరిహారం చెల్లిస్తామని గాని ప్రకటన చేయలేకపోయారనిన్నారు. ఈ విషయమై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని గాని చెప్పలేని పరిస్థితిలో మంత్రులు ఉన్నారని అన్నారు. రాజకీయాలు చేయకుండా పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులను ఆదుకునే ప్రయత్నం చేయాలని ఆమె హితవుపలికారు.

### వైసీపీ తరపున రెండు లక్షల ఎక్స్గ్రేషియా

మాజీ ముఖ్యమంత్రి తమ నాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు ప్రకారం మృతి చెందిన బాలికల కుటుంబసభ్యులు ఒక్కరికి రెండు లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇస్తున్నట్లు పుష్పశ్రీవాని అన్నారు. ఈ చెక్కులనుత్వరలోనే వైసీపీ పార్టీ పెద్దలు వచ్చి బాలికల కుటంబలకు చెక్ లను అందజేస్తారని అమె తెలిపారు.అమె తో పాటు కురుపాం, గుమ్మలక్ష్మిపురం మండలాల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ప్రతి ఒక్కరు కళ్ళను సంరక్షించుకోవాలి

తెర్లాం, అక్టోబర్ 07, ప్రభాతవార్త




ప్రతి ఒక్కరూ సకాలంలో కంటి పరీక్షలు చేసుకోవడం, తగిన జాగ్రత్తలు పాటించడం ద్వారా తమ కళ్ళను కాపాడుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్. పెద్దింటి వంశీ కృష్ణ అన్నారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ విజయనగరం మరియు ప్రభావతి జాగృతి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో 26వ ప్రపంచ దృష్టి దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రొటేరియన్. ఎస్. వసంతరావు, ఆప్తాల్మిక్ ఆఫీసర్ మాట్లాడుతూ, కంటి ముందు రంగు రంగుల వలయాలు, నల్లటి చుక్కలు, ఒక వస్తువు ఒకటి కంటే ఎక్కువ కనిపించినప్పుడు వెంటనే సమగ్ర కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. 40 సంవత్సరాలు పూర్తి అయిన వెంటనే, సమగ్ర నేత్ర పరీక్షలు నేత్ర వైద్య నిపుణులచే చేయించుకోవాలని అన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో వైద్యాధికారిణి డాక్టర్ రెడ్డి స్వాతి, సామాజిక ఆరోగ్య అధికారి బి.భాస్కర్ రావు,మహిళా ఆరోగ్య పర్యవేక్షురాలు, మిడ్ లెవెల్ హెల్త్ పర్సన్స్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## పీ.కోనవలస అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద ఐదు కిలోలు గంజాయిని పట్టుకున్న పోలీసులు

పాచిపెంట, అక్టోబర్ 7, ప్రభాతవార్త



జాతీయ రహదారి అంతర్రాష్ట్ర పికోనవలస చెక్పోస్ట్ వద్ద మంగళవారం ఉదయం 11:30 సమయంలో ఒరిస్సా నుంచి కాలినడకతో వస్తున్నా ముగ్గురు వద్ద నుండి ఐదు కిలోల గంజాయిని పోలీసులు తనిఖీల్లో లభ్యం అయిందని ఎస్సై వెంకట సురేష్ విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసులు వివరాలు ప్రకారం ముగ్గురు వ్యక్తులు జైపూర్ నుంచి ఆంధ్ర మీదుగా కాశి వెళ్ళుటకు కాలినడకన పి కొనవలస చెక్పోస్ట్ దాటుతున్న సమయంలో ఆ ముగ్గురు వ్యక్తులను తనిఖీ చేయగా వారి వద్ద నుంచి ఒక గంజాయి ప్యాకెట్ లభించిందనీ బరువు సుమారు 5.00 కేజీ లు గంజాయిని వారు జైపూర్ దగ్గర్లో గుప్తేశ్వర్ ఏరియాలో కొనుగోలు చేసినట్లు ఆ గంజాయిని సేవించే అలవాటు ఉన్నందున వారు సొంతానికి వినియోగించు కొంటామని పోలీసులకు తెలిపారు. గంజాయి తరలించిన, వారి వద్ద ఉంచిన, వారిపై ఎన్డి పిఎస్ చట్టం ప్రకారము నేరమని వారికి తెలియజేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## గురుకులంను సందర్శించిన ముఖ్య కార్యదర్శి ఎంఎం నాయక్



కురుపాం,అక్టోబర్7,ప్రభాతవార్త

మండల కేంద్రంలో గల గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు అంజలి కల్పన పచ్చకామర్లు వచ్చి ఇద్దరూ మృతి చెందిన నేపథ్యంలో గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.ఎం.నాయక్ మంగళవారం పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో స్టోర్ గది కిచెన్ షెడ్డు మరుగుదొడ్లు పరిసర ప్రాంతాలను సంపూర్తిగా మధ్యలో ఆగిపోయినటువంటి భవనాలను పరిశీలించారు. అనంతరం పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ బి. విజయలక్ష్మి కి విద్యార్థులు అనారోగ్యం బారిన పడడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, మాజీ ఎమ్మెల్యే, ఆదివాసీ జేఏసీ జిల్లా అధ్యక్షుడు నిమ్మక జయరాజ్ కలిసి పాఠశాల సమస్యలు ఎం ఎం నాయక్ తెలియజేసి పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం పాఠశాలకు అకాడమిక్ ఇరుక్కు సరిపోయినటువంటి విద్యార్థులకు మాత్రమే జాయిన్ చేసుకోవాలని ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే ఐటిడిఏ పిఓ తో సంప్రదించి పరిష్కరించుకోవాలని నాబార్డు నిధులతో నిర్మాణంలో ఆగిపోయిన భవనాలను భవనం పూర్తి అవడానికి కావలసిన నిధులు ప్రతిపాదనలు పంపాలని పాఠశాలలకు ప్రస్తుం అవసరమై మరుగుదొడ్లు మరమత్తులు, కిటీకీలు, తలు పులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల పక్కన ఉన్న ఏకలవ్య పాఠశాల పరిశీలించారు. విద్యార్థుల జరుపుతన్న ఆరోగ్య పరీక్షలు గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.ఎం.నాయక్, జిల్లా కలెక్టర్ ప్రభకరరెడ్డి తదితర్లు పరిశీలించారు. ప్రిన్సిపాల్ కు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి గూర్చి తెలుసుకొని ఏకలవ్య పాఠశాలలో భోజన సమయంలో వెళ్ళిన గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.ఎం. నాయక్, జిల్లా కలెక్టర్ ఎన్.ప్రభకరరెడ్డి, జాయింట్ యశ్వంత్ రెడ్డి ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి విద్యార్థులతో భోజనం పట్టుకుని వారితో కిందను కూర్చొని సంక్షిప్త భోజనం చేశారు.

## మొదటిసారి 6 వార్డులో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ : కిలారి



సాలూరు అక్టోబర్ 7 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం రేషన్ కార్డు లబ్ధిదారులకు కొత్తగా ప్రవేశపెట్టిన రేషన్ స్మార్ట్ కార్డులు పట్టణ 6 వార్డుకు సంబందించిన స్థానికులు అందుకుని ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. మంగళవారం ఆరో వార్డ్ టిడిపి ఇన్చార్జ్ కిలారి రవికుమార్ తెలియజేసిన వివరాలు ప్రకారం ఈ వార్డులో రేషన్ కార్డు లబ్ధిదారులు సుమారు 627 మంది ఉన్నారన్నారు. అలాగే వారందరికీ స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసామని తెలిపారు. అంతేకాకుండా ఈ కార్డులు వలన రేషన్ లబ్ధిదారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కిలారి క్లారిటీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్మార్ట్ రేషన్ కార్డులు అందుకున్న లబ్ధిదారులు సీఎం చంద్రబాబుకు మంత్రి సంధ్యారాణికి కృతజ్ఞతలు తెలియజేశారు.సచివాలయం సిబ్బంది హిప్సిబా, డిపో డీలర్ పంట్ల.వెంకటి లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వైసీపీ నేత ధవళకు ఘన సత్కారం



నెల్లిమర్ల, అక్టోబర్ 7, ప్రభాతవార్త

వైసిపి కార్మిక విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన మండలంలోని మొయిద గ్రామానికి చెందిన ధవళ లక్ష్మణరావుకు మంగళ వారం ఆ పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. నెల్లిమర్ల నగర పంచాయతీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు తోపాటు పార్టీ నాయకులు లక్ష్మణరావు కు మంగళవారం దుస్సాలువ కప్పి ఘనంగా సత్కారం చేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ కార్మిక రంగంపై అవగాహన ఉన్న లక్ష్మణరావుకు ఆ విభాగం అధికార ప్రతినిధిగా నియమించడం శుభ పరిణామం అని అన్నారు. కార్మికుల సంక్షేమానికి పనిచేస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్మిక రంగానికి సంబంధించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న విధాన నిర్ణయాలపై లక్ష్మణరావు అప్రమత్తం గా వ్యవహరించాలని రామారావు సూచించారు. పార్టీ నాయకులు, రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మద్దిల వాసు, నల్లి శ్రీను, తుమ్మ నారాయణమూర్తి, మద్దిల రాజారావు, మద్దిల రాజు పాల్గొన్నారు.

## కొద్దిగానే ఒరిగింది... అంతే... మంత్రి కొండపల్లి శ్రీనివాస్

విజయనగరం, అక్టోబర్ 7, ప్రభాత వార్త ప్రతినిధి

శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం జరుగుతున్న సమయంలో శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ఆసీనులైన వేదిక కొద్దిగా ఒరిగిందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. సామర్థ్యానికి మించి ఒకే సారి వేదికపైకి బొత్స అనుచరులు ఎక్కడం వలన స్టేజ్ ఒక్కసారిగా ఒరిగిందని, ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదని ఆయన స్పష్టం చేశారు. సామర్థ్యానికి మించి వేదికపైకి ఎక్కొద్దని రెవెన్యూ అధికారులు చెప్తున్నా బొత్స అనుచరులు వినిపించుకోలేదని, రెండు రోజులుగా వర్షాలు కురవడం, ఈ రోజు కూడా సిరిమాను ప్రారంభం అయ్యే ముందు వర్షం పడటంతో వేదిక ఉండే ప్రాంతం కొంత తడిసిందని కొండపల్లి వివరించారు. ఈ పరిస్థితుల్లోనే వేదిక కొంచెం కూరుకుపోయిందని తెలిపారు. వెంటనే పోలీసులు అప్రమత్తమై బొత్స సత్యనారాయణ కూర్చునే.. కుర్చీని సరి చేశారని, అనుకోకుండా జరిగిన ఘటన కావడంతో రాజకీయ కోణంతో ఎవరూ చూడొద్దని కోరుతున్నానని విజ్ఞప్తి చేశారు.

## పండగ విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు : మంత్రి కొండపల్లి శ్రీనివాస్

విజయనగరం, అక్టోబర్ 7, ప్రభాతవార్త ప్రతినిధి



శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమాను సంబరం విజయవంతంగా పూర్తి అయిందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. అమ్మవారి సిరిమాను సంబరాన్ని ప్రశాంతంగా నిర్వహించడానికి అవసరమైన అన్ని రకాల చర్యలను ప్రభుత్వం తీసుకుందని పేర్కొన్నారు. అదేవిధంగా విజయవంతం అయ్యేందుకు కృషిచేసిన జిల్లా అధికారులకు, పోలీసు యంత్రాంగానికి, ప్రజా ప్రతినిధులకు, దేవాదాయ శాఖ, మున్సిపల్ సిబ్బందికి, పూర్తిగా సహకరించిన భక్తులందరికీ ఒక ప్రకటన ద్వారా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. పైడితల్లి అమ్మవారు రాష్ట్ర ప్రజలందరినీ చల్లగా చూడాలని ఈ సందర్భంగా మంత్రి ఆకాంక్షించారు.

## ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు : జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి

విజయనగరం, అక్టోబర్ 7 (ప్రభాతవార్త ప్రతినిధి



విజయనగరం ఇలవేల్పు శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమాను జాతర మహోత్సవం దిగ్విజయంగా జరిగిందని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి పేర్కొన్నారు. ఉత్సవం ప్రశాంతంగా, విజయవంతంగా జరగడానికి కృషిచేసిన అధికారులకు, పోలీసు యంత్రాంగానికి, ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, దేవాదాయ శాఖ, మున్సిపల్ సిబ్బందికి, సంపూర్ణంగా సహకరించిన భక్తులందరికీ ఒక ప్రకటన ద్వారా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఈ క్రాఫ్ ప్రతీ రైతు తప్పనిసరిగా చేసుకోవాలి

### వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మధుసూదనరావు

రామభద్రపురం, అక్టోబరు 7, ప్రభాతవార్త



రామభద్రపురం మండలం రైతు సేవా కేంద్రాల్లో ఈ నెల 25లోగా పంట నమోదు చేసుకోవా లని వ్యవసాయ శాఖ ఏడీ ఎం. మధుసూదనరావు కోరారు. మండల వ్యవసాయశాఖ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఈ- క్రాఫ్ చేసుకోవడం ద్వారా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు పంట అమ్ముకోవచ్చని, వడ్డీలేని రుణాలు, ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంట నష్టపోతే పరిహారం అందుతుందని తెలిపారు. పంటలు సాగుచేయని రైతులు కూడా ఈ- క్రాఫ్ నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే బొబ్బిలి, బాడంగి, తెర్లాం, రామభద్రపురం మండలాల్లో ఈ ఏడాది 3వేల ఎకరాల పైబడి పత్తిపంట సాగుచేస్తున్నారని, ఈ పత్తిపంటలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని సూచించారు. మండల వ్యవసాయాధికారి అమరా శివ, వ్యవసాయ సిబ్బందిపాల్గొన్నారు.

Tera page-8 (7-10 -25).qxd:Tera page-8 (7-10 -25).qxd 1/1/02 7:12 AM Page 1



# తెర




## స్టార్ హీరో సరసన సమంత?

నేషనల్ అవార్డ్ విన్నర్ వెట్రిమారన్ దర్శకత్వంలో కోలీవుడ్ స్టార్ హీరో శింబు ఓ సినిమా చేయనున్నారని గత కొంత కాలంగా వార్తలొస్తున్న విషయం తెలిసిందే. నేషనల్ అవార్డ్ విన్నర్ వెట్రిమారన్ దర్శకత్వంలో కోలీవుడ్ స్టార్ హీరో శింబు ఓ సినిమా చేయనున్నారని గత కొంత కాలంగా వార్తలొస్తున్న విషయం తెలిసిందే. ఇప్పుడా వార్తలను నిజం చేస్తూ మేకర్స్ సినిమాను అనౌన్స్ చేస్తూ టైటిల్ ను రివీల్ చేశారు. వెట్రిమారన్ శింబు కలయికలో వస్తున్న ఈ సినిమాకు ఆరసన్ అనే టైటిల్ ను ఫిక్స్ చేశారు దర్శకనిర్మాతలు. శింబు49గా ఆరసన్ శింబు కెరీర్లో 49వ చిత్రంగా వస్తోన్న ఈ మూవీని ప్రముఖ నిర్మాత కళైపులి థాను నిర్మిస్తుండగా, సౌత్ మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ రవిచందర్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. ఇదిలా ఉంటే ఈ సినిమాలో శింబు సరసన హీరోయిన్‌గా సౌత్ స్టార్ హీరోయిన్ సమంతను తీసుకోవాలని మేకర్స్ భావిస్తున్నట్టు తెలుస్తోంది. అందులో భాగంగా మేకర్స్ సమంతతో చర్చలు ప్రారంభించారని టాక్ వినిపిస్తోంది. శింబు సరసన సమంత? అయితే ఆ డిస్కషన్స్ ఇంకా ప్రారంభ దశలో ఉన్నాయని, ఒకవేళ అన్నీ కుదరి, సినిమా కార్యరూపం దాల్చితే శింబు, సమంత కలిసి చేయబోయే మొదటి సినిమా ఇదే అవుతుంది. ఈ విషయంపై మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మయోసైటిస్ వ్యాధి వల్ల కొంతకాలం పాటూ సినిమాలకు దూరంగా ఉన్న సమంత ఇప్పుడు తిరిగి సినిమాలను చేస్తున్నారు. వడ చెన్నై యూనివర్స్ లో భాగంగా ఆరసన్ అయితే గతంలో లాగా ఎక్కువ సినిమాలు చేయడం లేదు సమంత. సినిమాల విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్న సమంత మళ్లీ చాలా కాలం తర్వాత తమిళంలో సినిమా చేయబోతుందన్న వార్త విని ఆమె అభిమానులు సంతోషిస్తున్నారు. కాగా ఆరసన్ మూవీని వెట్రిమారన్ వడ చెన్నై యూనివర్స్ లో భాగంగా రూపొందించనున్నట్టు ఇప్పటికే వెల్లడించారు. ఈ యూనివర్స్‌లో మరిన్ని సినిమాలు రానున్నాయని సమాచారం. వెట్రిమారన్, శింబు ఇద్దరూ మంచి టాలెంటెడ్ పర్సన్స్ కావడంతో వీరిద్దరి కలయికలో వస్తున్న సినిమాపై మంచి అంచనాలున్నాయి.

## నా కెరీర్‌లో అక్టోబరు నెలను మరిచిపోలేను

వరుణ్ సందేశ్

దాదాపు పద్దెనిమిది ఏళ్ల క్రితం నేను నటించిన తొలి చిత్రం "హ్యాపీడేస్ 2007లో ఇదే నెలలో విడుదలై, ఘన విజయం సాధించి, నా కెరీర్ నే మలుపు తిప్పింది. అందుకే నాజీవితంలో అక్టోబర్‌మాసంగుర్తుండి పోయింది. ఇప్పుడు ఈచిత్రంకూడాఇదేనెలలో విడుదలవుతుండటం తో ఆ రోజులు గుర్తుకు వస్తున్నాయి" అని హీరో వరుణ్ సందేశ్ అన్నారు. వరుణ్‌సందేశ్, మధులిక వారణాసి జంటగా జాగృతి మూవీమేకర్స్ పతాకంపై ఆర్యన్ సుభాన్ ఎస్.కె. దర్శకత్వంలో బలగం జగదీశ్ నిర్మించిన ఈ చిత్రం విడుదలకుసిద్ధమైంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ లోని ప్రసాద్‌ల్యాబ్‌లోప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా హీరో వరుణ్ సందేశ్ మాట్లాడుతూ, "సమాజంలో జరుగుతున్న అంశాల ప్రేరణతో ఈ చిత్రాన్ని మలచడం జరిగింది. కమర్షియల్, ఎంటర్టైన్మెంట్, సందేశంవంటి అంశాలను మిళతం చేసి రూపొందించడం జరిగింది అని అన్నారు. నిర్మాత బలగం జగదీశ్ మాట్లాడుతూ, ఈ చిత్రానికి సెన్సార్ యు/ఎ సర్టిఫికెట్ లభించింది. ఈ నెల 10న చిత్రాన్ని భారీగా విడుదల చేయబోతున్నాం. ఒక అమ్మాయికి అవమానం జరిగితే దాని పరిణామాలు ఎలా ఉంటాయి అన్న అంశాన్ని చూపించాం. అమ్మాయిలతో పాటు తల్లి తండ్రులు కూడా ఈ సినిమాను చూడాలి" అని అన్నారు. దర్శకుడు ఆర్యన్ సుభాన్ ఎస్.కె. మాట్లాడుతూ, ట్రైలర్, పాటలకు వచ్చిన స్పందన సినిమా పట్ల మా నమ్మకాన్ని పెంచింది. నిర్మాత కథను నమ్మి స్వేచ్ఛ ఇవ్వడం వల్లనే ఈ సినిమా తెరపైకి వచ్చింది" అని అన్నారు. ఈ వేడుకలో యువ హీరోలు అర్జున్, కార్తీక్ రాజు, విశ్వకార్తికేయ, ఇంకా సునామీ సుధాకర్, దువ్వాసి మోహన్, కెమెరామెన్ హాజరత్, సంగీత దర్శకుడు సుభాష్ ఆనంద్, సహ నిర్మాతలు నికిత జగదీష్, కుపేంద్ర పవర్, ఇతరయూనిట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈచిత్రంలోని ఇతరముఖ్య పాత్రలలో దువ్వాసి మోహన్, సూర్య, రవివర్మ, మురళీధర్ గౌడ్, బలగం జగదీష్, ప్రభావతి, కల్పలత, నిత్యశ్రీ, శ్రీభవ్య తదితరులు తారాగణం. ఈచిత్రానికి కెమెరా; హాజరత్ షేక్ (వలి), సంగీతం: సుభాష్ ఆనంద్, ఎడిటింగ్: వర ప్రసాద్, బి.జి.ఎం.:గ్యాని, ఆర్ట్: వి.నాని, పందు, మాటలు:శ్రీనివాస్ తేజ, పాటలు: రామారావు, శ్రీనివాస్ తేజ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : మిట్టపల్లి జగ్గయ్య, సహనిర్మాత: బి నికిత జగదీష్, కుపేంద్ర పవర్, నిర్మాత; బలగం జగదీష్, కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం; ఆర్యన్ సుభాన్ .ఎస్.కె.



## జోరు పెంచిన 'మాస్‌జాతర'



మాస్ మహారాజా రవితేజ అభిమానులతోపాటు, తెలుగు సినీ ప్రియులంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న చిత్రం'మాస్‌జాతర'. రవితేజ, శ్రీలీల జంటగా నటిస్తున్న ఈ చిత్రానికి భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్య దేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. హాస్యం, భావోద్వేగాలు మాస్ అంశాలతో నిండిన వినోదభరితమైన కుటుంబ చిత్రంగా రూపుదిద్దుకుంటున్న "మాస్ జాతర" సినిమా, భారీ అంచనాల నడుమ అక్టోబర్ 31న థియేటర్లలో అడుగుపెట్టనుంది. ఇప్పటికే విడుదలైన టీజర్, రెండు పాటలకు విశేష స్పందన లభించింది. విడుదల తేదీ సమీపిస్తుండటంతో చిత్ర బృందం ప్రచార కార్యక్రమాల్లో జోరు పెంచింది. ఈ క్రమంలోనే తాజాగా సుమతో కలిసి ఒక ఉల్లాసమైన, వినోదాత్మక సంభాషణలో చిత్ర బృందం పాల్గొంది. మాస్ జాతర సినిమా ఎంత ప్రత్యేకమైనదో తెలిపేలావీరి సంభాషణ సాగింది. రవితేజ ఈ సినిమాలో తాను పోషించిన ఆర్‌పిఎఫ్(రైల్వే పోలీస్ ఫోర్స్) అధికారి పాత్ర గురించి మాట్లాడుతూ, ఇది తన సినీ ప్రయాణంలో సరికొత్త, ప్రత్యేకమైన పాత్ర అని అభివర్ణించారు. అలాగే చిత్ర దర్శకుడు భాను భోగవరపు, సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియోపై ప్రశంసలు కురిపించారు. భానుప్రతిభావంతుడని, చిత్రీకరణ సమయంలో కూడా సన్నివేశాన్ని ఇంకా మెరుగ్గా మలచడానికి ప్రయత్నిస్తుంటాడని, చాలా వేగంగా మార్పులు చేయగలడని కొనియాడారు భీమ్స్ ఎంతో కృషి చేసి, ఈ చిత్రానికి అద్భుతమైన సంగీతాన్ని అందించాడని అన్నారు. ఇక మాస్ జాతర సినిమా గురించి మాట్లాడుతూ, వినోదం, మాస్ అంశాలతో పాటు హృదయపూర్వక కుటుంబ భావోద్వేగాలతో నిండి ఉంటుందని తెలిపారు. రవితేజతో కలిసి నటించడం చాలా ఆనందకరమైన అనుభవమని శ్రీలీల అన్నారు. రవితేజతో కలిసి పనిచేయడం చాలా సులభంగా ఉంటుందని, అత్యంత ఆహ్లాదకరమైన సహనటులలో ఆయన ఒకరని శ్రీలీల తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. 'మాస్ జాతర'లో తాను సైన్స్ టీచర్‌గా, శ్రీకాకుళం యాసలో మాట్లాడే ఉల్లాసభరితమైన పల్లెటూరి అమ్మాయిగా కనిపిస్తానని ఆమె వెల్లడించారు. తన మునుపటి పాత్రలకు పూర్తి భిన్నంగా ఇది ఉంటుంది. స్క్రిప్ట్ చదివినప్పుడే తాను నవ్వుకున్నానని, ఇకసెట్‌లో దానిని ప్రదర్శించే సమయంలో ఆ నవ్వులు రెట్టింపు అయ్యాయని శ్రీలీల పేర్కొన్నారు.

## 'రీ ర్యాంప్' 18న విడుదల



సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం హెవీ ఎంటర్ టైనర్ "రీర్యాంప్" మూవీ నుంచి థర్డ్ సింగిల్ టిక్కల్ టిక్కల్.. రిలీజ్, ఈ నెల 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతున్న సినిమా.. సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా "రీర్యాంప్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్‌ల మీద రైజింగ్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. "రీ ర్యాంప్" సినిమాకు జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీ దీపావళి పండుగ సందర్భంగా ఈ నెల 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు ఈ సినిమా నుంచి థర్డ్ సింగిల్ ఖిటిక్కల్ టిక్కల్..ఖి విడుదల చేశారు. చేతన్ భరద్వాజ్ ఎనర్జిటిక్ ట్యూన్ తో కంపోజ్ చేసిన 'టిక్కల్ టిక్కల్.' పాటకు సురేంద్ర కృష్ణ లిరిక్స్ రాశారు. సాయి చరణ్ భాస్కరుని పాడారు. 'టిక్కల్ టిక్కల్ పాట ఎలా ఉందో చూస్తే. టిక్కల్ టిక్కల్, ధమాల్ ధమాల్' కలిసి వచ్చే కాలం ముందు నువ్వు సూపర్ రా.. టైమ్ కాస్త బ్యాడ్ అయితే కె ర్యాంప్ రా..ఫ్లవర్ లాంటి లవర్ ఉంటే లైఫ్ సూపర్ రా, ఫ్లవర్ కాస్త ఫైర్ అయితే కె ర్యాంప్ రా, ఒక్క పెగ్ కిక్కు ఇస్తే నువ్వు సూపర్ రా, ఫుల్ కొట్టినా పిచ్చి పడితే కె ర్యాంప్ రా. అంటూ లవర్, లైఫ్ మధ్య హీరో ఎలా నలిగిపోయాడో చూపిస్తూ ఆకట్టుకునేలా సాగుతుందీ పాట. నటీనటులు కిరణ్ అబ్బవరం, యుక్తి తరేజా, నరేష్,సాయి కుమార్,వెన్నెల కిషోర్ తదితరులు.

## 'అరసన్' టైటిల్ పోస్టర్ రిలీజ్

హీరో సిలంబరసన్ టిఆర్ వెట్రిమారన్, లెజెండరీ నిర్మాత కలైపులి ఎస్. థాను క్రేజీ కాంబినేషన్ లో రూపొందిస్తున్న చిత్రంకు 'అరసన్' అనే టైటిల్ అనౌన్స్ చేశారు. ఈ టైటిల్ పోస్టర్ రిలీజ్ తో అభిమానుల్లో సందడి నెలకొంది.

ఈ భారీ ప్రాజెక్ట్‌పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా విడుదలైన పోస్టర్‌లో సిలంబరసన్ టిఆర్ పవర్ ఫుల్ గా కనిపించారు. దర్శకుడు వెట్రిమారన్, నిర్మాత కలైపులి ఎస్. థాను లాంటి క్రేజీ కాంబినేషన్ లో రావడంతో సినిమాపై మరింత ఆసక్తిని పెంచింది. త్వరలోనే చిత్రంలోని ఇతర నటీనటులు, టెక్నికల్ టీం వివరాలు మేకర్స్ త్వరలో తెలిజేస్తారు.

పాన్ ఇండియా ప్రేక్షకులను ఆకట్టుకున్న సిలంబరసన్ టిఆర్, ఇప్పుడు 'అరసన్'గా వెండితెరపై అలరించడాన్నికి సిద్ధమవుతున్నారు. ఈ సినిమా ఆయన కెరీర్ లో మరో మైల్ స్టోన్ మూవీగా నిలవనుంది.



## 'చాంపియన్' డిసెంబరు 25న వరల్డ్ వైడ్ రిలీజ్

రోషన్, ప్రదీప్ అద్వైతం, స్వప్న సినిమాస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్, జీస్టూడియోస్ ఛాంపియన్ యంగ్ హీరో రోషన్ తన లేటెస్ట్ ఫిల్మ్ ఛాంపియన్‌తో అలరించ బోతున్నారు. జాతీయ అవార్డు గ్రహీత ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహిస్తున్నారు. ఈ పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామాను, జీ స్టూడియోస్ సమర్పణలో స్వప్న సినిమాస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఛాంపియన్ ఫస్ట్ లుక్, ఆసక్తికరమైన టీజర్ గ్లింప్స్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ప్రస్తుతం షూటింగ్ వేగంగా సాగుతుండగా, పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా సైమల్టేనియస్ కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో మేకర్స్ సినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. "చాంపియన్" డిసెంబర్ 25న, క్రిస్మస్ సందర్భంగా, ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కానుంది. పండుగ సీజన్, న్యూఇయర్ హాలిడేలలో వస్తున్న ఈ చిత్రానికి బాక్సాఫీస్ బిగ్ బూస్ట్ ఇవ్వనుంది. రిలీజ్ పోస్టర్‌లో రోషన్ లాంగ్ డార్క్ ఓవర్‌కోట్, బెల్టెడ్ వెయిస్ట్‌తో క్లాసీ లుక్‌లో ఎయిర్‌క్రాఫ్ట్ నుంచి బయటకు అడుగుపెడుతూ హీరోయిక్ ఎంట్రీ ఇవ్వడం అదిరిపోయింది. ఈ సినిమాలో రోషన్ ఇప్పటివరకు చేయని విభిన్న పాత్రలో కనిపించబోతున్నాడు.



పాత్రకు సరిపోయేలా ఆయన ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్ అయ్యారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్‌గా ఆర్.మధీ, మిక్కీజే మేయర్ మ్యూజిక్, ఆర్ట్ డైరెక్షన్‌కి తోటతరణి వంటి పెద్ద టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. షూటింగ్ పూర్తి కాగానే సినిమా టీమ్ మ్యాసీవ్ ప్రమోషన్లతో ప్రేక్షకుల్లో మరింత ఎక్స్‌యిట్మెంట్ క్రియేట్ చేయడానికి రెడీ అవుతున్నారు.

తారాగణం: రోషన్, అనశ్వర రాజన్‌సాంకేతిక సిబ్బంది:ప్రొడక్షన్ బ్యానర్స్: స్వప్న సినిమా, ఆనంది ఆర్ట్: క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్ :ప్రెజెంట్స్: జీ స్టూడియోస్: దర్శకత్వం: ప్రదీప్ అద్వైతం, డిఓపి : ఆర్ మదీ సంగీతం: మిక్కీ జె మేయర్
ఆర్ట్ డైరెక్టర్: తోటతరణిపిఆర్‌ఓ : వంశీశేఖర్.

## 'మిత్ర మండలి' ట్రైలర్ ఆవిష్కరణ వేడుక



ప్రముఖ నిర్మాత బన్నీవాస్ స్థాపించిన బి.వి. వర్క్స్ సమర్పణలో సప్త అశ్వ మీడియా వర్క్స్, వైరా ఎంటర్టైన్మెంట్స్ పతాకాలపై అభిరుచి గల నిర్మాతలు కళ్యాణ్ మంతిన, భాను ప్రతాప, డా. విజయేందర్ రెడ్డి తీగల నిర్మిస్తున్న చిత్రం 'మిత్ర మండలి' . సోమరాజు పెన్మెత్స సహ నిర్మాత. ఈ వినోదభరిత చిత్రానికి నూతన దర్శకుడు విజయేందర్‌ఎస్‌దర్శకత్వం వహిస్తున్నారు. ప్రియదర్శి, నిహారిక ఎన్ఎమ్, విష్ణు ఓఐ, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. వెండితెరపై నవ్వుల టపాసులు పేల్చడానికి, దీపావళి కానుకగా అక్టోబర్ 16న 'మిత్ర మండలి' చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే విడుదలైన టీజర్, మూడు పాటలు విశేషంగా ఆకట్టుకొని సినిమాపై భారీ అంచనాలు ఏర్పడేలా చేసింది. ఇప్పుడు ఆ అంచనాలను రెట్టింపు చేస్తూ ట్రైలర్ వచ్చింది.

హైదరాబాద్‌లోని ఏఏఏ సినిమాస్‌లో 'మిత్ర మండలి' ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. 'లిటిల్ హార్ట్స్' చిత్ర బృందం ఈ వేడుకలో పాల్గొని, ట్రైలర్ ఆవిష్కరణ చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 'మిత్ర మండలి' ట్రైలర్ నవ్వులతో నిండిన ప్రయాణాన్ని సూచిస్తుంది. విచిత్రమైన పాత్రలు, కడుపుబ్బా నవ్వించే హాస్యంతో తక్షణమే ఈ ట్రైలర్ అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. ప్రధాన పాత్రధారులు ప్రియదర్శి, నిహారిక ఎన్ఎమ్, విష్ణు ఓఐ, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా వింతైన పరిస్థితుల్లో చిక్కుకున్న విచిత్రమైన వ్యక్తులుగా కనిపిస్తున్నారు. వారి మాటలు, చేష్టలు నవ్వుల జల్లు కురిపిస్తున్నాయి. అతిశయోక్తి పరిస్థితులు మొదలు, మీమ్స్‌కు తగిన క్షణాల నుండి తెలివైన మీమ్ రిఫరెన్స్‌ల వరకు, ట్రైలర్ గందరగోళం, హాస్యం మేళవింపుతో ఆద్యంతం వినోదభరితంగా సాగింది. ప్రియదర్శి మరోసారి ప్రేక్షకుల మెచ్చే పాత్రలో కనిపించగా, విష్ణు ఓఐ, ప్రసాద్ బెహరా తమదైన హాస్యంతో ఆకట్టుకున్నారు. ఒక విచిత్రమైన పోలీసు పాత్రలో వెన్నెల కిషోర్, ముఖ్యమైన పాత్ర సత్య, సరదాఅతిథిపాత్రలో అనుదీప్ కె.వి.కనిపిస్తున్నారు. ఈ తమదైన ప్రత్యేక శైలి హాస్యంతో వీరు వినోదాన్ని రెట్టింపు చేశారు. 'మిత్రమండలి'చిత్రం హాస్యం, యువత అల్లరి, రహస్యాన్ని సమానస్థాయిలో మిళితం చేసినట్లు కనిపిస్తుంది. అద్భుతమైనవిజువల్స్, ఆకర్షణీయమైన సంభాషణలు, అంతటా సరికొత్త వినోదాన్నిపంచుతూ, ఒకపరిపూర్ణ దీపావళిఎంటర్‌టైనర్‌గా 'మిత్ర మండలి'రూపుదిద్దు కుంటున్నట్లు ట్రైలర్ స్పష్టం చేస్తుంది. 'మిత్ర మండలి' ట్రైలర్ ఆవిష్కరణ వేడుకలో చిత్ర కథానాయకుడు ప్రియదర్శి మాట్లాడుతూ, "థియేటర్‌కి వచ్చిన ప్రేక్షకులు సంతోషంగా నవ్వుకొని బయటకు వెళ్ళాలనే ఉద్దేశంతో 'మిత్ర మండలి' సినిమా చేశాము. జాతిరత్నాలకు రెట్టింపు నవ్వులు పంచి, ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతిని ఇవ్వబోతున్నాము. నలుగురు స్నేహితులు కూర్చొని, సరదాగా మాట్లాడుకుంటే ఎలాంటి ఆనందం కలుగుతుందో. అలాంటి ఆనందాన్ని ఈ సినిమా కలిగిస్తుంది' .

## 'తెలుసు కదా' హానెస్ట్ ఎమోషన్స్ ఉన్న సినిమా




మిరాయ్ లాంటి పాన్‌ఇండియా బ్లాక్ బస్టర్ తర్వాత పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నుంచి వస్తున్న మోస్ట్ ఎవైటెడ్ మ్యూజికల్ రొమాంటిక్ ఎంటర్టైనర్ 'తెలుసు కదా. స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి, రాశి ఖన్నా హీరోయిన్స్. ప్రముఖ స్టైలిస్ట్‌ఫిల్మ్ మేకర్ నీరజా కోన దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. ఈ సినిమా పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. టీజర్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. తెలుసు కదా అక్టోబర్ 17న గ్రాండ్ విడుదల కానుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ నీరజ కోనవిలేకరుల సమావేశంలో సినిమావిశేషాలు పంచుకున్నారు.

**తెలుసు కదా ఎలా ఉండబోతుంది?**

ఇది ఒక లవ్ స్టోరీ. ఇద్దరు మధ్య ఉండే ప్రేమ కథ. ఒక ప్రేమ కథ తో పాటు ఒక కాంప్లెక్స్ సిటీ కూడా వుంది. ఇది క్యారెక్టర్ డ్రివెన్ స్టోరీ. ఇందులో మూడు క్యారెక్టర్స్ కూడా చాలా స్ట్రాంగ్ గా ఉంటాయి. ప్రతి క్యారెక్టర్ హానెస్ట్ గా ఉంటుంది. ప్రతి క్యారెక్టర్ ఎమోషనల్ గా కనెక్ట్ అవుతుంది..

**మీరు ఎలా ఈ సినిమాని డీల్ చేశారు?**

ఒక కథ అమ్మాయి రాసిందా అబ్బాయి రాసిందా అనేదానికంటే బాగా రాశారు అన్నదే ఇంపార్టెంట్. నా దృష్టి కూడా కథని హానెస్ట్ గా చెప్పడం పైనే ఉంది. ఈ కథ ఎలాంటి బయోస్ లేకుండా రాసింది. ఈ సినిమాని అబ్బాయి తీసారా అమ్మాయి తీసారా అన్నదానికంటే ఒక గుడ్ ఫిలిం మేకర్ తీసిన సినిమా అని పేరు తెచ్చుకోవడం నాకు ఇష్టం.

**శ్రీనిధి, రాశి గురించి?**

శ్రీనిధి చేసిన రాగ చాలా కాంప్లెక్స్ క్యారెక్టర్. హిట్ 3 కి ముందే ఈ క్యారెక్టర్ చెప్పాను. తను కేజీఎఫ్, హిట్ 3 లాంటి సినిమాలు చేయడం మాకు చాలా హెల్ప్ అయ్యింది. అంజలి క్యారెక్టర్ లో రాశి చాలా అద్భుతంగా నటించింది. తనది చాలా యూనిక్ క్యారెక్టర్.

**తమన్ మ్యూజిక్ గురించి?**

తమన్ ఫ్యామిలీ ఫ్రెండ్. సినిమాకి తన మ్యూజిక్ బ్యాక్ బోన్. పాటలన్నీ మంచి హిట్ అయ్యింది. రాబోతున్న పాటలు కూడా అద్భుతంగా వుంటాయి. గ్రేట్ ఆల్బమ్ ఇచ్చారు. స్కోర్ బ్యూటీఫుల్ గా వుంటుంది. ఆయన సపోర్ట్ ని మర్చిపోలేను.

**పీపుల్ మీడియా ఫాక్టరీ గురించి?**

విశ్వ ప్రసాద్ లేకపోతే ఈ సినిమా లేదు. కృతి ప్రసాద్ ఈ సినిమాతో చాలా క్లోజ్ అయ్యారు. వారి సపోర్ట్ ని మర్చిపోలేను. ఎక్కడ రాజీపడకుండా సినిమాని నిర్మించారు.

**మీ కొత్త ప్రాజెక్ట్స్ గురించి ?**

ఒక హార్డ్ హిట్టింగ్ లవ్ స్టోరీ చేయబోతున్నా. త్వరలోనే ఎనౌన్స్ చేయబోతున్నాం.

**ఆల్ ది బెస్ట్.**

థాంక్ యూ